శ్రీ

విజయవిలాసము.

చేమకూర వేంకటరాజ ప్రణీతము.

వేదము - వేంకటరాయశాస్త్రి చే

స్వవిరచితవ్యాఖ్యతో

మదరాసు, ముత్యాలపేట, మల్లికేశ్వరవీథిలో నుండు

స్వకీయ

జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

All Rights Reserved.

1911.

రు. 1-8] [Price Rs. 1-8.

విన్నపము.

విజయవిలాస ప్రబంధము నెఱుంగనివారు అక్షరాస్యులయిన యాంధ్రులలో నరుదు. ఏతత్ప్రణేత చేమకూర వేంకటరాజు దీనికన్న మున్నుగా రచించిన దనిచెప్పఁబడుచున్న సారంగధర చరిత్రమును మద్విరచిత విపుల వ్యాఖ్యతో పూర్వతర మాసంబున ప్రకటించియుంటిని. దానిని రసికులు హర్షపూర్వకముగా పఠించినవారై,—అద్దములోని లిబ్బివలె అబ్బియు నబ్బని యర్థములచే నబ్బుర మొసంగుచు, కాకలీగీతముంబోలె మధురంబయ్యు నస్ఫుటంబై రసిక గోష్ఠులయందు సందేహాంతచర్చలకుం గారణంబైన కాకిమొలకలతో నిండి సంపూర్ణానుభవమునకు రాకయున్నట్టి యీరసోత్తర ప్రబంధమును సయితము ఎల్లవారికిని సుబోధంబగునట్లు మద్విరచిత విపులవ్యాఖ్యానముతో ప్రకటింపుదును గాక యని తమ యీప్సితమును దెలియఁజేయుచు,—యథామతి పాఠనిర్ణయ వ్యాఖ్యారచనాది పరిక్లేశము వహించి సకల సౌకర్యసంపన్నంబుగా ఈ ముద్రణమును సమకూర్చినాఁడ.

కృతినాయక ప్రశంస.

ఏతత్కృతినాయకుఁడు క్రీ. శ. 1614–1630 సంవత్సరములలో తంజాపురీ సామ్రాజ్యము నేలిన రఘునాథరాయఁడు. ఇతని తాత చెవ్వప్పనాయఁడు, విజయనగరాధీశ్వరుండయిన కృష్ణదేవరాయల తమ్మునికి అచ్యుతదేవరాయనికి తోడల్లుఁడు. రఘునాథరాయఁడు గొప్ప విద్వాంసుఁడు, కళానిపుణుఁడు, స్వయము కవి, గ్రంథకర్త, మహాదాత, శేతయును. పెక్కులు సంస్కృత గ్రంథములును ఆంధ్ర ప్రబంధములును ఈతని యాదరంబున విరచింపఁబడినవి.

కవికవనప్రశంస.

ఈ చేమకూర వేంకటరాజకవీంద్రునికుల మేదో చరిత్ర శోధకులు ఇప్పటికిని నిర్ణయింప నేరకున్నారు; శూద్రుఁ డని యూహలు సేయుదురు.

ఈతని కవనమందు కవిత్రయ మతమునకు వెలి యగు ప్రయోగములు కలవు. వానిని ప్రాయికముగా ఆయాయితావుల వ్యాఖ్యలలో సూచించి యున్నాఁడను. అయినను ఇంచుక దిక్ప్రదర్శనము చేసెద.—

అత్త్వసంధి.—లేసెలంత-ఈబిడారు (I-195).

ఇత్త్వసంధి.—బంతనుక్ (I-102), బంతిది (II-107), తంద్రే (III-165), మఱఁదింత (III-170), విరివింటివాఁడవు (III-43).

క్త్వార్థకేకారసంధి.—అడిగిచ్చునో (I-59), అనవలసంటి (I-161), చూపిటు (II-202).

ఉదంతమునకు షష్ఠియందు నగాగమము రామి.—వాడుకు (I-134), సిగ్గుకు (II-30), మంతుకు (II-37).

స్వరలోపము.—ఏర్చి (II-187), చాల్నిలుఁడు (III-61).

షష్ఠీసమాసమున ఉదంతమునకు అజాదిపదము పరమయినప్పుడు నుగాగమంబు రామి.—వెన్నుని యన్నన్న (I-148).

దుష్ట సమాసము.—దినచల్వ (II-144).

ఆత్మనేపదమున నప్రయుక్తంబగు 'కొని' కి 'క' అను ప్రయోగము.—తెచ్చుక (I-45), ఊఁదుక (I-134), తప్పించుక (II-195), కట్టుక (III-154).

లఘ్వలఘు రేఫలకు మైత్రి.—

ఉ. శ్రీరస ... I తీఱునె ... (I-39).

క. కురువీర ... I కుఱువీర ... (I-145).

ఉ. రూపము తారతమ్యము నెఱుంగు ... (I-88).

ఇట్లు అటనట లక్షణోల్లంఘనము కావించినను ఇతఁడు కవనమందు కడుం గడుసువాఁడు.

వే. వేంకటరాయ శాస్త్రి.

విజయవిలాసము.

OFFICE OF THE REGISTRAR OF
12 APR 1911
MADRAS.

విషయసూచిక.

	పుట.
కృతిపతి కాశీర్వచనము	1
కృతిపతివంశావళి	5
కృతిపతిసామ్రాజ్యము	9
రఘునాథరాయఁడు ఈకృతి నందుట	22
షష్ఠ్యంతములు.	27
కథావతరణము	28
పురవర్ణన	29
చాతుర్వర్ణ్యవర్ణన	29
కోట	31
మేడలు	32
గుఱ్ఱములు	33
ఏనుఁగులు	33
బంట్లు	34
పౌరులు	34
మలయమారుతము	35
పుష్పలావికలు	36
పాత్రలు	36
విటులు	37
తోటలు	38
ధర్మరాజు	39
అర్జునుఁడు కథానాయకుఁడు	42
గదునియాగమనము	44
సుభద్రావర్ణనము	44
అర్జునుని తీర్థయాత్ర	49
గంగాస్నానము	50

	పుట.
ఉలూపికథ	54
హిమగిర్యాదిసేవ	77
ద్రాక్షారామాదిసేవ	79
చిత్రాంగదావివాహఘట్టము	81
చిత్రాంగదావర్ణనము	82
చిత్రాంగదపై అర్జునుని విరాళి	84
రాత్రివర్ణన	86
మలయధ్వజుఁడు అర్జునుని గౌరవించుట	90
ప్రథమాశ్వాసాంతము	92
వివాహార్థమై రాయబారము	95
అర్జునుఁడు చిత్రాంగదం బెండ్లియాడుట	97
రహఃక్రీడ	101
గర్భదోహదము	104
బభ్రువాహనజననము	105
సౌభద్రతీర్థము	106
అర్జునుఁడు ద్వారక కేఁగుట	116
రైవతకోత్సవము	119
రైవతకోత్సవమునకు సుభద్ర వచ్చుట	122
అర్జునుఁడు సుభద్రను వర్ణించుట	123
హలి అర్జునయతిని సందర్శించుట	128
సుభద్ర యతిశుశ్రూషకై నియమింపఁబడుట	129
శౌరి రుక్మిణీసత్యలకు అర్జును నెఱుకపఱుచుట	130
సుభద్ర యతిని శుశ్రూషించుట	132

	పుట.
సుభద్ర అర్జునవార్తను అడుగుట	141
సుభద్రకు అర్జునుఁడు తన్ను తెలుపుట	145
అర్జునుఁడు తన్ను పెండ్లియాడు మని సుభద్రను వేఁడుట	145
ద్వితీయాశ్వాసాంతము	156
అర్జునుని విరహతాపము	157
సుభద్ర వలవంతఁ గూరుట	163
వదినెలుసుభద్రను గుట్టెఱిఁగి మేలము లాడుట	166
శిశిరోపచారములు	169
మదనోపాలంభము	171
మలయానిలోపాలంభము	173
చంద్రోపాలంభము	174
	176

	పుట.
సుభద్రా వివాహఘట్టము	180
శివునికి జాతర	181
సుభద్రా వివాహము	181
సుభద్రార్జునుల పయనము	195
యాదవబలములు అర్జును నడ్డగించుట	197
యుద్ధము	200
విజయము	202
మార్గము	203
ఇంద్రప్రస్థ పురప్రదేశము	204
ద్వారకలో బలరామాదులసభ	205
ఇంద్రప్రస్థమునకు అరుగుట	209
ఇంద్రప్రస్థమున వైవాహికోత్సవము	211
అభిమన్యుని జననము	224
ప్రబంధాంతము	227

శ్రీ

విజయవిలాసము.

ప్రథమాశ్వాసము.

కృతిపతి కాశీర్వచనము.

శా. శ్రీ లెల్లప్పు డొసంగ, నీసకలధాత్రీచక్రమున్ బాహుపీ
ఠీలగ్నంబుగఁ జేయ, దిగ్విజయ మీఁ, డీకొన్నచందాన నే
వేళన్ సీతయు లక్ష్మణుండుఁ దను సేవింపంగ విల్ పూని చె
ల్వౌలీలం దగురామమూర్తి రఘునాథాధీశ్వరున్ బ్రోవుతన్. 1

1. ఒసంగన్ = ఇచ్చుటకు. ధాత్రీచక్రమున్ = భూమండలమును. బా... గన్ - బాహు = భుజమనెడు - పీఠి = ఆసనమందు - లగ్నంబుగన్ = తగులుకొన్నదానినిగా. చేయన్ = చేయుటకును. ఈన్ = ఇచ్చుటకును. డీకొన్నచందానన్ = పూనుకొన్నాఁడో యనురీతిగా (ఇది నాలవపాదమందున్న 'తగు' అనువిశేషణమునకు విశేషణము). విల్ పూని = ధనుస్సును ధరించి. చెలువు ఔ లీలన్ = అందమయిన విలాసముతో. ప్రోవుతన్ = రక్షించునుగాక.

తా.—రామమూర్తి, కోదండంబుం దాల్చియుండుటచే రఘునాథరాజునకు దిగ్విజయ మిచ్చుటకై కడంగినాఁడో యనునట్లుగాను, శ్రీయొక్క యవతారమయిన సీతాదేవితోఁ దాను గూడుకొనియుండుటచే ఆ రాజునకు సిరు లిచ్చుటకు తాఁ గడంగినాఁడో యనునట్లు గాను, సకల భూమండలమును మోచుచున్న శేషుని యవతారమయిన లక్ష్మణునితోఁ దాను కూడుకొనియుండుటచే ఆ రాజునకు సర్వభూమండలపరిపాలనాధికారము నొసంగుటకై కడంగినాఁడో యనునట్లుగాను, ఒప్పారుచున్నాఁడు. సీతాలక్ష్మణకోదండసమేతుఁడై యున్న యట్టి యారామమూర్తి రఘునాథరాజునకు పూర్వోక్తములయిన యామూఁడు ఫలములను ఇచ్చి రక్షించునుగాక.

ఉ. శ్రీకలకంఠకంఠియు ధరిత్రియు దక్షిణవామభాగముల్
గైకొని కొల్వ, వారిఁ గడఁకం గడకన్నులకాంతిఁ దేల్చి, తా
నాకమలాప్తతం గువలయాప్తతఁ దెల్పెడు రంగభర్త లో
కైకవిభుత్వ మిచ్చు దయ నచ్యుతు శ్రీరఘునాథశౌరికిన్. 2

ఉ. 'శ్రీరుచిరాంగి నీభవనసీమ ధ్రువంబుగ నిల్చి, నేలు దీ
ధారుణి నీవ.' యన్నక్రియ దక్షిణపాణి నెఱుంగఁజేయు శృం
గారరసాబ్ధి వేంకటనగస్థిరవాసుఁడు పూర్ణదృష్టి నెం
తే రఘునాథభూరమణదేవు గుణంబులఁ బ్రోవుఁ బ్రోవులన్. 3

2. కలకంఠ మనఁగా కోకిల - కలకంఠకంఠి యనఁగా కోకిలస్వరము వంటి స్వరముగల స్త్రీ - శ్రీ కలకంఠకంఠి=లక్ష్మియనెడు స్త్రీ. ధరిత్రి = భూమి. దక్షిణ వామ భాగముల్ = కుడి యెడమప్రక్కలను. కడఁకన్ = పూనికతో. ఆ కమలా ఆప్తతన్ = ఆ లక్ష్మీదేవిమీఁది యాసక్తిని - ఆ కమల ఆప్తతన్ = ప్రసిద్ధమయిన సూర్యత్వమును (తనకుడికన్ను సూర్యుఁ డగుటను). కువలయ ఆప్తతన్ = భూమండలమునకు (భూదేవికి) ఆప్తుఁ డగుటను.- కలువకు చెలికాఁ డగుటను (తనయెడమకన్ను చంద్రుఁ డగుటను). రంగభర్త = శ్రీరంగస్వామి. ఏక = ముఖ్యమయిన. అచ్యుతు = అచ్యుతరాజు కుమారుఁడయిన. రఘునాథశౌరికిన్ = (శౌరి యనఁగా విష్ణువు) విష్ణువువంటివాఁడయిన రఘునాథరాజునకు.

భా.— సూర్యుఁడు కమలములకు ఆప్తుఁడు, చంద్రుఁడు కలువలకు ఆప్తుఁడు, సూర్యచంద్రులు విష్ణుమూర్తికి కుడి యెడమ కన్నులు, శ్రీరంగస్వామి విష్ణుమూర్తి, శ్రీ భూదేవులు తద్భార్యలు. ఈ విషయముల నిట ననుసంధానము చేసికొనవలయును.

3. రుచిర అంగి = కాంతిమంత మయినదేహముగల స్త్రీ. భవనసీమన్ = ఇంటి ప్రదేశమందు. ధ్రువంబుగన్ = స్థిరముగా. ధారుణిన్=భూమిని. దక్షిణపాణిన్ = కుడిచేతిచే (అభయముద్రచేత). శృంగారరసాబ్ధి = శృంగార = శృంగారమనెడు - రస=రసమనెడు జలమునకు - అబ్ధి=సముద్ర మగువాఁడు (అపరిమిత మయిన శృంగారము కలవాఁ డనుట). వేంకట నగస్థిర వాసుఁడు=వేంకట మనుపర్వతమందు స్థిర మయిన నివాసము కలవాఁడు. ఎంతేన్ = ఎంతేనియున్=మిక్కిలి. భూరమణదేవున్=రాజాధిరాజును. ప్రోవున్ = రాశిని.

భా.— శృంగారరసమును చెప్పుటచేత శ్రీయుక్తుఁ డనియు, నగస్థిరవాసమును చెప్పుటచేత భూయుక్తుఁ డనియు తెలియుచున్నది. శ్రీభూయుక్తుఁడై యభయముద్రం

గీ. ధీయుతుఁ డటంచు నలువ దీర్ఘాయు వొసఁగి
కాయు రఘునాథవిభు వజ్రకాయుఁ గాఁగ;
వీరవరుఁ డని హరుఁ డత్యుదారకరుణఁ
జేయు నెప్పుడు విజయు నజేయుఁ గాఁగ. 4

మ. మొగుడుందమ్ముల విప్పు నప్పుడు రజంబుల్, జక్రవాళంపుఁ గొం
డగడిం దేఱుగ డైనపట్లఁ దమముల్, మందేహులం దోలి వా
సి గడల్గ్రాఁ దతియందు సత్త్వముఁ, బ్రకాశింపన్ద్రిమూర్త్యాత్మకుం
డగు తేజోనిధి వేడ్కఁ జేయు రఘునాథాధీశుఁ దేజోనిధిన్. 5

జూపుటచేత (వరుసగా) శ్రీ నీయింట స్థిరముగా నుండును, భూమిని నీ వేలుదువు, అని సూచిత మయిన దని కవిహృదయము.

4 ధీయుతుఁడు = బుద్ధితో కూడినవాఁడు - బుద్ధిమంతుఁడు. కాయున్ = (కాచున్ అనుటకు) రక్షించును గాక. వజ్రకాయున్ = వజ్రదేహుని. అత్యుదార = మిక్కిలి గొప్పదయిన. విజయున్ = జయించువానిఁగా. అజేయున్ = (అజయ్యున్ అనుటకు) గెలువరానివానిని. పూర్వము శివుఁడు విజయుని అనఁగా అర్జునుని వీరమునకు మెచ్చి పాశుపతాస్త్ర మిచ్చి అజయ్యుం జేసినట్లు - అని కవిహృదయము.

5. మొగుడుం దమ్ములన్ = ముకుళించుకొనియుండు తామరలను (తామర మొగ్గలను అనుట) - విప్పు నప్పుడు = వికసిల్లంజేయు సమయమున - (ప్రాతఃకాలమున ననుట), రజంబున్ = రజోగుణంబును (పుప్పొడియు అని యర్థాంతరము). చక్ర... గడిన్ = ప్రపంచమును చుట్టుకొని యుండున దైన చక్రవాళపర్వతముయొక్క సీమయందు - తేఱుగడ అయిన పట్లన్ = మఱుఁగుపడుట అగు సమయమందు - (అస్తమయ కాలమునం దనుట), తమమున్ = తమోగుణమును (చీఁకటియు అని యర్థాంతరము). మందేహులన్ = మందేహు లనెడి యసురులను, తోలి = పాఱఁదోలి, వాసి = బాగు, కడల్గ్రాను తతియందున్ = అతిశయించు సమయమున. సత్త్వము = సత్త్వగుణము (బల్మి యనియు). త్రిమూర్త్యాత్మకుండు = బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపుఁడు. తేజోనిధి = కాంతి పాఁతఱ. తేజోనిధిన్ = ప్రతాపమునకు చోటునుగా.

ఇచట - సూర్యుఁడు బ్రహ్మ రుద్ర విష్ణుస్వరూపుఁ డనియు, బ్రహ్మ రుద్ర విష్ణువులు రజ స్తమ స్సత్త్వ గుణప్రధాను లనియు, సూర్యుని ఉదయాస్తమయ కాలములందు మందేహాసురు లెదుర్కొందు రనియు, వారిని ద్విజదత్తము లగునర్ఘ్యోదకములు సంహరించు ననియు - ననుసంధించుకొనునది.

శా. మాద్యద్దంతిముఖార్చనానియమముం బాటించు నెల్లప్పుడున్,
సద్యఃపూర్ణఫలాప్తిచే మనుచు నంతర్వాణులన్, మామనో
హృద్యుం డౌ రఘునాథశౌరి, యని కూర్మిన్ సాటికిన్ బోటికిన్
విద్యాబుద్ధులొసంగి ప్రోతు రతనిన్ విఘ్నేశుఁడున్ వాణియున్. 6

శా. ప్రాగల్భ్యంబున విష్ణుశంభుమతముల్ పాటించి, సర్వంసహా
భాగంబందు సమప్రధానగతి యొప్పన్, రాజలోకంబులోఁ
దా గణ్యుం డని యచ్యుతేంద్ర రఘునాథ క్షోణిభృన్మౌళికిన్
శ్రీగౌరుల్ సమకూర్తు రాహవజయశ్రీ గౌరులన్ నిత్యమున్. 7

మ. ప్రకటశ్రీహరియంఘ్రిఁ బుట్టి, హరుమూర్ధం బెక్కి, యాపాదమ
స్తకమున్ వర్ణన కెక్కుదేవి సహజోదంచత్కులోత్పన్న నా

6. మాద్యత్ దంతి ముఖ అర్చనా నియమమున్ = మదించుచున్న యేనుఁగుల మొగములయొక్క పూజయనెడు వ్రతమును (దంతిముఖ=గజాననునియొక్క - అనఁగా విఘ్నేశ్వరునియొక్క అనియు). సద్యః పూర్ణ ఫల ఆప్తిచేన్ = అవిలంబితముగా నిండు ప్రయోజనముయొక్క ప్రాప్తిచేత (అవిలంబముగా నిండుగా నిచ్చి యనుట), అంతర్వాణులన్ = విద్వాంసులను (లోపలి వాక్కులను అనియు), మనుచున్ = రక్షించును. మామనోహృద్యుండు = మాకు (విఘ్నేశ్వరునకును సరస్వతికిని) మనస్సునకు ప్రియుఁడు. కూర్మిన్ = ప్రేమచేత. రాజులు ఏనుఁగు మొగమును పూజించుట యాచారము.

7. ప్రాగల్భ్యంబునన్ = నేర్పుచేత. సర్వంసహా భాగంబందున్ = భూతలమందు. సమ ప్రధానగతి = తుల్య ప్రముఖ మయిన ప్రచారము (తుల్యగౌరవముతో చెలఁగుట). లోకంబులోన్ = సమూహములో. క్షోణిభృత్ మౌళికిన్ = రాజశ్రేష్ఠునికి. శ్రీగౌరుల్ = లక్ష్మియు పార్వతియు, ఆహవ జయ శ్రీన్ = యుద్ధమందలి గెలుపు సంపదను. గౌరులన్ = ఏనుఁగులను. నిత్యమున్ = సర్వదా.

భా.— రఘునాథరాజునకు విష్ణుమతమును గౌరవించినందులకు శ్రీ ఆహవజయశ్రీని, శంభుమతమును పాటించినందులకు గౌరి గౌరులను, సమకూర్తు రని భా.

8. అంఘ్రిన్ = పాదమందు. హరు మూర్ధంబు ఎక్కి = శివుని తలయందు నెలకొని (శివునికి మిక్కిలి ప్రియురాలై యనుటయు). ఆపాదమస్తకమున్ వర్ణన కెక్కు = దేహ మాద్యంతమును పొగడ్త నొందునట్టి (హరిపాదమునుండి హరమస్తకమువఱకుం గల యది యని పొగడ్త నొందినట్టి యనియు). దేవి = గంగాదేవి. సహజ ఉదంచత్ కుల

యకరత్నం బని యచ్యుతేంద్రరఘునాథాధీశ్వరస్వామికిన్
సకలైశ్వర్యములున్ నిజేశువలనం దాఁ గల్గఁగాఁ జేయుతన్. 8

కృతిపతి వంశావళి.

క. ఆరాజశేఖరుఁడు ప్రియ
వారిజముఖి తోడుగాఁగ వర్ధిలు విమల
శ్రీరుచిరవంశమున ధా
త్రీరంజనసుకృతి చెవ్వ నృపతి జనించెన్. 9

క. ఆచెవ్వనృపాలాగ్రణి
యాచంద్రార్కముగఁ గాంచి నరుణాచలవృ
ద్ధాచలములఁ గట్టించె మ
హాచతుర సమీర గోపురావరణంబుల్. 10

గీ. అవి నచ్యుతరాయల దేవి యైన
తిరుమలాంబకు ననుజ యై తేజరిల్లు
మూర్తమాంబను బెండ్లి యై కీర్తి వెలయఁ
చెవ్వవిభుఁడు మహోన్నత శ్రీఁ జెలంగె. 11

ఉత్పన్న నాయక రత్నంబు = తనతోఁబుట్టి వెగడుచున్న జాతియందు జనించిన రాజశ్రేష్ఠుండు (గంగయు శూద్రులును విష్ణుపాదోద్భవులు గావున ఆమెకు వారిజాతి తోఁబుట్టు వయినది). నిజ ఈశువలనన్ = తనపతి యగు నీశ్వరునివలన.

9. ప్రియ వారిజముఖి = ప్రియ భార్య. తోడు = సహధర్మచారిణి. విమల శ్రీ రుచిర వంశమునన్ = ఉత్కృష్టమయిన సంపదచేత కాంతిగలదైన కులమునందు. ధాత్రీ రంజన సుకృతి = భూమిని సంతసింపఁజేయుటచేత పుణ్యవంతుఁడైన.

10. ఆ చంద్ర అర్కముగన్ = చంద్రసూర్యు లున్నంతవఱకు నుండునట్లుగా. కాంచిన్ = కంచియందును. మహా చతుర సమీర గోపుర ఆవరణంబుల్ = మిక్కిలి పనితనముగల గాలిగోపురములను ప్రాకారములను.

11. అచ్యుతరాయలు— కృష్ణదేవరాయలతమ్ముఁడు. అనుజ=చెల్లెలు.

క. ఆ మూర్తమాంబ కఖిల మ
హీమండలనాథుఁ డచ్యుతేంద్రుఁడు సుగుణో
ద్దాముఁడు జన్మించెం; ద
ద్భూమీపతి రంగధాము పూజన్ మించెన్. 12

శా. శ్రీరంగేశుఁడు వచ్చి యచ్యుత ధరిత్రీభర్త యై భాగ్యరే
ఖారూఢిన్ విలసిల్లి తాన తనకుం గైంకర్యముల్ చేసెఁ గా;
కేరా జైనను జేయఁగాఁ గలిగెనే యిట్లీవిమానం బహా!
భూరిస్నిగ్ధముగా, మహామణిమయంబుల్ గాఁ గిరీటాదులున్! 13

చ. గెలిచినగెల్పు, లర్థితతికిన్ దిన మిచ్చిన యీవులన్ వహుల్,
తలఁచిన విక్రమార్కు లొక లక్షయుఁ గర్ణులు కోటియుం గదా
కలిగిన నీకు వత్తు రనఁగాఁ దగు సాహసదానసద్గుణం
బులు ధరయందుఁ బుట్టఁగనె పుట్టిన యచ్యుతభూమిభర్తకున్. 14

శా. వీరాగ్రేసరుఁ డర్థిపోషణగుణావిర్భూతభాస్వద్యశో
ధౌరేయుండు మణీతులాదిక మహాదానావళుల్ సేయఁ దా
నారా మార్గము వెట్టినట్టి ఘనుఁ డాహా లోకమం దచ్యుత
క్ష్మారాణ్మౌళి యొనర్చుపుణ్యమహిమల్ శక్యంబె లెక్కింపఁగన్! 15

12. రంగధాము = శ్రీరంగనాయక స్వామియొక్క.

13. భూ...గాఁగన్ — భూరి = బంగారముచేత - స్నిగ్ధము గాఁగన్ = దట్ట మగునట్లు గాను.

14. గెల్పులు = జయములను. అర్థితతికిన్ = యాచకసమూహమునకు. ఈవులన్ = దానములయందలి. వహుల్ = విధములను. అనఁగాన్ తగున్ = అన వచ్చును. సాహస దాన - సాహసమందు విక్రమార్కులును దానమందు కర్ణులును అని క్రమము.

15. వీర అగ్రేసరుఁడు = వీర శ్రేష్ఠుఁడు. అర్థి పోషణ గుణ ఆవిర్భూత భాస్వత్ యశః ధౌరేయుండు = యాచకులను ప్రోచుటయను గుణముచేత పుట్టిన ప్రకాశముగల కీర్తిని మోచువాఁడు (అర్థిపోషణచేత కీర్తినొందినవాఁ డనుట). మణీతులా - తన తూనికకు సమానముగా తులలో మణులను దూఁచి వానిని యాచకుల కిచ్చెడు దానము మణీతులాదానము. ఆవళుల్ = పరంపరలు. క్ష్మారాట్ మౌళి = రాజ శ్రేష్ఠుఁడు.

క. ఆపుణ్యఫలంబుగనె ద
యాపాథోరాశి యైన యల యచ్యుత భూ
మీపతికిన్ రఘునాథ
క్ష్మాపాలుం డుదయ మయ్యె జైవాతృకుఁ డై. 16

ఉ. పుట్టిన దాదిగాఁ దనదు పుణ్యమె దాదిగ, వైరిభూమిభృ
ద్ఘట్టమదంబు దా దిగ, సదాదిగధీశనుతప్రతాపుఁ డై,
పట్టమహాభిషేక బహుభాగ్య ధురంధరుఁ డై, యయోధ్య య
న్పట్టణ మేలుసామియొ యనన్ రఘునాథవిభుండు వర్ధిలున్. 17

మ. రసికుం డౌరఘునాథు కీర్తిసతి యౌరా! తొల్త వాగ్బంధమున్
రసవాదంబును రాజవశ్యవిధి నేరంబోలుఁ ! గాకున్న, వె

16. దయా పాథోరాశి = కరుణా సముద్రుఁడు, జైవాతృకుఁ డై = చంద్రుఁడుగా (ఆయుష్మంతుఁడుగా అనియు).

17. దాది గన్=ధాత్రేయి కాఁగా - అనఁగా రక్షించుచుండఁగా. వైరిభూమిభృత్ ఘట్ట మదంబు = శత్రు రాజుల సమూహముయొక్క గర్వము. తాన్ దిగన్ = తాను (గర్వము) తగ్గిపోఁగా. సదా = ఎల్లప్పుడును. దిక్ అధీశ నుత ప్రతాపుఁడు = దిక్కుల యేలికలచేత (ఇంద్రాదులచే ననుట) కొనియాడఁబడిన తేజము కలవాఁడు. అయోధ్య...సామియొ = శ్రీరాముఁడో.

18. తొల్తన్ = బాల్యమందే. వాగ్బంధమున్ = ఎదిరినోట మాటరాకుండఁ జేయువిద్యను (ధావళ్యమందు సరస్వతిని జయించుటను). రసవాదంబున్ = వెల తక్కువలోహములను వెండిగాను బంగారముగాను మార్చువిద్యను (ధావళ్యమందు పాదరసముతో వాదించుట ననియు). రాజ వశ్య విధిన్ = రాజులను వశపఱుచుకొను విద్యను (ధావళ్యమందు చంద్రుని లోఁగొనుట ననియు). నేరంబోలు = నేర్చుకొన్నదికావలయును. వెక్కసపుం బ్రౌఢిన్ = మిక్కుటమయిన నిపుణతను. శేషఫణిన్ మూఁగన్ జేయన్ = వేయినోళ్లవాఁ డయినయనంతుని నోరెత్తనీకుండం జేయుటను (ధావళ్యమున శేషాహిని ఖించుటను ననియు). తారాద్రిన్ = వెండికొండను. ఉల్లసముల్ పల్కఁగన్ = పరిహసించుటను (ధావళ్యమున మించుటను అనియు). ఛత్త్రి చామర మహోలక్ష్ముల్ కనన్ = వెల్లగొడుగు వెల్లచామరము అనువానియొక్క గొప్పసిరులను పొందుటను (రాజచిహ్నము లగు ఛత్త్రిచామరములను ధావళ్యమున మించి యుండుటను ననియు).

క్కసపుం బ్రౌఢి వహించి శేషఫణి మూర్ధం జేయఁ, దారాద్రి ను
ల్లసముల్వాల్కఁగ, ఛత్త్రి చామరమహాలక్ష్ముల్గనన్ శక్యమే? 18

చ. నలువగ నెన్నునైన రఘునాథ నృపాలుఁడు గల్గఁగా, మహీ
స్థలి నిఖిలైకధర్మములుఁ దామరతంపరలై చెలంగెఁ, గొ
ల్లలుగ నశేషసజ్జనకులంబు సుఖంబు గనెన్, సమస్తవి
ద్యలు గస టెల్లఁ బాసి మెఱపై వెలవెట్టె సభాంతరంబులన్. 19

ఉ. శైలము లెక్కి, యష్ట మదసామజ మౌళుల మీఁదుగా మహా
కోలము వెన్ను దాఁటి పలుగొమ్ము మొనం బడి, సర్వదావిష

భా.—లోకములో ఎవతె యేని విద్యావంతురాలు ముందుగానే వైరివాగ్బంధన విద్యను రసవాదవిద్యను రాజవశ్యవిద్యను నేర్చి, అనంతరము దంటతనము మెఱసి గొప్ప గొప్పపండితులను వాదమున నోరెత్తనీకుండ చేసి యోడించి, తాను బంగారము సేయు నేర్పిరి గావున వెండిని తిరస్కరించి, రాజులను మెప్పించి, ఛత్త్రిచామరశ్రీలను పొందుట యెట్టిదో అట్టిదిగా, ఈ తేని కీర్తియొక్క వృత్త మున్న దని సాదృశ్యము.—ఈతని కీర్తి సరస్వతీ పాదరస చంద్ర శేషాహి కైలాస చ్ఛత్త్రి చామరములకన్న ధవళమై యున్న దనియు, ఎల్లలోకములందు వ్యాపించిన దనియు భా.

19. నలువగ నెన్నునైన = బ్రహ్మదేవునిం గాఁ దలంప దగినట్టి. నిఖిల ఏక ధర్మములు - నిఖిల = సకలమైన - ఏక = ముఖ్యమయిన - ధర్మములు = వైదిక కర్మలు. తామరతంపరలు = అభివృద్ధి నొందినట్టివి. కొల్లలుగన్ = అవారిగా. సజ్జనకులంబు - సజ్జన = సాధుజనులయొక్క (సత్ అనఁగా సత్యమునుం గావున సత్యము పల్కు జనుల యొక్క యనియు). కులంబు = సమూహము. కసటు = మాలిన్యము. మెఱుపు ఐ = ప్రకాశ మొంది.

తా.—ధర్మము వేదాధీనము; వేదము బ్రహ్మాధీనము; బ్రహ్మ కమలాసనుఁడు, సత్యలోకవాసి, విద్యలకు దేవత యైన సరస్వతికి పతి. కావున ఆ బ్రహ్మవంటివాఁ డయిన రఘునాథరాజు రాజ్య మేలుచుండఁగా, ధర్మములు తామరతంపరలై, సత్యమాడు జనులకు సుఖము గలిగి, సకలవిద్యలకును ఆ రాజుసభయందు మెఱుఁగు గలిగి, ఆవిద్యలు గలవారికి బహుమానములు దొరకినవి.

"వేదా దేవ పరిజ్ఞాతో ధర్మ ఇ త్యుక్తవాన్ మనుః." బృహస్పతిః.
"సత్యే సాధౌ విద్యమానే ప్రశస్తేఽభ్యర్హితే చ సత్." అమరః.

జ్వాలలు గ్రమ్ము శేషు తల ఛాయను ఱొమ్ముడక వచ్చి, కూడె నా,
భూలలితాంగి కెంతవల పో రఘునాథనృపాలమౌళి పైన్! 20

కృతిపతి సామ్రాజ్యము.

సీ. రత్నాకరాంతోర్వరావిహారుం డౌట
నగ్రహారము లసంఖ్యముగఁ జేసె,
నమిత దానవినోది యగుటఁ గజ్యాంతర
భద్రకుంభీక్షణపరతఁ దనరె,
దక్షిణనాయకో త్తముఁ డౌట మేలైన
మలయజగంధిమండలము నేలె,

20. శైలములు=సప్తకులపర్వతములను. అష్ట మదసామజ మౌళుల మీఁదుగాన్= ఎనిమిది మదపుటేనుఁగుల (అనఁగా అష్టదిగ్గజముల) శిరముల పైగా. మహాకోలము = గొప్పపందియొక్క (ఆదివరాహముయొక్క). ఓడక = వెనుదివియక. భూలలితాంగికిన్ = భూసుందరాంగికి (భూదేవికి అనుట).

తా.—సప్తకులగిరులు, అష్టదిగ్గజములశిరములు, ఆదివరాహమువీఁపు, శేషుని తలలు - ఇవన్నియు భూమిని మోయుచుండునట్టివి. మదశబ్దముచే అపాయకరములని సూచితము. వాఁడి అనుటచే కత్తివాదరవోలె కాలిం జీల్చునది యని భా. 'కొమ్ము మొనం బడి' యనుటచే వరాహావతారమున విష్ణుమూర్తి భూమిని ప్రళయార్ణవమునుండి కోఱతో నెత్తుట సూచితము. పద్యమున - వలపుకత్తియ అత్యంతసాహసములు చేసి వలపుకానికడ కేఁగు తీరున- నని ధ్వని. శైలాదుల కన్నిటికి విశ్రాంతి యొసంగి రఘునాథరాజు భూమిని తనబుజమునం దాల్చె ననియు, అట్లనఁగా భూమిని అతఁడు చక్కఁగా పరిపాలించు చున్నాఁ డనియు భా.

21. (౧) రత్నాకర అంత ఉర్వరా విహారుండు = (రత్న = ముత్తెములకు- ఆకర=గనియైన) సముద్రము హద్దుగాఁగలదైన భూమిని ఏలువాఁడు. అగ్రహారములు= ఉత్తమమయిన ముత్తెపుంబేరులను (బ్రాహ్మణులయిండ్లవరుసలను). (౨) అమిత దాన వినోది= మిక్కుటమయిన (గజ) మదముచేత హర్షించువాఁడు. భద్ర కుంభి ఈక్షణ పరతన్=భద్రజాతి గజమును చూచుటయందు ఆసక్తుఁడగుటతో - (భద్ర=మంగళమయిన- కుంభి=దానధారకై యుంపఁబడిన జలకలశముయొక్క- క్షణ=ఉత్సవమందు- పరతన్= ఆసక్తుఁడై). (3) దక్షిణ నాయకోత్తముఁడు=దక్షిణదేశముయొక్క రాజేంద్రుఁడు-(అ

భరతవిద్యాధురంధరుఁ డాట రంగస్థ
లంబు రామాలంకృతంబు చేసె,
గీ. సారకర్ణాటసింహాసనాధిరాజ్య
భరణనిపుణ గుణోద్దండ బాహుదండ
జనిత సాపత్న్యసంవాదజయరమా మ
హీలలితకేళి రఘునాథ నృపతిమౌళి. 21

శా. రాజున్ భోగియు సౌమ్యుఁడున్ గవియు సర్వజ్ఞుండు నీడౌ ననన్
దేజఃప్రాభవవాగ్వివేక నయ భూతి శ్లాఘలన్ మించు నా;
రాజున్ భోగియు సౌమ్యుఁడున్ గవియు సర్వజ్ఞుండు నెబ్భంగులన్
యోజింపన్ రఘునాథభూరమణవర్యుండే ధరామండలిన్. 22

నేక కాంతలయందు నేకరీతిగా అనురాగము చూపువాయకోత్తముఁడు). మలయజ గంధి మండలమున్ = చందనపరిమళము గలిగినట్టి దేశమును - చందనము దక్షిణమందు మలయ పర్వతములోఁ బుట్టును గాన నిట్లు చెప్పుట - (మలయజగంధి = చందనగంధులగు స్త్రీల యొక్క - మండలమున్ = సమూహమును. (ర) భరత విద్యా ధురంధరుఁడు = నాట్యవిద్యావిశారదుఁడు (దశరథసుతుఁడగు భరతుని నేర్పునందు సమర్థుఁడు). రంగస్థలంబున్ = నాట్యప్రదేశమును (శ్రీరంగక్షేత్రమును). రామా అలంకృతంబు = స్త్రీలతో అలంకరింపఁబడిన దానినిగా (రామ = శ్రీరామవిగ్రహముతో - అలంకృతంబు = అలంకరింపఁబడినదానినిగా).

కర్ణాట సింహాసన అధిరాజ్య భరణ నిపుణ గుణ ఉద్దండ బాహుదండ జనిత సాపత్న్య సంవాద జయ రమా మహీ లలిత కేళి = కర్ణాటదేశపు గద్దియయందు రాజాధిరాజత్వమును వహించుటయందు నేర్పుగల గుణముచేత సమర్థమయిన దండమువంటి భుజముచేత పుట్టింపఁబడిన సవతితనపుఁ బోరాటముకలవారయిన జయలక్ష్మి భూదేవతలయొక్క ముచ్చటయగు క్రీడగలవాఁడు— ఎల్లరాజులను జయించి కర్ణాటరాజ్యము నేలినవాఁ డనుట. నృపతి మౌళి = రాజుల కిరీటమైనవాఁడు - రాజశ్రేష్ఠుఁ డనుట.

22. రాజున్ భోగియున్ సౌమ్యుఁడున్ కవియున్ సర్వజ్ఞుండున్ ఈడు = చంద్రుఁడును శేషుఁడును బుధుఁడును శుక్రుఁడును ఈశ్వరుఁడును సాటి. తేజః ప్రాభవవచః వివేక నయ భూతి శ్లాఘలన్ = కాంతి గడుసువాక్కు తెలివి నీతి ఐశ్వర్యము వీనితలని పొగడ్తలచేత-ఇంతవఱకుంగల క్రమాలంకారముం గనునది. రాజున్ భోగియున్ సౌమ్యుఁడున్ కవియున్ సర్వజ్ఞుండున్ = ఏలికయు భోగములుగలవాఁడును మంచివాఁడును గ్రంథకర్తయు సర్వము తెలిసినవాఁడును. యోజింపన్ = ఆలోచింపఁగా

సీ. అరిదిసింగపుఁబల్లమమరించె నేరాజు
  మేలుఁదేజికిఁ బదివేలు సేయఁ,
జికిలిబంగరుదిండ్ల పికిలికుచ్చుల యంద
  లం బెక్కె నేరాజు లక్ష సేయఁ,
గనకమయంబుగాఁ గట్టించె నేరాజు
  సాటి లేనినగళ్లు కోటి సేయఁ,
గంఠమాలిక మొదల్గాఁ బెట్టె నేరాజు
  గొప్పసొమ్ములు పదికోట్లు సేయ,
గీ. నతఁడు ప్రభుమాత్రుఁడే? బహుళాగ్రహార
  నిత్యసత్త్ర మహాదాన నికర పోషి
తాహిమాచలసేతు ద్విజాభిగీర్ణ
  పుణ్యవిభవుండు రఘునాథభూవిభుండు. 23

చ. త్రికరణశుద్ధి నచ్యుతుని శ్రీరఘునాథనృపాలు వైఖరిన్
సకలమహీసురావళికి సత్త్రము లెప్పుడుఁ బెట్టలేఁడ కా
యొకదొర, యందు లెక్క విని 'యొక్కొకనాఁటికె యింతరొక్క! మిం
తకుఁ దెగసాగెనా!' యనక తా ముద మందినఁ జాలు నెమ్మదిన్. 24

23 అరిది సింగపుఁ బల్లము = ఆశ్చర్యకరమయిన సింహచర్మనిర్మితమయిన జీనును. తేజికిన్ = గుఱ్ఱమునకు. పదివేలు = పదివేలవరహాలు. ... బహుల = పెక్కులయిన. నికర = సమూహముచేత. ఆ హిమాచల సేతు = హిమవత్పర్వతము మొదలుకొని రామసేతువువఱకును గల - (భరతఖండమం దెల్ల నున్నట్టి యనుట) - ద్విజ అభిగీర్ణ = బ్రాహ్మణులచేత కొనియాడఁబడిన.

24. త్రికరణ శుద్ధిన్ = (మనోవాక్కాయములనెడు) మూఁడుకరణములయొక్క నిర్మలత్వముతో (అనఁగా తలఁచినట్లు చెప్పి చెప్పినట్లు నడచుకొనుచు). వైఖరిన్ = వలె. మహీసుర ఆవళికిన్ = బ్రాహ్మణుల సమూహమునకు. పెట్టలేఁడ కా = పెట్టలేఁడు సరియే గదా. ఒకదొర = ఒక్కరా జయినను. అందున్ లెక్కన్ = ఆరఘునాథ రాయుని సత్త్రములయందలి (వ్యయ) సంఖ్యను.

సీ. అడుగుమాత్రమె కాక యంత కెక్కుడుగ నీఁ
జాలెనే యల బలి చక్రవర్తి?
యావేళ కటు దోఁచినంతమాత్రమె కాక
కోర్కె కెచ్చిచ్చెనే యర్కసూతి?
తూఁగినమాత్ర మిత్తు ననఁ గా కిచ్చె వ
చ్చినది కొమ్మనియెనే శిబివిభుండు?
కలమాత్ర మపు డిచ్చెఁ గాక కట్టడ గాఁగ
ననిశంబు నిచ్చెనే యమృతకరుఁడు?
గీ. వారి కేరీతిఁ బ్రతి సేయ వచ్చు నెల్ల
యర్థులఁ గృతార్థుల నొనర్చునట్టి యప్ర
తీపవితరణికి మహాప్రతాపతిగ్మ
ఘృణికి నచ్యుతరఘునాథనృపతిమణికి? 25

ఉ. తప్పులు వేయుఁ గల్గినను దాళును, నమ్మినవారిపట్లఁ దాఁ
జెప్పినమాట యూర్జితము సేయు, నొకం డొరుమీఁదఁ గొండెముల్
సెప్పిన వానికై మనవి చెప్పినరీతిగ నెంచు, నీడు గా
రిప్పటిరాజు లచ్యుతనరేంద్రుని శ్రీరఘునాథశౌరికిన్. 26.

25. (౧) అడుగుమాత్రమె=అడిగినంతయే - ఎక్కువకా దనుట (వామనమూర్తికి అంజ వేసినంతమాత్రమే ఇచ్చె ననియు). (౨) తోఁచినంత=మనస్సులో ఎంత ఇచ్చుటకు సంకల్పము కలిగినదో అంత - దోఁచినంత - ఇంద్రుఁడు కర్ణునికవచకుండలములను కైకొనుట దోఁచుకొనుటగా నిట చమత్కరింపఁబడినది. అర్క సూతి=సూర్యునినుండి జన్మముకలవాఁడు - కర్ణుఁడు. (౩) తూఁగినమాత్రము=తనశక్తికి వలనుపడినంతమాత్రము- తూఁగినమాత్రము= కాటాలో తూఁచినప్పుడు తనబరువునకు సమానమయినంతమాత్రము (పావురమును తఱుముకొని వచ్చినడేగకు తనదేహమాంసమును శిబిచక్రవర్తి యిచ్చినకథ నిట ననుసంధింపవలయును). (౪) కలమాత్రము=కలిగినంతమాత్రము (పదియాఱవభాగము మాత్రము). కట్టడగాఁగన్ = నియమముగా. అనిశంబున్ = సర్వదా - (నిశ కానివేళ యందు - అనగా పగటియందు).

అప్రతీప వితరణికిన్=ఎదురులేని యీవికలవానికి. మహా ప్రతాప తిగ్మ ఘృణికిన్=గొప్పతేజమునందు వేఁడి వెలుఁగయినవానికి.

26. దాళును = క్షమించును. ఊర్జితము సేయున్=నెఱవేర్చును.

సీ. ఆకారమున నలునంతవాఁ డౌనఁ గా,
హయసమ్యగారూఢి నంతవాఁడె;
యతిదయామతి రామునంతవాఁ డౌనఁ గా,
యసమానగురుభక్తి నంతవాఁడె;
యనృతోక్తి ధర్మజు నంతవాఁ డౌనఁ గా,
యన్నసత్త్రఖ్యాతి నంతవాఁడె;
యాలంబునఁ గిరీటియంతవాఁ డౌనఁ గా,
యమితనాట్యప్రౌఢి నంతవాఁడె;
గీ. రసికమాత్రుండె యంతఃపుర ప్రడీన
సార సారస్వ తాధార శారి కాసు
కవన కృతముఖ శుక కలా కలన హృష్ట
బుధజనాస్థాని రఘునాథభూమిజాని. 27

ఉ. మాటలనేర్పులా సరసమార్గములా కొలువుండురీతులా
పాటలగంధులా కళలభాగ్యములా బహుదానలీలలా

27. (౧) హయ సమ్యక్ ఆరూఢిన్ = గుఱ్ఱములను చక్కఁగా స్వారిసేయుట యందను (నలమహారాజు అశ్వహృదయ మను విద్యను నేర్చినవాఁడు). (3) అనృత ఉక్తిన్ = అసత్యము కాని మాటయందు - సత్యము పలుకుటయందు. ధర్మజు(ఁడు) = ధర్మరాజు. (౪) ఆలంబునన్ = యుద్ధములో. కిరీటి = అర్జునుని. నాట్యప్రౌఢిన్ — అర్జునుఁడు బృహన్నలగా నుండి విరాటరాజకొమారితకు ఉత్తరకు నాట్యవిద్యను నేర్పిన కథ నిట ననుసంధింపవలయును.

అంతః...స్థాని — అంతఃపుర = రాణిగార్లయొద్దనుండి - ప్రడీన = ఎగిరివచ్చినవియు - సార సారస్వత ఆధార = శ్రేష్ఠమయిన విద్యకు తావలములును - (అగు) - శారికా = గోరవంకలయొక్క - ఆశుకవన = తాత్కాలిక కవిత్వముచేత - కృతముఖ = (పలుకులందు) నేర్పరులయిన - శుక = చిలుకలయొక్క - కలా = విద్యను - ఆకలన = గ్రహించుటచేత - హృష్ట = సంతసించిన - బుధజన = పండితులుగల - ఆస్థాని = సభగలవాఁడు (రాణిగార్లచే గోరవంకలు శిక్షితములు, గోరవంకలవలన చిలుకలు నేర్చినవి, అని భా.) భూమిజాని = రాజు.

నాటకశాలలా యొకటన స్వాల దెన్నిటఁ జూడ నన్నిటన్
మ్మేటియుఁ గీర్తిలోలుఁడుఁ జుమీ రఘునాథనృపాలుఁ డిమ్మహిన్. 28

వ. అని రఘునాథమహీకాంతు ననంతశోభనగుణమ్ములలోనఁ గొన్ని
యభివర్ణించి. 29

గీ. నన్ను నడిపిన బహుళసన్మాన మెంచి,
యఖిలవిద్యావిశారదుఁ డగుటఁ గాంచి,
యవని నింతటిరా జెవ్వఁ డని నుతించి,
కృతు లొసఁగఁ గీర్తి కల దని మతిఁ దలంచి. 30

ఉ. తా రసపుష్టిమైఁ బ్రతిపదంబున జాతియు వార్తయున్ జమ
త్కారము నర్థగౌరవముఁ గల్గ ననేకకృతుల్ ప్రసన్నగం
భీరగతిన్ రచించి మహి మించిన నో, నిఁక శక్తు లెవ్వ ర
య్యా రఘునాథభూపరసికాగ్రణికిన్ జెవి సోఁకఁ జెప్పఁగన్? 31

మ. కలిగెంగా దనసమ్ముఖం బనియు, సత్కారంబు తాఁ జేయ నా
తల నెందే శిరసా వహింతు రనియుం, దాఁ గాక లే దెందు సా
ధులకుం దిక్కనియుం, దయన్ మనుపురీతు ల్గాక శక్యంబె వి
ద్యల మెప్పింపఁగ నచ్యుతేంద్రరఘునాథస్వామి నెవ్వారికిన్? 32

చ. అని గణియించి;—యైనను, గుణాంశ మొకించుక కల్గినన్ బళా
యను, నది గాక మిక్కిలి నిజాశ్రితపక్షము గల్గు, సత్కృపా
ఖని, యణుమాత్ర మైన నొకకానుక దెచ్చినఁ గొండగాఁ గనున్,
మనమున నచ్యుతేంద్రరఘునాథుఁడె శ్రీరఘునాథుఁ డెన్నఁగన్. 33

30. అవనిన్=భూమిలో. కృతులు ఒసఁగన్=గ్రంథముల సంకితముచేయుటచేత.

31. తాన్ = రఘునాథరాజు. రస పుష్టి మైన్ = శృంగారాది రసములు నిండి యుండునట్లుగా. జాతి=స్వభావము. వార్త=వృత్తి. ప్రసన్న = ప్రసాదగుణముగలట్టి యు - గంభీర=ప్రౌఢిగలిగినట్టియు.

32. సత్కా...రని = రఘునాథరాజు తాను ముందుగా గౌరవించినయెడల అనంతర మెక్కడికేఁగినను ఎల్లవారును గౌరవింపుచునే యుందు రను నభిప్రాయముగల వాఁడై. తాన్ = రఘునాథరాజు. మనుపురీతుల్ = పోషించువిధములు.

33. గణియించి—గణించినవాఁడు ఈ కవి.

క. కావున, నే నొనరించిన । యీవిజయవిలాస మనెడి కృతిరత్నంబుఁ
గేవలభక్తిని గానుక । గావించెద; నని నితాంత కౌతూహలి నై. 34

క. శుభవాసరమున నయ్యెడ । నిభరాజము ఖోపదా నిరీక్షేచ్ఛ మహా
విభవాభిరాముఁడై భా । వభవాకృతి భద్రపీఠ వాసోజ్జ్వలుఁడై. 35

సీ. కుందనంపుఁబసిండి కుల్లాయిఁజగలపైఁ
జౌకట్లనిగనిగ ల్చౌకళింప,
హురుముంజిముత్యాల యరచట్టపై గొప్ప
పతకంపుహారము ల్పరిఢవిల్ల,
వెలఁజెప్పరాని కెంపుల వంకజముదాడి
పీతాంబరంబుపైఁ బెరిమె నెఱప,
గబ్బిమన్నెకుమార గండపెండారంపు
జిగి పదాగ్రంబుపైఁ జెంగలింప,

గీ. దొరల మంత్రులఁ గవుల నాదరణసేయు
కరముకంకణకాంతి నల్గడల నిండ

34. నితాంత కౌతూహలిన్ = మిక్కుటమయిన కోరిక కలవాఁడను.

35. ఇభరాజ ముఖ ఉపదా నిరీక్షా ఇచ్ఛన్ = ఉత్తమగజములు లోనగు కానుకలను పరికించుటయందలి కోరికచేత. అభిరాముఁడు = ఒప్పుచున్నవాఁడు. భావభవ ఆకృతిన్ = మన్మథుని యాకారముతో. భద్ర పీఠ వాస ఉజ్జ్వలుఁడు = శుభమయిన యాసనమందు (లేక - సింహాసనమందు) కూర్చుండుటచేత వెలుఁగు వాఁడు.

36. (౧) కుందనంపుఁబసిండి = మేల్మిబంగారపు. జగలపైన్ = కాంతులమీఁదికి. చౌకట్లు = చెవులపోఁగులయొక్క. చౌకళింపన్ = దాఁటుచుండఁగా. (౨) హురుముంజి = హురుముంజిదేశమునఁబుట్టిన (అచ్చటిముత్తెములు శ్రేష్ఠములు) - ముత్యాల = ముత్తెములు అంటఁగుట్టిన - అరచట్టపైన్ = అరచొక్కామీఁద, పరిఢవిల్లన్ = వ్యాపింపఁగా. (3) వంకజముదాడి = వంకరకటారి. పెరిమెన్ = అతిశయమును. నెఱపన్ = వ్యాపింపఁ జేయుఁగా. (౪) గబ్బి మన్నె కుమార గండ పెండారంపుజిగి = గర్వితులయిన మన్నెరాకొమరులయొక్క జేత (యుని తెలుపుటకై బిరుదుగా ధరించినట్టి) యందెయొక్క కాంతి. చెంగలింపన్ = దుముకుచుండఁగా.

నిండుకొలువుండెఁ గన్నుల పండువుగను
శ్రీవిజయరఘునాథ భూవిభుండు. 36

గీ. అట్టు లొడ్డోలగం బున్న యవసరమున
వినయభయసంభ్రమంబులు నావెంటనంట
ననుఁ గృపాదృష్టిఁ జల్లఁగాఁ గనుచునుండ
సమ్ముఖమ్మున కరిగి యంజలి ఘటించి. 37

ఉ. ఏలికమాత్రమే మహిమ నీశ్వరుఁడే తలపోసి చూడ, నా
పాలిటి రామభద్రుఁ డని బంగరుఁబూవులఁ బూజ చేసి నేఁ
జాల నలంకృతిం బొసఁగు సత్కృతి కానుక చేసి కీర్తి భూ
శ్రీ లలితాంగులన్ వలవఁ జేసిన శ్రీరఘునాథశౌరికిన్. 38

ఉ. శ్రీరసభావముల్ వెలయఁ జెప్పి ప్రబంధము లెన్నియేని మీ
పేరిట నంకితం బిడిన, బిడ్డల నెందఱఁ బేరుపెట్టినన్,
దీరునె మీఋణం? బయినఁ దెచ్చితిఁ గాన్క పరిగ్రహింపు మ
య్యా రఘునాథభూపరసికాగ్రణి, మామకకావ్యకన్యకన్. 39

సీ. ఘోటక ఖుర పుట క్షుణ్ణ ధరా జాత
పాంసువు పై నల్లభంబు గాఁగ,
భటసింహ విక్రమోద్భట సింహనాదముల్
స్వస్తివాదంబుల చంద మొందఁ,

కరము కంకణ = చేతి కడియముయొక్క.

37. ఒడ్డు ఓలగము = నిండు సభ. సంభ్రమంబు = తొట్రుపాటు. అంజలి ఘటించి = చేదోయి మోడ్చి.

38. ఏలిక = రాజు. ఈశ్వరుఁడే = శివుఁడే. అలంకృతిన్ = శబ్దాలంకారముల తోను అర్థాలంకారములతోను (నగలతో ననియు). కీర్తి భూ శ్రీ లలితాంగులన్ = కీర్తి భూదేవి శ్రీదేవి యను సంగవలను - వలవఁ జేసిన = తన్ను కామించునట్లు చేసిన - కీర్తి పొంది రాజ్య మేలుచు సిరిగలవాఁడై యున్న - అనుట.

39. మామక = నాదయిన.

40 పెండ్లికి బోవువారి మేలుకట్టుక్రింద స్వస్తివాచనంబులతో, భేరీతాడన ముతో, మొగంబున కౌతుకముతో తరలిపోవు కన్నియం గైకొనివచ్చును. రఘునాథ

బదిదిక్కు లొక్కటఁ బగిలి బీటలువోవు
 భేరీనినాదముల్ బూరటిల్ల,
విజయ సమారబ్ధ వేళ కౌతుకమున
 మొగమున గరువంపు మురువు దోఁప,

గీ. నార! పెండ్లికి నేఁగిన ట్లనికి నేఁగి
 యక్షతంత్రంబు లివి యేటి లక్ష యనుచు
 రేకమోవక గెల్చుట నీకె చెల్లు
 సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 40

సీ. ఎంచి రంటివి గాని యీసారి గట్టిగాఁ
 దెగుఁ గార్య మనువార్త దెలుప వైతి,
మించి రంటివి గాని మేదిని యదరంగ
 నడిచె సైన్యం బని నుడువ వైతి,
వంచి రంటివి గాని యాభీలతరభటో
 ద్భటసంగరంబు సన్నిహిత మనక వైతి,

రాజు ఆతీరున నే యుద్ధమున కేఁగి జయలక్ష్మిం గైకొని వచ్చెను. ఆపాదృశ్యఘుయొక్క వివరణము పెద్దపాదములందు చెప్పఁబడియున్నది.—

(౧) ఘోటక...పాంసువు=గుఱ్ఱముల గొరిజ డొప్పలచేత(త్రొక్కి)=చూర్ణీకరింపఁబడిన భూమినుండి పుట్టిన ధూళి. ఉల్లభంబు=మేలుకట్టు. (౨) భట...నాదముల్=బంటుదంటలయొక్క పరాక్రమముచే వెక్కసమయిన సింగపు బొబ్బలు. (౩)విజ...మున=గెలుపుచేత ఆరంభింపఁబడిన యుత్సాహముయొక్క కుతూహలముచేత. గరువంపు మురువు = గర్వముయొక్క సొంపు.

అనికిన్ = యుద్ధమునకు. అక్షతంత్రంబులు =పాచికల (అనఁగా జూదపు) ట్టక్కులు. ఇవి = ఈయుద్ధపు మొగ్గరములు. రేకమోవక = అవలీలగా. సమరనిశ్శంక = యుద్ధములో జంకులేనివాఁడా. సాహసాంక = సాహసమే భూషణముగాఁ గలవాఁడా.

41. (౧)'ఎంచిరి='రఘునాథరాజు గారు మీదోషమును ఎంచినారు' అని చారుఁడు చెప్పినమాటను - 'అంటివి గాని' అని ఆయాయహితవీరులు అనువదించి 'తెలుపవైతి' - అని వారిని నిందించుచున్నారు; ఇట్లే కడమపాదములందును ఉత్ప్రేక్షయు తెలియఁగవలయును. కార్యము తెగుట = పని తీరుట - అనఁగా మాకు దండన యగుట. (౨)మేదిని=భూమి. నుడువవైతివి=పలుకవైతివి.(౩) ఆభీలతర భట ఉద్భట సంగరంబు=

మొగిసి రంటివి గాని ముకుటము ల్తెగి రాజ
    శేఖరుల్ పడుట నూ చింప వైతి,
గీ. వసుధ నీధాటి కెరవాఱు నహితవీరు
    లదరుసను మాట వెడలక బెదరి పల్కు-
చారుఁ గని నేర మెంతురు సారెసారె,
    సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 41
సీ. భిన్నకటంబు లై పేరు పెంపును లేక
    గంధనాగంబు లెక్కడ నడంగె?
బాహ్లీక శక సింధు పారసీకోద్భవ
    హయఘట్ట మేగొందియందు డిందెఁ?
బోటుగంటులఁ దూటి పోవు దారుణమైన
    మాస్టీలగమి యెందు మ్రగ్గి పోయెఁ?
గర్వంబు మేనులు గన్నట్టు లుండెడు
    దొరలయామిక లెందుఁ దొలఁగి పోయెఁ?
గీ. బరుల పాళెంబు లీరీతిఁ బన్న మొంద,
    మాయ వన్నను నీఖడ్గ మంత్రవాది;

కడుభయంకరమైన బంట్లయొక్క యుదగ్రమయిన యుద్ధము (సంభవించును) (౪) మొగిసిరి=కలిసిరి. ముకుటముల్ = కిరీటములు. రాజశేఖరుల్ = గొప్పరాజులు.

ధాటికి = దాడికి. ఎరవాఱు = పరతెంచుగ నట్టి - అహితవీరులు=శత్రుశూరులు. అద...చారుల=శస్త్రముచేత నోట మాట రాక వెలుమడు 'ఎంచిరి' 'మించిరి' 'అంటిరి,' 'మొగిసిరి' అని పల్కుచున్న వారిని.

౪౨. నీవు నీకత్తి వ్రేటులచేత ఎదిరిదొరల గజ తురగ పదాతి సైన్యములను మంత్రవాదిచేత నీవా యనునట్లు క్షణములో అవలీలగా రూపుమాపి వారి యహంకారము ణించి వారిని జయించితివి అనుట.—(౧) భిన్నకటంబులు = చీలిన చెక్కిళ్లుగలవి. గంధనాగంబులు = మదపుటేనుఁగులు. (౨) బా...క=బాహ్లీక శక సింధు పారసీకదేశముల యందు-ఉద్భవ=పుట్టువుగలదైన-హయ = గుఱ్ఱములయొక్క-ఘట్టము = సమూహము. (౩) మాస్టీలగమి=శూరుల సమూహము. మ్రగ్గి=అణఁగి. (౪) ఆమికలు=అహంకారములు.

పాళెంబులు = చిన్న పట్టణములు. బన్నము = భంగమును. ఖడ్గ మంత్రవాది=

గెలిచినను నేటి మే లైన గెలుపు గంటి!
సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 42

సీ. రంభ వాకిటను దోరణములు గట్టెడు
తీవర మొకకొంత డీలుపడియె,
మేనక యింటిలో మేల్కట్లు సవరించు
సంరంభ మొకకొంత సడలువాఱె,
గనకాంగి యింటిలోఁ గర్పూరవేదికల్
సవరించు టొకకొంత జాగుపడియె,
హరిణి బంగరుమేడ నరవిరిసెజ్జలు
నిర్మించు టొకకొంత నిలుక డయ్యె,
గీ. మబ్బుగొబ్బున నీశౌర్య మహిమ వినక
తెగువతోడుత నెదిరించి తిరిగి విఱిగి
పాఱిపోయిన మన్నీల పాటు సూచి,
సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 43

సీ. అతుల భూరి ప్రతాపార్క దీధితిచేత
గట్టిగాఁ గాఁకలు పుట్టు పిదప,

కత్తియను మాంత్రికుఁడు. ఏమి మేలైనగెలుపు = ఏమి న్యాయ్యమైన గెలుపును (మంత్రమాయలచేత నయిన గెలుపు అన్యాయ్యపుగెలుపు అని వ్యాజస్తుతి.)

43. రఘునాథరాజుతో మన్నీలకు పోరు పొసఁగఁగానే రంభాద్యప్సరసలు తమపొందుకై వీరస్వర్గమునకు పోరం దొరికిన వీరులు వత్తు రని తమయిండ్ల నలంకరింపం ద్వరపడిరి; ఆమన్నీలు పోరలేక విఱిగి పాఱుటం గాంచి ఆయలంకార ప్రయత్నమును మానిరి.—ఆవివరమును కవి వర్ణించుచున్నాఁడు.—

తీవరము = తొందర. డీలుపడియెన్ = తగ్గిపోయెను. సంరంభము = త్వర. సడలువాఱెన్ = మందగించెను. కర్పూరవేదికల్ = కప్పురపుటరంగులను. జాగుపడియెన్ = విలంబమొందెను. అర విరి సెజ్జలు = సగము వికసించినపూవుల పానుపులను. మబ్బుగొబ్బునన్ = అజ్ఞానాతిశయముచేత. మన్నీల = (ఎదిరి) దొరలయొక్క.

44. (౧) అతు...చేతన్ = సాటిలేని మిక్కుటంపు ప్రతాపము లనెడి (అర్క–దీధితి= సూర్యుని కాంతి) ఎండచేత. పిదపన్ = తరువాత. (౨) భూరి...చేన్ = ధ[illegible]

ఘోరారి గళ రక్త ధారాళవృష్టిచే
౬౬ నాని దుక్కికిఁ బదనైనపిదప,
హయ దట్ట ఖుర పుట హాల్యా ముఖంబున
నంతట దున్నిన యట్టిపిదప
మొలచిన నీకీర్తి మొలకలు తెలుపుగా
వెదపెట్టి పైరు గావించుపిదపఁ,
గీ. గాపు నిలుపవె బేతాళగణము నెల్ల;
నట్టిపట్టుల కరిగి నీ వరులఁ నోడె
పాటు చేసితి వనుట యేపాటి తలఁప?
సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 44

సీ. ఒకరు వ్రాయినదెస కొకరు వ్రావక పాఱ
నరివీరులకు దాహ గరిమ మించె,
గడగడ వడఁకి నల్గడల కేఁగక భీతిఁ
౬౪ జెందిన వారిపైఁ జెమట పుట్టె,

లయిన (అరి =) శత్రువుల కంఠముల నెత్తురనెడు తెంపులేని వానచేత. పదను = తడి. (3) హయ...బునన్ = గుఱ్ఱముల సమూహములయొక్క గొరిజల డొప్పలనెడు నాఁగటిగుంపులయొక్క మొనలచేత. (౪) తెలుపుగాన్ = దట్టముగా. వెద పెట్టి = విత్తనము చల్లి.

పట్టులకున్ = తావులకు. అరిగి = పోయి. అరులన్ ఓడపాటు చేసితి వనుట = శత్రువులను ఓడించి [illegible] పైరు [illegible] నీ వరులన్ ఓడపాటు చేసితివి = నీవు పైరుకావించిన [illegible] గావించి [illegible] నీవు [illegible] నీ [illegible] ఫల మయినపుణ్యమును అనుభవము [illegible] పైరు పండించి [illegible] శత్రుసంహార [illegible] చెప్పఁబడిన సామ్యమును సమగ్రముగా [illegible].

[illegible]

మున్నాడి యెలగోలు మూఁకలఁ బోట్లాడు
పరులపైఁ బాటలప్రభలు మీఱెఁ,
జేగ దెచ్చుక కొంత సిగ్గున నెదిరించు
రాజుల యొప్పు బీరము దొలంగెఁ,
గీ. దెగువతోఁ దుత ధరియించి తీవ్రకోప,
భరిత రూక్షాక్షి నియమిత ప్రభల పేర
నీవు ఘర్మార్క విస్ఫూర్తి నెఱపునప్పుడు,
సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 45
సీ. తలలు వీడఁగఁ బాఱు ధరణీశ్వరులఁ జూచి
యంటి వెన్నాడని యట్టిమహిమ,
పడిన యేనుంగుల ప్రక్కల కొదిగిన
రాజులఁ జూడని రాజసంబు,
జళిపించు చంద్రహాసములు పాఱఁగ వైచి
మ్రొక్కువారలమీఁద మొనపుకరుణ,
నెత్తురు గనుపట్టి హత్తినభీతిచేఁ
గలవరించినవారిఁ గాచుగరిమ,

(3) మున్నాడి = ముందుమిగిలి. ఎలగోలుమూఁకలఁ = ముందునడుచుబలములతో. పరులపైఁ = శత్రువులమీఁద - (శత్రువుల) దండులమీఁద అని యేని. పాటలప్రభలు = ఎఱుపుతోఁ గలిసిన యొట్టుకాంతులు. పరులపై...మీఱె—పోట్లచేఁ దొరఁగినరక్తముచే వైరులు ఎఱుపెక్కిరని భావము. (4) చేగ = చేవ. రాజుల = (ఎదిరి)దొరలయొక్క (చంద్రులయొక్క అనియు). ఒప్పు బీరము=సొంపును పరాక్రమమును.

తీవ్ర..పేరఁ = ఉగ్రమయిన కోపముతో నిండిన తీక్ష్ణమయిన కన్నులయందు బద్ధములయియున్న కాంతులనెడు వెపములచేత. ఘర్మ అర్క విస్ఫూర్తిఁ = వేసవి సూర్యుని ప్రకాశముతో. ధరియించి = తాల్చి. నెఱపు = వ్యాపింపఁజేసెడి.

46. వెన్నాడని = తఱుమని. మహిమ, రాజసము, కరుణ, గరిమ, కీర్తి—అను నివి రఘునాథరాయనివి. రాజసంబు = గర్వము. జళిపించు = తాము ఆడించుచున్న.

గీ. మెన్నఁ దనమీఁద బలముతో నెనసి మొనసి
విఱుగురాణువఁ బొమ్మను వీరవరుని,
కీర్తి గంటిమి జగదేక కీర్తనీయ
సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 46

రఘునాథరాయఁడు ఈకృతి నందుట.

క. అని విన్నవింపఁ జిత్తము। ననలొత్తఁ బరిగ్రహించి నాపై నింతిం
తనరానివత్సలత్వము। కనిపింపఁగ హర్ష భర వికస్వర ముఖుఁడై. 47
గీ. కల నయిన మిమ్ముఁ గాకన్యుఁ గొలువ నంటి;
కృతు లొకరి కీను, మీకె యంకితము లంటి;
పలికినప్రతిజ్ఞ చెల్లింప వలదె యిట్లు?
వాఙ్నియమరూఢి నీయంత వాఁ డిఁకేఁడి? 48
క. వాసించుఁ గవిత చెప్పిన, నీపర వో ప్రకట, భక్తివిశ్వాసంబుల్
నీసొమ్ములు,సామాన్యుఁడవే? సూర్యవరప్రసాది విజ్జగ మెఱుఁగన్. 49
క. ప్రతిపద్యమునందుఁ జమ
త్కృతి గలుగం జెప్ప నేర్తు, వెల్లెడఁ బెళుకౌ

చంద్రహాసములన్ = కత్తులను. మొనపు = పెంపువట్టి. హత్తిన = అంటిన.

47. ననలొత్తన్ = పుష్పింపఁగా - సంతసింపఁగా ననుట. పరిగ్రహించి = (నే నిచ్చినకృతికన్యను) స్వీకరించి. హ...డు = సంతోషముయొక్క పెంపుచేత వికసించుచున్న మోముగలవాఁడు.

48. మిమ్మున్—రఘునాథరాజును. ఈను = ఒసఁగను. వాఁడు ఇఁకన్ ఏఁడి (=ఎక్కడనున్నాఁడు). వాక్ నియమ రూఢిన్ = మాటయొక్క నిశ్చయముయొక్క స్థాపనయందు - పలికినప్రతిజ్ఞను నెఱవేర్చుటయందు అనుట

49. వాసి = శ్రేష్ఠము. ఇందున్ = మనోహరముగా నుండును. ఒకటన్ నీపర వోవు = (నీవు) ఎందును వెలితిపడవు.

50. ఎల్లెడన్ బెళుకౌ కృతిన్ అపారముగాన్ వింటిమి = అన్ని విధములు

కృతి వింటి మపారముగా,
క్షితిలో నీమార్గ మెవరికిఁ రాదు సుమీ. 50

గీ. క్షత్రధర్మస్థ కద నీకుఁ గలది మొదలఁ,
దమ్ములు సుతుల్ హితులు గూడ మమ్ముఁ గొలిచి,
తివుడు కృతియును జెప్పి మా కింపొనర్చి,
తొఁకటఁ గా వన్నిటను బ్రయోజకుఁడ వీవు. 51

గీ. అని సుధామధురోక్తుల నాదరించి,
మంజులపదార్థ భూషణాంబరకదంబ
కరి తురంగాది వాహనోత్కరము లిచ్చి,
న న్నసాధారణముగ మన్నన యొనర్చి. 52

చ. అభినవభోజరాజ బిరుదాంకుఁడు శ్రీరఘునాథశౌరికిఁ
శుభమతి నేలినందులకు నూడిద చేసితి నౌర, మిక్కిలిఁ
సభల గణింప మన్నన లొనర్చఁ ప్రబంధము, నింతయుత్తమ
ప్రభునకు నంకితం బొనరుపం గలిగెం గద యంచు వేడుకన్. 53

ఉ. ఆనతి యిచ్చెనా, యది శిలాక్షర; మెవ్వని నేని మెచ్చెనా,
వానిఁ గృతార్థుఁ జేయుఁ; బగవాఁ డయినన్ శరణంబుఁ జొచ్చెనా
యా నరు నేర మెంచక తనంతటివాని నొనర్చుఁ; నిచ్చెనా
యేనుఁగుపాఁడి; యీడు గలదే రఘునాథనృపాలమౌళికిన్ ? 54

యందును మెఱుఁగయిన కవనమును లెక్కలేక వింటిమిగాని.

52. సుధా మధుర ఉక్తులన్=అమృతమువలె తీపయిన మాటలతో. మంజుల పదార్థ = మనోహరములయిన వస్తువులు - భూషణ=ఆభరణములు - అంబర = వస్త్రములు - (వీని) కదంబ = సమూహము. కరి = ఏనుగులు. తురంగ=గుఱ్ఱములు. ఉత్కరములు = సమూహములు.

53. అభి...ఁడు = క్రొత్తభోజరాజు అనెడి బిరుదు చిహ్నము కలవాఁ డయిన. శుభమతిన్ = మంచిమనస్సుతో. నూడిద= కానుక. ప్రబంధమున్ నూడిద చేసితిన్ అని యన్వయము.

54. ఆనరున్ = ఆపురుషుని. ఏనుఁగుపాఁడి—అమిత మనుట.

ఉ. ఎందును విద్యలే యెఱుఁగ రెవ్వ; రెఱింగినఁ గొంతమాత్రమే;
యందును సాహితీరసమహత్త్వ మెఱుంగ; రెఱింగి రేని, యా
యంద మెఱుంగలే; రెఱిఁగి నప్పటికిన్, విని మెచ్చి యీయ; రె
న్నం దగు నచ్యుతేంద్రరఘునాథవిభుండె ప్రవీణుఁ డన్నిటన్. 55

సీ. ఏరాజుభుజశౌర్య మేదులఖానాది
వజ్రీలచెలిమికి వశ్యవిద్య,
యేరాజువిక్రమ సారంబు విద్వేషి
మహిమపలాయన మంత్రశక్తి,
యేరాజువీక్ష సమీహితకర్ణాట
రమ నాట్యవిద్యకు రంగభూమి,
యేరాజుచరితంబు వారాశివేష్టిత
మేదినీపతులకు మేలుబంతి,

గీ. యతఁడు చెలువొందుఁ జినచెవ్వ యచ్యుతేంద్ర
బహుజననపుణ్య పరిగణ్య ఫలనిభాత్మ

౫౫. సాహితీ రస మహత్త్వము = సాహిత్యపు రుచియొక్క గొప్పతనమునకు.

౫౬. (౧) ఇతనిభుజశౌర్యమును మెచ్చి ఏదులఖా౯ మొదలగు వజీర్లు ఇతనికి వశపడి రని భా. (౨) మంత్రప్రభావముచేతనుం బోలె ఇతనిపరాక్రమాతిశయముచేత శత్రువుల గొప్పతనము పటాపంచలై పోయినది. (3) వీక్ష = చూపు. సమీహిత = కోరఁబడిన - కర్ణాట రమ = కర్ణాటదేశపు రాజ్యలక్ష్మియొక్క. రంగభూమి = నాట్యస్థానము. ఇతనిచూపులో కర్ణాటరాజ్యలక్ష్మి ఆడుచుండెను అనుట. (౪) ఈయననడువడిని చూచి ఆప్రకారమే ఎల్లరాజులును నడుచుకొనుచుండి రనుట. వారాశి = సముద్రముచేత - వేష్టిత = చుట్టువారఁబడిన. మేలుఁబంతి = ఒరవడి.

చిన . . . త్ముండు = చినచెవ్వరాయని తనయుఁడైనయచ్యుతరాయనియొక్క అనేకజన్మముల పుణ్యములకు లెక్కింపఁదగిన (= లెక్కకుసరియయిన) ఫలముపొందు (నిభ =) మిషచేతనయినట్టి తనయొక్క కొడుకుతనముయొక్క సంతోషముతో నిండినమనస్సు గలయట్టి విష్ణుమూర్తి - అనఁగా విష్ణుమూర్తియే చినచెవ్వయచ్యుతరాయల యొక్క బహుజన్మపుణ్యములకు లెక్కకు తగినఫలమిచ్చెదు మిషముచే వానికి రఘునాథరాజరూప

పుత్త్రీభావ ప్రమోద సంపూర్ణ హృదయ
  పంకజాక్షుండు రఘునాథ పార్థివుండు. 56

సీ. సింహాసనము మాట శిథిల మాటలు విని
  గట్టిగా నిలుపఁ గంకణము గట్టెఁ,
గోటిసంఖ్యలు మీఱఁ గూర్చిన ధనరాశిఁ
  గొల్చువారల కిచ్చెఁ గొల్చువలెనె,
తుండీర పాండ్యాది మండలేశ్వరులపై
  దండెత్తి విడిసె నుద్దండమహిమ,
నేల యీనినయట్లు నిలిచిన వైరులఁ
  బంచబంగాళమై పాఱఁ దఱిమెఁ,
గీ. గర్వితారాతి మస్తక ఖండనోత్థ,
  రక్తధారానుషంగాతిరక్తధార
నిజకృపాణికఁ గావేరినీటఁ గడిగె,
  నిఖిలగుణశాలి రఘునాథ నృపతిమౌళి. 57

సీ. ఘన ఘనాఘనముల కాల సంకెలఁ బెట్టు
  పాండ్యుని వెన్నాడి పాఱఁ దఱిమెఁ,
దుండీరనాథుండు దురమునఁ బఱవంగఁ
  జూచి ప్రాణము దయఁ గాచి విడిచెఁ,

మున కొమరుఁడుగా జనించి అంతవానికి తాను పుత్త్రిఁ డయినందులకు మిగుల సంతోషముతో నొప్పుచున్నాఁడు.

57. (౧)కంకణము గట్టెన్=ప్రతిజ్ఞ చేసెను. (౨)కొల్చువారలకున్=సేవకులకు. కొల్చువలెన్=ధాన్యమువలె. (3)పాండ్యమును తుండీరమును మండలవిశేషములు. మండలేశ్వరులపైన్ = దేశాధిపతులమీఁదికి. (४) పంచబంగాళమై = పటాపంచలై.

గర్వి...ణికన్ = మదించిన (అరాతి=) శత్రువులయొక్క శిరముల కోఁతచేత (ఉత్థ=) వెడలిన నెత్తుటి (ధారా=) చాలుయొక్క (అనుషంగ=) సంపర్కముచేత మిక్కిలి యెఱ్ఱనయిన వాదరకలదైన తన కత్తిని.

58. (౧) ఘన...కాలన్.—ఘన=గొప్పవైన - ఘనాఘనముల=వర్షించుచున్న మేఘములయొక్క - కాలన్= కాళ్లకు. పాండ్యరాజొకఁడు మేఘముల కాళ్లకు సం

గయ్యాన వెనుకఁ ద్రొక్కనిరాజు లెదిరింపఁ
జేరిన రాజకౌశికులఁ బట్టెఁ,
బోరాడఁగా రాని వైరుల కోటలు
పంపులచే లగ్గపట్టి తివిచె,
గీ. నితఁడు సామాన్యుఁడే ధర నెంచి చూడ
విజయ నిస్సాణ రాణ నిర్విణ్ణ హృదయ
భీత రాజన్య సైన్య నిర్భీతి దాన
బిరుద నిజ పాణి రఘునాథ భిదురపాణి. 58

ఉ. ఇచ్చునెడన్ బదార్థ మడిగిచ్చునొ? తా గయసేయఁగా దనన్
వచ్చునొ? మించి యొక్కఁడన వచ్చినఁ దా నది యిచ్చగించునో?
యిచ్చిన నిచ్చెనే; సరగ నెవ్వరిపై దయచేసెఁ జేసెనే;
యచ్చతురాస్యుఁడుం దెలియఁడచ్యుతుశ్రీరఘునాథుచిత్తమున్. 59

షష్ఠ్యంతములు.

క. ఏతాదృగ్గుణ ఖనికిన్ । సీతాదృక్సోమ నాంఘ్రి సేవా ధనికిన్
శాతాసి కలిత బాహా । స్ఫీతాసిక విమత రాజ నిఖిలావనికిన్. 60

కెలలు వైచినాఁ డని హాలాస్యకథ. తతిమెన్— గమనము పోఁగొట్టినవానికి అతివేగ గమనము కలిగించె నని చమత్కారము. (౨) పఱవంగన్=పరుగెత్తుచుండఁగా. (3) చేరిన రాజకౌశికులఁ బట్టెన్—ఇక్కడ పాఠనిశ్చయము కనఁబడలేదు. రాజకౌశికులన్ = రాజేంద్రులను. (౪) పంపులచేన్ = (సేనా) భాగములచే. లగ్గ పట్టి = నిచ్చెన వేసి.

విజ...పాణి = జయ భేరీ ధ్వనికి డిల్లఁబోయిన యెదగల భయపడిన యూర్ధ్వాక్షిక్షితుల సైన్యములకు అభయమును ఇచ్చుటయను బిరుదుగలదైన తన చేయిగలవాఁడు. భిదుర పాణి = (భిదుర = వజ్రాయుధము - పాణి = కేలంగలవాఁడు) ఇంద్రుఁడు.

59. అడిగిచ్చును—క్త్వార్థకారసంధి. మించి=అతిక్రమించి. అన వచ్చినన్= ఈవల దని చెప్పనేని. సరగన్ = శీఘ్రముగా. చతురాస్యుఁడు = బ్రహ్మ (చతుః= నాలుగు - ఆస్యుఁడు = మోములుగలవాఁడు.)

క. సాక్షాన్మనోజునకు క్షో।దక్షమ రస భావ సుకవితా భోజునకున్
దాక్షిణ్య గణేయునకున్।దక్షిణ సామ్రాజ్య విభవ ధౌరేయునకున్.

క. సుస్థిర లక్ష్మీ మహిత మ।ణి స్థగిత గృహాంగణునకు నేపాళ నృపా
ల స్థాపన చణునకు సక।లాస్థాన ప్రణుత వర గుణాభరణునకున్.

క. కీర్త్యౌదార్యాధరితా।మర్త్య మహీరుహ సుధాబ్ధి మహికాఘృణికిన్
ధౌర్త్యవ దరి కరి సృణికిన్।మూర్త్యంబా గర్భ శుక్తి ముక్తామణికిన్.

60. (ఏతాదృక్=) ఇట్టి సుగుణములను గనియు జానకియొక్క-(దృక్=)నేత్రములను(మోహన=) వలపించెడుశ్రీరామమూర్తియొక్క-(అంఘ్రి=)చరణములయొక్క- కొలువుచేత ధనికుఁడును (ఆకొలువే ధన మనుట),(శాత=)వాఁడియైన (అసి=)కత్తితోఁ గూడుకొన్న (బాహా=) భుజమునందు (అన్వీత=) చేరినట్టి (ఆసిక=) ఉనికిగల శత్రురాజులయొక్క- సమస్త (అవనికిన్=) భూమిగలవాఁడును (శత్రురాజులను జయించి వారి రాజ్యముల నెల్ల తానే యేలుచున్నాఁ డనుట.)

61. మనోజుఁ డనఁగా మన్మథుఁడు. క్షో...జునకున్ = నలుఁగుడునకు (అనఁగా కఠినపరీక్షకు) ఓర్చునట్టి శృంగారాదిరసములును రత్యాదిభావములునుగల మంచికవనమందు భోజరాజు-(తత్తుల్యుఁ డనుట), దా...నకున్ = దయచేత గణింపఁదగినవాఁడును, ద...నకున్ = దక్షిణదేశాధిరాజత్వపు విభవమును వహించువాఁడును.

62. మిక్కిలి శాశ్వతమయిన సిరిచేత ఒప్పుచున్నదియు మణులతోఁ బొదుఁగఁబడినదియు (నగు) నింటి (అంగణునకున్=)ముంగిలిగలవాఁడును, నేపాల రాజును నెలకొల్పుటయందు నేర్పరియు, ఎల్ల (ఆస్థాన=)రాసభలయందు కొనియాడఁబడిన యుత్తమగుణములు ఆభరణములుగాఁ గలవాఁడును.

68. కీ...కిన్—కీర్తి = యశస్సుచేతను - ఔదార్య=ఈవిచేతను - అధరిత=క్రిందుసేయఁబడిన - అమర్త్య మహీరుహ=(దేవతరువు) కల్పవృక్షము - సుధా అబ్ధి=(అమృత సముద్రము) పాలసముద్రము - మహికా ఘృణికిన్ = (మంచుకిరణములందుఁగల) చంద్రుఁడును గలవానికి (ఈచెప్పినవానికన్న కీర్త్యౌదార్యములు కలవాఁ డనుట), ధౌ...కిన్ - ధౌర్త్య వత్ =(ధూర్తత్వము) వంచన కలవారయిన - అరి = శత్రువులనెడు - కరి = ఏనుఁగులకు - సృణికిన్ = అంకుశమయినవాఁడును, మూ...కిన్—మూర్త్యంబా = మూర్తమ్మయొక్క - గర్భ = కడుపనెడు - ముత్తెపుఁజిప్పయొక్క - ముక్తామణికిన్ = ముత్తెపుమణియు (ఆమెకడుపున జనించిన యుత్తముఁ డనుట.)

క. అఘటన ఘటనా చాతుర్య ఘనోద్ఘత కార్య నిర్వహణ ధూర్వహ ధీ
మఘవాచార్యున కచ్యుత। రఘునాథ వసుంధరాధిరాడ్వర్యునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన విజయవిలాసం
బను శృంగార ప్రబంధమ్మునకుఁ గథాక్రమం బెట్టి దనిన నైమిశారణ్య
మహర్షులకు రౌమహర్షణి యిట్లనియె. 65

—: కథావతారణము. :—

శా. చంద్రప్రస్తరసౌధ ఖేలనపర శ్యామా కుచద్వంద్వ ని
స్తంద్ర ప్రత్యహ లిప్త గంధ కలనా సంతోషిత ద్యోధునీ
సాంద్ర ప్రస్ఫుట హాటకాంబురుహ చంచ చ్చంచరీకోత్కరం
బింద్రప్రస్థపురంబు భాసిలు రమాహేలాకళావాసమై. 66

64. అ...కున్ = సమకూడనిదానిని సమకూర్చుటయందలి నేర్పుచేత గొప్ప
బెట్టిదములయిన పనులను సాధించు భారమును వహించునట్టి బుద్ధియందు ఇంద్రగురువు
(అనఁగా బృహస్పతియు), (అయినట్టి), వసుంధరా = భూమియొక్క - అధిరాట్ వర్యు
నకున్ = రాజాధిరాజ శ్రేష్ఠునికి.

65. అభ్యుదయ పరంపరా అభివృద్ధి కాన్ = శ్రేయస్సుల వరుసయొక్క పెంపు
కలుగునట్లుగా. రౌమహర్షణి = సూతుఁడు.

66.—చంద్ర...రంబు—చంద్రప్రస్తర = చంద్రకాంతమణులయొక్క - సౌధ=
మేడలయందు - ఖేలన పర = ఆటయందు ఆసక్తులైన - శ్యామా=నడిజవ్వనులయొక్క-
కుచద్వంద్వ = చనుఁగవలయందు - ప్రత్యహ=దినదినమును - లిప్త = పూయఁబడిన-
గంధ = పరిమళద్రవ్యములయొక్క - కలనా = ప్రాప్తిచేత - సంతోషిత = తనియిం
పఁబడిన - ద్యోధునీ = మిన్నేటియందలి - సాంద్ర — దట్టమయిన - ప్రస్ఫుట =
విరిసిన - హాటక = బంగారపు - అంబురుహ = తామరలయందు - చంచత్ =
ఒప్పుచున్న - చంచరీక = తేంట్లయొక్క - ఉత్కరంబు = సమూహముగలదైన,
ఇంద్రప్రస్థ పురంబు=ఇంద్రప్రస్థ నగరము, ర...మై.—రమా = సిరియొక్క - హేలా=
విలాసముయొక్క - కళా=విద్యకు - ఆవాసమై=ఉనికిపట్టయి, భాసిలున్=ఒప్పును.

పు ర వ ర్ణ న.

ఉ. ద్వారక ముద్దుఁజెల్లెలఁట తన్నగరీమణి; సృష్టి యన్నిటన్
దీరుగడైనచో నిదియ నేర్పుల మే రని యెంచి చేసెఁ బో
ధారుణి విశ్వకర్మ; గుఱి దానికి నెక్కడ నీడు లేనిసిం
గారము గల్గు, టట్లు వెనుకన్ సృజియింపక యుండుటే సుమీ. 67

క. వెండియుఁ బైఁడియుఁ దడఁబడు
చుండుం బురి నెందుఁ జూడ; *నుగ్రాణములై
యుండంగాబలె నందలి
యిండులఁ గైలాస మేరు పృథ్వీధరముల్. 68

చా తు ర్వ ర్ణ్య వ ర్ణ

సీ. తడఁబాటు గలదు వేదముల నాతని కంచుఁ
బరమేష్ఠి మెచ్చరు ధరణీసురులు,

తా.— ఇంద్రప్రస్థపురమందలి మేడలు ఆకాశగంగవఱకును పొడవై యున్నందున, ఆ మేడలయందు క్రీడించుచుండు నడిజవరాండ్ర మైపూఁతనెత్తావిని ఆని ఆకాశగంగ లోని బంగారు తామరలయందలి తేంట్లు సంతోషపడుచున్నవి. ఆప్రకారమున నాపురము లక్ష్మికి ఆటపట్టయి యొప్పుచున్నది.

67. తన్నగరీమణి = ఆయుత్తమపట్టణము. ద్వారక = ద్వారకయొక్క. సృష్టి= నగరనిర్మాణవిద్య. అన్నిటన్ = అన్నివిషయములయందును. తీరుగడ ఐనచోన్=కుదురుపాటు నొందినంతట. అదియ = ఈయింద్రప్రస్థపురమే. నేర్పులమేర + అని. విశ్వకర్మ = దేవశిల్పి. గుఱి = ఇందులకు తార్కాణము. దానికిన్ = ఆయింద్రప్రస్థపురమునకు. అట్లు = ఆయింద్రప్రస్థపురమువలె.

68. పైఁడియున్ = బంగారంబును. పురిన్=ఆనగరమందు. కైలాస మేరు పృథ్వీధరముల్ = వెండికొండ యగు కైలాసంబును బంగారుకొండ యగు మేరువును.

69. (౧) ధరణిసురులు=బ్రాహ్మణులు. వేదములన్ = వేదపాఠమునందు. ఆతనికిన్ = బ్రహ్మకు, తడఁబాటు = పొరఁబాటు. —సోమకాసురుఁడు వేదములను హరించినప్పుడు బ్రహ్మకు వేదపాఠమందు పొరఁబాట్లు వచ్చిన వని పౌరాణికగాథ; (లడల కభేదముచే- తలఁబాటు అనఁగా శిరశ్ఛేద మని యర్థాంతరమును కొందఱు చెప్పుదురు; శివునిచే

* పాఠాంతరము.—... నుండఁగవలయున్ । భండారములై యందఱ । ...

కడమాటు పగవానిఁ గని చేమఱచె నంచు
భార్గవు మెచ్చరు బాహుజనులు,
పనికి రా కొకమూలఁ బడియె నాతనివస్తు
వని కుబేరుని మెచ్చ రర్యజనులు,
వీటిపా టైన నాఁగేటిపాటున నేమి
యని హలాయుధు మెచ్చ రంఘ్రిభవులు,
గీ. పాడిఁ దప్పక, ధర్మంబుపట్టు విడక,
లక్షలకు నమ్మఁ జాలి, సల్గడల భూమి

బ్రహ్మశిరము ఛేదింపఁబడిన కథ ననుసంధింతురు; ఈపక్షమందు - వేదపాఠములో తలఁబాటుకలదు అనఁగా తలవంపు - గలదు - అనఁగా అవమానపడినవాఁడు అని ధ్వని.) (౨)బాహుజనులు=క్షత్రియులు. కడమాటు = కడపటిపర్యాయము అనఁగా శ్రీరాము నెదుర్కొన్నప్పుడు. చేమఱచెన్=విలువిద్యయందలి సాధనస్ఫూర్తిని మఱచెను (తనవింటిని ఆరామునికిచ్చివైచెను అని ధ్వని). భార్గవున్ = పరశురాముని. (3)అర్యజనులు=వైశ్యులు, పనికిన్ = వ్యాపారమునకు. ఒకమూలన్ = ఒకగొందిలో (ఉత్తరదిక్కున నని ధ్వని). వస్తువు = ధనము (నవనిధు లనుట). (౪) అంఘ్రిభవులు = (విష్ణుమూర్తి యొక్క-చరణమునుండి పుట్టినవారైన) శూద్రులు. వీటిపాటు అయిన = (వీటి = ఊరియొక్క - పాటు = నాశము) ఊరికి చెట్టదెచ్చిన (బలరాముఁడు తననాఁగటితో హస్తినాపురమును ఊడఁబెఱికి యమునలో ద్రోయుం గడంగుట ధ్వనితము) - నాఁగేటిపాటునన్ = నాఁగేటికృషిచేత (నాఁగేలు శత్రువుల నెత్తిమీఁదఁ బడుట - అనఁగా నాఁగేటిప్రహారములచేత నని ధ్వని). హల ఆయుధున్=హలము (=నాఁగలి) ఆయుధముగాఁ గలవాఁడైన బలరాముని.

గీత మెల్ల మొత్తముగా ప్రతిజాతికి నన్వయించును:—పాడి = న్యాయమును. ధర్మంబు = వేదోక్తవిధులను. లక్షలకున్ నమ్మన్ చాలి=తమకడ లక్షలక్షలుగా ఒరులు ఇల్లడయుంచిన ఆధనమును వెండియు వారికి అర్పించువారై. భూమివరులు .మేలు అనన్=రాజులు మెచ్చుకొనునట్లుగా. చదువుసాములన్—బ్రాహ్మణులకును అస్యోపదేశార్థము ద్రోణాదులకుం బోలె సాములు కలవు - శూద్రులకును వేదేతరమయిన చదువు కలదు - ధనధాన్యసంపదలు ఎల్లవారికిం గలవు.

మఱియొకవిధమున గీతపాదములు నాల్గును నాల్గుజాతులకును యథాక్రమముగా నన్వయించును.

వరులు మే లనఁ దగి, యిట్లు పురిఁ బొలుతురు
చదువుసాముల ధనధాన్యసంపదలను. 69

కోట.

ఉ. 'నీసరి యైనదేవతటినిం గలఁగించెద, నీ వడంపుమా
నాసరి శేషపన్నగఫణానివహంబు:' నటంచు నప్పురిన్
బాసలు సేసికొన్న వన భాసిలు సాలశిఖాళి, ఖేయమున్;
మోసమె యైన, విష్ణుపదమున్ బలిపీఠము ముట్ట నేటికిన్? 70

పాడి దప్పక—(పాడి యనఁగా వేదాధ్యయనమందలి పాఠవిశేషము - బ్రాహ్మణులు దానిని తప్ప రని యర్థము (బ్రహ్మ దానిని తప్పినాఁ డని భా. పాడి యనఁగా మర్యాదయు - కనుక - బ్రహ్మ తనకొమారితనే సరస్వతిని వరించి మర్యాదను విడిచినాఁ డనియు భా.) ధర్మంబు పట్టు విడక=(క్షత్త్రియులు) వింటియొక్క యవలంబమును మానక (పరశురాముఁడు తనపగతుఁడైన రామునిచేతికి తనవి ల్లిచ్చి సాధనహీనుఁడై నిలిచినాఁ డని భా.)లక్షలకున్ అమ్మన్ చాలి—(వైశ్యులు) లక్షవరహాల కయినను అమ్ముటకు వలసినంతసరకును సర్వదా సిద్ధముగా నుంచుకొనియుందురు (కుబేరుఁడు తన కెంత ధన మున్నను మంచివస్తువులను విక్రయించుటకు సమర్థుఁడు గాక యున్నాఁ డని ధ్వని.) నల్గడలన్ భూమిన్ వరులు మేలు అనన్=(శూద్రులు)భూమిలో ఎల్లదేశములయందును తాము పండించిన ధాన్యములు శ్రేష్ఠ మయినవి అనునట్లుగా (బలరాముఁడు అంతటివాఁ గలి పెట్టుకొనియు వరి పండింపలేఁ డాయె నని ధ్వని).చదువు లోనగునవి బ్రాహ్మణాదులకు నలుగురకు వరుసగాను నన్వయించును.

70. నీసరి...నివహంబున్—ఇది కందకముతో కోటకొమ్మలచాలు చెప్పెడు మాట. దేవతటినిన్ = ఆకాశగంగను. శేష పన్నగ ఫణా నివహంబున్ = అనంత నాగునియొక్క పడగల సమూహమును. బాసలు = ప్రమాణములు (ఒడంబడిక). సాల శిఖా ఆళి = కోట కొమ్మల వరుసయు. ఖేయమున్=కందకమును. భాసిలున్ = ప్రకాశించును. మోసమె ఐనన్ = అట్లు ప్రమాణము చేసికొనుట నిజము కాదేని. విష్ణు...ఏటికిన్ = (సాలశిఖాళి) దేవాలయములో విష్ణుపాదమును (ఖేయము) దేవాలయములో ధ్వజస్తంభముకడ నుండుబలిహరణపీఠమును తాఁకనేల - గుడిలో విష్ణుపాదమును బలిపీఠమును తాఁకి ప్రమాణము చేయుట ప్రసిద్ధము—విష్ణుపద మనఁగా ఆకాశమును బలిపీఠ మనఁగా రసాతలంబునుం గావున కోటకొమ్మలచాలు ఆకాశమును కందకము రసాతలమును ముట్టుచున్నవని తాత్పర్యము.

మేడలు.

ఉ. రే, లమృతాంశులో శశము రెమ్ముఁద మంచుఁ దలంచి జాళువా
మేలిపసిండి సోయగపు మేడల గుజ్జెనగూళ్ల సందడిన్
బాలిక లుండి, యావలఁ జనం గని, చింతిలి, 'వంటయింటి కుం
దే లిది, యెందుఁ బోఁగలదు?. నేఁటికి నే?'మని యందు రందులన్. 71

ఉ. పున్నమ రేలఁ దత్పురముపొంతనె పో శిఖరాళి దాఁకి వి
చ్ఛిన్నగతిన్ సుధారసము చింది పయిం దిగువాఱు నంతనుం

71. రాత్రులలో ఆనగరమున జాళువా బంగారపు మేడలయందు బాలికలు 'ఈరాత్రి చంద్రుఁడు మనయింటిగుండ పోవునపుడు అతని యొడిలోని కుందేటిని ఒడిసి తివిచికొందము' అని సంకల్పించుకొన్నవారై, అతఁడు వచ్చినసమయాన గుజ్జెనగూళ్ల సందడిలో కుందేటిని పట్టం బరాకుపడినవారై, చంద్రుఁడు దూర మేఁగినంతట కని చింతించి, 'కానీ ఈకుందేలు నేఁటికి తప్పించుకొన్నను రేపు తప్పించుకొనునా, ఇది మన వంటయింట నున్నట్లే గదా.' అని ఒండొకరితో అనుకొందురు.

రేలు=రాత్రులయందు (ఈపదము అందు రను క్రియకు విశేషణము). అమృతాంశులోన్ = చంద్రునిలోని. శశమున్ = కుందేటిని. రెమ్ముదము = ఒడిసి తిగిచికొనియెదము గాక. జాళువా = జాళువాదేశపు (జాళువా యను ప్రదేశమునుండి హెచ్చు వన్నె బంగారము వచ్చును) - మేలి పసిండి = మేల్మిబంగారపు - సోయగపు=అందమయిన- మేడలన్ = మేడలయందు. గుజ్జెనగూళ్ల = బొమ్మలపెండ్లి భోజనములయొక్క - సందడిన్ = తొందరలో.

72. చంద్రుఁడు క్షీణించుటకు మేడలశిఖరములు మేన దుస్సి (సుధ=)అమృతము కాఱిపోవుటయే కారణము. బంగారుమేడలకు బంగారమును తెలుపునట్టి పేరు కలుగక 'సౌధములు' అని సుధామయార్థమును తెలుపునట్టిపేరు కలుగుటకు కారణము చంద్రుని సుధ వానిపైఁ దిగజాఱుటయే:—

శిఖర ఆళి=శిఖరముల పంక్తి. విచ్ఛిన్నగతిన్ = చిదిగిపోవుట వలన. పయిన్= మేడలమీఁదికి. అంతనుండిన్ = పున్నమనుండి (అంతనుడియున్ అనుటకు.) నెల= చంద్రుఁడు. నిక్కము=నిజము. ఇలన్ = భూమిలో. సౌధనామముల్ — సుధాశబ్దమునకు సున్నమర్థము - సున్నముచే నిర్మితములుగాన మేడలకు సౌధములు అని పేరుగలిగినది -

డి న్నెల సన్నగిల్లు; నది నిక్కము గాదని రేని, యా పదా
ర్వ్యన్నెపసిండిమేడలకు రాఁ బని యే మిల సౌధనామముల్? 72

గుఱ్ఱములు.

ఉ. వేడుక నప్పురీహరుల వేగము గన్గొని లేళ్లు గాడ్పుతోఁ
'గూడి చన న్వలె న్ననము, కూడఁగ నోపక యోడినట్టివా
రోడనివారి మోచు ట'ని యొద్దికఁ బాదెము వైచి కూడలే
కోడెను గాక, మోయఁగఁ బ్రయోజన మే మనిలుం గురంగముల్?

ఏనుఁగులు.

ఉ. చుట్టును గట్టి యుండు నొక చో నెడ మించుక లేకయుండఁ ద
త్పట్టణబాహ్యభూముల మదావళమండల మేమి చెప్ప! ని
ట్టట్టు దెమల్ప రా కరిభయంకర మై దివితోడ రాయుచున్;
బెట్టనికోట గాదె గజబృందము లెందును రాజధానికిన్. 74

దానిని కవి యిట అమృతకారణమునం గలిగినట్లు ఉత్ప్రేక్షించినాఁడు...—మేడలు చంద్రమండలమునంటియున్న వనుట - అత్యంతోన్నతము లని భావము.

73. వాయువునకు లేడి వాహనము - అందులకు ఈ యుత్ప్రేక్ష:—హరుల = గుఱ్ఱములయొక్క. కూడి = ఈగుఱ్ఱములతోఁ గూడి. మనము—గాలియు లేళ్లను అనుకొనుట. ఒద్దికన్ = చెలిమితో. ప్రయోజనము = కారణము. అనిలున్ = వాయువును. కురంగముల్ = లేళ్లు.— వడిలో అందలిగుఱ్ఱములు లేళ్లను మించి వాయువునకు సమానముగా నున్నవని భా.

74. చుట్టున్ = నగరముచుట్టు రా నెల్లయెడలను. ఒకచోన్ = ఎటనేనియు. మదావళ మండలము = మదపుటేనుఁగుల సమూహము. కట్టి యుండున్ = కట్టఁబడియుండును. (గట్టి = శత్రువుల కభేద్యమయిన దార్ఢ్యము - అనియు.) ఉండన్ = ఉండునట్లుగా. బాహ్య = బయటి. అరి = శత్రువులకు. దివితోడన్ = ఆకాశముతో - రాయుచున్ = ఒరయుచు - (ఏనుఁగులు మిక్కిలి యున్నతము లనుట.) రాజధానికిన్ = రాజుండు పట్టణమునకు. గజబృందములు = ఏనుఁగుల సమూహములు.—ఇందుం గలసమాసధర్మముల వీనింటినిం బరికింపవలయును.

బంట్లు.

ఉ. గాళకులా పురీభటశిఖామణు లెక్కటియుక్కుతున్క, లా
ఖీలతరాశనుల్ చిదిమి పెట్టినబంటులు వైరి కెల్ల, బే
తాళుఁడు వచ్చి డగ్గఱిన దబ్బర గాఁ డొకదెబ్బ దీయఁగాఁ
జాలుదు; రేమి చెప్ప మఱి సాదన నేటును సాహసమ్మునన్! 75

పౌరులు.

సీ. ఆరామసీమలయందు నుండి పవళ్లు
ముద మెసంగ వసంతుఁ డెదురు సూచుఁ,
మునిమాపుకడలఁ గ్రొన్ననవింటి నెఱజోదు
కేళిమందిరముల కెలనఁ జూచుఁ,
బ్రొద్దు వోయినవేళ రోహిణీప్రాణేశుఁ
దుదిరిమేడలమీఁద వెదకి చూచుఁ,
దెలతెలవాఱంగ మలయగంధవహుండు
సోరణగండ్లలోఁ జొచ్చి చూచు,
గీ. నాపురివిలాసవతుల యొయ్యారములకుఁ
గడు సొగసి వారిరాకలు కాచి కాచి;

75. గాళకులు= దిట్టలైన. భట శిఖామణులు = శ్రేష్ఠులగు బంట్లు. ఎక్కటి= సాటిలేని. వైరికిన్ ఎల్లన్ = ఎల్ల పగతులకును - అఖిలతర అశనుల్ =మిక్కిలిభయంకరమయిన పిడుగులను - చిదిమి పెట్టిన బంటులు= చిదిపి చేసిన కొలఁదివారు (ఇట నిది బంటిశబ్దము పరిమాణార్థకము). సాదనన్ ఏటున్ సాహసమ్మునన్ = వారి గరడీని దెబ్బను తెగువను. సాదనచే ఉక్కుతున్కలై, ఏటున అశనితుల్యులై, సాహసమున బేతాళుని దెబ్బదీయువా రనిక్రమ మరయునది.

76. ఇతరులకు విరహోద్దీపకులగు వసంత మదన చంద్ర మలయానిలులు ఆపురి సొగసుకత్తెలను వలచి తమతమ తావులనుండి తమతమ సమయంబులందు వారిరాక నెదురు చూచుచుందు రని ఆ స్త్రీల సౌందర్యాతిశయమును వర్ణించుట:—

ఆరామ సీమలయందున్ = ఉద్యానవన ప్రదేశములందు. ముదము ఎసంగన్ = సంతస మతిశయింపఁగా. మునిమాపు కడలన్ = రాత్రిముఖ సమీపములయందు.

విరహులఁ గలంచువారె యివ్విధము గాఁగ,
నున్నవారల నిఁక వేఱె యెన్న నేల? 76

క. మగవానిని మగవాఁడును
మగువను మగువయును వలచు; మఱి యే మన న
న్నగరపు రాజకుమారుల
జిగిబిగిసోయగము చెలుల సింగారమ్ముల్? 77

మ ల య మా రు త ము.

చ. పొలయలు కాని యున్న పువుఁబోఁణులు, ఖండిత నాయికా లలా
మలు, మది నియ్యకోల్ వలయు మానిను, 'లేటికి వచ్చెనమ్మ తాఁ
బిలువని పేరఁటం?' బనుచు బెగ్గిలి నాథులఁ గౌఁగిలింపఁగాఁ
బొలుపుగ నందుఁ బెండ్లినడుపుల్ నడుపున్ వలినాలితెమ్మెరల్. 78

క్రొ...డు = మన్మథుఁడు. రోహిణీప్రాణేశుఁడు = చంద్రుఁడు. ఉదిరి = బంగారపు. గంధవహుండు = మారుతుఁడు. సోరణగండ్లలోన్ = కిటికీలలో. విలాసవతుల=శృంగార చేష్టలుగల స్త్రీలయొక్క. కడున్ = మిక్కిలి. సొగసి = మోహించి.

77. మగువ = స్త్రీ. ఏమనన్ = ఏమివర్ణింపను. జిగి = కాంతి. సోయగము= సౌందర్యమును. రాజకుమారకులలో మగవానిని మగవాఁడు వలచు ననియు చెలులలో (అనఁగా - రాజకుమారికలలో)మగువను మగువ వలచు ననియు క్రమ మెఱుంగునది.— అత్యంతసుందరు లనుట.

78. పొల యలుక = (ప్రణయకలహమువలనఁ గలిగిన కపటపుఁ) గోపమును - అని యున్న=వహించి యున్నట్టి - పువుఁబోఁణులున్=పువ్వువలె కోమలలగు స్త్రీలును, ఖండిత నాయికా లలామలున్ = కాంతుఁ డన్యకాంతతో రాత్రిం గడపి వచ్చినందులకై దుఃఖితలై యలిగియున్న సుందరీమణులును, మదిన్ = మనస్సులో, ఇయ్యకోలు వలయు మానినులు(న్)=కాంతుఁడు తమ్ము వేఁడుకొనవలయు నని కోరుచున్న యీర్ష్యావతులును, ఏటికి... అనుచున్ = ఈ వలి నాలి తెమ్మెర (= చల్లని మెల్లని మలయ మారుతము) పిలువని పేరంటముగా నేలవచ్చినది అని (మలయమారుతము విరహోద్దీపనము చేసి తమ బింకము సాగనీక పోయిన దన్న యీరసముచే దానిరాకను పిలువని పేరంటం బని తూల నాడుట), నాథులన్ కౌఁగిలింపఁగాన్ = కాంతులను కౌఁగిలించునట్లుగా, అందున్= ఆపురంబున, వలి నాలి తెమ్మెరల్, పెండ్లినడుపుల్ నడుపున్ = పెండ్లి వర్తనలను జరి పించును (స్త్రీపురుషులను కూర్చు ననుట).

పుష్పలావికలు.

ఉ. ప్రాయపు గాయకుల్ వెలనెపాన నెగాదిగఁ జూడ, 'నేర్పు లా
రా యివి! దండ మీఁదఁ గొసరం బోరఁకొంటిరి! మంచిసాములే!
పో! యటు లైనచో సరసముల్ గద మీ కిపు డం'చు నప్పురిన్
గాయజతూపు లమ్ముదురు కందువమాటలఁ బుష్పలావికల్. 79

పాత్రలు.

సీ. గొప్పలై మిన్నందు చప్పరా లెక్కి లాఁ
గులు వైచుచోఁ జంద్ర కళ లనంగఁ,
గనకంబు వర్షించు ఘనులమ్రోల నటించి
మెఱయుచోఁ దొలకరి మెఱపు లనఁగ,
మాటికిఁ జూపఱ మది కాన గొల్పుచోఁ
బ్రతిలేని బంగారుఁబ్రతిమ లనఁగఁ,

79. గాయకుల్ = కొనువారు. వెల నెపానన్ = వెలయడిగెడు నెపమున. చూడన్ = (పుష్పలావికలను అనఁగా పువ్వు లమ్ముచెలువలను) కనఁగా. 'నేర్పు... ఇపుడు'— ఇది ఆగాయకులనుగూర్చి పుష్పలావిక లనెడు మాట. * దండన్ = పూమాలను (కైదండను - ఆలింగనము ననుట). మంచి సాములే = మంచిదొరలే (మంచిగాయకులే). అటు లయినచోన్ = దండనే కొస రిచ్చునెడల (ఆలింగనమునే మీ కొసంగుదుమేని). సరసముల్ = చవుకలు (ఇది దక్షిణదేశ వ్యవహారోచితమయిన యర్థము - కామతంత్రమున కుచితమయిన సరసోక్తులు అని యర్థాంతరము - శ్లేషగా దండ యిచ్చుట సరసోక్తి గావున నిట్లనుట). కాయజు తూపులు = మదన బాణములను - అనఁగా పూవులను. కందువ మాటలన్ = సంకేతపు మాటలతో - అట్లే ఆలింగన మిచ్చెదము గొప్పబహుమతి యీవలయు నని సంకేతము.

80. (౧) మిన్ను అందు చప్పరాలు = ఆకాశము నంటెడి యుప్పరిగలమ - లాఁగులు = దాఁటులు - కళలు = రేఖలు (స్వరూపమున చంద్రకళలను బోలి ఆకాశమున చంద్రసమీపమున నుండుటచేత ఈ భ్రాంతి). (౨) కనకంబు వర్షించు ఘనులమ్రో[illegible] = బంగారమును అవారిగా నిచ్చెడు ధనవంతులయెదురను, నటించి = ఆడి - మెఱయుచోన్ = ప్రకాశించువేళయందు (స్వరూపమున మెఱపులం బోలి - ఘ[illegible]గా మేఘ

* 'వెలఁది, యీ దండవెల యెంత?' 'నాదండకును వెలఁబెట్ట నెవ్వనితరంబు?' వసు.

కుపితనాథులఁ గూర్మిఁ గొసరుజంకెన నాటఁ
గనుచో మరుశిలీముఖము లనఁగఁ,
గీ. తెలఁగి యింపుగ నగఁ బాడఁ జెప్పఁ జదువ
వలవ వలపింప నేర్చిన యలరుఁబోండ్లు
విపుల భరత కళా శాస్త్ర నిపుణ లైన
బిరుదుపాత్రలు గలరు తత్పురమునందు. 80

విటులు.

సీ. అతివినోదముగాఁగ రతుల మెప్పించు నీ
పచ్చలకడియాల పద్మగంధి,
చక్కెరమోవి విచ్చి చవులఁ దేలించు నీ
ముత్యాలకమ్మల ముద్దులాఁడి,

ములు గావున - వర్షించుచున్న మేఘములచెంత ఆడుచు మెఱయుచుండుటచేత ఈ భ్రాంతి). (3) మాటికిన్ = సారెసారెకు. చూపఱమదికిన్ = చూచువారి మనస్సునకు. (స్వరూపమున బంగరుబొమ్మలం బోలి యొసఁగొల్పుటచేత ఈ భ్రాంతి.) (౪) కుపితనాథులన్=తమ మీఁద అలిగిన నాయకులను - కూర్మిన్ గొసరుజంకెన = స్నేహమును వేఁడుకొను బెదరింపు - నాటన్ = హృదయములోఁ జొచ్చునట్లుగా. మరు శిలీముఖములు = మన్మథబాణములు. (మన్మథబాణసామ్యము తమకు సిద్ధమై యుండుటచేతను కూర్మి పుట్టించుటచేతను విటులహృదయములో నాటుకొనుటచేతను ఈ భ్రాంతి.)

నగన్ = నవ్వుటకును - (కనన్ - అనుపాఠమున చూచుటకు అని యర్థము- నేత్రాభినయమున నేర్పుగలవా రని భా. అనన్ - అనుపాఠమున సంభాషించుటకు అని యర్థము.) వలవన్=కామించుటకు. అలరుఁబోండ్లు=కుసుమకోమలలు. విపులన్= భూమిలో (సెల్ల కెక్కుడుగా). భరత కళా శాస్త్ర నిపుణలు =భరతశాస్త్రమునందును కళాశాస్త్రమునందును నేర్పరులు. బిరుదు పాత్రలు=బిరుదులు దాల్చిన యాటకత్తెలు.

81. (౧) రతులన్=పాందులచేత(రతి యనఁగా పచ్చల తూనికలో నొక యెత్తు- పచ్చలకడియాలది గాన రతులతూనికచే మెప్పించు నని చమత్కారము). (౨) చక్కెరమోవి = మధురాధరమును (చక్కెరమోవు=చక్కెరమోసు అయిన యధరము ననియు చమత్కారము.) చవులన్=రుచులచేత (చవు లనఁగా ముత్తెముల కాంతివిశేషము - దానినే నీరు అని వ్యవహరింతురు - ముత్యాలకమ్మలది గావున చవులం దేలించు నని చమ

తృణముగా లోఁజేయు నెంతటివాని నీ
నీలాలముంగఱు నీలవేణి,
వెలలేనిపొందిక విడివడ మెఱయు నీ
కెంపులబాగడల కీరవాణి,
గీ. యనుచుఁ దమలోన నెఱజాణతనము మీఱ
వారకాంతామణుల మేలువార్త లెల్లఁ
దెలుపుచును వెన్నెలబయళ్లఁ గలసి నగుచు
విటులు విహరింతు రప్పురి వీథులందు. 81

తోఁటలు.

గీ. పోఁకమ్రాఁకులమహిమ కప్పురపుటనఁటి
యాకుఁదోఁటల సౌభాగ్య మందె కలదు,

త్కారము.) (3) ముంగఱు = ముక్కరగలదైన - నీల వేణి = నీలములవంటి జడగలది - * తృణముగాన్ లోన్ చేయున్ = తృణప్రాయముగా లోఁబడ చేసికొనును (మహానీలమణికి తృణమును గ్రహించు స్వభావము కలదు. నీలంపుముంగఱు కలది గాన తృణము వాకర్షించు నని చమత్కారము). (౪) కీర వాణి = చిలుక పలుకులది. పొందికన్ = పొందునందు - విడి = పరాక్రమము - పడన్ = వ్యాపించునట్లుగా - మెఱయున్ = ప్రకాశించును; వెలలేని పొందికన్ = ఎంత వెలయిచ్చినను తీఱనట్టి సంఘటనముచేత - విడి = అరుణ కాంతి - పడన్ = వ్యాపించునట్లుగా - (కెంపులబాగడలది గావున ఎక్కువ వెలగల కూర్పుచేత ఎఱుపు హెచ్చునట్లుగా మెఱయు నని చమత్కారము).

తమలోనన్—తా మనఁగా విటులు.

82. కప్పు...గ్యము— ఇ దంతయు నొక ద్వంద్వసమాసము - కప్పురపుటనఁటి = కర్పూరపు టరఁటి చెట్లయొక్కయు - సౌభాగ్యము = సొంపు. అందె = ఆ పురమందె. మౌక్తిక సౌధ సంపదల మహిమ = ముత్యాల మేడల సిరులయొక్కయతిశయము - ప్రబలున్ = వర్ధిల్లుచుండును. వీటి రహిన్ = ఆనగరముయొక్క బాగును.

* గీ. నింగి యత్తఱిఁ దన్మహానీల మైన । గరిమకుం దగ బహుతృణగ్రాహి యయ్యె,
ననఁగఁ బరిణతకలమాది యవనరాళి । తతులు గిరు లన నభ్రంకషతఁ జెలంగె. ఆను.

ప్రబలు మహాక్త్రికసౌధసంపదలమహిమ,
వీటిరహి మెచ్చవలయుఁ బో వేయి నోళ్ళ. 82

ధర్మరాజు.

ఉ. ఆణిమెఱుంగుముత్తెపుటొయారపుముగ్గులు రత్నదీపికా
శ్రేణులు ధూపవాసనలు హృద్యనిరంతరవాద్యఘోషముల్
రాణఁ బొసంగఁ బ్రోలు మిగులం గనువిం దొనరించు నిత్యక
ల్యాణముఁ బచ్చతోరణము నై జను లందఱు నుల్లసిల్లఁగన్. 83

ఉ. ఆపుర మేలు, మేలు! బళి! యంచుఁ బ్రజల్ జయవెట్టుచుండ, నా
జ్ఞాపరిపాలనవ్రతుఁడు శాంతిదయాభరణుండు సత్యభా
షాపరతత్త్వకోవిదుఁడు సాధుజనాదరణుండు దానవి
ద్యాపరతంత్రమానసుఁడు ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁ డై. 84

వేయి నోళ్లన్ = సహస్ర ముఖములతో.— పోఁకలు కర్పూరము తములపాకులు ముత్తెపుసున్నముం గలసినవీడెముయొక్క రుచి ఆ వీడెమును వేయునోటికే తెలియును గాని వేయని నోటికి ఎఱుకపడదు.-అని వ్యంగ్యము.

83. ఆణి = గుండ్రని (ఈశబ్దము ముత్తెములగుండ్రఁదనమందు వర్తించును) - మెఱుంగు = నీరుగల. రత్న దీపికా శ్రేణులు=రత్నముల (తో చేయఁబడిన) దీపముల వరుసలు. హృద్య = మనోహరమయిన. రాణన్ పొసంగన్ = రమణ మీఱఁగా. ప్రోలు=పట్టణము. నిత్య కల్యాణము = నిరంతరము శుభములు కలదియు - కావున నే- పచ్చతోరణమున్ = పచ్చని చిగుటాకుల తోరణము గలదియు.

84 ఏలున్ - ధర్మతనూజుఁడు (యముని కుమారుఁడుఅనఁగా ధర్మరాజు) కర్త. జయ వెట్టుచుండన్ = జయ జయ యని ఘోషించుచుండఁగా (జయ - అని సంస్కృతము - జి ధాతువుయొక్క లోణ్మధ్యమ పురుషైక వచనము - దానికి సర్వోత్కర్షతో వర్ధిల్లుము అని ఆశీర్వచన మర్థము.) ఆజ్ఞా పరిపాలన వ్రతుఁడు = (తాఁజేసిన) యాజ్ఞను నెఱవేర్చుటయే దీక్షగాఁ గలవాఁడు. శాం...డు = ఓర్పును దయయు ఆభరణములుగాఁ గలవాఁడు. సత్య...దుఁడు = సత్యము పలుకుటయొక్క యుత్కృష్టమయిన స్వరూపము నెఱిఁగినవాఁడు. ఆదరణుఁడు = ఆదరించు వాఁడు. దా...డు = ఈవియను విద్యకు స్వాధీనమయిన మనస్సుకలవాఁడు (ఇచ్చుటయందు అత్యంతాసక్తుఁ డనుట.) ఉ...డై—ఉదగ్ర = తీవ్రమయిన - తేజుఁడై = ప్రతాపము కలవాఁడై.

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు, ప్రియవక్తృత్వంపుఁగాణాచి, వి
ద్యావైదుష్యముదిక్కు, ధర్మమునకుం దార్కాణ, మర్యాదకుం
తా, వౌచిత్యముజీవగఱ్ఱ, హితశిష్టవ్రాత సంతోషణ
శ్రీవజ్రాంగి, యజాతశత్రుఁడు మహీభృన్మాత్రుఁడే చూడఁగన్! 85

సీ. అవలఁ బోయినవెన్క నాడు టెన్నఁడు లేదు,
మొగముముందఱ నంట మొదలె లేదు,
మనవి చెప్పినఁ జేయ కునికి యెన్నఁడు లేదు,
కొదువగా నడపుట మొదలె లేదు,
చన విచ్చి చౌక చేసినది యెన్నఁడు లేదు,
పదరి హెచ్చించుట మొదలె లేదు,
మెచ్చినచోఁ గొంచె మిచ్చు టెన్నఁడు లేదు,
మొకమిచ్చకపుమెచ్చు మొదలె లేదు,

గీ. మఱియుఁ దొల్లిటిరాజులమహిమ లెన్న
నితఁడె పో సార్వభౌముఁ డప్రతిముఁ డనఁగఁ,
బ్రజలఁ బాలించె సకలదిగ్భాసమాన
కీర్తివిసరుండు పాండవాగ్రేసరుండు. 86

85. ప్రోవు = ప్రోగు = రాశి. ప్రియవక్తృత్వంపు = ప్రియముగా పలుకు స్వభావమునకు - కాణాచి = చిరకాలవాసస్థానము. వి...క్కు - చతుర్దశవిద్యల యందలి నేర్పునకు రక్షకుఁడు. తార్కాణ=దృష్టాంతభూతుఁడు. మర్యాదకున్=నియమమునకు. తావు = చోటు. ఔచిత్యము = ఉచితభావమునకు - జీవగఱ్ఱ=జీవనౌషధము. హి...గి = హితులయొక్కయు ధర్మనిరతులయొక్కయు సమూహమును సంతోషపెట్టుట యను సంపద వజ్రకవచముగాఁగలవాఁడు. అజాతశత్రుఁడు = ధర్మరాజు.

86. అడఁట = దూషించుట. అంట = దూషించుట. మనవి = విజ్ఞాపనము. కొదువగాన్=తక్కువగా. చనవు = అధికారము. చౌక = చేసినది = తక్కువపఱుచుట. పదరి = త్వరపడి. సార్వభౌముఁడు=సర్వభూమ్యధీశ్వరుఁడు. అప్రతిముఁడు = సాటిలేనివాఁడు. భాసమాన = ప్రకాశించుచున్న. విసరుండు=సమూహముగలవాఁడు. పాండవ అగ్రేసరుండు = పాండవులలో మొదటివాఁడగు ధర్మరాజు.

సీ. ఎంత లెస్సగ నున్న నంత వేడుకె కాని
ప్రజలకల్మి కసూయపడుట లేదు,
తనుఁ గొల్వవలె నంద అను ప్రియంబే కాని
మానిసివెగ టించు టైన లేదు,
నిచ్చ వేఁడిన నర్థి కిచ్చు చిత్తమె కాని
మును పింత యిచ్చితి ననుట లేదు,
రేవగల్ ధర్మ మార్జించు దృష్టియె కాని
న్యాయంబు దప్పిననడక లేదు,
గీ. 'కలఁడె యిటువంటిరాజు లోకమున నెందు !
జలధి వలయిత వసుమతీ చక్ర మెల్ల
నేలవలె శాశ్వతముగాఁగ నీఘనుండె,
యేల వలె నన్య' లన నానృపాలుఁ డలరె. 87

ఉ. కోప మొకింత లేదు, బుధకోటికిఁ గొంగుఁబసిండి, సత్య మా
రూపము, తారతమ్యము లెఱుంగు, స్వతంత్రుఁడు, నూతనప్రియా
టోపము లేని నిశ్చలుఁ, డిటుల్ కృతలక్షణుఁ డై చెలంగఁగా,
ద్వాపరలక్షణుం డనఁగ వచ్చునొకో యలధర్మనందనుణ్ ? 88

క. దుర్జయ విమ తాహంకృతి । మార్జన యాచనక దైన్య మర్దన చణ దోః

87. వేడుక = సంతోషము. మానిసి వెగటు = మనుష్యులు తన్నుఁజేరుట యందు వైరస్యము. నిచ్చ = సదా. అర్థికిణ్ = యాచకునికి. రే వగల్ = రాత్రియుం బగలును. దృష్టి = తలంపు. జల...ము = సముద్రముచేత పరివేష్టింపఁబడిన భూ మండలమును. ఏల వలెణ్=ఎందులకు కావలయును.

88. బుధ కోటికిణ్ = విద్వాంసుల సమూహమునకు. నూతన = క్రొత్తలు - ప్రియ = ఇష్టములగునట్టి - ఆటోపము = ఆడంబరము. కృతలక్షణుఁడు = గుణములచే ప్రసిద్ధి చెందినవాఁడు - కృతయుగ ధర్మములు కలవాఁడు అనియు. ద్వాపరలక్షణుండు= సందిగ్ధమయినధర్మము కలవాఁడు - ద్వాపరయుగధర్మములు కలవాఁడు అనియు.—ధర్మరాజు ద్వాపరయుగమువాఁ డయినను కృతయుగధర్మముల నాచరించువాఁ డని భా.

89. దుర్జయ ... ఖర్జులు = జయింపశక్యముగాని (విమత=) శత్రువులయొక్క

ఖర్జులు గల రతనికి భీ। మార్జున నకుల సహదేవు లనుననుజన్ముల్.

క. పంచామరతరులో, హరి। పంచాయుధములొ, గిరీశుపంచాస్యములో,
యంచుఁ సకలజనంబులు। నెంచఁ బాండవులు వెలసి రేవురు ఘనులై.

చ. ఒరిమయు భక్తియు న్ననరు నోర్పు గనంబడఁ, బెద్దపిన్న యం
తరువు లెఱింగి, మాట జవదాఁటక, చెయ్వుల వేఱు లేక, యొం
డొరులమనమ్ములో మెలఁగుచుండిరి పాండుకుమారు, లెంత నే
ర్పరు! లిల నన్నదమ్ములసరాగము వారలదే సుమీ; యనఁ. 91

అర్జునుఁడు కథానాయకుఁడు.

ఉ. అన్నలపట్లఁ దమ్ములయెడాటమునఁ సముఁ డంచు నెన్నఁగా
నెన్నిక గన్నమేటి, యెదు రెక్కడ లేక నృపాలకోటిలో
వన్నెయు వాసియుం గలిగి వర్తిలుపౌరుషశాలి, సాత్త్వికుల్
తన్ను నుతింపఁగాఁ దనరుధార్మికుఁ డర్జునుఁ డొప్పు నెంతయుఁ. 92

అహంకారమును తుడిచివైచుటయందును యాచకుల దీనత్వమును అణఁగఁగొట్టుటయందును నేర్పుగలవైన బాహువులయొక్క దురదగలవారు (శత్రువులం గొట్టుటకును యాచకుల కిచ్చుటకును వారిబాహువు లెప్పుడును దురదగొని యుండు ననుట). అనుజన్ముల్ = తమ్ములు.

90. పంచ అమరతరులు = అయిదు దేవవృక్షములు (మందార పారిజాత సంతాన కల్పవృక్ష హరిచందనములు.) హరి = విష్ణుమూర్తియొక్క - పంచాయుధములు = పాంచజన్య సుదర్శన కౌమోదకీ నందక శార్ఙ్గములనెడు శంఖ చక్ర గదా ఖడ్గ చాపములు. గిరీశుపంచాస్యములు = శివుని యైదు ముఖములు (సద్యోజాతము వామదేవము అఘోరము తత్పురుషము ఈశానము అనునవి). మూఁడు పంచకములచేతను వరుసగా - ఈవియందును శత్రుసంహారమందును పవిత్రతయందును పరమోత్కృష్టు లని భావము.

91. ఒరిమ = అణఁకువ. నెనరు = దయ. అంతరువులు = తారతమ్యములు. చెయ్వులఁ = పనులయిందు - వేఱు = భేదము. మనమ్ములోఁ = మనస్సుప్రకారము. సరాగము = ఒద్దిక.

92. పట్లఁ = ఎడల. ఎడాటమునఁ = ఎడల. ఎన్నిక = ప్రసిద్ధి. కన్నమేటి = పొందిన శ్రేష్ఠుఁడు. వన్నెయుఁ వాసియుఁ = ప్రసిద్ధియుం గొప్పతనమును. పౌరుష శాలి = పరాక్రమముచే శోభించువాఁడు. సాత్త్వికుల్ = శాంతస్వభావము కలజ్ఞానులు. ధార్మికుఁడు = ధర్మమెఱింగినవాఁడు.

చ. అతని నుతింప శక్యమె? జయంతునిభుఁడు సోయగమ్మునన్,
బతగకులాధిపధ్వజుని ప్రాణసఖుండు కృపారసమ్మునన్,
క్షితిధరకన్యకాధిపతికిన్ బ్రతిజోదు సమిజ్జయమ్మునం,
దతని కతండె సాటి చతురబ్ధి పరీత మహీతలమ్మునన్. 93

గీ. పాఱఁజూచినఁ బరసేన పాఱఁజూచు,
వింటి కొరగిన రిపురాజి వింటి కొరగు,
వేయు నేటికి? నలపాండవేయుసాటి
వీరుఁ డిల లేఁడు; ప్రతి రఘువీరుఁ డొకఁడు. 94

క. అతిలోక సమీక జయో
న్నతిచే ధర్మజున కింపొనర్చుచు, వినయా
న్వితుఁడై సమస్తజన స
మ్మతుఁడై నరుఁ డుండె నిటు లమానుషచర్యన్. 95

93. సోయగమ్మునన్ = సౌందర్యమందు - జయంతునిభుఁడు = జయంతునికి సమానుఁడు (ఇతఁడును జయంతునివలెనే ఇంద్రపుత్త్రుఁడే గావున వాస్తవముగానే అతని యనుజుఁ డని యర్థాంతరము). కృపా = దయా. పతగ కుల అధిప ధ్వజుని ప్రాణ సఖుండు = పక్షి వంశ ప్రభువు (అనఁగా గరుత్మంతుఁడు) ధ్వజముగాఁ గలవానికి (అనఁగా నారాయణునికి) (శ్రీకృష్ణులవారికి అనుట) సమానుఁడు - (వాస్తవముగానే శ్రీ కృష్ణుల వారికి ప్రాణమిత్త్రుఁ డని యర్థాంతరము). సమిత్ జయమ్మునన్ = యుద్ధమందలి గెలుపు విషయములో - క్షితిధరకన్యకా అధిపతికిన్ బ్రతిజోదు = పార్వతీ పతికి (అనఁగా శివునికి) సాటి (మాయాకిరాతుఁ డగు శివునితో పోరాడి గెలిచినవాఁ డని యర్థాంతరము). చతుః అబ్ధి పరీత మహీ తలమ్మునన్ = నాలుగు సముద్రములచేత చుట్టవేసికొనఁబడిన (సమస్త మయిన అనుట) భూ మండలమందు.

94. పాఱఁజూచినన్ = (అర్జునుఁడు శత్రుసైన్యమును) కడవెళ్లం గాంచినయెడల, పరసేన = శత్రుసైన్యము, పాఱన్ చూచున్ = పలాయనమగుటకుం గడంగును; వింటికిన్ ఒరగినన్ = విల్లు కైకొనినచో, రిపు రాజి = శత్రువుల పంక్తి, వింటికిన్ = ఆకాశమునకు, ఒరగున్ = ఏఁగును (రణనిహతులై శత్రువులు వీరస్వర్గమున కేఁగుదు రనుట).

95. అతిలోక = లోకాతీతమయిన - సమీక జయ ఉన్నతిచేన్ = యుద్ధమందలి గెలుపుయొక్క గొప్పతనముచేత. వినయ అన్వితుఁడై = అడఁకువతో కూడుకొన్నవాఁడై.

గదుని యాగమనము.

ఉ. అంతట నొక్కనాఁడు గదుఁ డన్ యదువంశభవుండు రుక్మిణీ
కాంతుఁడు కూరిమిం బనుపఁగాఁ గుశలం బరయంగ వచ్చి యే
కాంతపువేళ ద్వారవతియందలి వార్తలు దెల్పుచుం దటిత్
కాంతిమనోహరాంగు లగు కన్నెల చక్కఁదనంబు లెన్నుచున్. 96

సుభద్రా వర్ణనము.

చం. కనఁ సుభద్రకున్ సమంబు గాఁగ నేమృగీవిలో
కనఁ; నిజంబుగాఁగ నే జగంబునందుఁ జూచి కా
కనఁ; దదీయ వర్ణనీయ హావ భావ ధీ వయః
కన న్మనోజ్ఞ రేఖ లెన్నఁగాఁ దరంబె గ్రక్కునన్! 97

ఉ. ప్రాయపుఁ డెక్కునన్ జెలువ పల్కులు చిల్కల గారవించుఁ, గం
దోయి చకోరపాళి దయతోఁ బెనుచుం, జనుకట్టు మచ్చికల్
సేయు సదా రథాంగయుగళిన్, నడ లంచల బుజ్జగించు; నౌ,
నేయెడ నింపు గావు గణియింప నవీన వయో విలాసముల్! 98

నరుఁడు=అర్జునుఁడు. అమానుషచర్యన్=మనుష్యులకు అలవిగాని నడువడిచేత.

96. యదువంశభవుండు=యాదవుఁడు. రుక్మిణీకాంతుఁడు=శ్రీకృష్ణుఁడు. అర యంగన్=విచారించుటకు. తటిత్ కాంతి మనోహర అంగులు=మెఱపుయొక్క జిగిచేత రమణీయమయిన మేనుగలవారు.

97. ఏ మృగీవిలోకనన్=ఆఁడులేడి కనులవంటి కనులుగల దానిని ఎవతెనుగాని (ఏసుందరిని గాని అనుట). నేన్...అనన్=నేను లోకమందంతటను చూచిగాని చెప్ప వాఁడనుగాను. గ్రక్కునన్=శీఘ్రముగ. తదీయ...ఖలు=ఆమెవయిన పొగడఁదగినవైన హావము భావము బుద్ధి ప్రాయము (కనత్=)ప్రకాశించుచున్న మనోహరమయిన సౌం దర్య విశేషములను-(మదనవికార మెఱుఁగని మనస్సునందు మదనవికారముయొక్క జనన మాత్రము భావ మనఁబడును. భ్రూనేత్రాది చలనములచే సంభోగేచ్ఛ తెలియునట్టియల్ప సంలక్ష్యభావమే హావ మనఁబడును.)

98. ప్రాయపు టెక్కునన్ = ఎలజవ్వనంపు విలాసముచేత. చెలువ=సుభద్ర యొక్క. గారవించున్-దయతోఁ బెనుచున్-మచ్చికలు సేయున్-బుజ్జగించున్—ఈ

చ. అతివకుచంబులున్ మెఱుఁగుటారును వేనలియున్, ధరాధిపో
న్నతియు నహీనభూతికలనంబు ఘనాభ్యుదయంబు, నిప్పు డొం
దితి మని మాటిమాటికిని నిక్కెడు నీల్గెడు విఱ్ఱవీఁగెడున్ ;
క్షితి నటు గాదె యొక్కొకరికిన్ నడుమంత్రపుఁగల్మి కల్గినన్. 99

సీ. కేళికాసరసిలోఁ దేలి యాడుటఁ జేసి
శైవాలలత కొంత సాటి వచ్చుఁ,

పదములు సామ్యమును చెప్పను—పోలును అని తాత్పర్యము. కన్దోయి=కనుఁగవ. చకోర పాళిన్= వెన్నెలపులుఁగులగుంపును. రథాంగయుగళిన్=జక్కవకవను. మచ్చికల్= మాలిమి. నడలు=నడకలు. అంచలన్ = హంసలను. బుజ్జగించున్ = లాలనసేయును. (కీరవాణి - చకోరాక్షి - కోక స్తని - అంచయాన అనుట). ఇంపు=మనోహరము. నవీన వయో విలాసముల్=ఎల ప్రాయముయొక్క శృంగారచేష్టలు - వయస్సు అనఁగా పక్షియుం గావున - నూతన = క్రొత్తలయిన - వయః = పక్షులయొక్క - అనఁగా కీర - చకోర - కోక - హంసలయొక్క - విలాసములు = క్రీడలు - అని యర్థాంతరము.

99. అతివ=సుభద్రయొక్క - కుచంబులున్ = స్తనములును, మెఱుఁగుటారును=మెఱుఁగుగలిగిన నూఁగారును, వేనలియున్=కొప్పును, ధరాధిప ఉన్నతియున్= భూపతియొక్క ఔన్నత్యమును, అహీన భూతి కలనంబున్=తక్కువకాని యైశ్వర్యము యొక్క ప్రాప్తిని, ఘన అభ్యుదయంబున్ =శ్రేష్ఠమైన శ్రేయస్సును, (ధరాధిప= పర్వతశ్రేష్ఠములయొక్క - ఉన్నతియున్=ఔన్నత్యమును, అహి ఇన=సర్ప శ్రేష్ఠము యొక్క - భూతి = సంపదయొక్క - కలనంబున్ = ప్రాప్తిని, ఘన = మేఘములయొక్క - అభ్యుదయంబున్=శోభనమును, అని శ్లేష.) ఇప్పుడు=ఈమెకు యౌవనమువచ్చిన యీకాలమందు. ఇక్కడ పర్వతములకు స్తనములకును, సర్పమునకు నూఁగారునకును, మేఘమునకు కొప్పునకును, సామ్య మనియు, క్రమాలంకార మనియు, తెలియంగునది. నిక్కెడున్ - నీల్గెడున్ - విఱ్ఱవీఁగెడున్ - అనుపదములకు గర్వపడుచుండును అని లక్ష్యార్థము. నిక్కెడున్ అనఁగా కుచములు పైకి నిక్కఁబొడుచుకొని యుండు ననియును, నీల్గెడున్ అనఁగా నూఁగారు నాభి మొదలు స్తనములవఱకు సాఁగి యుండు ననియును, విఱ్ఱవీఁగెడున్ అనఁగా కొప్పు గొప్పదిగా నుండు ననియును భావము. నడుమంత్రపుఁగల్మి=మొదటలేక మధ్యను వచ్చిన భాగ్యము. అటుగాదె = నిక్కుట నీల్గుట విఱ్ఱవీఁగుటయే గదా కలుగును. ఇటు నడుమంత్రపు కల్మి అనఁగా స్తనములు నూగారు కొప్పు అనువీనికి బాల్యమున లేక యౌవనమందు సమృద్ధి వచ్చుట.

100. (౧) కేళికా సరసిలోన్=జలక్రీడల కొలనిలోపల; శైవాల లత=నాఁచుఁ

బుష్పమాలికలతోఁ బొందు సల్పుటఁ జేసి
యెలదేఁటిగమి కొంత యీడు వచ్చుఁ,
గంటి కింపగు రేఖ గల్గియుండుటఁ జేసి
మినుకుఁగాటుక కొంత దినుసు వచ్చుఁ,
బిఱుఁదునొయ్యారంబు మెఱయుచుండుటఁ జేసి
చమరివాల మొకింత సమము వచ్చుఁ,
గీ. గాక నీలత్వమున సరి గావు తెలియ,
నెఱి గలిగి, యొక్కమొత్తమై నిడుదలై ద,
ళమ్ములై, మెర్గులై, కారు క్రమ్ముచున్న,
వికచకమలాక్షి నునుసోగ వెండ్రుకలకు. 100

గీ. నలినలీలసంచు నలినలి గావించు,
నించుమించు లాడు నించుమించు,

దీఁగ; జలక్రీడ లాడునప్పుడు సుభద్రయొక్క తలవెండ్రుకలు నీటిపైని తేలియాడును, నాఁచుఁ దీఁగయు నీటిపైని తేలియాడును, గనుక నాఁచుఁ దీఁగకు ఆ తలవెండ్రుకలతో కొంత సమానధర్మము కలుగుచున్నదని అర్థము. (౨)ఎల దేఁటి గమి=కొదమ తుమ్మెదల గుంపు; ఆమెతలవెండ్రుకలు పుష్పమాలికలతో కూడియుండునవి, తుమ్మెదలును అట్లే యుండునవి, గనుక కొంత సమానధర్మము కలదు. (3) రేఖ= చక్కఁదనము; మినుకుఁ గాటుక= మెఱుఁగుగల కాటుక; దినుసు=సాటి; తలవెండ్రుకలును కాటుకయును, కన్నులకింపగు చక్కఁదనము గలిగియుండునవి గనుక కొంత సమానమగునని అర్థము, కాటుక-కనులకు ఇంపు అగు రేఖ-అనఁగా కన్నులకు అందమయినరేఖాకారము-గలిగి యుండునని భావము. (౪) పిఱుఁదు నొయ్యారంబుఁ=పిఱుఁదులయొక్క శృంగారము, (పా.—పిఱుఁదన్= వెనుకవైపున); చమరి వాలము = చమరీమృగముయొక్క తోఁక; ఆమె కురులు ఆమె పిఱుఁదులమీఁద ఒరసికొనుచుండునవి, సవరములు చమరీమృగముయొక్క పిఱుఁదుల మీఁద ఒరసికొనియుండునవి, గనుక కొంత సమానధర్మము కల దని భా.

నెఱి=వంకర. దళమ్ములై = దట్టములై. కారుగ్రమ్ముచున్న = నల్లనికాంతిగమ్ముచున్నట్టి - వికచ కమల అక్షి=వికసించిన పద్మములవంటి కన్నులుగలసుభద్రయొక్క.

101. లేమ=సుభద్రయొక్క- నగవుఁజూపులు=నవ్వుతోఁగూడినచూపులు, నలిన లీల సంచుఁ= పద్మములయొక్క విలాసముల చట్టమును, నలినలి గావించుఁ = లెస్సగా

లేమ నగవుఁ జూపు లే మన నగు! బాపు!
జగ మెఱుంగు దాని జగ మెఱుంగు. 101

చ. జలరుహగంధి వీనులపసల్ నవసంఖ్య నదేమి లెక్కనున్,
జెలియ నఖాంకురాళి నెల చేడియ సైకముఁ దాను జుక్కనున్,
బాలఁతుక గబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేదు బంతనున్,
గలికిముఖారవింద మల కల్వలరాయనిఁ దోసి రాజనున్. 102

నలిపి వేయును; ఇంచుమించున్ = మనోహరమగు మెఱుఁగు దీఁగను, ఇంచుమించు లాడున్ = ఎక్కువతక్కువ లాడును - అనఁగా తిరస్కరించును; బాపు = బాపురే (ఆశ్చర్యవాచకము). ఏమి అనన్ అగున్ = ఏమనవచ్చును; దాని జగ మెఱుంగున్ = సుభద్రయొక్క లోకాతీత లావణ్యమును, జగము = లోకమంతయు.

102. జలరుహ గంధి = పద్మములవంటి పరిమళముగల సుభద్రయొక్క, వీనుల పసల్ = చెవుల చక్కఁదనములు, నవసంఖ్యన్ = తొమ్మిది అను నంకెను, అదేమి లెక్క అనున్ = అదేమి గణ్యము అనును - తిరస్కరించు నని అర్థము - అదేమి అంకె అను నని అర్థాంతరము - చెవులు తొమ్మిది అంకెను పోలియున్నవని భావము; చెలువ నఖ అంకుర ఆళి = చిన్నదాని గోరు మొలకల పంక్తి, నెల = చంద్రునియొక్క - చేడియ = భార్య అయిన రోహిణియొక్క - సైకమున్ = చక్కఁదనమును, తా = తాను, చుక్క అనున్ = ఒకబొట్టు అనఁగా రవంత అని తిరస్కరించును - నక్షత్రము అని చెప్పునని అర్థాంతరము - [కొందఱు - బడిలో ప్రాతఃకాలమున ఉపాధ్యాయులవారు బాలురకు బడికి వచ్చిన వరుసప్రకారము చేతులలో బెత్తముతో మొదటివానికి శ్రీచుట్టి రెండవవానికి చుక్క పెట్టి ఇతరులను ఏకోత్తరము తాడించు వాడుకలో చుక్క రెండవవానికి వచ్చును గాన - ఇట చుక్క యనఁగా రెండవది - అనఁగా ప్రథమగణ్యము గాదు జఘన్యము అని యర్థము చెప్పి - చుక్క అనున్ = జఘన్య మనును అని వివరింతురు.] గోళ్లు చుక్కలం బోలు నని భావము; పాలఁతుక = ఆచిన్నదానియొక్క - గబ్బిచన్నుఁగవ = గుబ్బలవంటి చనుదోయి, పువ్వులచెండ్లన్ = పువ్వులబంతులను, లేదు బంతి అనున్ = బొంకు అనును - అనఁగా ఉన్నను లేనిదే తుచ్ఛవస్తువు అని నిరాకరించును - (లేదు =) మఱేమియు విశేషవస్తువు కాదు బంతియే అని చెప్పునని అర్థాంతరము - [కొందఱు - బంతిపూరేకులు సులువుగా రాలిపోటచే, దానిని చెండులో గ్రువ్వరు గాన - ఇది బంతి యెట్లగును, ఇందులో బంతిపువ్వు లేదే - యని పల్కు నని వివరింతురు.] చన్నులు బంతులను పోలియున్నవని భావము; కలికి = ఆ చిన్నదానియొక్క, ముఖారవిందము = పద్మమువంటిముఖము, అలకల్వలరాయనిన్ = కలువలరాజైన యాచంద్రుని, తోసి రాజు

క. అయ్యారే! చెలు వెక్కడ! నయ్యారే గెలువఁజాలు నంగజునారిన్
వెయ్యాఱులలో సరి లే రయ్యా రుచిరాంగరుచుల నయ్యంగనకున్.

క. కడు హెచ్చు కొప్పు; దానిం
గడవం జనుదోయి హెచ్చు; కటి యన్నిటికిన్
గడు హెచ్చు; హెచ్చు లన్నియు,
నడుమే పస లేదు గాని నారీమణికిన్. 104

ఉ. అంగము జాళువా పసిఁడి యంగము; క్రొన్నెల వంక నెన్నొసల్;
ముంగురు లింద్రనీలముల ముంగురు; లంగజుడాలు వాలుఁజూ
పుంగవ; యేమి చెప్ప! నృప పుంగవ, ముజ్జగ మేలఁ జేయు న
య్యంగనఁ బోలు నెక్కసకియుం గనఁ బో నెఱ మించ నన్నిటన్.

అనున్=చదరంగపుఁబరిభాషప్రకారము షహ్ పెట్టును - తిరస్కరించును - అనుట - రాజశబ్దమునకు చంద్రుఁడు నర్థము గనుక రాజా అని అను నని అర్థాంతరము - [కొందఱు-కొన్ని శబ్దములందు క్రార వికల్ప మగుటం బట్టియు, శ్లేషయందు అర్ధానుస్వారమునకు పాటింపు లేనందునను - తోసి=త్రోసి - రాన్=వచ్చుటకు - చనున్=తగును - అనియు వివరింతురు.] ముఖము చంద్రునిం బోలియున్న దని భావము.

103. అయ్యారే=శబాసు! చెలువు=(ఆ)చక్కఁదనము - (చెలువ ఎక్కడన్= ఆ సుందరి యెక్కడ ఇతర స్త్రీ లెక్కడ అనియును.) అయ్యారే = ఆనూఁగారే. అంగజు నారిన్= మన్మథుని వింటియల్లెత్రాటిని - అనఁగా - తుమ్మెదచాలును - మన్మథుని భార్యను రతీదేవిని అని యర్థాంతరము. వెయ్యాఱులలోన్ = వేలకొలఁది (అనఁగా అధిక సంఖ్యగల) స్త్రీలలోఁగాని ఆఱులకొలఁది(అనఁగా అల్పసంఖ్యగల) స్త్రీలలోఁగాని, రుచిర అంగ రుచులన్ = ప్రకాశించుచున్న అవయవ కాంతులచే, అయ్యంగనకున్= ఆసుభద్రకు.

104.—కడకన్ = అతిశయించునట్లుగా. కటి = పిఱుఁదు.

105.—అంగము = ఆమెయొక్క శరీరమా, జాళువా పసిఁడి యంగము = జాళువా దేశపుఁ గుందనపుబంగారముయొక్క యందము; నెన్నొసల్ = శ్రేష్ఠమైన లలాటము, క్రొన్నెల వంక = (విదియనాఁటి) క్రొత్త చంద్ర రేఖ; ముంగురులు = నొసలిపైనుండు చిఱువెండ్రుకలు, ఇంద్రనీలముల = ఇంద్రనీలమణులయొక్క-ముస్= ముందటి=మొదటి - గురులు=ఉపాధ్యాయులు; వాలుఁ జూపుం గవ = వాలికగల కనుదోయి, అంగజు డాలు=మన్మథుని కేతనము - అనఁగా మీనము; నృపపుంగవ=ఓ రాజ

ఉ. ఎక్కడఁ జెప్పినాఁడఁ దరళేక్షణ చక్కఁదనమ్ము లింక? న
మ్మక్క! యదేమ నంగ! నింపు డందు శతాంశము దెల్ప లేదు నే;
నోక్కొకయంగ వెంచ వలయుం బదివేలముఖంబు; లాయెఁ బో!
చొక్కపుఁ జూపులో సొలపు చూచినఁ గాక యెఱుంగవచ్చునే. ?106

చ. అని బహుభంగులం బొగడ నంగన ముంగల నిల్చినట్లుఁ, దాఁ
గనుఁగొని నట్లు, నై, నృపశిఖామణి డెందమునందుఁ బట్టఁ జా
లని యనురక్తి నవ్వరవిలాసిని నెన్నఁడు చూడఁ గల్గునో
యని తమకించుచున్న సమయమ్మున గ్రక్కున దైవికమ్మునన్. 107

అర్జునుని తీర్థయాత్ర.

మ. ఒక భూమీదివిజుండు చోరహృత ధేనూత్తంసుఁడై వేఁడికొం
టకుఁ దా ధర్మజు కేళిమందిరముదండం బోయి కోదండ సా
యకముల్ దెచ్చుటఁ బూర్వక్లప్త సమయ న్యాయానుకూలంబుగా
నొకయేఁ డుర్వి ప్రదక్షిణం బరుగు నుద్యోగంబు వాటిల్లినన్. 108

శ్రేష్ఠుఁడా, సెటి= సౌందర్యము, అన్నిటన్=సకల లక్షణములచేతను, మించన్=అతిశయించునట్లుగా, ముజ్జగము ఏలఁ జేయు= (స్వర్గమర్త్యపాతాళము లనెడు) మూఁడులోకములను ఏలునట్లు చేయునట్టి - అనఁగా అట్టిశుభలక్షణములు కలట్టి - (పా.—ముజ్జగ మెల్లఁ జేయు= మూఁడులోకములను పిలువగా విడఁదగినట్టి), అయ్యంగనన్ పోలు = ఆ సుందరికి సమానమైనట్టి, సకియన్ = స్త్రీని, కనను పో= నేను చూడలేదు సుమా.

106. తరల ఈక్షణ = చంచలాక్షియొక్క. చొక్కపుఁ జూపులో సొలపు = సొగసైన చూపులో నుండెడి యొయ్యారము.

107.—బహుభంగులన్ = అనేకప్రకారముల. నృపశిఖామణి = రాజశ్రేష్ఠుఁడు (అర్జునుఁడు). డెందమునందున్ = మనస్సులో. అనురక్తిన్ = ప్రేమతో. అవ్వర విలాసినిన్ = ఆ యుత్తమ విలాసవతిని.

108.—భూమీదివిజుండు = బ్రాహ్మణుఁడు. చోర హృత ధేనూత్తంసుఁడై = దొంగలచే హరింపఁబడిన శ్రేష్ఠమైన యావుగలవాఁడై. తాన్ = అర్జునుఁడు. కేళిమందిరముదండన్ = క్రీడాగృహము చెంతను. కోదండ సాయకముల్ = వింటిని అమ్ములను. తెచ్చుటన్ = తెచ్చినందులకు. పూర్వక్లప్త సమయ న్యాయ అనుకూలంబుగాన్ = పూర్వ

ఉ. అన్నకు మ్రొక్కి 'తీర్థభజనార్థముగాఁ జనియెదన్' నంచుఁ దా
విన్నప మాచరించుటయు, 'విప్రహితమ్మునకన్న ధర్మ మే
మున్నది? గోప్రదక్షిణమె యుర్వీప్రదక్షిణ మ'ంచు నిట్టు లే
మన్నను, మాన కన్నరుఁడు ప్రార్థన సేయఁగ నెట్టకేలకున్. 109

చ. తనదు పురోహితుం డయిన ధౌమ్యునితమ్ముని గారవంపు నం
దనుని విశారదున్ సకల ధర్మవిశారదు వెంటఁ బోవఁగా
నొనరిచి, కొందఱన్ బరిజనోత్తములన్ నియమించి, యాదరం
బెనయ సమస్తవస్తువులు నిచ్చి, యుధిష్ఠిరుఁ డంపె వేడుకన్. 110

చ. పరిణయ మౌట కేఁగుగతిఁ బౌరు లనేకులు వెంట రా, శుభో
త్తరముగ నయ్యెడం గదలి, తద్దయుఁ దాలిమి మీఱ ధర్మత
త్పరుఁ డయి యందు నందు నరపాలురు కాన్క లొసంగఁగా, నిరం
తరమును బుణ్యతీర్థములఁ దానము లాడుచు నేఁగి యవ్వలన్. 111

గంగాస్నానము.

భు. సునాసీరసూనుండు సూచెన్ నిమజ్జ
జ్జనౌఘోత్పతత్పంక శంకాకరాత్మో

మందు నిర్ణయించుకొనఁబడిన నియమ పద్ధతికిఁ దగినట్లుగా. ఉర్వి = భూమికి. అరుగు నుద్యోగంబు = పోవుపని. పాటిల్లినన్ = సంభవింపఁగా.

109. భజన = సేవ. చనియెదన్ = పోయెదను. తాన్ = అర్జునుఁడు. ఆచరించుటయున్ = చేయఁగా. విప్ర హితమ్మునకన్నన్ = బ్రాహ్మణులకు మేలుసేయుట కన్న. గో...ము = ఆవును ప్రదక్షిణించిన భూమిని ప్రదక్షిణించిన ఫలమే కలుగును.

110. గారవంపు నందనునిన్ = ప్రియ పుత్త్రుని. విశారదున్ = తెలిసిన. విశారదున్ = విశారదుఁ డనువానిని. వెంటన్ = అర్జునునితో. ఎనయన్ = మించఁగా.

111. పరిణయము = పెండ్లి. ఔటకున్ = అగుటకు. ఏఁగుగతిన్ = పోవువిధమున. పౌరులు = ఊరివారు. శుభోత్తరముగన్ = శుభము వెంటనే అగునట్లు. తద్దయున్ = మిక్కిలి. తాలిమి = ఓర్పు. తానములు ఆడుచున్ = స్నానములు చేయుచు.

112. సునాసీరసూనుండు = దేవేంద్ర పుత్త్రుఁడైనయర్జునుఁడు. నిమ...త్రీన్ — నిమజ్జత్ = మునిఁగి స్నానము సేయుచున్న - జన ఓఘ = జనసమూహమునుండి- ఉత్పతత్ =

ర్మి నిర్మగ్న నీరేజ రేఖోన్నమద్భృం
గ నేత్రోత్సవ శ్రీని గంగాభవానిన్. 112

క. సంతోషబాష్పధారలు। దొంతరగాఁ జూచి మ్రొక్కెఁ దోయధివరసీ
మంతిని న్త్రిజగద్దీ। వ్యంతిని భాగీరథీ స్రవంతిని బొగడెన్. 113

శా. తా నైరింపక పర్ణ యుండఁగ భవద్గర్భమునం దాల్చి తే
జోఽసహ్యున్ శరజన్ముఁ గాంచి యల నీహార క్షమాభృత్కుమా
రీ సాపత్న్యముఁ గన్న మోహపుఁ బురంధ్రీరత్న మౌ దీవ; కా
వే సర్వజ్ఞుఁడు నిన్ను నేల దలపై నెక్కించుకో జాహ్నవీ? 114

క. పెల్లు సెగఁ జల్లు విస మా। తెల్ల నిదారకుతిక మోవఁ దిని బ్రతుకుట నీ

ఎగురుచున్న - పంక=పాపమో అను - శంకా= సందేహమునకు - ఆకర=ఆస్పదమైన - ఆత్మ=స్వకీయములయిన - ఊర్మి= తరంగములయందు - నిర్మగ్న=మునిఁగియున్న - నీరేజ రేఖా= పద్మశ్రేణినుండి - ఉన్నమత్=పైకిలేచుచున్న - భృంగ=తేంట్లుగలదిగనుక - నేత్రోత్సవ=కన్నులపండువైన - శ్రీన్= శోభఁగలదైన - గంగా భవానిన్=భవునకుఁ బత్నియైన గంగను- అందుండి లేచుచున్న తుమ్మెదలబారు పాపములపంక్తి యో యన నొప్పుచుండె ననుట - గంగ పాపహారిణి యని తాత్పర్యము.

118. దొంతరగాన్=వెంబడివెంబడిగా స్రవించుచుండఁగా. తో...తినిన్— తోయధి=సముద్రునియొక్క - వర సీమంతినిన్=శ్రేష్ఠమైన భార్యయు, (అ) త్రిజగత్ దీవ్యంతినిన్=స్వర్గ మర్త్య పాతాళములయందు ప్రకాశించుచున్నదియు, (అగు), భాగీరథీ స్రవంతినిన్ = భాగీరథి అను పేరుగల (యా) నదిని.

114. జాహ్నవీ=ఓగంగాదేవీ, ఈవ=నీవే, అపర్ణ=పార్వతి, తాన్=తాను, సైరింపక=చూపోపక, ఉండఁగన్, తేజః అసహ్యున్=తేజస్సుచేత సహింప నలవిగాని, శరజన్మున్=ఱెల్లుమాలి యయిన కుమారస్వామిని, భవద్గర్భంబునం దాల్చి=నీగర్భమందు ధరించి, కాంచి=కని, అల = ఆ - నీహార క్షమాభృత్ కుమారీ=మంచుకొండ పుత్త్రిక యైన పార్వతియొక్క - సాపత్న్యమున్=సవతితనమును, కన్న=పొందిన - మోహపు పురంధ్రీ రత్నము ఔదు=వలపుగలిగిన శ్రేష్ఠురాలవైన కుటుంబినివి ఔదువు, కావేని= అట్లు కానియెడల, సర్వజ్ఞుఁడు = సర్వముఁ దెలిసిన యీశ్వరుఁడు,...ఎక్కించుకో నేల. ఇట - గంగను శివుఁడు జటా జూటమునం దాల్చి యుండుటయు, కుమారస్వామి గంగలో శరవణమందు జనించి గాంగేయుఁ డగుటయు ననుసంధేయములు.

115. పెల్లు సెగఁ జల్లు విసము=అధికమైన వేఁడిని వెదఁజల్లుచున్న కాలకూటమును.

చల్లఁదనమ్మునఁ గాదే! కల్లోలవతీమతల్లి, గంగా, తల్లీ. 115

క. పువ్వారుఁబోఁడి వై, సరి
యెవ్వా రన, భీష్ముఁ గాంచి యిం పొందితి వీ
వవ్వారి మొఱఁగుడువె మా
యవ్వా, పోషింపఁ బాడి యగు నను నీకున్. 116

చ. సకలశుభమ్ము లిమ్మనుచు సన్నుతు లీగతిఁ జేయ, నా స్రవం
తిక దయఁ దెల్పఁ బంచినగతిం జనుదెంచె నుదంచ దూర్మికా
నికర విలోల ఖేల దళిని కలగాన లసత్ప్రఫుల్ల హ
ల్లక సుఖదోలికా విహృతి లాలస బాలసమీర మయ్యెడన్. 117

క. చనుదెంచిన, హా! యని య
జ్జననాయకుఁ డలరుచున్ విశారదుఁ గని, “యీ
యనుకూల మారు తాగతిఁ
గనుఁగొన నామోదసూచకం బైనదిగా. 118

ఆ తెల్లనిదొర = ఆ శివుఁడు. కుతికనిండన్ = కంఠమువఱకు (కడుపు నిండ అనియు.) కల్లోలవతీ మతల్లి = నదీ శ్రేష్ఠమా.

116. పువ్వారుఁబోఁడివి = పుష్పమువంటి మేనుగలదానవు.

117. సన్నుతులు = స్తోత్రములు. ఆ స్రవంతిక = ఆ (గంగా) నది, దయఁ దెల్పన్ పంచిన గతిన్ = తనయనుగ్రహమును తెలుపుటకై పంపించినదో యనునట్లుగా, అయ్యెడన్ = ఆసమయమున, ఉదం...రము—ఉదంచత్ = మిక్కిలి ప్రకాశించుచున్న - ఊర్మికా = తరంగములయొక్క - నికర = సమూహమందు - విలోల = మిక్కిలి యూఁగుచున్న వియును - ఖేలత్ = క్రీడించుచున్నవియు - (అయిన) - అళినీ = తేఁటిపెంట్ఁదులయొక్క - కల = అవ్యక్తమధురమైన - గాన = సంగీతముచేత - లసత్ = ఒప్పుచున్న - ప్రఫుల్ల = తెప్పగా వికసించిన - హల్లక = ఎఱ్ఱకలువలనెడు - సుఖదోలికా = సౌఖ్యమైన తొట్లయందలి - విహృతి = విహారమందు - లాలస = ఆసక్తిఁగల - బాలసమీరము = పిల్లవాయువు, చనుదెంచెన్. సమీరమునకు బాల్యము చెప్పుటవలన - ఎఱ్ఱగలువలనెడి తొట్లయందు ఊఁగుటకు వేడుకపడుటయు, గంగాదేవిచేత కరములనెడు చేతులతో ఊఁపఁబడుటయు తుమ్మెదలగాన మను లాలిపాటలచేత నొప్పుచుండుటయు, అను బాల్యధర్మములు సూచితములు.

118. మారుత ఆగతిన్ = గాలియొక్క రాకను. కనుఁగొనన్ = ఆలోచింపఁగా.

క. 'తల నీ గంగాతీర్థము। చిలికినవాఁ డీశ్వరుండు; చేరెదు లోఁ గోఁ
గలిగినఁ, దరఁగలఁ దేలం। గలిగినఁ, దన్మహిమ లెన్నఁగాఁ దరమగునే!

క. 'మునుకలు గంగానదిలో
నొనరించుటకన్న భాగ్య మున్నదె?' యనుచున్,
మును కలుగంగా దిగి పరి
జనములు కైలాగొసంగ స్నానోన్ముఖుఁ డై. 120

క. తమి నిగుడ గుడాకేశుం
డమరనదీ విమలవారి నాడుచు నుండన్,
యమునానదిఁ గూడిన తో
యము నా నది తనరెఁ దత్కచామేచక మై. 121

ఉ. దానము లెన్నియే నచటి తైర్థిక భూసుర పుంగవుల్ దొ
డ్డా నముదమ్ము చెందఁగ నొనర్చె, దృఢవ్రతచర్య నిత్యమున్
దానము చేయుచున్, హరికథాశ్రవణం బొనరించుచుండె నం
దానముచిద్విషత్తనయుఁ డాశ్రిత కల్పమహీరుహం బనన్. 122

ఆమోద సూచకంబు=పరిమళమును (సంతోషము నని యర్థాంతరము) తెలియఁజేయునది.

119. చిలికినవాఁడు=చల్లుకొన్నవాఁడు - ఈశ్వరుండు=ఈశ్వరతుల్యుఁడగును - (శివుఁడు గంగను శిరమున దాల్చియున్నాఁడని ధ్వని). లోన్=లోపలికి, గోన్=పుచ్చుకొనుటకు. తరఁగలన్=తరంగములయందు.

120. మునుకలు = మునిఁగిచేయుస్నానములు. మును కలుగంగాన్ = (తానే) ముందుగా. కైలాగు=చేయూఁత. ఉన్ముఖుఁడై=అభిముఖుఁడై.

121. తమి నిగుడన్ = ఆసక్తి అతిశయించుచుండఁగా, గుడాకేశుఁడు - (గుడాకా = ఆలస్యమునకు - ఈశుఁడు = దొర - అనఁగా అలసటలేని వాఁడు) అర్జునుఁడు, అమ...రిన్ — అమరధునీ = దేవనదియొక్క - విమలవారిన్ = నిర్మలమైనయుదకమునందు, ఆడుచున్ = స్నానమాడుచు, ఉండన్, యమునానదిన్ కూడిన, తోయము = విధము (జలము అనియు), నాన్ = అనునట్లుగా, త...మై— తత్ = అతనియొక్క - కచ = కురులచేత - ఆ మేచకమై = అంతటను నలుపుగలిగినదై, నది=గంగానది, తనరెన్—యమునాజలము వలెఁ బసి యొప్పుచుండెను.

122. ఆ నముచి ద్విషత్ తనయుఁడు = నముచి యను రాక్షసునికి శత్రువగు

ఉలూపి కథ.

క. భోగవతినుండి యెప్పుడు
భాగీరథికడకు వచ్చి భాసిలు మున్నే
నాగకుమారిక, యయ్యెల
నాగ యులూపి తమి నెక్కొనాఁ డటఁ జెంతన్. 123

గీ. హిమర సైక సైకతమునందు విహరించు
కైరవేషువేషు ఘననిభాంగు
నెనరు దపుల దపులనే చూచి, క్రీడిగా
నెఱిఁగి యౌర! యౌరగేందువదన. 124

క. మును ద్రౌపదీస్వయంవర,
మున కేఁగిన కామరూప భోగులవలనన్
విని యున్న కతనఁ దమకము
మనమునఁ బెనగొనఁగఁ జేరి మాయాన్విత యై. 125

ఉ. గుట్టసియాడ, గబ్బి చనుగుట్టల పైఁ బులకాంకురావళుల్
తెట్టువ గట్టఁ, గోరికలు దేటలు వెట్టఁగ, వేడుకల్ మదిన్

నింద్రుని పుత్త్రుఁడయిన యాయర్జునుఁడు. ఎన్నియేని=పెక్కింటిని. తై...ము=తీర్థవాసులగు బ్రాహ్మణుల సమూహము. ఆశ్రి...ంబు=ఆశ్రితులకు కల్పవృక్షము.

123. భోగవతినుండి=భోగవతియను పేరుఁగల సర్పరాజధానినుండి. ఎప్పుడున్=నిత్యముగా. తమిన్=కోరికతో. చెంతన్=సమీపమున.

124. హిమగస=మంచు తడిచేత - ఏక=ముఖ్యమైన - సైకతమునందున్=ఇసుకదిన్నెయందు. కైరవ ఇషు=(తెల్లగలువ బాణముగాఁగల) మన్మథునియొక్క - వేషున్=వేషముగలవానిని. ఘననిభ=మేఘముతో సమానమైన - అంగున్ = దేహముగలవానిని. నెనరు తపులన్ = స్నేహభావము తగులుకొనునట్లుగా. దవులనే = దూరమునుండియే. క్రీడిగాన్=అర్జునుఁడని. ఔరగేందువదన—ఔరగ=సర్పజాతిసంబంధమైన-ఇందువదన-చంద్రముఖి (ఉలూపి).

125. కామరూప భోగులవలనన్ = ఇష్టమైనరూపము (ధరింపఁ) గలవారగు నాగులవలన. తమకము = కోరిక. మాయా అన్విత = మాయతోఁ గూడుకొన్నట్టిది.

దొట్టికొనంగ, నచ్చెరువు తొంగలి తెప్పల వీఁగ నొత్తఁగాఁ,
బెట్టిన దండ దీయక విభీతమృగేక్షణ సూచె నాతనిన్. 126

క. ఏణాక్షి నపుడు వెడసిం। గాణిం గొని యలరుఁదూపు గమిఁ జక్కరయే
ఖాణముగాఁ గలిగిన కం। ఖాణపుదొర పింజ పింజ గాడఁగ నేసెన్. 127

ఉ. పైపయిఁ గౌతుకంబు దయివాటి యి టుండఁగ, నంత మజ్జనం
బై పువుఁజప్పరమ్మున నొయారముగాఁ గయిసేసి, దానలీ
లాపరతంత్రుఁ డై, కలకలన్ నగుచుండెడిసవ్యసాచి నిం
ద్రోపలరోచిఁ జూచి తల యూఁచి యులూచి రసోచితంబుగన్. 128

క. 'సిగ సంపెఁగపూ లొసపరి
వగ, కస్తురినామ మొఱపు, వలెవా టౌరా!
సొగ సిటు లుండఁగవలె!' నని,
సొగసి లతాతన్వి యతనిసొగసు నుతించెన్. 129

126. గుట్టు=మర్మస్థానము. అసియాడన్=చలింపఁగా; పులక అంకుర ఆవళుల్=పులకల మొలకల వరుసలు. 'తెట్టువ గట్టన్ = తెట్టెతెట్టెలుగా నేర్పడఁగా. తేటలు పట్టఁగన్ = తేరుచుండఁగా. తొట్టికొనంగన్ = హత్తుకొనుచుండఁగా. అచ్చెరువు=అబ్బురపాటు. తొంగలి తెప్పలన్=వాలు కను తెప్పలను.వీఁగను త్తఁగాన్=తొలఁగఁ ద్రోయుచుండఁగా. పెట్టిన దండన్ = నడుముపై మోపిన బాహువును. విభీత మృగ ఈక్షణ=బెదరిన లేడి చూపులవంటి చూపులుగల దైన యులూపి.

127. ఏణ అక్షిన్= లేడికన్నులవంటి కన్నులుగలదైన యా యులూపిని. వెడ సింగాణిన్=వెఱ్ఱిచెఱకువింటిని. అలరుఁ దూపు గమిన్= పుష్ప బాణ సమూహమును. ఖాణము= దాణా. కంఖాణపు=వాహనముగల. చక్క...దొర = చిలుక నెక్కెడు మన్మథుఁడు. పింజ పింజ = పిడి వెనుక పిడి - గాడఁగన్=నాటునట్లు.

128. కౌతుకంబు = కుతూహలము. దయివాటి = పొరలిపాటి. మజ్జనంబు = స్నానము. పువుఁ జప్పరంబునన్ = పువ్వుల చవికెలో. కయిసేసి = సింగారించుకొని. దాన లీలా పరతంత్రుఁడు = ఈవియనెడు పనియందు ఆసక్తుఁడు. సవ్యసాచిన్ = అర్జునుని. ఇంద్ర ఉపల రోచిన్=ఇంద్రనీల మణుల కాంతి వంటి కాంతిగలవానిని. రస ఉచితంబుగన్ = (శృంగార) రసమునకుఁ దగినట్లుగా. [ఉలూపి యనియే నాగర భారతములం దున్నది.]

129. సిగన్ = జుట్టునందలి. సంపె...వగ= సంపెఁగపూలయొక్క సుందర

క. రాకొమరు నెఱులు నీలపు
రాకొమరు నిరాకరించు రాకాచంద్రున్
రాకొట్టు మొగము, కెంజిగు
రాకుఁ గని పరాకు సేయు నారి పదంబుల్! 130

ఉ. తీరిచినట్టు లున్నవి గదే కనుబొమ్మలు, కన్ను లంటిమా
చేరలఁ గొల్వఁగావలయుఁ, జేతులయందము చెప్ప గిప్ప రా,
దూరులు మల్చివేసినటు లున్నవి, బాపురె! బొమ్మలోని సిం
గారము! శేషుఁడే పొగడఁగావలె నీతని రూపరేఖలన్. 131

క. అకటా! నన్నితఁ డేలిన। నొకటా నచ్చికము లేక యుండఁగ వచ్చున్,
నికటామృతధారలు మరు। నికటారి మెఱుంగు లీతనికటాక్షంబుల్.

పైవతీరు. కస్తు...అపు = కస్తురివాసనయొక్క (ఒఱపు=) సొంపు. వలెవాటు = మెలిపెట్టి పైచికొన్న యుత్తరీయము. సొగసు=సౌందర్యము. సొగసి= చొక్కినదై. లతా తన్వి = తీఁగవలె సన్ననిదైన యీ యులూపి. మతించెన్ = మెచ్చుకొనెను.

130. రా...లు—రాకొమరు = రాజకుమారునియొక్క - నెఱులు = తల వెండ్రుకలు. నీలపురా = నీలమణులయొక్క - కొమరున్ = చక్కఁదనమును. రాకాచంద్రున్ = పున్నమచందమామను. రాకొట్టున్ = (రారా పోరా అని నీచపఱచుచు) తిరస్కరించును. కెంజిగురాకున్ = ఎఱ్ఱనిచిగురుటాకును. పరాకు సేయున్ = పరధ్యానముగా నుండును - సరకుసేయ దనుట. పదంబుల్ = పాదములు.

131. తీరిచినట్టులు = దిద్దినట్లుగా. గిప్పన్—నిందయందు పదాద్యక్షరమగు చకారమునకు 'గి' కారము వచ్చినది. ఊరులు = తొడలు. మల్చివేసినటులు = తిన్నగా తీర్చినట్లుగా. శేషుఁడే = వేయిముఖములు గల సర్పరాజే.

132. అకటా = అయ్యో. ఏలినన్ = పరిగ్రహించినయెడల. ఒకటా = (ఒకటన్ అనుటకు గ్రామ్యము) ఏవిషయమందును - (లేక - ఒకటియా = ఒకటైనను). నచ్చికము = కొఱఁత. కటాక్షంబుల్ = క్రేగంటిచూపులు. నికట అమృతధారలు = సమీపమునందున్న అమృత ధారలవంటివి - మరుని కటారి మెఱుంగులు = మన్మథుని కత్తుల కాంతులవంటివి - (రమణీయము లగుటచే ఆనందమును, కాంతలేని మదనోద్దీపన సేయుటచేత శోకమును, కలిగించుచున్నవని భా.)

ఉ. ఆ దరహాసచంద్రికల యందము, నాస్త్రముమీఁదఁ జిల్కున
త్యాదర శీతలేక్షణ సుధారసధారయుఁ, జూడఁజూడఁ నా
హ్లాదము గొల్పఁగాఁ గల కలామహిమంబుఁ, దలంచి చూచినన్
మాదిరి సేయవచ్చు జననాథుమొగంబును జంద్రబింబమున్. 133

ఉ. ఊఁదుకపోవు శంఖము నహా గళరేఖ, శరాసనంబులన్
వాదుకుఁ బట్టి కన్బొమల వైఖరి వంకలు దీరుచున్, గటా
క్షోదయలీల సాయక సమూహములన్ విషమాస్త్రుఁ గెల్చుఁ బో,
యేదొర సాటి యీనరున కెన్నఁగ వీరవిలాససంపదన్. 134

ఉ. కమ్మనిజాళువా నొరయఁ గల్గిన చెక్కులటెక్కువాఁడు, చొ
క్కమ్మగుజాతికెంపు వెలగాఁ గొనుమోవి మెఱుఁగువాఁడు, స

133. దరహాస చంద్రికల= చిఱునవ్వు అనెడు వెన్నెలలయొక్క. అత్యాదర శీతల ఈక్షణ సుధారసధారలున్ = ఎక్కువ మన్ననగలిగినట్టి చల్లని చూపులనెడి యమృతధారలును. కళామహిమంబు = లావణ్యముయొక్క అతిశయము - షోడశకళల యొక్క అతిశయము. మాదిరి = సాటి.— ఇందు చంద్రబింబమునకును మొగమునకుం జెప్పఁబడిన సామాన్య ధర్మముల వరయునది.

134. గళరేఖ=కంఠముయొక్క సౌందర్యము, శంఖమును=(మన్మథుని)శంఖమును, ఊఁదుకపోవున్ = తిరస్కరించును - (ఊఁది వేయును); కన్ బొమల వైఖరి=భ్రూవిలాసము, శరాసనంబులన్ = (మన్మథుని) సింగిణివిండ్లను, వాదుకుఁ బట్టి= వివాదమునకు తలపెట్టి, వంకలు దీర్చున్=వంపులు దిద్దును - (వంటుబోఁగొట్టును); కటాక్ష ఉదయ లీల = కడకంటిచూపులు పొడము విధము, సాయక సమూహములన్ = బాణముల మొత్తములతోఁ, విషమాస్త్రున్ = మన్మథుని (క్రూరములగు బాణములుగలవానిని అనియు భా.) ... ఈ నరునకున్= ఈ యర్జునునకు, వీర విలాస సంపదన్=వీరుల విలాసములయొక్క భాగ్యమునందు. ఇందు తిరస్కారపదములకు తత్తదుపమాన నైసర్గిక వృత్తము ధ్వనిత మగుట రమణీయముగా నున్నది.— ఊఁదుక - వాదుకున్ జఘన్య ప్రయోగములు.

135. కమ్మని జాళువాన్=చక్కని మేల్మి బంగారమును, ఒరయఁగల్గిన=రాపాడఁగలిగినట్టి - చెక్కుల టెక్కు వాఁడు=చెక్కిళ్ల యందము గలవాఁడు; చొక్కమ్ము=పరిశుద్ధము, జాతి కెంపున్=పద్మరాగమాణిక్యమును, వెలగాన్= (తనకు - అనఁగా మోవికి) మూల్యముగా, మోవి=పెదవి; ధనాధిపసూనునిన్=నలకూబరుని, రూపసంపదన్=రూప

త్యమ్మగురూపసంపద ధనాధిపసూనుని ధిక్కరించువాఁ,
డమ్మక చెల్ల! నాహృదయ మమ్మక చెల్లదు వీని కియ్యెడన్. 135

సీ. ముద్దాడవలదె యీ మోహనాంగునిమోముఁ
గండచక్కెరమోవి గలఫలంబు?
రమియింపవలదె యీ రమణువేరురమ్ముపై
వలిగుబ్బపాలిండ్లు గలఫలంబు?
శయనింపవలదె యీ ప్రియునిసందిటిలోనఁ
గప్పుపెన్నెఱికొప్పు గలఫలంబు?
వసియింపవలదె యీ రసికునంకమునందుఁ
జెలువంపుజఘనంబు గలఫలంబు?
గీ. రాజసము తేజరిల్లు నీరాజుఁ గూడి
యింపుసొంపులు వెలయఁ గ్రీడింపవలదె
నాకలోకంబువారల కైన లేని
యలఘుతరభోగభాగ్యముల్ గలఫలంబు? 136

క. అని యిటు లువ్విళ్లూరెడు
మనమునఁ గొనియాడి, యంత మాపటివేళం

ముతోఁ గూడుకొన్న సంపదచేతను-అనఁగా రూపముచేతను ధనముచేతను, ధిక్కరించువాఁడు=తిరస్కరించుచున్నాఁడు; నాహృదయము = నామనస్సును, అమ్మక చెల్లదు=అమ్మివేయక తప్పదు,అమ్మక చెల్ల=ఆశ్చర్యము.

136. ముద్దు ఆడ వలదె=ముద్దుపెట్టుకొనవలదా (ముద్ద ఆడ వలదె=ముద్దముద్దగా మ్రింగివేయవలదా అనియు భావము). కండచక్కెర మోవి=కలకండవంటిమాధుర్యము గల యధరము. రమియింపన్=క్రీడింప. వలి గుబ్బ పాలిండ్లు=వట్రువలైన గుబ్బలవంటికుచములు. శయనింపన్ = పరుండ. సందిటిలోనన్= దండచేతిమీఁద శిరస్సునుంచి ప్రక్కవాటుగా. అంకమునందున్=తొడమీఁద. జఘనంబు=పిఱుఁదు. నాకలోకంబువారికిన్=స్వర్గలోకవాసులకు. అలఘుతర = మిక్కిలియధికములయిన, భోగభాగ్యముల్=అష్టభోగములును సంపదలును.

137. ఉవ్విళ్లూరెడు = కోరికలు కోరుచున్న. మాపటివేళన్ = సాయంకాల

కనుఁ బ్రామి చొక్కుఁ జల్లిన
యనువున నందఱు వితాకు లై యుండంగన్. 137

చ. 'ఇటు జపియించినన్ విడుతునే నిను నే నిఁక' నంచు, జాహ్నవీ
తటమున సంధ్య వార్చి జప తత్పరుఁ డై తగువాని యామినీ
విటకులశేఖరుం గొనుచు, వే పురికిం జని నిల్పె నట్టి యు
న్నటులనె మాయ యచ్చుపడ నల్లభుజంగి నిజాంగణంబునన్. 138

క. నిలిపిన జప మెప్పటివలెఁ । జలిపినవాఁ డగుచుఁ బాకశాసని యంతం
దళుకుం బిసాళి వాలుం । దెలిగన్నులు విచ్చి చూచె నివ్వెఱతోడన్.

సీ. 'దట్టంపుఁదెలినీటి తరఁగచాల్ గడకొత్తి
నెలరాలజగతి దా నిలుచు టేమి?
కొలఁకుఁదామర గందములఁ గ్రిందఁ బడవైచి
కపురంపుఁదావి దాఁ గవియు టేమి?

సమయమందు. కనుఁబ్రామి = కనుకట్టుమాయచేసి. చొక్కుఁజల్లిన యనువునన్ = చొక్కుపొడుము చల్లిన(యెడల నెట్లగునో ఆ) ప్రకారముగా. వితాకులై = విభ్రాంతులై.

138. ఇటు...నిఁక - 'ఈజపాలు నాకవసాఁగవు' అనులోకోక్తి కనుసారముగా ప్రయోగము. జాహ్నవీ తటమునన్ = గంగ యొడ్డున. జప తత్పరుఁడు = జపమందు ఆసక్తుఁడు. యామినీవిట కుల శేఖరున్ = చంద్ర వంశ శ్రేష్ఠుని. పురికిన్ = తననగరమయిన భోగవతికి. అచ్చుపడన్ = ఏర్పడఁగా. భుజంగి = నాగకన్యకయైన యులూపి (బొజుంగు అనియు.) నిజ అంగణంబునన్ = తనదైన యింటిముంగిటియందు.

139. చలిపినవాఁడు = కావించినవాఁడు. పాకశాసని = అర్జునుఁడు. తళుకుం బిసాళి = మెఱుపుగలిగి ప్రకాశించుచున్న - వాలుం దెలి కన్నులు = వాలికయు ధావళ్యమును గల నేత్రములను. విచ్చి = తెఱచి. నివ్వెఱతోడన్ = మిక్కిలి అబ్బురపాటుతో,

140. (౧) తెలి నీటి తరగ చాల్ = తెల్లని (గంగా) జలముయొక్క తరంగ పంక్తిని, కడకొత్తి = తొలఁగఁ ద్రోసి. నెల రాల జగతి = చంద్ర కాంతమణుల యరుఁగు. (౨) కొలఁకు తామర గందములన్ = కొలని తామరపూవుల పరిమళములను. కలపంపు తావి = (కస్తూరి మొదలైన పరిమళద్రవ్యములతోఁ గూడిన) శ్రీచందనపు వాసన. కవియుట = కమ్ముకొనుట. (3) చిగురు జొంపపు = చిగురాకు గుత్తులుగల -

చిప్పరుజొంపపుమావి జీబు మాయము సేసి
  పసిఁడియుప్పరిగ దాఁ బ్రబలు టేమి?
నిద్దంపుటిసుములిన్నియుపాన్పు దిగఁద్రావి
  యలరులపాన్పు దా హత్తు టేమి?
గీ. మసమసకసంజకెంజాయ మఱుఁగు వెట్టి
  మిసిమికెంపులకాంతి దా మెఱయు టేమి?
మొదల నే గంగతటి నున్నయదియు లేదొ?
  మాయయో కాక యిది?' యంచు మరలి చూడ. 140

సీ. బెళుకుఁగాటుకకంటి సొలపుఁజూపెదలోనఁ
  బట్టి యుండెడిప్రేమఁ బట్టి యీయఁ,
జికిలిబంగరువ్రాఁత జిలుఁగుటొయ్యారంపుఁ
  బైఁట గుబ్బలగుట్టు బైట వేయ,
సొగసుఁగుచ్చెలనీటువగలు కన్నులపంట
  గలుగ మాయపుఁగొనఁ గలుగఁ జేయ,
నిడుదసోగమెఱుంగు జడకుచ్చు గరువంపుఁ
  బిఱుఁదురేఖకు గెల్పుబిరుదు చాటఁ,

మావి జీబుక్ = మామిడిచెట్ల గుంపును. పసిఁడి యుప్పరిగ = బంగారపు మేడ. (౪) నిద్దంపు = తళుకుఁగల. దిగఁద్రావి = మాయముచేసి. అలరుల పాన్పు = పువ్వుల పఱుపు. హత్తుట = సమకూడుట.

మసమసక = మసకమసకలాడుచుండెడు - సంజ కెంజాయ = సంధ్యాకాలపు టెఱ్ఱనికాంతి. మిసిమికెంపుల = ప్రకాశమానమైన పద్మరాగ మాణిక్యములయొక్క.

141. (౧) బెళుకు = తళుక్కుమని చలించుచున్న. సొలపుఁజూపు = దీనభావముగల చూపు. (౨) చికిలి బంగరు వ్రాఁత జిలుఁగు = తళుకుగల బంగారు(తీఁగలు బుట్టాలు మొదలుగాఁగల) వ్రాఁతపనియొక్క చిక్కఁదనముగలిగినట్టి. పైఁట - కర్త, గుట్టు - కర్మ. (3) కుచ్చెల = కుచ్చిళ్లయొక్క. మాయపుఁ గొనఁ గలుగఁ జేయుక్ = లేని నడుము ఉన్నదానినిగా చేయఁగా. (౪) జడకుచ్చు = జడ(చివర నుండెడు బంగారుకుప్పె చేసిన)కుచ్చు. గెలుపు బిరుదుఁ జాటక్ = జయసంబంధమైన బిరుదును ప్రకటన చేయు

గీ. గంటసరి నంటుకస్తురి కమ్మవలపు
కప్పురపువీడియపుఁదావిఁ గలసి మెలఁగ,
నొఱపులకు నెల్ల నొజ్జ యై యుండె నపుడు
భుజగగజగామిని మిటారిపొలుపు మీఱి. 141

క. అటు లున్న కౌమరుఁ బ్రాయపుఁ
గుటిలాలకఁ జూచి మదన గుంభిత మాయా
నటనంబో యిది గంగా,
ఘటనంబో యని విచారఘటనాశయుఁ డై. 142

ఉ. తియ్యనివింటివాని వెను తియ్యక డగ్గఱఁ జాలు నయ్యసా
హాయ్యతనూవిలాసి దరహాసము మీసముఁ దీర్ప నప్పు డా
తొయ్యలివంకఁ గన్గొని 'వధూమణి, యెవ్వరిదాన వీవు? పే
రెయ్యది నీకు? నొంటి వసియింపఁగఁ గారణ మేమి?' నావుడున్. 143

ఉ. మేలి పసిండిగాజులసమేళపుఁ బచ్చల కీల్కొడెంపు డా
కేలు మెఱుంగుగబ్బిచనుఁగ్రేవకుఁ దార్చుచు సోగకన్నులం
దేలఁగఁ జూచి "యోమదవతీ నవమన్మథ, యీజగంబు పా
తాళము, నే నులూపి యను దాన, భుజంగమరాజకన్యకన్. 144

చుండఁగా (జయశీలురు గంటనుగాని కుచ్చునుగాని బిరుదుగా వేసికొనుట ఆచారము.)

కంటసరికిన్ = మెడలోని హారమును. కస్తురి కమ్మ వలపు = కస్తూరియొక్క మనోహారమయిన పరిమళము. ఒఱపులకున్ = కాంతులకు. ఒజ్జ=గురువు. భుజగగజగామిని= పాఁపకెలఁది. మిటారి పొలుపు మీఱి = శ్రేష్ఠమైన చక్కఁదనముచే నతిశయించి.

142. కౌమరుఁ బ్రాయపు=లేఁత వయసుగల - కుటిల అలకన్ = వంకరలైన ముంగురులుగల యులూపిని. మదన = మన్మథునిచేత - గుంభిత = కూర్పఁబడిన - మాయా నటనంబో = ఇంద్రజాల ప్రవర్తనమో. గంగా ఘటనంబో = గంగయొక్క కల్పనయో. విచార ఘటనా ఆశయుఁడు = చింతయొక్క కూర్పుగల మదిగలవాఁడు.

143. తియ్యనివింటివానిన్ = మన్మథుని. ఆ అసాహాయ్య తనూ విలాసి = సమాన రహితమయిన శరీర సౌందర్యముగల యా యర్జునుఁడు. దర హాసము = చిఱునవ్వు. తీర్పన్ = అలంకరించుచుండ. వధూ మణీ=ఓ రమణీ రత్నమా.

144. మేలి...కేలు = మేల్మి బంగారపు గాజులతో జోడింపఁబడిన పచ్చల

క. సరి లేనివిలాసము గని । వరియించిటఁ దోడికొనుచు వచ్చితి ని న్నో
కురువీర, వసింపఁగ నీ । కురుఁబు వీర, దృఢాంకపాళిఁ గోరినదానన్.

ఉ. మంపెసఁగన్ గటాక్షలవమాత్రముచేతనె ముజ్జగంబు మో
హింపఁగఁ జేయు భార మిఁక నీవు వహించితి గానఁ, గేళినీ
చంపకగంధి బిత్తరవుఁ జన్నుల మీఁద సుఖించుచుండు నా
సంపెఁగమొగ్గముల్కి గడ సామరి సోమరి గాక యుండునే?" 146

క. అను నచ్చెలివాక్యములు
విని యచ్చెరు వంది "రూప విభ్రమ రేఖా
ఖను లెందు నాగకన్యలె
యని విందుము, నేఁడు నిక్క మయ్యెన్ జూడన్. 147

క. అన్నన్న! మొగము వెన్నుని
యన్నన్న జయించుఁ, గన్ను లన్నన్ నలినా
సన్నములు, నడుము మిక్కిలి
సన్నము, మాటలు సుధాప్రసన్నము లెన్నన్. 148

కీలుకడియముగలయట్టి యెడమచేయి. క్రేవకున్ = చెంతకు. తేలఁగన్ = ఒయ్యారముగా. మదవతీ = యౌవనమదము గల యింతులకు.

145. వరియించి=వలచి. (ఓ) కురు వీర = కురుకుమారుఁడవైన పరాక్రమశాలీ. నీ కుఁబువు = నీతోడను. ఈర=ఇయ్యరా. దృఢ అంకపాళిన్ = (నీ) బిగి కౌఁగిటిని. [పా.—దరి నీవిలాసముం గని.—వరియించిట - క్త్వార్థకారసంధి]

146. మంపు ఎసఁగన్ = మైకము అతిశయించునట్లుగా. కటాక్ష లవ మాత్రము చేతనె = క్రేగంటిచూపుయొక్క లేశ మాత్రము చేతనే. కేళినీ చంపక గంధి=సంపెఁగ తావివంటి మేనితావి గలదైన రతీదేవియొక్క. సంపెఁగ మొగ్గ ముల్కి గడ సామరి= చంపక ముకుళము బాణముగాఁగల కోల సాదనగాఁడు (మన్మథుఁ డనుట)—(పా. గడు సామతీ—గడుసు=దిట్టరి - ఆము=అహంకారము - అతి = కుయించి.) మదనకార్య భారమును నీవు వహించినందున మదనుఁడు విశ్రాంతి కలవాఁడై భార్యతోఁగూడి సుఖించుచు అలసుఁ డగు నని భా.

147. అచ్చెరువు = ఆశ్చర్యము. విభ్రమ = విలాస. ఖనులు = గనులు.

148. అన్నన్న = ఔరౌర. వెన్నుని = విష్ణుమూర్తియొక్క - అన్న =

గీ. నువ్వుఁబువ్వు నవ్వు జవ్వనినాసిక,
చిగురుసవురు జవురు నువిదమోవి,
మబ్బు నుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి,
మెఱుపు నొఱపుఁ బఱపుఁ దెఱవ మేను. 149

క. రవరవలు నెఱపు నీలపు
రవ రవణముతోడఁ జెలి యరాళకచంబుల్;
కవకవ నవ్వున్ వలి జ
క్కవకవఁ గలకంఠకంఠి కఠినకుచంబుల్. 150

ఉ. చెక్కులయందముల్ మొగముచెల్వముఁ జన్గవనీటు వేణితీ
రెక్కడఁ జూడ! మన్నిటికి నెక్కువ దే మన సైకతంబుతో
నెక్కటికయ్యముల్ సలుపునిక్కటి యొక్కటి చాలదే మరుం
డక్కగొనన్, రతిం గెలిచి డక్కఁ గొన,న్నవమోహనాంగికిన్?" 151

చ. అని మది మెచ్చి యొచ్చె మొకయందును లేని మనోహరాంగముల్
కనుఁగొని 'సౌరె కా, వ్రతము గైకొని యుండెడినన్ను నేల దో

భార్యయైనలక్ష్మీదేవియొక్క - అన్నన్ = అన్నయైన చంద్రుని. నలిన = కమలములకు - ఆసన్నములు = చేరువచుట్టములు. సుధా ప్రసన్నములు = అమృతమందు దయగలవి.

149. ఉవిద = చెలువయొక్క. చిగురు సవురున్ = చిగురుటాకుయొక్క సొగసును. జవురున్ = దండించును. బిబ్బోకవతి వేణి = సింగారియొక్క జడ. మబ్బు ఉబ్బున్ = మేఘముయొక్క గర్వమును. గెబ్బున్ = గెంటివేయును. తెఱవ = స్త్రీయొక్క - మేను = శరీరము. మెఱుపు ఒఱపున్ = మెఱుపుయొక్క కాంతిని. పఱపున్ = ఆవలకుఁ బాఱఁదోలును.

150. అరాళ కచంబుల్ = వంకలుగల తలవెండ్రుకలు, నీలపు రవ రవణము తోడన్ = నీలమణి శకలముల చక్కఁదనముతో, రవరవలు నెఱపున్ = జగడము సేయును. వలి జక్కవ కవన్ = గుండ్రని చక్రవాక యుగళమును.

151. చెక్కుల = చెక్కిళ్లయొక్క. చెల్వమున్ = సౌందర్యమును. సైకతంబుతోన్ = ఇసుకతిన్నెతో. ఎక్కటికయ్యముల్ = పెద్దజగడములు. ఈకటి = ఈపిఱుఁదు. మరుణ్ డక్కఁ గొనన్ = మన్మథుని స్వవశునిఁ జేసికొనుటకును. డక్కఁ గొనన్ = ఢక్క అను వాద్యవిశేషమును వహించుటకును (జయభేరి వేయించుటకు.)

152. ఒచ్చెము = కొఱఁత. ఒకయందునున్ = ఒకదానియందును. సౌరె కా =

డోడ్కొని యిటుఁ దెచ్చె నీ వెడఁగుఁ గోమలి? భూజగ మేడ, మారుతా
శనజగ మేడ? నెంత ఘన సాహస మింతుల కెంచు నెంచుచున్.152

క. 'కాముకుఁడఁ గాక వ్రతి నై
భూమిప్రదక్షిణము సేయఁ బోయెడివానిం
గామించి తోడి తేఁ దగ
వా మగువ? వివేక మించు కైనన్ వలదా?' 153

ఉ. నావుడు మోమునన్ మొలకన వ్వొలయన్, వలిగబ్బిగుబ్బచన్
దీవికిఁ గాన టించుక నటించుకవున్ గనిపింపఁ, బల్కె రా
జీవదళాక్షి "యో రసికశేఖర, యో జనరంజనైక లీ
లావహరూప, యో నుత గుణా, తగునా యిటు లాన తీయఁగన్?154

క. నిను గీతి సాహితీ మో
హనవాణులు, చెవులు నట్టి యాడింపంగాఁ
గని యుండి, 'కాముకుఁడఁ గా,
నని పల్కిన నాకు నచ్చి కౌనె నృపాలా? 155

సరియే కాని. ఏల = ఎందులకు - తోడ్కొని=తనతోఁగూడ తీసికొని - ఈ యర్థమున 'దోడ్కొని' యని కళామాత్రముపై గసడదవాదేశము - (శ్లేషయందు అర్ధానుస్వార శకట రేఫములు గణనీయములు గావుగాన - ఏలన్ = తన్ను నే నేలుటకై అని యర్థాంతరము.) ఈ వెడఁగుఁ గోమలి = ఈ వెఱ్ఱి పడుచు. మారుతాశన జగము=నాగలోకము.

153. కాముకుఁడన్ = కామించువాఁడను. వ్రతిన్ = నియమముఁ దాల్చినవాఁడను. తగవా = మర్యాదయా. మగువ = ఓచెలువా. వలదా = అక్కఱలేదా.

154. ఒలయన్ = వ్యాపింపఁగా. వలి గబ్బి గుబ్బ చన్ దీవికన్ = గుండ్రని దిట్టపు గుబ్బలవంటి చన్నులయొక్క యౌన్నత్యమునకు. కానటు=కానియట్లు=సహింపలేనట్లుగా. ఇంచుక = కొంచెము. కవున్ = నడుము. రాజీవ దళ అక్షి = తామర రేకులవంటి కన్నులుగలయులాడి. రసికశేఖర = రసజ్ఞులకు శిగదండ యగువాఁడా (రసజ్ఞశ్రేష్ఠుఁడా యనుట). నుత గుణా = కొనియాడఁబడిన గుణములు కలవాఁడా. జన...రూప=జనులను రంజించునట్టి ముఖ్యమయిన విలాసమును ఆవహించెడి సౌందర్యము గలవాఁడా. (ఆహా - అని ప్లుతయుతికై ఛేదము.)

155. గీతి...ణులు - గీతి = సంగీతము - సాహితి = సాహిత్యము అనెడు -

క. అతులిత విలాస రేఖా, కృతులఁ వలపించి యిటులఁ ద్రిభువనలీలా
వతుల నలయించు టేనా, వ్రత మనఁగా నీకు రూప వంచితమదనా?

చ. తెలియనిదానఁ గాను; జగతీవర, ద్రౌపదియందు ముందు మీ
రలసమయంబు సేయుట, ద్విజార్థము ధర్మజుపాన్పుటింటిముం
గలఁ జని శస్త్రశాల విలు గైకొను, టందునిమిత్త మీవు ని
శ్చలమతి భూప్రదక్షిణము సల్పఁగ వచ్చుట, నే నెఱుంగుదుఁ. 157

గీ. చెఱకువిలుకానిబారికి వెఱచి నీదు
మఱుఁగుఁ జేరితిఁ జేపట్టి మనుపు నన్నుఁ;
బ్రాణదానంబుకన్నను వ్రతము గలదె?
యెఱుఁగవే ధర్మపరుఁడవు నృపకుమార? 158

మోహన = రంజించెడి - వాణులు = వాక్కుగలస్త్రీలు (ఇక్కడ స్త్రీలింగశబ్దసామ్యరస్యముచేత నాయికలుగా స్ఫురించుచున్నారు). చెవులు వట్టి యాడింపంగాఁ = తమకు స్వాధీనునిఁగాఁ జేసికొని యుండఁగా-(చెవులు వట్టి=ఆలింపఁబడినవై - చెవులకు ఇంపై-ఆడింపంగాఁ = ఆనందముచే తలయూఁచునట్లు చేయఁగా - అనియు) నచ్చిక = నమ్మకము. గీతి సాహితు లని మోహనవాణుల నిరువురనే చెప్పుటచే చెలి యొక చెవి పట్టి యాడించి రని చమత్కారము.

156. అతులిత విలాస రేఖా ఆకృతులఁ = సాటిలేని శృంగార చేష్టలచేతను సౌందర్యముచేతను రూపముచేతను. త్రిభువన లీలావతులఁ = (స్వర్గమర్త్యపాతాళములనెడు) మూఁడులోకముల విలాసవతులను. అలయించుటేనా = ఆయాస పెట్టుట యేనా. వంచిత = తిరస్కరింపఁబడిన.

157. తెలియనిదానఁ = మూఢురాలను. జగతీవర = ఓరాజా. అల సమయంబు=(ఆమెను ఒక్కొక్క సంవత్సరము ఒక్కొక్క పాండవుఁడు కూడవలసిన దనెడి) కట్టుఁబాటును. ద్విజార్థము=బ్రాహ్మణునికొఱకు. శస్త్రశాలఁ = ఆయుధ శాలయందు.

158. చెఱకుఁ = బంధనమునకును (ఖయిదునకు ననుట) - విలుకాని బారికి = ధనుర్ధరుఁడై నన్ను గుఱిపెట్టుచున్న యొకానొకఁడు పెట్టుహింసకును-(చెఱకు విలుకాని బారికి = చెఱకు విల్లుగల మన్మథుఁడు పెట్టెడు హింసకు అనియు.) వెఱచి=జడిసి. నీదు మఱుఁగుఁ చొచ్చితిని = నీచాటున దాఁగితిని (నిన్ను శరణుఁ జొచ్చితి ననుట.) చేపట్టి = అవలంబించి (పాణిగ్రహణముచేసి-) అని భా. మనుపు = బ్రతికింపుము.

ఉ. నాయమె నీకు మేల్పడిన నాతి నలంచుట? యంత్రమత్స్యమున్
మాయఁగఁ జేసి మున్ ద్రుపద నందన నేలవె? యంగభూపతా
కాయతయంత్రమత్స్య మిపు డల్లనఁ ద్రెళ్ళఁగ నేసి యేలుకో,
తీయఁగఁ బంచదార వెను తీయఁగఁ బల్కు నన్ ద్వితీయఁగన్." 159

క. అనుడు నుడురాజ కుల పా
వనుఁడు 'సమస్తమ్ము నెఱుఁగు వఱతివి గద, యీ
యనుచితము దగునె? పరసతి
నెనయుట రాజులకు ధర్మమే యహిమహిళా?' 160

చ. అన విని పాఁపపూపజవరా లెదలో వల పాఁప లేక, యీ
తని తెలిముద్దునెమ్మొగము తప్పక తేట మిటారి కల్కి చూ
పునఁ దనివారఁ జూచి, "నృపపుంగవ, యన్నిట జాణ వౌర కే
యనవల సంటి గా, కెఱుఁగ వా యొకమాట నెమర్మకర్మముల్? 161

159. మేల్పడిన నాతిన్ అలంచుట=అపేక్షపడిన స్త్రీని శ్రమపెట్టుట. నాయమె = న్యాయమా. యంత్ర మత్స్యమున్=చేఁపరూపముగాఁ జేయఁబడిన యంత్రమును. మాయఁగఁ జేసి=మాయించి (కోలతోఁ గూల్చి యనుట - లేక - మాయ యగునట్లు చేసి - కూల్చి యనియే భా.) అంగభూపతాకా ఆయత యంత్ర మత్స్యము=మన్మథునియొక్క ధ్వజమగు గొప్పదైన కపటపుఁ జేఁపను. అల్లనన్ = సులువుగా. త్రెళ్ళఁగన్ ఏసి = కూల్చి. ఏలుకో = ఏలుకొమ్ము. ద్వితీయఁగన్ = భార్యనుగా. [పతాకాయిత = ధ్వజముగా ఆచరించుచున్న - అనుపాఠమున యతిభంగము.]

160. అనుడున్=అనఁగా. ఉడురాజ కుల పావనుఁడు = చంద్రవంశమును పవిత్రముచేయువాఁ డయిన యర్జునుఁడు. వఱతివి = ప్రౌఢవు. పరసతిన్ = ఒరు భార్యను. ఎనయుట = పొందుట. అహి మహిళా = ఓనాగ కన్యకా;

161. పాఁపపూపజవరాలు - పాఁప=సర్పసంబంధమైన - పూప=లేఁతవయస్సుగల - జవరాలు=పడుచు. ఎదలోన్=మనస్సులోపల. వలపు = మోహమును. తెలి= తెల్లని. నెమ్మొగము=చక్కనిముఖమును. తేట మిటారి కల్కిచూపునన్ = తళుకుగల యొయ్యారపు సొగసుఁ జూపుచేత. తనివి ఆరన్ = తృప్తి తీరునట్లుగా. నృపపుంగవ= రాజశ్రేష్ఠుఁడా. జాణవు=చమత్కారివి. అనవలసి అంటి(వి) గాక=రూఢిచేసికొనుట మంచి దని అంటివే గాని. మర్మ కర్మముల్=మఱుఁగుపడియుండెడు భావములను.

ఉ. కన్నియఁ గాని వేఱొకతెఁ గాను; మనోహరరూప, నీకు నే
జన్నియ వట్టి యుంటి నెలజవ్వన మంతయు నేఁటిదాఁక; నా
కన్నులయాన; నా వలపుఁగస్తురినామము పోదు; నమ్ము;
కా దన్నను, నీదుమోవి మధురామృత మానిట బాస సేసెదన్.

చ. ఇలపయి మత్స్యయంత్ర మొక యేటున నేసి సమస్తరాజులన్
గెలిచిన మేలువార్త లురగీవరగీతిక లుగ్గడింప, వీ
నుల నవి చల్లఁగా విని, నినున్ వరియింప మనంబు గల్గి, నీ
చెలువము వ్రాసి చూతు నదె చిత్తరువందు ననేకలీలలన్. 163

ఉ. చెప్పెడి దేమి నావలపు చేసినచేఁతలు? కొల్వులోన ని
న్నెప్పుడు గంటి, నప్పుడ పయిం బడ నీడిచె; నిల్వఁ బడ్డపా
టప్పు డ దెంత యైనఁ గల; దట్టిహాళాహళి కింతసేపు నీ
వొప్పెడిదాఁకఁ దాళుట కయో! మది మెచ్చవుగా నృపాలకా!"

162.—కన్నియన్ = పెండ్లికానిపడుచను. మనోహర రూప = రమణీయ మయిన రూపముగలవాఁడా (-రూపన్ అనియు ఛేదము - రమణీయ మయిన రూపము గలదానను అని యర్థము.) ఎలజవ్వనమున్ = లేఁతప్రాయమును. జన్నియ వట్టి యుంటిన్ = మీఁదుకట్టి యుంచితిని-(దేవతకు మీఁదుకట్టినవస్తువును జన్నియ అనుట వాడుక.) కన్నుల యాన = కన్నులమీఁద ఒట్టు - వలపు = పరిమళించుచున్న - (నామాట యసత్యమేని నాకన్నులుపోవును - కస్తురినామము ధరించు యోగ్యత నాకు లేక పోవును అని భావము.) బాస = ప్రమాణము. నీదు... చేసెదన్ = విషముద్రాగి దివ్యప్రమాణముచేసినట్లు అని ధ్వని - ప్రమాణార్థ మయినను అధరామృతమాన నిచ్చిన నదియే తన యీప్సితసిద్ధి యని యుక్తియు చమత్కారమును.

163.—ఉరగీ వర గీతికలు = నాగ కన్యకల శ్రేష్ఠ గానములు. ఉగ్గడింపన్ = కొనియాడఁగా. వీనులన్ = చెవులతో. అవి = ఆవార్తలు. చెలువము = చక్కఁదనమును. చిత్తరువందున్ = చిత్రపటమునందు.

164.—కొల్వులోనన్ = (గంగాతీరమండలి) సభలో. ఈడిచెన్ - వలపు కర్త. నిల్వన్ = పయింబడక యాఁగుటకై. పడ్డపాటు = పడినశ్రమ. హాళాహళికిన్ = తత్తరపాటునకు. తాళుటకున్ = సైరించినందులకు.

గీ. అనిన, 'ఫణిజాతి వీవు, నేను మనుజజాతి,
నన్యజాతిఁ బ్రవర్తించు టర్హ మగునె?
యేల యీకోర్కి?' యనిన రాచూలి కనియెఁ,
జిలువచెలువంపుఁ బల్కులఁ జిలువచెలువ. 165

ఉ. 'ఏ మనఁ బోయెదం దగుల మెంచక నీ విటు లాడఁ? దొల్లి శ్రీ
రాముకుమారుఁ డైన కుశరాజు వరింపఁడె మా కుముద్వతిన్?
గోమలచారుమూర్తి పురుకుత్సుఁడు నర్మదఁ బెండ్లియాడఁడే?
నీమన సొక్కటే కరఁగ నేరదు గాని నృపాలకాగ్రణీ. 166

ఉ. ఈ కలహంసయాన నను నెక్కడి కెక్కడినుండి తెచ్చె! నా
హా! కడుదూర మిప్పు డని యక్కునఁ జేర్పక, జంపుమాటలన్
వ్యాకుల పెట్టు టేల? విరహాంబుధి ముంపక పోదు నన్; జలం
బే కద నీకు మంచి. దిఁక నింతకు మిక్కిలి లోఁతు గల్గునే?' 167

చ. అని వచియించునప్పుడు, ముఖాబ్జము నంటెడి విన్నఁబాటు, చ
క్కని తెలిసోగకన్నుఁగవఁ గ్రమ్ముచు నుండెడిబాష్పముల్, గళం
బునఁ గనిపించు గద్గదిక, ముప్పిరిగొన్నవలంతిఁ దెల్ప, ని
ట్లను మదిలోఁ గరంగి రసికాగ్రణి యాకరభోరు భోరునన్. 168

165.—ఫణి = నాగ. రాచూలికిన్ = రాకొమరునికి. చిలువచెలువ = నాగకన్యక. చిలువ చెలువంపుఁ బల్కులన్ = చిలువలు పలువలుగల విలాసముతోఁ గూడుకొన్న పల్కులచేత.

166. ఏమనఁబోయెదన్ = ఏమిచెప్పఁగలను. (ఏన్ = నేను- మనఁబోయెదన్ = (బ్రదుకుదునా- అని కాకువుగ నేనియు- బ్రదుకను అని విపరీతలక్షణగా నేనియు నెండె). తగులము = మోహము. కుముద్వతిన్ = ఆపేరుగలకన్యను. కోమల చారు మూర్తి = మృదు సుందర స్వరూపుఁడు. నర్మదన్ = నర్మద అను పేరుగలదానిని.

167. ఈ కలహంస యాన = ఈ రాజహంస గమన. అక్కునన్ = వక్షఃస్థలమందు. జంపు మాటలన్ = ప్రొద్దుపుచ్చు మాటలచేత. విరహ అంబుధి = ఎడఁబాటనెడి సముద్రము. నన్ = నన్ను. చలంబే కద = మాత్సర్యమే కదా. ఈఁత... నే = తరణమే సంభవింపనుండఁగా అందులో తక్కు దుఃఖములు లక్ష్యమా.

168. విన్నఁబాటు = ఖిన్నత్వము. గళంబునన్ = కంఠమునందు. గద్గదిక =

ఉ. 'చక్కఁరబొమ్మ, నావ్రతముచందము దెల్పితి, నంతె కాక నీ
చక్కఁదనంబు గన్న నిముసం బయిన న్నిలు పోప శక్యమే
యక్కనఁ జేర్చ కౌఁగిఁచు దయ నానతి యీఁ, దల వంచెఁ నంతలో
నెక్కడనుండి వచ్చెఁ దర శీక్షణకున్ ననుసిగ్గుదొంతరల్! 169

ఉ. అంకి లెటింగి యాసరసుఁ డంత 'వివాహవిధిజ్ఞుఁ డైనమీ
నాంకుఁ డొనర్చినాఁ, డిది శుభైకముహూర్తము, రమ్మ' టంచుఁ బ
ర్యంకము మీఁద నచ్చెలిఁ గరగ్రహణం బొనరించెఁ దన్మణీ
కంకణ కింకిణీగణ వికస్వర సుస్వరముల్ చెలంగఁగన్. 170

మ. ఒకమాణిక్యపుబొమ్మ యెట్టివగకీలో, జాళువా జాలవ
ల్లిక బాగాల్ కపురంపుటాకుమడుపు ల్వే తెచ్చి రా జన్నచా

డగ్గుత్తిక (గద్గదస్వరము). ముప్పిరి కొనన్ = మూఁడింతలైన - వలవంతన్ = మదన వ్యథను. తెల్పన్—విన్నఁబాటు బాష్పములు గద్గదిక అనుమూఁడును వంత మూఁడింత లగుటం దెలిపిన వని ధ్వని. కరభోరున్=(కరభమనఁగా మనికట్టుమొదలు చిటికనవ్రేలి మూలమువఱకుం గల చేతియొక్క బయటివైపు) కరభమువంటి ఊరువులు అనఁగా తొడలు గలయులూపితో. భోరునన్ = త్వరితముగా. [కరభోరువున్-అని యుండ వలయును - వుగాగమము లేదు అసాధువు. 'భోరునన్' అసాధువు—'బోరనన్' అను రూపము సాధువు.]

169. నిలుపు ఓపన్—(నిలుపు = విలంబమును - ఓపన్ = సహించుటకు). ఆనతి ఈన్ = సెల వీయఁగా. తరళ ఈక్షణకున్ = చంచలమైన చూపులుగలదానికి. దొంతరల్ = పరంపరలు.

170. అంకిలి = ఇంగితము. వివాహ విధి జ్ఞుఁడు = పెండ్లి పద్ధతిని ఎఱిఁగిన వాఁడు. మీనాంకుఁడు = మన్మథుఁడు. శుభ ఏక ముహూర్తము = కల్యాణము ప్రధానముగాఁగల రెండుగడియలకాలము. పర్యంకము = మంచమును. చేరన్ = డాయునట్లుగా. కరగ్రహణము = చేయిపట్టుట (పెండ్లియు). తత్ = ఆ యులూపిచేతివైన - మణీ కంకణ = రత్న కంకణములయొక్క - కింకిణీ గణ= చిఱుగజ్జెల గుంపుయొక్క - వికస్వర = వికసించిన - సు స్వరముల్ = ఒప్పిదమైన నాదములు. చెలంగఁగన్ = మ్రోఁగునట్లుగా.

171. మాణిక్యపు బొమ్మ=రత్న పుత్రిక ; ఎట్టి వగ కీలో=ఏ విధమయిన మాత్ర

యటు సందీయ, నతండు లేనగవుతో నావేళ నావ్యాళక
న్యక కెంగేల నొసంగి కైకొనియె సయ్యాటంబు వాటిల్లఁగన్. 171

ఉ. శయ్యకుఁ దార్పఁగాఁ దుఱుము జాఱెఁ; న దంతటఁ జక్కఁదిద్దఁ బోఁ
బయ్యెద జాఱెఁ; నయ్యదిరిపాటున గ్రక్కున నీవి జాఱెఁ; రా
జయ్యెడ నవ్విలాసిని యొయారము చూచి కవుంగిలించె; నౌ,
నెయ్యెడ మేలె చూతురు, గ్రహింపరు జాణలు జాఱుపాటులన్. 172

ఉ. కౌఁగిటఁ జేర్చునప్పటి సుఖంబె లతాంగికిఁ బారవశ్యమున్
మూఁగఁగఁ జేసె; మోవిపలునొక్కు లురోజనఖాంకముల్ మొద
ల్గాఁగల కంతుకేళి సుఖలక్షణముల్ పయిపెచ్చు లయ్యె; న
ట్లౌఁ గద యెట్టివారలకు నగ్గలపుం దమి గల్గియుండినన్. 173

చ. చనుఁగవ సామ కండెవుఁ బిసాళి యురంబున సారెఁ గానఁనే
మన సునుపున్, సుధారసము మాటికిఁ గ్రోలనె చూచుఁ, జొక్కు గీ
ల్కొను పరసోక్తులన్ వినఁ గోరు సదా, ఘుటు లాదిసంగమం
బున నె విభుండు మూఁడువలపుల్ వలచెన్ ఫణిరాజకన్యకన్. 174

మొ. జాళువా జాలవల్లికల్ = బంగారపుఁ దాంబూలపుఁ బళ్లెములో. బాగాల్ = సన్నముగా నొత్తిన పోఁకలు. కపురంపు టాకు మడుపుల్ = కర్పూరము రాచిన తములపాకు చుట్టలు. వ్యాళకన్యక = నాగస్త్రీయొక్క. సయ్యాటంబు వాటిల్లఁగన్ = (భార్యాభర్తల) చెల్లాటము ఏర్పడునట్లుగా.

172. శయ్యకుఁ దార్పఁగాన్ = పాన్పుమీఁదికిఁ జేరఁదీయఁగా. తుఱుము = కొప్పు. పయ్యెద = పైఁట. అదిరిపాటునన్ = తొందరపాటుచే. గ్రక్కునన్ = తటాలున. నీవి = పోఁకముడి. జాణలు = నేర్పరు లగు పురుషులు.

173. పారవశ్యమున్ = పరవశత్వమును - అనఁగా - ఒడలెఱుంగమిని. మూఁగఁగన్ = కమ్ముకొనునట్లుగా. మోవి పలు నొక్కులు = అధరమందలి దంతక్షతములు. ఉరోజ నఖ అంకముల్ = చన్నులయందలి గోటిగుర్తులు. కంతు కేళి = మన్మథక్రీడ యొక్క. పయి పెచ్చులు = మీఁది కొసరులు. అగ్గలపుం దమి = మిక్కుటమైన మోహము.

174. చనుఁగవన్, సామ....రంబునన్ = సాముచే కండెలుగట్టిన ప్రకాశమానమయిన రొమ్మునందు. సారెన్ = మాటిమాటికి. గానఁనే = చూచుటకే = (ఆనవే అనఁబోయిన అడుమకొనుటకే.) చొక్కు గీల్కొను = పారవశ్యముతోఁ గూడిన

గీ. నాగరికముద్రగల మంచి బాగరి యఁట,
నాగవాసములో వింత నటనల దఁట,
కులుకుగుబ్బల ప్రాయంపుఁ గోమలి యఁట,
వలచి వలపింపదే యెంతవారి నైన. 175

క. ఈగతి రతికేళీసుఖ
సాగరమునఁ దేలి యున్న సమయంబునఁ, ద
ద్యోగం బెటువంటిదో, స
ద్యోగర్భంబున సుపుత్త్రుఁ డొకఁ డుదయించెన్. 176

క. ఆచక్కని బాలుఁడు వా
క్ప్రాచుర్యము గాంచు నని శుభగ్రహదృష్టుల్
చూచి, యిలావంతుం డని
యాచతురుఁడు నామకరణ మలరిచి, యంతన్. 177

ఉ. కామినిఁ జూచి, 'రమ్ము; గజగామిని, యిక్కడ నొక్కనాఁ డిఁకఁ
దామస మైన, నక్కడ హితవ్రతి తైర్థిక కోటి యాత్మలో

(పా. కీల్కొనన్ = తనకు పారవశ్యము కలుగునట్లుగా). మూఁడు వలపుల్వలచెన్ = ముమ్మాటికి మోహించెను. (కనుట - క్రోలుట - వినుట - అను మూఁడు భోగములకు సరిగా మూఁడు వలపు లని కవిహృదయము).

175. నాగరికముద్ర = నాగరికపులక్షణము - అనఁగా నగరవాసముచే కలిగిన చాతుర్యము. బాగరి = సౌందర్యము గలది. నాగవాసములోన్ = నాగలోకములో (వేశ్యా జనముయొక్క మేళములో, అనియు). నటన = నడువడి (నాట్య మనియు). కులుకు గుబ్బల = సొగసైనకుచములుగల - ప్రాయంపుఁ గోమలి = లేఁతవయసు సుందరి. ఎంత వారి నైనన్ = ఎట్టి ప్రౌఢులను అయినను. వలచి = తాను మోహించినదై.

176. పా. రతికేళి సుధా సాగరమునన్ = కామక్రీడ యనెడి యమృత సముద్రములో. సద్యోగర్భంబునన్ = అప్పుడే సంపూర్ణమైన గర్భమువలన.

177. వాక్ప్రాచుర్యము = వాక్కునందు ప్రసిద్ధిని-వాగ్మిత్వమును. ఇలావంతుఁడు = వాక్కు కలవాఁడు (ఇలా = వాక్). నామకరణము అలరిచి = పేరు పెట్టుటను గావించి.

178. గజగామిని = ఏనుఁగు నడకవంటి నడకలుగలదానా. తామసము = విలంబము. హితవ్రతి తైర్థిక కోటి = ఆప్తులయొక్కయు తాపసులయొక్కయు తీర్థ

నేమని యెంచునో? యిప్పుడ యేఁగవలెన్; దరువాత నీసుత
గ్రామణి నీవు వచ్చెదరు గాక'ని యూఱడిలంగఁ బల్కినన్. 178

ఉ. అంటినప్రేమ జాహ్నవికి నప్పుడ తోడ్కొని వచ్చి, యల్ల వా
ల్గంటి నిజేశ్వరుం దనదుగబ్బిచనుంగవఁ జేర్చి, బాష్పముల్
కంటఁ దొరంగుచుండఁ, దిరుగం దిరుగం గనుఁగొంచుఁ, గ్రమ్మఱెన్,
జంటఁ దొఱంగి సంజను వెసం జను జక్కవపెంటియుంబలెన్. 179

ఉ. అంతట రాజురాక గని యాప్తపురోహితభృత్యవర్గ మ
త్యంతముదమ్ము చెంది 'యిటు లార్తులఁ గాచుట కేమొ గాక యే
కాంతముగాఁగ నేఁగుదురె? యంచుఁ దలంచితి; మీరు వచ్చుప
ర్యంతము మమ్ము మే మెఱుఁగ; మందఱప్రాణము లీవ భూవరా.' 180

చ. అని పలుకం బ్రసన్నముఖుఁడై విభుఁ డిష్టసఖున్ విశారదుం
గని, "యొకవింత వింటె? ఫణికన్య యులూపి యనంగ నొర్తు న
న్గొని, తమ నాగలోకమునకుం జని, తన్ను రమించు మంచుఁ, జె
ప్పని ప్రియ మెల్లఁ జెప్పి, యొడఁబాటొనరించి కరంచె డెందమున్.

ఉ. చెప్పెడి దేమి? కన్నుఁగవ చేరల కెక్కుడు; చంద్రబింబమే
తప్పదు మోము; మోవి సవతా చివు? రెక్కుడి మాట? గొప్పకున్
గొప్ప పిఱుందు; గబ్బిచనుగుబ్బలు కౌఁగిటి కెచ్చు; జాళువా
యొప్పులకుప్ప మేను; నడు మున్నదొ లేదొ, యెఱుంగ నింతకున్. 182

యాత్రాపరులయొక్కయు సముదాయము. గ్రామణి = శ్రేష్ఠుఁడు. ఊఱడిలంగన్ = సమాధానపడునట్లుగా.

179. అంటినప్రేమన్ = (మనస్సునకు) తగిలియున్న యనురాగముతో. వాల్గంటి = నిడుదకన్నులది (ఉలూపి). తొరంగుచుండన్ = రాలుచుండఁగా. క్రమ్మఱెన్ = మరలెను. జంటన్ తొఱంగి = జోడు విడఁబాసి. సంజన్ = సంధ్యాకాలమందు. వెసన్ = శీఘ్రముగా. జక్కవపెంటి = చక్రవాకి.

180. ఆర్తులన్ = పీడితులను. ఏకాంతముగాఁగన్ = ఒంటరిగా. ఈవ = నీవే.

181. ఒడఁబాటు = సమ్మతి. కరంచెన్ = కరఁగించెను. డెందమున్ = మనస్సును.

182. మోవి = అధరమునకు - సవతా = సమానమా.

ఉ. చెంగున దాఁటు చూపు లిరుచిక్కని బేడిస లేమొ? మీటినన్
గ్రంగన వాఁగు గుబ్బలు చొకారపుఁ దాళము లేమొ? రూప మా
నం గన నైన చెక్కిళులు నాణెపుటద్దము లేమొ? చొక్క మా
రంగున మీఱు దానియధరంబును గెంపగు నేమొ నెచ్చెలీ? 183

ఉ. ఆయెలనాగ వేణి మెఱుఁగారు కటారికి మాసటీఁ డగుం
బో యన వచ్చు; న మ్మెఱుఁగుఁబోఁడి పిఱుందు సమస్త భూమికిన్
రాయ లనంగ వచ్చు; నల రాజనిభాస్య యెలుంగు గట్టివా
కోయిల కంచుకుత్తికలకున్ బయకాఁ డన వచ్చు, నెచ్చెలీ. 184

క. మదిరాక్షి మోవిజిగి ప్రతివదనము గావించుఁ గీర వదనముతోడన్;
మదనుని విలు గొన వచ్చున్। సుదతీమణికన్నుబొమలసుద తీరెంచన్.

చ. అల జడ యందమున్ మెఱుఁగుటారు మిటారము నాకు ముందుగాఁ
జిలువకొలంబటంచుఁ జెలి చెప్పక తొల్తనె చెప్పెఁ; దత్తనూ

183. ఇరు చిక్కని బేడిసలు = రెండు ఎడఁబాయని బేడిసచేఁపలు. వాఁగు= శబ్దించెడు. చొకారపు - పా. చొకాటపు = సొగసైన. రూపము అనన్ కననైన చెక్కిళులు=మనరూపము అందు ప్రతిబింబింపఁగా చూచుకొనఁ దగినవైన కపోలములు (అద్దమువంటి వనుట). చొక్కము = నిర్మలము.

184. ఆ ఎలనాగ వేణి = ఆ లేజవరాలి జడ. మెఱుఁగారు కటారికిన్ = కాంతి గల కటారి అను నాయుధవిశేషమునకు. మాసటీఁడు = శూరుఁడైనదొర. రాయలు= ప్రభువు. అల రాజ నిభ ఆస్య=చంద్రునిఁ బోలిన మొగముగలయద్దానియొక్క-ఎలుంగు= స్వరము. గట్టివా కోయిల = గయ్యాళి కోయిలలయొక్క - కంచు కుత్తుకలకున్=కంచువలె మ్రోఁగు కంఠధ్వనులకు. బయకాఁడు = తీర్పరి (కొనుగోలు సేయువాఁడు).

185. మదిరాక్షి = (చూపఱను) మదింపఁజేయు నేత్రములుగల దానియొక్క (ఉలూపియొక్క). కీరవదనముతోడన్ = చిలుకముక్కుతో. ప్రతి వదనము గావించున్= ఎదురు మోము ఒడ్డును (ప్రతివాదము చేయును - చిలుకపలుకులకన్న మధురమగు పలుకులు ఆ మోవికడనుండి వెలువడు నని భావము). కొనన్ వచ్చున్ = వెలపెట్టి విలువఁ గడంగును. సుద తీరు = అద్యంకముల చక్కఁదనము.

186. మిటారము = విజృంభణము. చిలువకొలంబు = నాగకులము. అల... చెప్పె - జడయు నూఁగారును పామువలె నున్న వని భా. తత్ తనూ విలసనము =

విలసన మెన్నఁ గన్నదియు విన్నది గా; దిలలో లతాంగు ల
ప్పొలఁతుక కాలిగోరులకుఁ బోలరు; పోలునొ యేమొ తారకల్? 186

సీ. మరుని గెల్పుల కథా మహిమముల్ విలసిల్లు
నొఱపుఁజిత్తరుపటీవి నుల్లసిల్లు,
వీనుల కమృతంపు సోనలై వర్తిల్లు
శారికాముఖ సూక్తి సందడిల్లు,
కస్తూరికాది సువస్తులఁ బ్రభవిల్లు
పరిమళమ్ములజోకఁ బరిఢవిల్లుఁ,
జెప్పఁ జూపఁగ రాని సింగారము ఘటిల్లు
పెక్కు శయ్యల సొంపు పిక్కటిల్లు,
గీ. వింతహారువుల పనులచే విస్తరిల్లు
దివ్య మాణిక్య కాంతులఁ దేజరిల్లు,
నందముల కెల్ల నందమై యతిశయిల్లు
పాఁపజవరాలి బంగారుఁ బడకటిల్లు. 187

ఆ కేలి విలాసము. లతాంగులు = తీఁగఁబోఁడులు. తారకల్ = నక్షత్రములు - చంద్ర భార్యలు - నక్షత్రములకును కాలిగోళ్లకును సామ్యము ప్రసిద్ధము - చంద్రభార్యలు ఆమెకు సాటి కావే కా రనుట.

187. (౧) మహిమముల్ విలసిల్లు=మహిమలు ప్రకటమగుచున్నట్టి - ఒఱపుఁజిత్తరుపటీవిన్ = అందమయిన చిత్రపటములయొక్క విభవముచేత. ఉల్లసిల్లున్ = ఒప్పుచుండును. కర్త - పడకటిల్లు - ఇట్లే అంతట నెఱుంగునది. (౨) వీనులకున్ = చెవులకు. సోనలు = వర్షములు, శారికాముఖసూక్తిన్ = గోరవంకలు లోనగువానియొక్క మధురభాషితముచే. సందడిల్లున్ = సందడిగల్గియుండును. (౩) సువస్తులన్ = మంచి వస్తువులవలన. ప్రభవిల్లు= పుట్టుచున్న. పరిమళమ్ముల జోకన్ = నెత్తావులయొక్క యతిశయముచేత. పరిఢవిల్లున్ = ప్రబలుచుండును. (౪) సింగారము = అలంకారము. శయ్యలన్ = శయ్యలచేత. సొంపు పిక్కటిల్లున్ = సొంపు మీఱియుండును.

హారువుల = అందములు గల. విస్తరిల్లు = వ్యాపించునట్టి. పాఁపజవరాలి = నాగతరుణియొక్క.

క. ఆభోగము తద్వస్తుచ
యాభోగము నెందుఁ గన్నయవి కావు సుమీ;
నాభోగపురము సరి యా
నాభోగవతీపురంబు సార్థం బయ్యెన్. 188

ఉ. ఆమదిరాక్షి భోగవతి యన్ నదిఁ గ్రుంకఁగఁ జేసి, తత్పుర
స్థేముని హాటకేశ్వరు భజింప నొనర్చి, టు తోడి తెచ్చి, న
న్నీమహి నిల్పి, యేఁగె నిదె యిప్పుడె, న న్నెడఁ బాయలేని యా
ప్రేమ మదింత యంత యని పేర్కొనరా ద”ని తెల్పెఁ దెల్పినన్. 189

ఉ. మౌఖరి మించ నిట్టు లను మంత్రిశిఖామణి 'చోద్య మయ్యె నా
వైఖరి విన్న, నే మనఁగ వచ్చు, నహో! మనుజేంద్ర చంద్రమ
శ్శేఖర, చిల్వరాకొలము చేడియ నెక్కతెఁ జెప్ప నేల, నీ
రేఖ గనుంగొన న్వలవరే ఖచరీ ముఖ సుందరీ మణుల్ !' 190

188.—ఆభోగము = ఆ సుఖానుభవము. తద్వస్తుచయ ఆభోగము=ఆవస్తువుల సముదాయముయొక్క పరిపూర్ణత్వము. నాభోగపురము = స్వర్గము [భోగ మనఁగా సుఖము - అది లేనిది అభోగము - అభోగము కానిది నాభోగము - నాకశబ్దమువలెనే- అని యొకమతము; నభోగు లనఁగా ఆకాశగాములు - అనఁగా వేల్పులు - నాభోగపుర మనఁగా వారిపుర మగు స్వర్గము అని యొకమతము.] ఆభోగవతీపురంబు = భోగవతి అను పేరుగల యానగరము. సార్థము = అర్థవంతము - భోగములు గలది యను నర్థము నను సరిపడియున్న దనుట.

189.—మదిరా అక్షి = కన్నులయందు మదిరా (=సురా) పానముచే కలుగు విలాసము సహజముగానే కలయట్టిసుందరి యని కొందఱు, మదింపఁ జేయునది మదిరము-మదిరము లగు నక్షులు గలది మదిరాక్షి అనియుం జెప్పనగు. అన్ నదిన్ = అను పేరుగల యేటియందు. తత్పుర స్థేమునిన్=ఆ పట్టణ వాసియైన. హాటకేశ్వరున్= హాటకేశ్వరుఁడను పేరుగల యీశ్వరుని. ఒనర్చి+ఇటు. ఆ ప్రేమము అది = అల్ల యా ప్రేమను. పేర్కొనరాదు=వచించ నలవికాదు. తెల్పెన్ - కర్త అర్జునుఁడు.

190.—మౌఖరి = ముఖరత=వాగ్మిత. చోద్యము = ఆశ్చర్యము. ఆ వైఖరిన్= ఆ విధమును. మనుజేంద్ర చంద్రమశ్శేఖర = ఓ రాజ పరమేశ్వరా. చిల్వ రా కొలము చేడియన్=సర్పరాజ వంశపు బోటిని. రేఖ = సౌందర్యమును. ఖచరీ ముఖ సుందరీ మణుల్ = దేవస్త్రీలు మొదలగు రమణీ రత్నములు.

క. అని పలుక నలరి, బలరిపు
తనయుం డటఁ గదలి, మొదలి తైర్థికులును దా
నును, మంచుఁగొండ యండకుఁ
జని, తచ్ఛిఖ రావలోక జనితాదరుఁ డై. 191

సీ. పదియాఱువన్నె గుబ్బలిరాచకూఁతురు
పట్టంపురాణిగాఁ బరఁగుజాణ,
పతియర్ధదేహంబు సతి యంట నిజముగాఁ
బ్రబలు కన్నియఁ గన్న భాగ్యశాలి,
ముజ్జగమ్ము పవిత్రముగఁ జేయు తీర్థమ్ముఁ
గొనసాగఁ జేసిన యనఘమూర్తి,
భూమిధరారాతిచే మొక్కవోవని
యరిది బిడ్డనిఁ గాంచినట్టిమేటి,

గీ. యోషధుల మొలపించిన యుత్తముండు,
చల్లఁదనముల కెల్ల దీక్షాగురుండు,

191. అలరి=సంతోషించి. బలరిపు తనయుఁడు = ఇంద్రుని కొడుకు (అర్జునుఁడనుట). మొదలి తైర్థికులును = తనతో మొదటవచ్చిన తీర్థయాత్రాపరులును. మంచుఁగొండ = హిమవత్పర్వతముయొక్క - అండకున్ = సమీపమునకు. తచ్ఛిఖర = ఆగిరి శృంగములను - అవలోక = చూచుటయందు - జనిత = పుట్టింపఁబడిన - ఆదరుఁడై = కోరికగలవాఁడై.

192. (౧) పదియాఱువన్నె గుబ్బలి రాచ= మేరు వను పర్వతశ్రేష్ఠునియొక్క. ప...రు= మేనక. జాణ=చతురుఁడు. (౨) సతి యంట=భార్య అని చెప్పుట. (౩) ముజ్జగమ్ము... ర్థమ్మున్ =(స్వర్గ మహీ పాతాళము లనెడు) మూఁడు లోకములందును ప్రవహించుటచేత వానిని పావనము చేసెడు గంగానదిని. కొనసాగన్ - గంగను శివజటాజూటమునుండి పడినప్పుడు హిమవంతుఁడు తన శృంగంబున గ్రహించినందున అవతలి పాయదల కలిగిన దని భా. (౪) భూమిధర అరాతిచేన్ = ఇంద్రునిచేత. మొక్కవోవని = తెక్కలు నఱుకఁబడని - అరిది బిడ్డనిన్=ఆశ్చర్యకరుఁడైన కుమారుని.

ఓషధులన్=తరుగుల్మలతాదులను(మందులను). దీక్షాగురుండు=నియమము నేర్పెడి యొజ్జ. జనన పీఠము = ఉత్పత్తి స్థానము. సద్గుణ ఆస్థాన భూమి = మంచిగుణములకు

సకలమాణిక్యరాశికి జననసీమ,
యీనగస్వామి సద్గుణస్థానభూమి. 192

వ. (1) అని బహుప్రకారమ్ముల హిమగిరి ప్రభావము వక్కాణించి తత్ప్రదేశమ్మున శాఖాశిఖోల్లిఖితగ్లౌఋక్షం బగునగస్త్యవటవృక్షంబు గనుంగొని, యచట నికట విశంకట కటక కమనీయ మణిశృంగం బగు మణిశృంగంబు గని, యగణ్య పుణ్యాగమ సమర్థం బగుహిరణ్యబిందుతీర్థమ్మునం గృతావగాహుండై గోహిరణ్య ధరణ్యాది దానమ్ము లనేకమ్ములు గావించి; (2) ప్రాగ్భాగమునం గలి కలిత నర శరణ్యం బగు నైమిశారణ్యంబు సొచ్చి, యచ్చటం గోటిగుణితాంగీకృతానత జనతా సమర్పిత నారాయణుం డగుబదరీనారాయణుం బూజించి; (3) మనీషి మనీషిత ఫల ప్రదాన శుచి ప్రయాగం బగుప్రయాగంబున కేఁగి, ముముక్షుజన హృదయంగమం బగు త్రివేణీసంగమంబునం దాన

సభా ప్రదేశము. ఇందు-జాణ మొదలగు హిమవద్విశేషణములు ఆయాపాదములందు ప్రతిపాదితమైనవిషయమునకు అనుగుణమయిన యభిప్రాయము గలవియై పొంపారుచున్నవి.

193. (1) శాఖా శిఖా ఉల్లిఖిత గ్లౌ ఋక్షంబు=కొమ్మల కొసలచేత ఒరయఁబడిన చంద్ర నక్షత్రములుగలది. అగస్త్య=అగస్త్యమను పేరి-వటవృక్షఁబు=మఱ్ఱిచెట్టును. నికట=సమీపమందు - విశంకట = విశాలమైన - కటక=చరులును - కమనీయ=సుందరములైన - మణిశృంగంబు=మణుల శిఖరములును కలది. మణిశృంగంబు=మణిశృంగము అను పేరి పర్వతమును. అగణ్య పుణ్య ఆగమ= లెక్కింప శక్యము గాని పుణ్య ప్రాప్తికి. కృత అవగాహుండు = చేయఁబడిన స్నానముఁగలవాఁడు. గో హిరణ్య ధరణీ ఆది= ఆవులు వైఁడి భూమి లోనగు. (2) కలి కలిత నర శరణ్యంబు = కలిచే కూడఁబడిన జనులకు ఆశ్రయింపఁదగినది. కోటి గుణితా అంగీకృత=కోటి యింతలుగలది యగునట్లుగా అంగీకరింపఁబడిన - ఆనత జనతా సమర్పిత=నమ్రమైన జనసమూహముచేత అర్పణము చేయఁబడిన - నారాయణుండు= నారాయణోపనిషత్తు గలిగినవాఁడు. (3) మనీషి= విద్వాంసులచేత - మనీషిత=కోరఁబడిన - ఫల = ప్రయోజనముయొక్క - ప్రదాన= ఇచ్చుటగల - శుచి = పవిత్రమైన - ప్రయాగంబు = ఉత్కృష్టములైన అశ్వమేధాది యాగములు కలది. [పా.—శచీప్రియాగంబు=కల్పవృక్షము.] ముముక్షు హృదయంగమంబు = మోక్షాసక్తులకు మనోహరము. త్రివేణీ సంగమంబునన్= గంగా యమునా సర

ములుం దానంబులుం గావించి, యచ్చట మాధవు నారాధించి; (4) భవరసానుభవభీరు సానుక్రోశం బగుపంచక్రోశంబు ప్రవేశించి, యభ్యర్ణమణికర్ణికయగు మణికర్ణికం గ్రుంకి, యన్నపూర్ణవిశాలాక్షీసనాథుం గాశీవిశ్వనాథు దర్శించి; (5) తైర్థికసమాహితసమ్యాగయగు గయకుం జని, యచట నుచితకృత్యంబులు నిర్వర్తించి; (6) పురుషోత్తమమ్మున కేఁగి, యింద్రద్యుమ్నసరస్సున శిరస్స్నమజ్జనంబై, నమజ్జనదృక్చకోరజ్యోత్స్నాధుని జగన్నాథునిం గొలిచి; (7) యాతల గౌతమీతటినీతోయస్నాతుఁడై జగన్మోహనమనోజవశీకరణకారణకళాప్రావీణ్యలావణ్యహావభావప్రకటనటనరేఖాశ్లాఘాదూరీకృతరంభోర్వశీరంభోర్వశీతకిరణకిరణనిభవిభారంగన్మణి

స్వతీ నదులు కలసినచోటను. దానంబులున్=స్నానములును. (4) భవ రస అనుభవ=సంసార దుఃఖానుభవమువలన - భీరు = భయశీలురైనవారిపట్ల - సానుక్రోశంబు = దయతోఁగూడినది. పంచక్రోశంబు = పంచక్రోశసంజ్ఞగల వారాణసిని. అభ్యర్ణ=సమీపమందలి - మణి కర్ణిక = మణిఖచితమైన నాదకర్ణాభరణముఁగలిగిన - మణికర్ణికన్=మణికర్ణికాకుండమునందు. అన్నపూర్ణవిశాలాక్షీసనాథున్ = ఆసంజ్ఞగల పార్వతీదేవితోఁగూడిన - విశ్వనాథున్ = కాశీ విశ్వేశ్వరుని. (5) తైర్థిక = తీర్థయాత్రాగతులచేత - సమాహిత = ఉంపఁబడిన - సమ్యక్ అయ = లెస్సయైన శుభముగలది. (6) పురుషోత్తమమ్మునకున్ = జగన్నాథక్షేత్రమునకు. శిరః సు మజ్జనంబు ఐ =తలకు మంచిస్నానముచేసి. నమత్ జన=నమస్కరించెడు జనులయొక్క - దృక్ చకోరక=నేత్రములనెడు చకోరములకు - జ్యోత్స్నా ధుని = వెన్నెల ప్రవాహంబు. జగన్నాథునిన్=జగన్నాథస్వామిని. (7) ఆతలన్=అవతల. గౌతమీతటినీ=గోదావరీనదియొక్క - తోయ = నీటియందు - స్నాత=స్నానముచేయువాఁడు. జగన్మోహన = జగత్తును మోహింపఁజేయుటకును-మనోజవశీకరణ=మన్మథుని (సైతము) వశ్యునిఁ జేసికొనుటకును-కారణ = హేతువైన - కళాప్రావీణ్య = విద్యలయందలి సామర్థ్యముచేతను - లావణ్య=అవయవములయందలి ముత్తెపునీటివంటి కాంతిచేతను - హావ భావ = హావము భావము అను శృంగారచేష్టలచేతను - ప్రకట=ప్రసిద్ధమైన- నటన రేఖా=నాట్యవిలాసమందలి-శ్లాఘా=పొగడికచేతను - దూరీకృత=దూరస్థులుగాఁ జేయఁబడిన (=జయింపఁబడిన) - రంభోర్వశీ = రంభ ఊర్వశి అనెడు - రంభోరూ = అరఁటిచెట్లవంటి తొడలుగల

రంగమంటపోజ్జ్వలాసికా కృతలక్షణ లాసికాకృతలక్షణ కృతలక్షణ కటాక్షవీక్షణ సుధారసధారా సేచన కాసేచితాసేచనకాంగుండై, పాపాటవీ విపాటనపాటవ సంసూచన దీక్షా రామేశ్వరుం డగు ద్రాక్షా రామేశ్వరుం జేరి జోహారు లుపహారంబులు సమర్పించి; (8) సంతతానంత కాంతిరంహుం డగు సంతర్వేది నృసింహు సేవించి, యందు భవ సాగరతరణి యగు సాగరసంగమంబునఁ దీర్థం బాడి; (9) కృష్ణవేణ్యాది పుణ్యతరంగిణుల మునింగి; (10) యుత్తుంగ శృంగ విలోకి లోకసాత్కృత సుపర్వపర్వతం బగు శ్రీపర్వతంబు లోచనపర్వంబుగాఁ జూచి ప్రణమిల్లి, మల్లికార్జును సమ్మోదమునఁ బ్రణుతించి, తన్మనోజ్ఞభ్రమరీ

(సుందరీమణులు) గలవారై-అశీత కిరణ కిరణ నిభ=సూర్య కిరణములతో సమానమైన-విభా = కాంతిచేత - రంగత్ = ఒప్పుచున్న - మణి=రత్నముల(చే నిర్మింపబడిన) - రంగ మంటప=నాటక శాలయందు-ఉజ్జ్వల అసికా కృత లక్షణ=దీప్యమానమైన కత్తుల చేత చేయఁబడిన చిహ్నము కలవారైన(అనఁగా కత్తులం గేలఁగొని నటించుచున్న)-లాసికా=నర్తకీజనముయొక్క - కృత లక్షణ=చేయఁబడిన సంస్కారముగలవి గావుననే-కృత లక్షణ = గుణములచేత ప్రసిద్ధములయిన - కటాక్ష వీక్షణ = క్రేగంటి చూపులనెడి - సుధా రస ధారా=అమృత రస ధారలయొక్క-సేచనక=ప్రోక్షణముచేత - ఆ సేచిత= అంతట తడుపఁబడిన - ఆసేచనక = ఎంతచూచినను తనివితీరనట్టి - అంగుండు = అవయవములుగలవాఁడు. పాపాటవీ = పాపములనెడి యడవియొక్క - విపాటన=ఛేదించుటయందు - పాటవ=సామర్థ్యమును-సంసూచన=జ్ఞాపనముచేయుటయందలి - దీక్షా= నియమమునందు - రామ = వినోదించుచున్న - ఈశ్వరుండు = సాంబమూర్తి. జోహారులు = ప్రణామములు. ఉపహారంబులున్=కానికలును. (8) సంతత = నిత్యమయిన - అనంత = కడలేని - కాంతి = ప్రకాశముయొక్క - రంహుండు = వేగముగలవాఁడు. భవ = సంసారమనెడు - సాగర = సముద్రమునకు - తరణి ఓడ. సాగరసంగమ్మునన్=గోదావరి సముద్రములోఁ గలియుచోట. (9) కృష్ణవేణీ=కృష్ణానది. తరంగిణులన్= నదులయందు. (10)ఉత్తుంగ శృంగ విలోకి=ఉన్నత శిఖరమును చూచునట్టి - లోకసాత్ కృత=లోకులకు ఈయఁబడిన - సుపర్వ - పర్వతంబు=దేవ పర్వతము (మేరువు) గలది. శ్రీ పర్వతంబున్= శ్రీశైలమును. లోచన పర్వంబుగాన్=కన్నుల పండువుగా. మల్లికార్జునున్ = మల్లికార్జునస్వామిని. సమ్మోదమ్మునన్ = సంతోషముతో. ప్రణుతించి=స్తోత్రములుచేసి. తత్ = ఆ స్వామియొక్క - మనోజ్ఞ=హృదయకమలమందు -

విభ్రమ రమ్యా యగు భ్రమరాంబం బ్రశంసించి; (11) భక్త శోభన పరంపరా సంపాదక పాదకమల రజోలేశు నహోబలేశు భజించి; (12) నిజ భజన రత జన ప్రతిపాదితానశ్వరపదంబు లగు వేంకటేశ్వర పదంబులకు నమస్కృతులు విస్తరించి; (13) దుస్తరాంహస్తూలికా సందోహ దాహ దోహల నిజాహ్వాయస్మరణ స్ఫులింగంబు శ్రీకాళహస్తిలింగంబు నంతరంగంబున హర్షతరంగంబు లుప్పొంగఁ గాంచి; (14) కాంచీపురంబున కరిగి కరిగిరీశ్వరుండై విరాజిలు వరదరాజుల, నమ్రజనక్రమ ఫలదాయకు నేకామ్రనాయకుం బూజించి; (15) యవ్వలఁ గావేరికాంతరిత కాంతాంతరీపంబునఁ బ్రసన్నరూపంబునఁ బాటిల్లు కోటి హరిత్తురంగధాము రంగధాము సేవించి; కుంభఘోణ చంపకారణ్యాదిపుణ్యక్షేత్రమ్ము లీక్షించి; (16) దక్షిణ నీరాకర వీచినికర శీకర తుందిలమందానిలాస్కంద నాతిశీతల సికతాతల విహితయాతా

భ్రమరీ విభ్రమ = ఆఁడుతుమ్మెదయొక్క విలాసముచేత - రమ్యా=సుందరి. భ్రమరాంబన్ = ఆ పేరుగల పార్వతిని. (11) భక్త = ఉపాసకులకు - శోభన పరంపరా = ఎడతెగని శుభములను - సంపాదక = పొందించుచుండెడి - పాద కమల = కమలములవంటి పాదములయొక్క - రజో లేశున్ = రేణువుయొక్క కణముగలవానిని. అహోబలేశున్=అహోబల నారసింహస్వామిని. (12) నిజభజన=తనసేవయందు - రత = ఆసక్తిగలవారగు - జన=జనులకు - ప్రతిపాదిత = ఈయఁబడిన - అనశ్వర=నాశములేని - పదమ్ములు = స్థానములుగలవి. (13) దుస్తర=అతిక్రమింపనలవిగాని - అంహః = పాపములనెడు - తూలికా - దూదియొక్క - సందోహ=రాశియొక్క - దాహ = కాల్చుటయందు - దోహల = ఉత్సాహవంతమగు - నిజ అహ్వాయ స్మరణ=తన నామ స్మరణ మనెడి-విస్ఫులింగంబు=నిప్పురవ్వ కలది. హర్షతరంగంబులు=తెరలుగా వచ్చు సంతోషము. (14) కరి గిరి ఈశ్వరుఁడు=కరిశైలమున కధిపతి. నమ్రజన=నమస్కరించువారికి - క్రమ ఫల దాయకున్=క్రమముగానైన ఫలము నిచ్చెడు. (15) కావేరికా అంతరిత కాంత అంతరీపమ్మునన్ = కావేరిచేత చుట్టుకొనఁబడిన మనోహర ద్వీపమునందు. కోటి హరిత్తురంగ ధామున్=కోటి సూర్యులయంత తేజస్సుగల. (16) దక్షిణనీరాకర=దక్షిణసముద్రపు - వీచికా నికర=తరంగ పరంపరల - శీకర =తుంపురులచేత-తుందిల=బలిసిన-మందానిల=మెల్లనివాయువులయొక్క-అస్కందన=

యాత నిరవధిక పథికనికాయ కాయమానాయమాన లవల్యేలావల్లీ వేల్లిత క్రముకప్రముఖాఖిలశాఖి శాఖాశిఖాలతాంతర కుహర విహరమాణ వివిధగరుద్రథకుల కలకలోద్వేలవేలా మనోజ్ఞమార్గంబున నపవర్గరమేశ్వరంబగు రామేశ్వరంబునకుం బోయి, సేతుదర్శనం బొనర్చి, విధూతస్నాతృజన వృజిన జనుష్కోటి యగు ధనుష్కోటిం గృతస్నానుండై, పాండుసూనుం డందులం దులాపురుషాదిదానమ్ము లాచరించి, రఘువీరభూభుజ భుజాదర్పదర్పణం బగురామాయణంబు పారాయణంబు చేసి, భూసురాశీర్వాదసంపదలం బొదలి; (17) యచ్చోటు గదలి, పదుమూఁడవనెలఁ బాండ్యమహీమండలాఖండలుం డగుమలయధ్వజుం డేలు మణిపురంబు చేరం బోవు సమయమ్మున.* 193

చిత్రాంగదా వివాహఘట్టము.

సీ. మంగళస్నానసంభ్రమము తెల్పెడురీతిఁ
 గెలనఁ గెందామరకొలనఁ దేలి,

పైకొనుటచేత - అతిశీతల = మిక్కిలిచల్లనైన-సికతాతల = ఇసుకనేలలందు - విహిత= కావింపఁబడిన-యాతాయాత = రాకపోకలుగల - నిరవధిక పథిక నికాయ=అనంతమగు మార్గస్థుల సమూహమునకు-కాయమానాయమాన = పందిటివలె నాచరించుచున్న - లవలీ ఏలా వల్లీ వేల్లిత=లవలి యనుతీఁగలచేతను ఏలకితీఁగలచేతను అల్లుకొనఁబడిన-క్రముక ప్రముఖ=పోఁక మొదలగు - అఖిల విశాల శాఖి= ఎల్ల గొప్ప వృక్షముల - శాఖా శిఖా= కొమ్మకొసలయు - లతా=తీఁగలయు- అంతర=లోపలను- కుహర=తొఱ్ఱలయందును - విహరమాణ=విహరించుచున్న - వివిధ గరుద్రథ కుల =నానావిధ పక్షి సమూహముల- కలకల=కోలాహలధ్వనులచే - ఉద్వేల=అతిశయమైన - వేలా = సముద్రతీరమందలి. అపవర్గ రమా ఈశ్వరంబు= మోక్ష లక్ష్మికి అధిపతి. సేతు = శ్రీరాములవారు కట్టించినట్టి యానకట్టును. విధూత స్నాతృ జన వృజిన జనుః కోటి = దులిపివైవఁబడిన స్నానము చేయు మానవుల పాపయుక్తమయిన జన్మల పరంపరగలది.ధనుష్కోటిన్ = ఆపేరుగల తీర్థమందు. తులా పురుష=పురుషునియెత్తు తూఁచిన ధనము. భూభుజ=రాజాయొక్క - దర్పణంబు=అద్దము. పొదలి=వర్ధిల్లి. (17) ఆఖండలుండు=ఇంద్రుఁడు.

---

* ఈ వచనమందలి ద్రాక్షారామక్షేత్రమునకు ద్రాక్షతోఁటల బాహుళ్యంబునం జేసి ఆనామము వ్యవహృతిం బడసినది, దక్షవాటిక యగుటంబట్టి పురాణములయందు దాక్షారామసంజ్ఞ ప్రసిద్ధమై యున్నది.

ధవళముల్ విని చొక్కు హావణు దెల్పెడులీల
  హాళిఁ గోయిలపల్కు లాలకించి,
తలఁ ద్రాలు వోయుబిత్తరము దెల్పెడుచాయఁ
  గ్రొన్ననల్ దోయిళ్లఁగొలఁది నొసఁగి,
బువ్వాన భుజియించుపొలుపు దెల్పెడిజాడ
  గుమి గూడికొని మరందములు గ్రోలి,
గీ. తనకుఁ దోడ్తోడ నగు పెండ్లి కనఁబడంగఁ
  జేయునటువలె గారాబుఁజెలులఁ గూడి
వనవిహారంబు గావించి చనెడు పాండ్య
  రాజసుతఁ జూచి యాపాండురాజసుతుఁడు. 194

చిత్రాంగదా వర్ణనము.

గీ. "ఈ వెలంది యొడల్ పైఁడిలో వెలంది;
యీ నెలంత లలాటంబు లేనెలంత;
యీసుపాణి రదశ్రేణియే సుపాణి;
యీబిడారు మృగీమదశ్రీ బిడారు. 195

క. వాతెఱకు సమ్మతమే తుల, । మే తులకింపుల పిసాళి మిసిమికిఁ గ్రొమ్మిం
చే తుల, చేతుల కబ్జము । లేతుల, లేతులవెలందు లీచెలి తులయే?

ధవళముల్ = మంగళహారతిపాటలను. హావణు = విలాసమును. హాళిన్ = ఆసక్తితో. బిత్తరము = సొగసు. క్రొన్ననల్ = క్రొత్తగా విరియుచున్న పుష్పములను. దోయిళ్లఁ గొలఁదిన్ = దోసిళ్లుదోసిళ్లుగా. మరందములు = తేనెలు.

195. ఈ వెలంది ఒడల్ = ఈ తరుణియొక్క శరీరము, పైఁడిలో వెలంది = బంగారములో శ్రేష్ఠమైనది; ఈ నెలంత = ఈ స్త్రీయొక్క - లలాటంబు = నుదురు, లేనెలంత = (విదియనాఁటి) లేఁత చంద్రునియంత; ఈ సుపాణి = యోగ్యమైన హస్తములు గల ఈబాలయొక్క - రదశ్రేణియే = పలు వరుసయే, సుపాణి = సుపాణి యనెడి యుత్తమజాతిముత్తెములు; ఈబిడ ఆరు, మృగీమద శ్రీ బిడారు = కస్తూరి శోభ చాల్పు.

196. వాతెఱకున్ = అధరమునకు, ... తుల = సమానము ; మే = శరీరము యొక్క - తులకింపుల = ప్రకాశములయొక్క - పిసాళి మిసిమికిన్ = మనోహరమైన

క. కన్నె నగుమోముతోడం
బున్నమచందురుని సాటిఁ బోలుప వచ్చున్,
వెన్నుదురుతోడ మార్కొని
ము న్నందఱుఁ జూడ రేక మోవక యున్నన్. 197

క. కమలముల నుజ్జగించుం,
గుముదమ్ముల బుజ్జగించుఁ గొమచూపులు; పు
న్నమ చందమామ వెలుఁగుల కొమ
రంతయుఁ బుడికి పుచ్చుకొనఁబోలుఁ జుమీ. 198

శా. చెండ్లా గుబ్బలు? జాళువాతళుకులా చెక్కిళ్ల డాల్? సింగిణీ
విండ్లా కన్బొమ? లింద్రనీలమణులా వేణీరుచుల్? తమ్మిలేఁ
దూండ్లా బాహువు? లింతచక్కఁదన మెందుం గాన! మీజవ్వనిం
బెండ్లాడంగలవాఁడు చేసినది చుమ్మీ భాగ్య మూహింపఁగన్!" 199

మ. అని 'కన్గొంటె విశారదా' యనిన, "నా హా! యే మన న్వచ్చు, నో
జననాథాగ్రణి, యీ వినూతన తనూ సౌందర్య మీక్షించినం

కాంతికి, క్రొమ్మించే = క్రొత్తమెఱపే; అబ్జములే = పద్మములే; *ఏతులవెలందులు= లోకసాధారణస్త్రీలు.—ఏతుల? ఏతులలు? అని ఛేదించిన తులలు గావని యర్థము.

197. కన్నె = కన్యకయొక్క. వెన్నుదురుతోడన్ = శ్రేష్ఠమైన లలాటముతో, మార్కొని=ఒడ్డారించి, అందఱున్ చూడన్=ఎల్లవారియెదుట(అనఁగా బట్టబయలైన యవమానమునకు పాలై). రేక మోవక యున్నన్ = జాబు మోయుపనిని (తపాలా నౌకరీని) చేయకున్నయెడల. వెన్ను...న్నన్ - విదియనాఁడు సాయంకాలమున ఎల్లవారును చంద్రరేఖను అభిముఖముగా చూచుట ప్రసిద్ధము.

198. ఉజ్జగించున్ = తక్కువపఱచును; కుముదంబులన్ = తెల్లగలువలను, బుజ్జగించున్ = మన్ననసేయును; కొమరు=విలాసమును, పుడికి=ఒడిసి; పున్నమవెన్నెలపను లగు కమలనికారకుముదలాలనములను ఈ చూపులు చేయుచున్నవి గాన ఇవి పున్నమవెన్నెలను హరించినవి గావలయు-అని యర్థము. ఆ మాఁటినిం బోలినవని భావము.

199. డాలు = కాంతి. వేణీరుచుల్=జడకాంతులు. తమ్మిలేఁ దూండ్లా=తామరతోఁగూడుకొన్న లేఁత తూఁడులా (అరచేయి తామర). జవ్వనిన్=యౌవనవతిని.

200. విధాత=(దీనినిచేసిన) బ్రహ్మదేవుఁడు. తను అంగిలోన్=సన్నమైన శరీర

* 'ఏతుల యనంగఁ బరిపాటియింతి, దాఁప । లల్లువనితకుఁ బేరు, పశ్యల్లలాట.' ఆంధ్రశబ్దార్ణవము.

దనుఁ దా మెచ్చు విధాత చిత్తమున; నీ తన్వంగితోఁ బోల్పఁగా
నెన లే దెచ్చటఁ; జూడమా తుహినభూభృత్సేతుపర్యంతమున్ ?

క. ‘మలయధ్వజ బాహుజను
స్తిలకుని గారాబుఁబట్టి, చిత్రాంగద పే,
రలఘుకులశీల, గుణములు
గల దీకన్య.’ యని చెప్పఁగా వింటి నృపా.” 201

చిత్రాంగదపై అర్జునుని విరాళి,

క. అన విని మనమునఁ గోర్కులు
కొనసాగఁగ ‘నీనృపాలకునితో నెయ్యం
బొనరింపవలయు, నేఁ డీ,
వ్వని నుండుద మ’ ంచుఁ జొచ్చి వచ్చుచు నుండన్. 202

సీ. పద్మరేఖలఁ బొల్చు బాలికాతిలకంబు
చరణమ్ము లూఁదిన తెరువు సూచి,
మలయధ్వజతనూజ కొలువు సేసిన జీవ
దంతపుఁజవికెఁ జిత్తరువు సూచి,
పొన్నగున్నలనీడఁ గన్నె పుప్పొడికిన్నె
మరునిఁ బూజించినహరువు సూచి,
కొమ్మ కౌఁగిటఁ జేర్చ గోరంట నంటిన
మొనగుబ్బ కస్తూరిమువురు సూచి,

గల సుందరితోఁ. ఎన = సమానము. తుహిన భూభృత్ సేతు పర్యంతమున్ = మంచుకొండ మొదలుకొని రామసేతువు వఱకు - భూమండలము నెల్లను అనుట.

201. బాహుజను స్తిలకుని = రాజ శ్రేష్ఠుని. 202. నెయ్యంబు = స్నేహము.

203. (౧) పద్మరేఖలన్ = పద్మరేఖలతో. పొల్చు = శోభించుచున్న - తెరువునకు విశేషణము. [ఆకన్యపాదములు పద్మములవలె నున్న వనియు వానియందు మహాభాగ్య సూచకమయిన పద్మరేఖలు కల వనియు భా.] ఊఁదిన = మోపిన. (౨) కొలువుచేసిన = సభ చేసినట్టి - జీవ దంతపుఁ జవికెన్ = బ్రతికియున్న యేనుఁగుదంతముతోఁ జేయఁబడిన మండపమునందలి, చిత్తరువు = వ్రాఁతరూపములను. (3) పొన్నగున్నల = లేఁతపొన్న చెట్లయొ

గీ. 'యీావనము చేసినదికా యదృష్ట మ' నుచు,
రాజసుతుఁడు చిత్రాంగద మైజవాడి
కమ్మతావి గుబాళించు తమ్మికొలని
కెలఁకులకుఁ జేరి యంతంత వలపు మీఱి. 203

మ. 'తనకుం గౌఁగిలి యీ వ్వెకప్పుడును, నాథా, నీకరస్పర్శనం
బున గిల్గింతలె.' యంచుఁ బద్మిని కరాంభోజమ్మునన్ మందమం
ద నట ద్వాయు చలద్దళాంగుళులు కన్పట్టంగ నవ్వెల్గురా
యని 'రా, రా,' యని పిల్చె నాఁ, దగె ద్విరేఫాద్యంతదీర్ఘధ్వనుల్."

ఉ. నా విని హావ భావ పరిణామ విదుండు విశారదుం డనుం
'దేవరవార లిందు నరుదే శకునమ్ములు మంచి వయ్యె; వే
రావలె శోభనోత్సవపరంపర లిప్పుడు; చూడుఁ డంచు నె
త్తావులదీవు లై తనరు తామరమొగ్గలు రెం డొసంగినన్. 205

౨౦౨. తిన్నెకన్ = తిన్నెయందు. హరువు=తీరు. (౪) కౌఁగిటఁ జేర్పన్-స్త్రీలు కౌఁగిలించిన గోరంట పూచు నని కవిసమయము. గోరంటన్=కురవకమును. మురువు=సొగసు.

కా=కదా. మై=ఒడలియొక్క. గుబాళించు=గుప్పునట్టి. తమ్మికొలని కెలఁకులకున్=పద్మసరస్సుయొక్క సమీపములను.

204. తనకున్—పద్మినికి. ... నీ కరస్పర్శనంబునన్=నీ కిరణముల(చేతుల అనియు) తాఁకుడుచేత, గిల్గింతలు=వికాసము (చక్కిలిగింతలు అనియు), పద్మిని=తమ్మితీఁగ (పద్మినీజాతి అనియు), కర అంభోజమ్మునన్=కమల మనెడు హస్తములో (కమలమువంటి హస్తములో అనియు), మంద మంద నటత్ = మిక్కిలి మెల్లగా ప్రసరించుచున్న - వాయు=(మలయ)మారుతముచేత-చలత్ దళ అంగుళులు=చలించుచున్న రేకలనెడి వ్రేళ్లు (చిగురుటాకులవంటి వ్రేళ్లు అనియు), కన్పట్టంగన్ = అగపడుచుండఁగా, ఆ వెల్గు రాయనిన్=ఆ సూర్యుని (ప్రకాశించు రాజును), రా రా=రమ్ము రమ్ము, ... ద్విరేఫ ఆ ఆది అంత దీర్ఘ ధ్వనుల్= (ద్విరేఫ=)తుమ్మెదలయొక్క మొదటినుండి తుదవఱకు ఎడతెగని నాదములు - (ద్విరేఫ=రెండురేఫములలోను - ఆ=ఆకారము-ఆది = మొదటిదానను - అంత=కడపటిదానను కలిగినట్టి-దీర్ఘ=దీర్ఘరూపమైన-ధ్వనుల్=ఉచ్చారణములు - అనఁగా-రేఫమువెంబడి ఆకారము గలుగునట్లుగా రెండుమార్లు 'రా' 'ర' అను ధ్వనులు).

205.—హావ భావ పరిణామ విదుండు=హావ భావ పరిపాకము నెఱింగినవాఁడు.

గీ. అదియు నొకకౌశికునంబుగా నధిపుఁ డంది,
చేతి కందిచ్చినట్లన చేకుఱంగఁ
గలదు వలిగబ్బిగుబ్బెత చెలిమి యనుచు,
నాత్మలో నెంచి యాభావ మపనయించి. 206

చ. 'నెల యుదయించు నప్పు డల నీరజముల్ కుముదంబు లౌను రేల్;
గలువలదాయ రాకకుఁ బగల్ కుముదంబులు నీరజంబు లౌఁ;
దలఁపఁగ నింతవింత గల దా!' యని కందువమాట లాడుచున్,
బళిర! కిరీటి మీఱెఁ, దనప్రౌఢి విశారదుఁ డెన్నుచుండఁగన్. 207

రాత్రివర్ణన.

ఉ. అంగజరాజు పాంథనిచయమ్ములపై విజయం బొనర్ప నేఁ
గంగఁ దలంచునంత మును గల్గఁగ దాసులు వట్టు జాళువా
బంగరుటాలవట్టములభంగిఁ గనంబడెఁ బూర్వపశ్చిమో
త్తుంగ మహీధరాగ్రములఁ దోయజశాత్రవమిత్త్రబింబముల్. 208

అరుదేర = రాఁగా. సెత్తావుల దీవులు = శ్రేష్ఠమైనవాసనలకు ద్వీపములు.—పరిమళించు రెండు తామరమొగ్గలను చేత నిడుటలో 'జవ్వాది లోనగు సెత్తావులు కదంబించు చిత్రాంగదాకుచయుగ్మము నీచేతి కబ్బును లే' యని విశారదుని యభిప్రాయము.

206.—వలి గబ్బి గుబ్బెత=వట్టువగల నిండు కుచములుగల చిత్రాంగదయొక్క. ఆభావము = ఆయభిప్రాయమును. అపనయించి = పోనడఁచి - పా.—అభినయించి.

207.—రేల్=రాత్రులందు. నెల=చంద్రుఁడు. ... అలనీరజముల్=ఆ కమలములు. కుముదంబులు ఔను=కలువ లగును - అని చతురోక్తి - (కు = చెడిన - ముదంబులు = సంతోషముకలవి - అనఁగా - వికాసము లేనివి అగు నని భా.) పగల్ = పగటియందు, కలువలదాయ = సూర్యునియొక్క...కుముదంబులు నీరజంబులు ఔన్=కలువలు కమలము లవును - అని చతురోక్తి - (నీర..., ఔన్—నిర్గత రజము లగును - అనఁగా పుప్పొడి లేని వగు ననుట - ముడుఁచుకొను నని తాత్పర్యము.)... కందువ= చమత్కారపు. కిరీటి = అర్జునుఁడు. ప్రౌఢిన్ = జాణతనమును.

208.— అంగజ = మదనుఁడనెడు. పాంథ నిచయమ్ముల పైన్ = తెరువరుల (=విరహుల) సమూహముల మీఁద. మును గల్గఁగ = ముందుగా. దాసులు=నౌకర్లు. ఆలవట్టములు = గుండ్రని గుడ్డ విసనక[illegible]లు. ఉత్తుంగమహీధర అగ్రములన్ = ఎత్తైన

క. ఒకమెట్టు తరణి డిగ్గిన,
నొకమెట్టు శశాంకుఁ డెక్కు; నుర్వీస్థలిలో
నొకరాజు సన్నగిల్లిన,
నొకరా జంతంతకును మహోన్నతి గనఁడే? 209

చ. క్షితిపయి వట్టిమ్రాఁకులుఁ జిగిర్ప వసంతుఁడు దా రసోపగుం
భితపదవాసనల్ నెఱప, మెచ్చక చంద్రుఁడు మిన్నునం బ్రస
న్నతయును సౌకుమార్యముఁ గనంబడ ఱా ల్గరఁగంగఁ జేసె; నే
గతి రచియించిరేని సమకాలమువారలు మెచ్చరే కదా! 210

పర్వత శిఖరములయందు. తోయజ శాత్రవ మిత్త్రి = చంద్ర సూర్యుల.

209.—తరణి = సూర్యుఁడు. శశాంకుఁడు=చంద్రుఁడు. ఉర్వీస్థలిలోన్=భూమండలములో. ఒకఁడు=ఒంటిగాఁడు - 'సూర్య ఏకాకీ చరతి' అను శ్రుతివచనముచే ఏకాకిగా చరించువాఁ డయిన సూర్యుఁడు అనియు. రాజు=ఱేఁడు(చంద్రుఁడును).

210.—క్షితిపయిన్ = భూమిమీఁద, వట్టిమ్రాఁకులున్= కేవలంపుమోడులు సయితము (రసజ్ఞత బొత్తిగా లేనివారు సయితము అనికవనపరము), చిగిర్పన్=చిగిరించునట్లు (ఆనందించునట్లు అని క. ప.),వసంతుఁడు=ఆమని, తాను, రస ఉపగుంభిత పద వాసనల్=పాలతోనిండిన(అను పూవు కాఁడ మొద లగు)వస్తువులయొక్క పరిమళములను-(రస=పాదలేపముతో - ఉపగుంభిత=పూయఁబడిన - పద=చరణములయొక్క - వాసనల్=తాఁకులను అనియు.) (శృంగారాది రసములతోనిండిన శబ్దములయొక్కభావములను అని క. ప.), నెఱపన్ = విస్తరింపఁగా, మెచ్చక, చంద్రుఁడు, మిన్నునన్ = ఆకాశమున, ప్రసన్నతయున్ = అనుగ్రహమును (విమలత్వము ననియు) - సౌకుమార్యమున్=శ్రమపడమియును(కోమలత్వము ననియు) (ప్రసాద సౌకుమార్యము లనెడు కావ్యగుణములు), కనంబడన్=స్ఫుటమగునట్లుగా, ఱాల్ కరఁగంగఁ జేసెన్=(చంద్రకాంత) శిలలను=కరఁగించెను (వసంతుఁడు రంజించినవారికన్న నరవిశు లగువారిని రంజింపఁ జేసెను. అని క. ప.)- అనఁగా-వసంతుఁడు భూమిలో కాళ్లకు సిద్ధరసముఁ బూసికొని త్రొక్కి, కష్టముచేత భూమియందు వట్టిచెట్లు చిగిర్చునట్లు చేయఁగా, అ దెంతలోని దని చంద్రుఁడు శ్రమ లేకయే అనుగ్రహముచేతనే ఆకాశమునందుండి రాలు కరఁగునట్లుగాఁ జేసె నని అర్థము.

తా.—(అప్రకృతార్థము)— క్రిందిజనములలో బొత్తిగా రసగ్రహణశక్తి లేని వారుసయితము ఆనందించునట్లుగా వసంతకవి రసవంతము లయిన శబ్దభావములు విస్త

చ. వెడవిలుకానికిన్ జెఱకువిల్లును గల్వలకోరి కోరికల్
గడలుకొనంగ నామనియుఁ గల్వలరాయఁడు నిచ్చి మన్ననం
బడయుడు, వాని కెక్కుడుగ మార్వులు తామును గాన్క తెచ్చె నా,
బడిబడి గంధలుబ్ధమధుపమ్ములు రాఁ జనుదెంచెఁ దెమ్మెరల్. 211

చ. ఒకచిగురాకుఁగొమ్మఁ బిక, మొక్క ప్రసూనలతాగ్రసీమఁ దేం
ట్లొ, కఫలశాఖ రాచిలుక యున్, రొద సేయఁగ, గాడ్పుపొందు వా
యక, పయివెన్నెలల్ వొలయ, నామని సొంపుల నింపు జొంప మా
నొక యెలమావిక్రింద మరుఁడో యనఁగా నరుఁ డుండె. నయ్యెడన్;

క. విధుచకచకలును బుండ్రే
క్షుధనుర్ధరునంపసెకలు శుక పిక శారీ

రిల్లినట్లుగా కవనము చేయఁగా స్పర్ధచేత చంద్రకవి రాజసభలలో ప్రసాదసౌకుమార్య సామక కావ్యగుణవంతమయిన కవనము చెప్పి పూర్వోక్తశ్రోతలకన్న మూర్ఖు లగువారిని కూడ మెప్పించెను.— లోకములో నెట్టికవులును తమకాలపుఁ గవులను మచ్చరింతురే గాని మెచ్చుకొనరు గదా—అని కవియొక్క మొఱ్ఱ.

211. వెడవిలుకానికిన్=మన్మథునకు...లకోరి=బాణమును, (మదనునియొక్క) కోరికల్, కడలుకొనంగన్ = కొనసాగునట్లు, ఆమనియున్ = వసంతుఁడును, కల్వలరాయఁడున్ = చంద్రుఁడును. మన్ననన్ పడయుడున్ = గౌరవమును పొందఁగా, వానికిన్ ఎక్కుడుగన్ = ఆకానుకలకంటె నధికముగా (ఆ వింటికిని లకోరికిని - ఎక్కుడు గన్ = ఎక్కువెట్టుటకును తొడుగుటకును సాధనముగా), మార్వులన్ = అల్లెత్రాళ్లను, తామును = తెమ్మెరలును, ...బడిబడిన్ = పరంపరగా, గంధలుబ్ధ మధుపమ్ములు = (తెమ్మెరల) పరిమళమందు ఆసక్తిగల తుమ్మెదలు, రాన్ = వెంబడివచ్చుచుండఁగా, తెమ్మెరల్ = మలయమారుతములు, చనుదెంచెన్ = వచ్చినవి. [మదనునికి విల్లు చెఱకు - తూపు కలువ - వింటివారి తుమ్మెదబారు - నని కవిసమయము.]

212. కొమ్మన్ = కొమ్మయందు, పికము = కోకిల, ... ప్రసూన లతా అగ్ర సీమన్ = పూ రెమ్మ కొన తావునందు, ... శాఖన్=కొమ్మమీఁద, (చిగురాకు మెసవి కోకిలయు, పూఁదేనె వాని తేంట్లును, ఫలములు మెక్కి చిలుకయు, మదమెక్కి), రొద సేయఁగన్=ధ్వని సేయుచుండఁగా, గాడ్పుపొందు వాయక=మలయ మారుతుని స్నేహమును వదలక(కర్త ఎలమావి), జొంపము జొం=గుబురుగానున్నట్టి,...ఎలమావి=లేఁతమామిడిచెట్టుయొక్క.—సౌందర్యమున స్మరతుల్యుఁడై స్మరపరివారముతో స్మరుని యమ్ములపొది యైన యెలమావిక్రింద నుండుటచేత నీయుత్ప్రేక్ష.

మధులిట్టులు మలయానిల
మధు లిట్టులు తనదు ధైర్యమహిమఁ గలంపన్. 213

ఉ. చందనగంధి నెన్నుదురు చందురులో సగఁబాల, బాలము
ద్దుం దెలిచూపు లంగజునితూపులలోపల మేల్తరంబు, లిం
దిందిరవేణిమోవి మెలదేనియలో నికరంపుఁదేట, యే
మందము మందయానమొగ మందము? మీఱు నవారవిందమున్. 214

ఉ. బంగరు బొంగరాల పరిపాటి చనుంగవ, మీలనూటి త
ళ్కుంగనుదోయి, చంద్రుప్రతికోటి మొగం, బెలదేఁటిధాటికి
న్నుంగడుమేటి వేణి, పులినంబులసాటి పిఱుం, దయారె! చి
త్రాంగదపాటి జోటి కలదా! యని మెచ్చుఁ గిరీటి మాటికిన్. 215

213. విధు చకచకలును = చంద్రునియొక్క చకచకమని మెఱయుకాంతులును, పుండ్రేక్షు ధనుః ధర సంప సెకలున్ = తెల్లచెఱకు విల్లు దాల్చిన మన్మథుని బాణముల తాపములును, శుక...లున్ = చిలుకలు కోకిలలు గోరవంకలు తుమ్మెదలును, మలయానిల మధులు = మలయమారుతుఁడును వసంతుఁడును, ఇట్టులు = ఈప్రకారము.

214. సగఁబాల = నిశ్చయముగా అర్ధభాగము. అంగజుని తూపుల = కాముని బాణముల, మేల్తరంబులు = మొదటిరకములు; ఇందిందిర వేణి = తుమ్మెదలవంటి కొప్పు గలదానియొక్క - మోవి = అధరము. నికరంపు తేట = తేరిన సారము; ఏమి, అందము = అనుదము; మందయాన = మెల్లని నడకగలదానియొక్క - మొగము + అందము = ముఖముయొక్క సౌదర్యమును. అరవిందమున్ = తమ్మిని. [మొగమందము - మొగమునందము అనుట సాధువు.]

215. పరిపాటి = విధము. మీల = (చేడిస) చేఁపలయొక్క. ప్రతికోటి = ఎదురువాది. ధాటికన్నన్ = బారుకంటె. పులినంబుల = ఇసుక తిన్నెలయొక్క. చిత్రాంగదపాటి = చిత్రాంగదవంటి. జోటి = వెలఁది.—బొంగరముప్రక్క బొంగరము అభిప్రాయము గాన 'పరిపాటి', మీలు నూటిగా చూపులవలె దూఁటును గాన 'నూటి', చంద్రునికి కోటి యనఁగా శృంగము కలదు గాన 'ప్రతికోటి', దాఁటుచున్న దశలోని తేంట్లు అభిప్రేతములు గాన 'ధాటి,' పులినగుణములలో ఏకదేశమాత్రముగాని తదీయ దశావిశేష మాత్రముగాని గాక పులిన మంతయు నభిప్రేత మయినందున 'సాటి', యనియుం గల పదప్రయోగంపుసొంపుం బరికింపం నిం పగు. మాటికిన్-అనఁగా ఒక్కొక్కయవయవము నకును ఒక్కొక్కమాటు.

క. ఈకరణిఁ దలంచుచు నా। ళీకనిభానన నెదఁ దిలిపి రేగడపెన్;
లే కెటులు నిద్ర వచ్చున్। రే కగు నయ్యువిద నెదను నిల్పినదాఁకన్.

గీ. అపుడు నృపుఁడు ప్రఫుల్ల నవాంబుజ ప్ర
సన్న ముఖుఁ డయి మలయధ్వజ క్షితీశ
కమలహితునకు మామ కాగమనవార్తఁ
దెలుపు మంచు విశారదుఁ బిలిచి పనిచె. 217

మలయధ్వజుఁడు అర్జునుని గౌరవించుట.

ఉ. పనిచిన నేఁగి యాతఁడు నృపాలుని మంత్రిముఖాంతరమ్మునం
గనుఁగొని, 'యంత్రమత్స్యము జగం బెఱుఁగన్ భుజశక్తి నేసి జ
వ్వనిఁ గయికొన్న యర్జునుఁడు వచ్చినవాఁ డిదె తీర్థయాత్రగా
జనవర.' యంచు విన్నపము సల్పినయంత ససంభ్రమమ్ముగన్. 218

క. తననగరువంటిదే చ। క్కని నగ రొక టాయితమ్ముగాఁ జేసి పురం
బు నలంకరింపఁగాఁ జే। సినవాఁడై యపుడు సకలసేనలు గొల్వన్. 219

చ. ఎదురుగ వచ్చి పాండ్యధరణీశ్వరుఁ డర్జునుఁ గాంచి, 'నేఁడు గా
సుదినము, మీరు రాఁ గలుగుశోభన మెన్నఁడు గల్గుఁ? బ్రోలికిం

216. ఈకరణిన్ = ఈవిధముగా. నాళీక నిభ ఆననన్ = కమలము వంటి ముఖము గలదానిని. రేకన్ అగు = రాత్రికిఁ దగినదైన.

217. ప్రఫుల్ల నవ అంబుజ ప్రసన్న ముఖుఁడు = వికసించిన నూతన కమలము వలెనే తేటగల ముఖముకలవాఁడు. క్షితీశ కమలహితునకున్ = రాజ సూర్యునకు (కమలహితు డనఁగా సూర్యుఁడు - ఇట నీపదము శ్లేషార్థగోచరము, ఇతఁడు అంబుజ ప్రసన్న ముఖుఁడు గాన అంబుజహితునివంటివాఁ డయిన మలయధ్వజుఁడు ఇతనికి మిత్త్రుఁడై యితనికార్యమును నెఱవేర్చు నని హృదయము). మామక = నాదయిన-ఆగమన = రాక యొక్క-వార్తన్ = వృత్తాంతమును - (మామకున్ ఆగమనవార్త ... తనకూఁతును నా కిచ్చి వివాహము చేయు మని ఆయనను అడుగుము అని చమత్కారము).

218. మంత్రి ముఖాంతరంబునన్ = మంత్రి మూలముగా. 'యంత్ర...వర'— నీకూఁతునకు ఉత్తముఁడగు వరుఁడు, ఇచ్చి ధన్యుఁడవు కావచ్చును. అని భా.

219. నగరు = దివాణము. ఆయితమ్ముగాన్ = సిద్ధముగా.

బదఁ డని, యిద్దఱుం దోఱసి భద్రగజమ్ముల నెక్కి వచ్చి రిం
పొదవ హాళాహాళిం గడకు నొత్తెడుపౌఁజులదిక్కు సూచుచున్. 220

గీ. రాజవీథుల నెసఁగ నీరాజనములు,
గటికవా రెచ్చరింప నైకటికభూమి,
వందిజనములు వొగడఁ, జెల్వొంది మిగులఁ,
బురము సొత్తెంచె విజయుఁ డబ్బురము గాఁగ. 221

క. నెట్టుకొని నరునిఁ గనుచోఁ,
బట్టణమునఁ గలసమస్తభామల కహహా!
యెట్టివిచిత్రమొ! మనసునఁ
బుట్టినవాఁ డపుడు మనసుఁ బుట్టించెఁ జుమీ! 222

ఉ. చక్కఁదనంబు రూపునఁ బొసంగుటె కాదు, గుణంబులందునుం
జక్కఁదనంబు గల్గునెఱజాణ, జగంబున నీడులేని నా
చక్కనికూఁతునుం దొఱయఁ జాలినవాఁ, డితఁ డల్లుఁ డైనఁ గా
మిక్కిలి కీర్తి గల్గు, నని మెచ్చి మనమ్మున రాజు సారెకున్. 223

చ. అదు గడుగందునన్ మణిపురాధిపుఁ డిట్లుచితోపచారముల్
కడు నొనరించి యుద్వహన కౌతుక హేతు కళా విశేష మా
విడిదికిఁ దెచ్చి, నిల్పి యతివిస్మయ మందఁగ విందు వీడుకో
లుడుగరలున్ ధనంజయుని యుల్లము రంజిలఁ జేసె నెంతయున్. 224

220. ప్రోలికిన్ = పురమునకు. పదఁడు = తరలుఁడు. భద్రగజంబులన్ = పట్టపుటేనుఁగులను. హాళాహాళిన్ = సందడిని. పౌఁజుల = సేనలయొక్క.

221. నీరాజనములు=పురస్త్రీలు సమర్పించు హారతులు. నైకటికభూమిన్=సమీపప్రదేశమందు. కటికవారు=వెండిబెత్తాలవారు (చోపుదార్లు). అబ్బురము=ఆశ్చర్యము.

222. నెట్టుకొని = పూనికచేసికొని (లేక - ఒకరి నొకరు ప్రక్కకు త్రోసికొని దారి చేసికొని పోయి). మనసునఁ బుట్టినవాఁడు= మన్మథుఁడు. మనసున్ = కోరికను. కుమారుఁడు తండ్రిని బుట్టించుట ఆశ్చర్యముగాదా.

223. చక్క...జాణ —ఇది యర్జునవర్ణనము. దొఱయన్ = పరిగ్రహించుటకు.

224. ఉద్వ...వము = పెండ్లి యుత్సవము కారణముగాఁ గలిగినట్టి సింగా

మ. సరసాగ్రేసర, వాసరప్రభు తనూజ స్థూలలక్షా, పురం
దరజిద్భోగధురంధరా, భరతశాస్త్రప్రౌఢమార్గైకలా
స్యరసాస్వాదనకోవిదా, శ్రవణభూషా దివ్యరత్న త్విషా
తరణిశ్రీకర గల్లభా, విభవభృత్ తంజాపురీవల్లభా. 225

క. తరుణీమన్మథ, యాశ్రిత। భరణగుణాభరణశౌర్య, బహురాజ్యధురం
ధర, సత్యాదిమచక్రే। శ్వర, యభినవభోజరాజ వరబిరుదాంకా. 226

క. యాచనకవినుత, వనితా। సేచనకమనోహరాంగ, శృంగారకళా
సూచన, క్రమకవితా। లోచన కందళితహర్ష లోలుపహృదయా. 227

రింఛ్రుల యతిశయముగలది. విడిదికిన్ = దిగెడుబసకు. అతివిస్మయము = అధికాశ్చర్యమును. వీడుకోలు = సెలవుగొనుట. ఉడుగరలున్ = కానుకలును. ధనంజయుని = అర్జునునియొక్క - ఉల్లము = మనస్సు.

225. సరస అగ్రేసర = రసికులలో శ్రేష్ఠుఁడా, వాసరప్రభుతనూజ = సూర్యసుతుఁడైన కర్ణునివలె - స్థూలలక్షా = మహాదాతా, పురందర జిత్ భోగ ధురంధరా = ఇంద్రుని మించిన భోగములను వహించువాఁడా, భరత శాస్త్ర ప్రౌఢ మార్గ ఏక లాస్య రస ఆస్వాదన కోవిదా = భరత శాస్త్రమందలి ప్రౌఢిమతోఁ గూడికొన్న *మార్గమను పేరుగల ముఖ్యమైన నాట్య విలాసముయొక్క అనుభవమందు పండితుఁడా, శ్రవణ భూషా దివ్య రత్న త్విషా = కర్ణముల తొడవులయందలి శ్రేష్ఠమైన మణులయొక్క కాంతులచేత - తరణి శ్రీ కర గల్ల భా = సూర్యుని శోభను చేయుచున్న చెక్కిళ్ల కాంతిగలవాఁడా, విభవ భృత్ తంజాపురీ వల్లభా = వైభవమును భరించుచున్న తంజావూరనెడు పురమునకు అధిపతీ.

226. తరుణీ మన్మథ=యువతులకు మదనుఁడా, ఆశ్రిత భరణ గుణ ఆభరణ= ఆశ్రయించినవారిని పోషించుటయనెడు గుణమే ఆభరణముగాఁ గలవాఁడా, శౌర్య బహు రాజ్య ధురంధర = పరాక్రమముచేత అనేకరాజ్యముల భారమును వహించినవాఁడా, సత్య ఆదిమ చక్రేశ్వర = సత్యమందు హరిశ్చంద్రుఁడా, అభినవ భోజరాజ వర బిరుద అంకా = నూతన భోజరాజు అనెడు మేలి బిరుదు కలవాఁడా.

227. యాచనక వినుత = యాచకులచే స్తోత్రము చేయఁబడినవాఁడా, వనితా ఆసేచనక మనోహర అంగ = స్త్రీలకు ఎంత చూచినను తృప్తి తీరని సుందరమైన శరీరము గలవాఁడా, శృంగార కళా సూచన = శృంగార చేష్టలను కనిపింపఁజేయువాఁడా, క్రమ

* 'మార్గో దేశీతి తద్ ద్వేధా కథితం నాట్యవేదిభిః। తత్ర మార్గో భవే న్నాట్యం నాట్యవేదోక్తలక్షణమ్.'

(తోటకవృత్తము.)

అతులాగమ శాస్త్రనిరస్త సురే
జ్య, తులాదిక విద్వదవాప్త శత
క్రతులాభ, శుభోదయ కారణ ర
త్నతులాపురుషాదిక దానచణా. 228

గద్యము.

ఇది శ్రీ సూర్యనారాయణవరప్రసాదలబ్ధ సారసారస్వతసుధాసారజనిత
యశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యతనయ వినయ
ధురీణ సకలకలాప్రవీణాచ్యుతేంద్ర రఘునాథ
భూపాలదత్త హస్తముక్తాకటక విరాజమాన

కవిత్వ = సుందరమైన కవిత్వము చెప్పుటయందలి - ఆలోచన = యోజనయందు - కందళిత = అంకురించుచున్న - హర్ష = సంతోషమందు - లోలుప = ఆసక్తిగల - హృదయా=మానసము గలవాఁడా.

228. అతుల = సమానరహితమైన - ఆగమ=ఆగమములచేతను - శాస్త్ర=శాస్త్రములచేతను - నిరస్త = తిరస్కరింపఁబడిన - సురేజ్య=దేవగురువుగలవాఁడా- (ఆగమములందును శాస్త్రములయందును బృహస్పతికంటె ఎక్కువగా తెలిసినవాఁడా - అనుట), తులా అతిగ = మితిని మించిన - విద్వత్ = విద్వాంసులచేత - అవాప్త = పొందఁబడిన - శతక్రతు లాభ=ఇంద్ర విభవము గలవాఁడా-(లెక్కలేని విద్వాంసులకు ఇంద్రవిభవము నిచ్చినవాఁడా అనుట), శుభోదయ = శుభములపుట్టుకకు - కారణ = హేతువైన - రత్న=నవరత్నములయొక్క - తులాపురుష = తులాభారము - ఆదిక = మొదలుగాఁగల - దాన చణా = త్యాగమునందు సమర్థుఁడా.

గద్య= పద్యము కానట్టి వాక్యబంధము. ఇది = ఈ చెప్పఁబడిన గ్రంథము. శ్రీ సూర్యనారాయణ = సూర్యనారాయణ మూర్తియొక్క - వరప్రసాద = మనోరథానుగ్రహముచే - లబ్ధ=పొందఁబడిన - సార సారస్వత = దృఢమైన విద్యలనెడి- సుధా ఆసార = అమృతముయొక్క జడివానచేత - జనిత = పుట్టింపఁబడిన-యశః లతా అంకూర = కీర్తియనెడి తీఁగయొక్క మొలకలుగలిగినట్టి - చేమకూర లక్ష్మణామాత్య తనయ = చేమకూర వారనెడి యింటిపేరుగల లక్ష్మణమంత్రి కుమారుఁడును - వినయ ధురీణ=వినయముయొక్క భారమును వహించిన వాఁడును - సకలకళా ప్రవీణ=

వేంకటరాజ కవిరాజ
ప్రణీతంబైన విజయవిలాసం బను
మహా ప్రబంధమ్మునందుఁ
బ్రథమాశ్వాసము.

సమస్త విద్యలు తెలిసినవాఁడును ... దత్త = ఇయ్యఁబడిన - హస్తముక్తా కటక = చేతులయందలి ముత్యాలు దాపిన కడియములచేత - విరాజమాన=ప్రకాశించుచున్న - వేంకటరాజ కవిరాజ ప్రణీతంబైన = వేంకటరాజు అను కవిశ్రేష్ఠునిచే రచింపఁబడిన.

ద్వి తీ యా శ్వా స ము.

క. శ్రీధుర్యశౌర్య, ధైర్య । క్ష్మాధరమూర్ధన్య, యాదిగర్భేశ్వర, వి
ద్యాధిక, వితరణదీక్షా । రాధాసుత, యచ్యుతేంద్ర రఘునాథనృపా.

గీ. అవధరింపు కథాకర్ణనాతివేల
హర్షు లయినట్టి దివ్యమహర్షులకును
ధత సమస్తపురాణకథా శతాంగ
సూతుఁ డై విలసిల్లెడుసూతుఁ డనియె. 2

వివాహార్థమై రాయబారము.

ఉ. ఆ చెలువంపురాకొమరుఁ డంత వయస్యునిఁ జూచి యింపుతో
'నీ చతురత్వ మీ వినయ మీ యుచితజ్ఞత యెందు నేనియుం
జూచితె? మైత్రికిం దగిన చోటగు; శోభనపుం బ్రసంగముం
సూచనఁ జేసి రాజుమదిచొప్పెఱుఁగ న్వలదా విశారదా?' 3

మ అనినం 'మీమదిలోఁ దలంచినది మే లౌ; సిద్ధసంకల్పు లీ
ర' ని యావేళనె చిత్రవాహనుఁడు కొల్వై యుండఁగాఁ బోయి,యా

1. శ్రీ ధుర్య శౌర్య = సిరితో నిండిన పరాక్రమముగలవాఁడా, ధైర్య క్ష్మాధర మూర్ధన్య = ధైర్యమునందు మేరువువంటివాఁడా, ఆదిగర్భేశ్వర = ఆగర్భశ్రీమంతుఁడా, విద్యాఅధిక=విద్యలచేత ఎక్కుడవాఁడా, వితరణ దీక్షా రాధాసుత=ఈవియొక్క నియమమందు కర్ణునివంటివాఁడా.

2. అవధరింపు = చిత్తగింపుము. కథా ఆకర్ణన అతివేల హర్షులు= కథను వినుటయందు అత్యంత సంతోషముగలవారు. ధత...సూతుఁడు=విస్తీర్ణములైన నానావిధములైన పురాణముల కథ లనెడు రథములకు సారథి.

3. వయస్యునిం = సఖుఁడైనవిశారదుని. ఉచితజ్ఞత= తగినదాని నెఱుంగుట. శోభనపుం బ్రసంగముం=శుభకార్యమును గుఱించిన ప్రస్తావమును. చొప్పు=తీరును.

4. సిద్ధ సంకల్పులు=సిద్ధమైనకార్యము నే తలపెట్టువారు. చిత్రవాహనుఁడు=

యన ‘రా ర మ్మ’ని గారవించి సుముఖుం డై ‘రాజుగా రిప్పు డే
మనినా రె య్యవి వా ర్త లం’చుఁ బయిపై నాస క్తితోఁ బల్కఁగన్.

చ. ‘అవనితలేంద్ర, మావిభుని హర్ష మ దే మని విన్నవింతు? సం
స్తవ మొనరించి రింతవడి సామిచరిత్రమె వేయినోళ్ల; న
ర్ణవపతితోడఁ బాంధవ మొనర్చినమాధవులీల వారు బాం
ధవ మొనరింపఁ జిత్త మిడినారు, గుణాంబుధు లీరు గావునన్.’ 5

క. నావిని సంతోషము మది। నావిర్భవ మొంద “నా మహారాజునకున్
దేవేరిగ నాకన్యం। బావనగుణ నీయఁ గనుట భాగ్యము గాదే? 6

చ. కల దొకమాటఁ దెల్పఁగల కార్యము; తొల్లి ప్రభాకరుండు నాఁ
గలఁ డొకఁ డస్మదీయకుల క ర్త; యతం డనపత్యుఁడై యచం
చలమతి శంకరున్ గుఱిచి చాలఁ దపం బొనరింప నంతటన్
‘గలుగుఁ గుమారుఁ డొక్కఁడు గా’నని యిచ్చె వరంబు వేడుకన్. 7

క. అంగజహారునిప్రసాదము
నం గలుగుచు వచ్చె సుతుఁడు నాఁ డాదిగ మా
వంగడమున ; నది యిప్పుడు
వెంగడ మై కూఁతు రుద్భవించెన్ నాకున్. 8

మలయధ్వజుఁడు. కొల్వు = సభ. రాజుగారు = అర్జునమహారాజుగారు.

5. అవనితలేంద్ర = భూమండలేశ్వరా. ఇంతవడి = ఇంతసేపు. సామి = దేవరవారియొక్క - సంస్తవ మొనరించిరి=స్తుతించిరి. అర్ణవ పతితోడన్ = సముద్ర రాజుతో. ఈరు = మీరు. గుణ అంబుధులు = గుణ సముద్రులు. అర్ణ...గావునన్ - మీకూఁతును పరిగ్రహింపం గోరి యున్నారని సారాంశము.

6. నాన్ = ఇట్లనఁగా. ఆవిర్భవము = ఉదయమును. దేవేరిగన్ = భార్యనుగా. పావనగుణన్ = పవిత్రమయిన గుణములుగలదానిని.

7. ఒకమాటన్ = ఒకమాటచేత (సంగ్రహముగా ననుట). కలఁడు=ఉండెను. అస్మదీయ = మాదైన - కుల=వంశమునకు - కర్త = చేసినవాఁడు (మూలపురుషుఁడు అనుట). అనపత్యుఁడు=సంతానములేనివాఁడు. అచంచల మతిన్=చలింపని మనస్సుతో. గుఱిచి = గుఱించి.

8. అంగజహారుని ప్రసాదమునన్ = ఈశ్వరుని యనుగ్రహముచేత. వంగడమునన్ = వంశమునందు. వెంగడము ఐ = వ్యర్థమై.

క. ఆ దుహితఁ గుమారునిమ
ర్యాదగఁ జూచికొని యుందు; నాకన్నియకుం
బ్రాదుర్భవించువానిన్
నాదుకులంబునకు వలయు నాథునిఁ జేయన్. 9

క. కా దనరా దీకార్యము;
జాదులును బ్రసాద మా విశారద, నాకున్
నాదు హితం బొనఁగూరిచి,
నా దుహితం బెండ్లిసేయు నరనాథునకున్." 10

గీ. అని యతనిఁ బంచె, నామాట కర్జునుండు
సమ్మతించె, ముహూర్తనిశ్చయము నయ్యె,
హితుఁ డన విశారదుఁడె గాక యెందుఁ గలరె?
కోర్కి వెలయంగ దొరఁ బెండ్లికొడుకుఁ జేసె. 11

అర్జునుఁడు చిత్రాంగదం బెండ్లియాడుట.

క. సుత్రామనిభుఁడు పాండ్యధ
రిత్రీవిభుఁ డానతీయ, శృంగార కళా
చిత్రాంగదయుత యగు నా
చిత్రాంగదఁ బెండ్లికూఁతుఁ జేసిరి కాంతల్. 12

9. దుహితన్ = కొమార్తను. మర్యాదగన్ = మాఱుగా. ప్రాదుర్భవించు వానిన్=పుట్టెడివానిని. నాథునిన్ = కర్తను.

10. జాదులును ప్రసాదము = జాజిపువ్వులును ప్రసాదము కూడ.

11. పెండ్లికొడుకుఁ జేసెన్=మిక్కిలి సౌఖ్యమొందించె నని సామాన్యార్థము - వివాహము సమకూర్చె నని వాస్తవము.

12. సుత్రామ నిభుఁడు = దేవేంద్రునితో సమానుఁడైన. ధరిత్రీవిభుఁడు= రాజు. ఆనతి ఇయ్యన్ = ఆజ్ఞ యియ్యఁగా. శృంగార కళా చిత్ర అంగద యుత=శృంగారమును లావణ్యమును అనెడి యాశ్చర్యకరమైన భుజకీర్తులతోఁ గూడుకొన్నది.

క. గరిత లలంకృతి సేయఁగ
గరువపుమురు వప్పుడు హెచ్చి కన్నియ దనరెం,
బరిణయపుం గై సేఁతల
నరపతియొఱ పతిశయిల్లునటనఁ జెలంగెన్. 13

మ. తనవంశంబున్నృపాలుపెండ్లిఁ గనుతాత్పర్యంబునన్ వచ్చెనో
యనఁ జంద్రుం డలరెన్; గిరీటి సుముఖుండై యంతఁ గై సేసి తె
చ్చినభద్రేభము నెక్కి ఠీవిమెయి వచ్చెన్ బాండ్యభూపాలు లో
చనముల్ సల్లగఁ గ్రొత్తముత్తియపుసేసల్ జివ్వనుల్ సల్లఁగన్. 14

చ. నలుగడ హృద్యవాద్యనటనం బొలయం, గపురంపుటారతు
ల్వెలయ, ద్విజశ్రుతుల్ చెలఁగ, విప్ర వధూ శుభ గానలీల శో
భిలఁగ, వివాహవేదికకుఁ బెండ్లికుమారుఁడు వచ్చె నిట్టు, లా
వల నలపెండ్లికూఁతురును వచ్చె రణచ్చరణాంగదంబులన్. 15

శా. "పంకేజాతములన్ దిసంతు లడుచున్ బాలామణీపాదముల్;
వంకల్ దీర్చు మనోజసాయకములన్ వాల్చూపు; లేణాంకునిన్
శంకల్ సేయు మొగంబు; జక్కవకవన్ జక్కట్లు దిద్దుం గుచా
హంకారంబు; మదాళిమాలికల నూటాడించు వేణీరుచుల్. 16

13. గరితలు=స్త్రీలు. గరువపు మురువు= బింకమైన శృంగారము. పరిణయపుం గై సేఁతలన్=పెండ్లి యలంకారములచేత. నటనన్=విధముచేత. నరపతి=అర్జునునియొక్క.

14. తన...లరెన్—అర్జునుఁడు చంద్రవంశ్యుఁడు. భద్ర ఇభమున్= భద్రజాతి యేనుంగును.

15. హృద్య వాద్య నటనంబు=మనోహరమైన వాద్యములతోఁ గూడిన నాట్యము. ఒలయన్ = వ్యాపించుచుండఁగా. ద్విజ శ్రుతుల్ = బ్రాహ్మణుల వేదపాఠములు. విప్ర వధూ = బాపన ముత్తైదువులయొక్క. వేదికకున్ = అరఁగునకు. రణత్ చరణ అంగదంబులన్ = మ్రోయుచున్న కాలి యందియలతో.

16. పంకేజాతములన్ = తామరలను. దిసంతు లడుచున్= చెంపలు గొట్టును. మనోజ సాయకములన్ = మన్మథ బాణములను. ఏణాంకునిన్ = చంద్రుని. చక్కట్లు దిద్దున్=తీర్పులు దీర్చును. మద అళి మాలికలన్=మదించిన తుమ్మెదల బారులను. వేణీరుచుల్ = జడకాంతులు. ఊటాడించున్ = ఉఱ్ఱూఁతలూఁగించును.

క. హరిపతి నడుమున కోడెన్,
గరువపునడకలకు నోడె గజపతి, యిఁక నీ
నరపతి లోనగు టరుదే
వరవర్ణిని మెఱుఁగు వాఁడి వాల్చూపులకున్. 17

ఉ. చక్కనికన్యకామణికిఁ జక్కనివాఁ డగుప్రాణనాథుఁడుం,
జక్కనిశోభనాంగునకుఁ జక్కనియింతియుఁ, గల్గు టబ్బురం
బెక్కడ; నిట్టు లుండవలదే! రతిదేవికి సాటి వచ్చుఁ బో
యిక్కనకాంగి! మన్మథున కీడితఁ డీడిత రూపసంపదన్!" 18

క. అని రూపకళలు చూపఱు
గొనియాడఁగఁ, బేరఁటగాండ్రు గొందఱు తెర వం
చినఁ జూచె నతివ నర్జునుఁ
డనురాగాంబుధి తటాన నటఁ దెర యెత్తన్. 19

గీ. కలదు లే దన నసియాడు కౌనుతీరుఁ,
దళుకు మొగమున కెగయు గుబ్బల బెడంగుఁ,
జూచి యాతని నిడువాలుఁజూపు లపుడు
నిండు వేడుక మి న్నంది కొండఁ దాఁకె. 20

17. హరిపతి = శ్రేష్ఠమైన సింహము (అశ్వపతి అను రాజును). గరువపు = గౌరవముగల. గజపతి = గజశ్రేష్ఠము (గజపతి అను రాజు). నరపతి = అర్జునుఁడు (నరపతి అను రాజు). వర వర్ణిని = శ్రేష్ఠమైన కాంతి గల యాచిత్రాంగదయొక్క. వాల్చూపులకున్ = దీర్ఘదృష్టులకు. సింహగజములు దూరమున నుండుటయు నరుఁడు మేనం గలయుటయు 'ఓడెన్' 'లోనగుట' అనుపదముల స్వరసార్థము.

18. అబ్బురంబు = ఆశ్చర్యము. శోభన అంగునకున్ = శుభలక్షణములుగల దేహముగలవానికి. కనకాంగి = బంగారువంటి యంగములుగల చిత్రాంగద. ఇతఁడు - ఈడిత = స్తుతిఁ జేయఁబడిన. ఈడు = సమానుఁడు.

19. చూపఱు = చూచువారలు. అనురాగ అంబుధి = ప్రేమ అను సముద్రము. అటె = అట్టె = ఆశ్చర్యకరముగా. తటానన్ = ఒడ్డుపైకి. తెర యెత్తన్ = పొంగి కరటె లెత్తఁగా.

20. అసియాడు = జవ్వాడు. కౌను = నడుముయొక్క. మిన్ను ... దాఁకెన్ =

చ. చిలుకలకొల్కి గన్గొనియెఁ జేగలఁ గ్రొవ్వఁగ రానికన్నులన్,
మొలకమెఱుంగు నీలముల ముద్దులు గాఱు నొయారిమీసముల్
కలకల నవ్వు చక్కనిమొగంబు వెడందయురంబు, సింగమున్
గలఁచు రువాణపుంగవును, గల్గిన యా కురువీరపుంగవున్. 21

క. అంగజరాజ్యం బేలుట
కుం గట్టినతోరణం బొకో యన నతఁ డా
శృంగారవతికిఁ గట్టెన్
మంగళసూత్రంబు చతురిమం గళసీమన్. 22

మ. అనురక్తిం దలఁబ్రాలు వోసె విజయుం డావేళ బంగారుకుం
డన రం గానలినీలవేణిపయి ముత్యాల్ దోయిటన్ ముంచి, 'చ
య్యనఁ బాల్పొంగినకై వడిన్ సిరులపెంపై, పూలు రేకెత్తిన
ట్లనె వర్ధిల్లు మ' టన్న దీవనల కెల్లం దావలం బై తగన్. 23

గీ. తామ్రపర్ణీనదీతీర ధరణి నేలు
దొరతనముఁ దెల్పఁగా రాశి దొరలఁ బోసె
ముదిత చేతులఁ దలఁబ్రాల ముత్తియముల,
ముదితచేతు లగుచు సభాసదులు పొగడ. 24

అత్యంతానందముం బొందెను. మింటివంటిదైన నడుముం జూచుట మిన్నందుట - కొండల వంటి కుచములం గాంచుట కొండఁ దాఁకుట - అని చమత్కారము.

21. చిలుకలకొల్కి = సుందరి. వెడంద = విశాలమైన. రువాణపుంగవును = అందమైన నడుము.—సింహమునకు నడుము సన్నము.

22. అంగ...బొకో = మన్మథరాజ్యమును ఏలుకొనుటకు కట్టిన తోరణమో అన్నట్లు—మంగళార్థము శుభకార్యారంభంబులందు గృహద్వారములందు తోరణము గట్టుదురు. చతురిమన్ = చాతుర్యముచేత. గళసీమన్ = కంఠప్రదేశమున.

23. దోయిటన్ ముంచి = దోసిటనిండ ముంచి యెత్తి. బంగారుకుండ అనన్ రంగు మీఱు = గుణాతిశయముచే ప్రియమయినదిగావునను ముద్దుచేతను బంగారుకుండ అని పేర్కొనం దగినదైన - అలి నీల వేణి పయిన్ = తేంట్లవంటి నల్లని జడగలదైన పెండ్లికూఁతుమీఁద.

24. తామ్ర...తెల్పన్ - తామ్రపర్ణియందు ముత్తెములు పుట్టును. ముదిత=బాల.

రహఃక్రీడ.

క. ఈ చందంబునఁ గళ్యా। ణోచితకృత్యంబు లెల్ల నొనరిచి యంతన్
రాచూలి భోగ్య వస్తు। ప్రాచుర్య మనోజకేళి భవనమునందున్. 25

చ. మినుకుఁగడాని జీనిపని మేలిమి మంచముపై వసించి యుం
డినయెడ, నొయ్యనన్ సఖులు నేర్పునఁ దోడ్కొని వచ్చి మ్రోల జ
వ్వని నిడి, తోడిచూపులకు వచ్చినవారును బోలె వెన్కకుం
జని; రపుఁ గాదె పై నతనుసంగర మా నవమోహనాంగికిన్. 26

ఉ. చంచలనేత్రఁ గాంచి నృపచంద్రుఁడు మోహము నిల్వలేక చే
లాంచల మంటి శయ్య కపు డల్లనఁ దార్చి, కవుంగిలింప నుం
కించుఁ, బయుంట నంటఁ గమకించుఁ, 'జెలించు ట దెప్పు డెప్పు'డం
చించుక సేపులోన మెఱయించు ననేకమనోవికారముల్. 27

ఉ.'కానుక గాఁగ నిత్తు బిగికౌఁగిలి, పల్క... రవా... నీ
దానుడి తేనె నాచెవుల నానఁ గృపా... ...నాన న

ముదిత చేతులు = సంతోషించుచున్న మనసు... ...రు. సభాసదులు = సభ్యులు.

25. రాచూలి = రాజకుమారుఁడైన యర్జునుఁడు. భోగ్య...నందున్ = అనుభ
యోగ్యమైన వస్తు సమృద్ధిచేత సుందరమైన క్రీ...గృహమునందు.

26. మినుకు కడాని జీని పని = కాంతిగల ...సపుఁ దీఁగ పనిగలిగిన. ఒయ్య
నన్ = మెల్లగా. సఖులు = చెలికత్తెలు. పైన్ = మీఁద ...అనంతర... ...=
గొప్ప దురము (మరు దురము అని భా.)— యుద్ధమునకు ...వారిని ...వెంబ
డించి వచ్చి చూచుకొని యుద్ధ మారంభింప నుండఁగా వీడ్కొని వెనుకకుం బోదురు;
గొప్ప మదన యుద్ధము కానున్నది గావున చెలులు చిత్రాంగదను చూచుకొని వెనుకకుం
బోయిరి; అని భా.

27. చేల అంచలము = చీర చెఱఁగును. అల్లనన్ = మెల్లగా. తార్చి = కది
యించి. ఉంకించున్ = యత్నముచేయును. పయుంటన్ = పయ్యెదను. గమకించున్ =
పూనిక చేయును. చెలి = కాంత. ఇంచుట = ఇష్టపడుట. ఇంచించుక = మిక్కిలి కొంచెము;

28. కానుక = ఉడుగర. కీర వాణి = చిలుక పలుకులదానా. నుడి తేనె =
మాటయను మధువు. చెవులన్ ఆనన్ = చెవులయందు సోఁకునట్లుగా. కృపా రస ధా
రన్ నానన్ = దయా రస ధారచేత తడియునట్లు. నళిన ఆనన = పద్మమువంటి ముఖముఁ

15693

న్నానన మెత్తి చూడు నలినాననక్రోలతనాన నేల లో
వానఁ జలంబు? నీకు మరునాన సుమీ; విడు నాన యింక కిటుక. 28

ఉ. చక్కెరవింటిదేవర ప్రసాదముఁ గైకొను మివ్వు డింద మో
ఘక్కెరబొమ్మ' యుంచు విలసన్మణికంకణ హస్త మంటి, పే
రక్కఱఁ గప్పురంపువిడె మానెఱజాణ యొసంగి, నిక్క లేఁ
జెక్కిలి ముద్దువెట్టుకొనెఁ. జెప్పెడి దే మిఁక నావినోదముల్! 29

ఉ. ఇగ్గడు వెన్కకుం బయికి నీడ్చినఁ, బైఁట దొలంగఁ జేయఁ గే
లొగ్గడు, రెమ్మి పోఁకముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండుకొంగులుక
బిగ్గ నడంచుచున్ విడిచిపెట్టదు; బాల నసం బనేమి? యా
సిగ్గుకు సిగ్గు లేఁ; దిటులఁ జేసినపిమ్మట నుండవచ్చునే? 30

గీ. "కోర్కె వెలయంగ నినుఁ దెచ్చి కూర్చినట్టి
తియ్యవిలుకానిబుణ మెందుఁ దీర్చికొందు
నువిద నీచేయి చూచుకయున్న నాకు
నంద మని యంది నీవి నీ వియ్యకున్న? 31

సీ. మకరకేతనుఁ గూర్చి మకరికాలతలు నీ
చెక్కుల వ్రాయంగ మొక్కుకొంటెఁ,

కలదా నా. గోలతనానక = బేలతనముచేత. లోక చలంబుక ఆనక = మనస్సులో చలము వహించుట. మరు నాన = మన్మథునిమీఁద ఒట్టు; నాన = సిగ్గు.

29. చక్కెరవింటిదేవర = కామదేవునియొక్క. ఇందము = ఇదిగో పుచ్చుకొమ్ము. విలసత్ = ప్రకాశించుచున్న. పేరు = మిక్కుటమయిన.

30. ఇగ్గడుక = వెనుకకు తగ్గును. రెమ్మి = ఒడిసి. క్రుంగిలి = ముడుఁచుకొని. బిగ్గక = బిగియునట్లుగా. ఇటులక చేసిన పిమ్మటక = ఇంత చీకాకుపెట్టినతర్వాత. ['పనియేమి' 'సిగ్గునకుక'—సాధువులు.]

31. నీచేయి చూచుక యున్న = ముడిని విప్పనీయక బిగఁబట్టికొనియున్న నీ హస్తమును చూచుచున్నట్టి (నిన్నాశ్రయించియున్నట్టి అనియు). నీవిక = పోఁకముడిని (మూలధనము ననియు).

32. (౧) 'కూర్చి'-ఇది ఆయాయాత్మనేపదక్రియకువిశేషణము (మొక్కుకొన్న విధ మెట్లన—"ఓ మకరకేతనుఁడా, అకన్యను నాకుఁ గూర్తువేని దాని చెక్కిళ్లను నీకు

కుసుమాకరునిఁగూర్చి కుసుమమాలికలు నీ
వేనలిఁ దుఱుమంగ వేఁడుకొంటి,
గంధవాహునిఁగూర్చి గంధసారంబు నీ
గుబ్బలఁ బూయంగఁ గోరుకొంటి,
మృగలాంఛనునిఁగూర్చి మృగమదంబున నీకుఁ
దిలకంబు దిద్దఁ బ్రార్థించుకొంటి,
గీ. నిన్ను వరియించునప్పుడే యిన్ని సేయు
వాఁడ నని మున్ను శృంగారవనములోన;
వల పెఱిఁగి యేలుకోఁగదే కలికి." యనుచుఁ
గేలి కెలయించె నమ్ముద్దరాలి నపుడు. 32

క. పొక్కిలిపొంతఁ గరం బిడి
చెక్కిలిచెంత నొకకొంత చిఱునవ్వొలయం
జక్కిలిగింతలు గొలిపెన్
మిక్కిలి వింతలుగ రతికి మేకొన నంతన్. 33

ఉ. డాసిన నింగితం బెఱిఁగి డాయఁగ నేరక, తత్తఱంబునన్
జేసిన సేఁతకుం బదులు సేయ నెఱుంగక, మేను మేనితో

ప్రియములయిన మకరికాస్వరూపముల వ్రాఁతతో అలంకరించెదను'-అని; ఇట్లే కడమ పాదంబులందు. మకరకేతనున్ కూర్చి= మొసలి టెక్కెము వాఁ డగుమన్మథునికి ప్రీతిగా. మకరికా లతలు=కస్తూరి మొదలగువానిచే వ్రాయఁబడిన మకరికాకృతులుగల తీఁగలు, ... ఇక్కడ మకరికలకును మకరకేతనునకును సంబంధము, ఇట్లే అన్నిటను, [మఱియు నిట-కేతనము మకరము మగది-వ్రాఁత మకరిక ఆఁడుది-ఇందులం గల స్వారస్యమును ఊహించుకొనవలయును]. (౨) కుసుమాకరునిన్=వసంతుని. వేనలిన్ తుఱుమంగన్=కొప్పున ముడిచెద నని. (3) గంధ వాహునన్ = (పరిమళములను వహించు) గాలిని. గంధసారంబు = శ్రీచందనమును. (౪) మృగలాంఛనునిన్ = (లేడి చిహ్నముగాఁగల) చంద్రుని. మృగమదంబునన్ = (లేడిబొడ్డునఁబుట్టినదైన) కస్తూరితో. తిలకము=బొట్టు.

ఎలయించెన్=ఆకర్షించెను.

33. పొక్కిలిపొంతన్=నాభిసమీపమున. మేకొనన్=అంగీకరించునట్లుగా.

34. డాసినన్=కదియఁగా. ఇంగితంబు = మనోభావమును. కళలు=మన్మథ

రాసినయంతనే కళలు రంజిలి, కౌఁగిట బాల యుండెఁ బో;
యాసుఖ మింత దంత దన నైనది గాదుగదయ్య క్రీడికిన్. 34

గర్భదోహదము.

ఉ. అంగజరాజ్యవైభవసుఖాంబుధి నీగతి నోలలాడి, చి
త్రాంగద సేవఁ జేయ, మలయధ్వజునిల్లటపల్లుఁడై, తదీ
యాంగబలంబు గొల్వ, నరుఁ డందుల రాజ్యము సేయుచుండ, నా
సింగపుఁజిన్ని లేనడుము చెల్వకు గర్భము నిల్చె నంతటన్. 35

శా. మించెం బోరచి కోరికల్, గడు విజృంభించెం దనుగ్లాని, గా
న్పించెన్ మేచకకాంతి చూచుకములన్, జెక్కుళ్లపైఁ దెల్పు రె
ట్టించెన్, గూర్కులు సందడించె,నడ చండించెన్,మృదామోదమున్
గాంచెన్ వాతెఱ,యోసరించెఁ ద్రివళుల్ నానాఁటికిం బోటికిన్. 36

క. సీమంతవతీమణికిన్ । సీమంతముఁ జేసి ధవుడు నెల లెనిమిదిగా,
శ్రీమంతు కెక్కు గర్భ । శ్రీమంతుం డీతఁ డనుట సిద్ధము గాఁగన్.

కళాస్థానములు. రంజిలి = కరఁగి. క్రీడికిన్ = అర్జునునికి (క్రీడగలవాని కనియు).

35. అంగజ రాజ్య వైభవ సుఖ అంబుధిన్ = సంభోగ సుఖమనెడు సముద్రము నందు. ఓలలాడి = ఈఁదులాడి. ఇల్లటపు = మామగారియింటనే యుండెడి. తదీయ అంగ బలంబు = ఆ మలయధ్వజుని పరివారము.

36. బోటికిన్ = చిత్రాంగదకు, రుచి = కాంతియు (రుచి కోరికల్ = రుచులు గలపదార్థములపై కోరికలు - అని యేని;— పా. పోరచి కోరికల్ = మూడిదలపైయభిలాషలు) ... తనుగ్లాని = శరీరాయాసము, కడున్ = మిక్కిలి, విజృంభించెన్ = వ్యాపించెను; మేచకకాంతి = నల్లనికాంతి, చూచుకములన్ = చనుమొనలయందు; చెక్కుళ్లపైన్ = గండస్థలములయందు; కూర్కులు సందడించెన్ = నిద్రలు బలమాయెను; నడ చండించెన్ = నడక మందమాయెను; మృత్ ఆమోదమున్ = మట్టివాసనలను; త్రివళుల్ = కడుపు మీఁది మూఁడుగానుండు ముడుఁతలు, ఓసరించెన్ = తొలఁగిపోయెను.

37. సీమంతవతీ మణికిన్ = (సీమంత మనఁగా పాపట - అది గలది సీమంతవతి) స్త్రీరత్న మగుచిత్రాంగదకు, సీమంతము = సీమంతోన్నయనము అనుగర్భసంస్కారమును. శ్రీన్ మంతుకున్ ఎక్కు = ఐశ్వర్యముచేతఁ బ్రసిద్ధిఁబొందెడు - గర్భశ్రీమంతుఁడు = తల్లిగర్భమునం దున్నది మొదలుగానే భాగ్యవంతుఁడు. ఈతఁడు = ఈజనించునట్టిబా

బ భ్రు వా హ న జ న న ము.

క. ప్రొద్దుల నెలలన్ వేవుర
నుద్దులుగాఁ జేయఁ దగు మహోయశములు గా
ముద్దులబాలునిఁ గనియెను
బ్రొద్దులనెల యెడల నిందుముఖి శుభవేళన్. 38

చ. ధనము లసంఖ్యముల్ హితబుధద్విజకోటికి నిచ్చి, యప్పు డా
తనయుని బభ్రు వర్ణ హయ ధట్టము నేలెడు నంచు బభ్రువా
హనుఁ డని పేరు వెట్టి, చెలు వందఁగ బంగరుఁదొట్లఁ బెట్టి, శో
భనవిభవాప్తి రంజిలిరి పాండవపాండ్యవసుంధరాధిపుల్. 39

సీ. తన కులస్వామి తండ్రిని సుధాంబుధిఁ బోలుఁ
బాలబుగ్గల మించు లీలఁ గనుటఁ,
దన పితామహుని బృందారకాధిపుఁ బోలు
రెప్ప వేయక చూచు రీతిఁ గనుటఁ,

లుఁడు. ['మంతునకున్' - సాధువు.]

38. ప్రొద్దుల...వురన్=సూర్యులను చంద్రులను వేయిమందిని, ఉద్దులుగాన్= సమానులనుగా, ... మహః యశములు గాన్ = తేజస్సును కీర్తియును పొందునట్టుగా [అనఁగా వేయిమంది సూర్యులతో సమాన మగు తేజస్సును వేయిమంది చంద్రులతో సమానమగు కీర్తియును పొందువాఁ డగునట్లుగా], ... ప్రొద్దుల నెల = ప్రసవించుటకు సమయమైన మాసము, ఎడలన్ = ముగియునప్పటికి - (అనఁగా తొమ్మిదవ నెల నిండఁగానే).—కలుగ నున్న మహోయశములు జననకాలగ్రహాది సంపత్తివలనం దెలిసినవి.

39. బభ్రు వర్ణ హయ ధట్టమున్ = పచ్చని వర్ణముగల గుఱ్ఱముల గుంపును. శోభన విభవ ఆప్తిన్ = శుభ మహోత్సవ ప్రాప్తిచేత.

40. (౧) పాల...నుటన్=పాలు గారెడు బుగ్గలచేత (చెక్కిళ్లచేత అని బాలకపరము - బుడగలచేత అని సముద్రపరము) అతిశయించుచున్న విలాసమును పొంది యుండుటచేత - కుల...బుధిన్ = వంశకర్తయైన చంద్రునకుఁ దండ్రియైన పాలసముద్రుని.— బాలుఁడును క్షీరసముద్రుఁడును పాలబుగ్గలు గలవారు గనుక పోలిక యున్నదనుట. (౨) పితామహునిన్ = తండ్రికిఁ దండ్రియైన, బృందారక అధిపున్=దేవేంద్రుని.— బాలుఁడును ఇంద్రుఁడును రెప్పపాటు లేక చూచువారు గనుక పోలిక యున్న

దన వంశకర్త నుత్పలబాంధవునిఁ బోలుఁ
గరము లర్మిలిఁ జాఁచి గారవిలుట,
దన తాతయనుఁగుఁదమ్ముని నుపేంద్రునిఁ బోలు
నల్లనల్లనఁ దప్పటడుగు లిడుటఁ,
గీ. దాన గాంభీర్య వైభవ దాన కృపలు
కల వని కనంబడఁగ, వేఱ తెలుప నేల ?'
యని గురుజనంబు లెంతయు నాదరింపఁ,
జిన్నిబాలుండు ముద్దులు చిలుకుచుండె. 40
గీ. ఆడి తప్పని ధర్మజు ననుఁగుఁదమ్ముఁ,
డాకుమారకుఁ జిత్రవాహనున కపుడు
వంశకరుఁగా నొసఁగి వేడ్క, వారిచేత
నంపకము గాంచెఁ దీర్థయాత్రాభిరతిని. 41

సౌభద్రతీర్థము.

మ. చని యాదక్షిణపుణ్యభూమిఁ గనుచున్ సౌభద్రతీర్థంబునం
దును స్నానం బొనరింపఁ బోవ,నట మౌనుల్ గొంద "హాహా,నిలుం

దనుట - రెప్పవేయక చూచుట శిశువులకు స్వాభావికము. (3) కరములు = చేతులను, అర్మిలిన్ = ప్రేమతో, గారవిలుటన్ = గారాబముగా నుండుటచేత, ఉత్పలబాంధవునిన్ = కలువల చెలికాఁడైన చంద్రుని.—బాలుఁడును చంద్రుఁడును కరములు చాఁపువారు గనుక పోలిక యున్న దనుట. (౪) తాత... మ్మునిన్ = తాతయైన యింద్రునికిఁ దమ్ముఁడగు, ఉపేంద్రునిన్ = త్రివిక్రమమూర్తిని.—బాలుఁడును త్రివిక్రమమూర్తియును అడుగులు వ్యత్యస్తముగా నుంచువారు గనుక పోలికయున్న దనుట.

దానన్ = ఆ హేతువుచేత, గాంభీ...పలు = గంభీరతయును (అనఁగా తనలోఁతు పరులకుఁ దెలియ నీయమి) ఐశ్వర్యమును త్యాగమును దయారసమును. తుల్యరూపచేష్టల చేత తుల్యగుణవిశేషంబులను పెద్దలూహించిరని భా. జాతకుఁడు తనవంశ పూర్వులను స్వరూప క్రియా గుణములందు పోలుట సహజమే గాన ఈవర్ణన సొంపుగా నున్నది.

41. అభిరతిన్ = కోరికచేత.

42. అనఘ = పాపరహితములయిన (పాపము నశించునవైన) - ఏతత్ ముఖః = ఇది

డనఘైతన్ముఖపంచతీర్థములయం దత్యుగ్రనక్రంబు లుం
డును, నూ తేఁడులనుండి, యిందు నొకనాఁడుం జేరరా దెవరికిన్. 42

గీ. 'మోక్షమునకుఁ బోవ మొస లెత్తుకొనిపోయె.'
ననెడువార్త నిక్క మగు నటంచుఁ
గ్రుంక వెఱతు రెవ్వరును; మీర లటుఁ బోకుఁ"
డనిన నవ్వుకొనుచు నర్జునుండు. 43

గీ. ఏను దీర్థము లాడఁగ నేఁగుదెంచి,
యేనుదీర్థము లాడ నోడివలఁ జనుట
పౌరుషమె? యంచుఁ గ్రుంకఁ బో వారిచరము
పట్టెఁ; బట్టిన నమ్మహాబాహుబలుఁడు. 44

క. ఎడమ కరంబున నే య
య్యెడ మకరముఁ బట్టి బైటి కీడిచి వైవన్,
వడి భూమికఁ జూపిన కై
వడిఁ దొల్లిటిరూపు వాసి, వాసి యెసంగన్. 45

ఉ. వట్రువగుబ్బలుం, దొగరు వాతెఱయున్, జిఱునవ్వు, వెన్నెలల్
దొట్రిలు ముద్దుమోమును, దళుక్కనుమేను, వెడంద సోగ యై
వట్రిలు కన్నుదోయి, నిడువాలుకురుల్, బటువుంబిఱుందు, లేఁ
గుట్ర నునుం గవున్, గలుగు కోమలి యై యది మ్రోల నిల్చినన్. 46

మొదలు గాఁగలవైన. నక్రంబులు = మొసళ్లు.

44. ఏను = అయిదు - నేను. ఓడి (= వెఱచి.) ఇవలన్. వారిచరము = మొసలి.

45. కరంబున నే = చేతనే. మకరమున్ = మొసలిని. భూమికన్ = వేషమును. కైవడిన్ = విధమున. పాసి = విడిచి. వాసి = చక్కఁదనము.

46. సోగ = విశాలమును దీర్ఘమును. వట్రిలు = తీరుగలిగియుండు. నిడు వాలు కురుల్ = పొడవు గలిగి వాలియుండు తలవెండ్రుకలును. బటువు = వట్రువయైన. లేఁ గుట్ర నునుం గవున్ = లేఁతదై సన్నని కోమలమైన నడుము. కోమలి = మృదువైన శరీరము గలసుందరి. మ్రోలన్ = ఎదుట.

క. ఆ లోలనయనఁ గనుఁగొని,
యాలోచన సేసె నృపతి యద్భుతమతి యై
యాలో, 'నిది యచ్చరప్రో
యాలో? కా కల్లమరుని యాలో?' యనుచున్. 47

క. "ఈబాలమోమునకు నా। జాబిల్లికి నెంతదవ్వు? సరి వచ్చు నొకో?
యీబిడచనుఁగవ కొకమె। ట్టా బంగరుగట్టు? తక్కువౌ నెంచంగన్.

క. నడు మెంత సైక! మోహో!
పిడికిటిలో నణఁగుఁ; బెళుకు బేడిసమీలన్
గడకొత్తుఁ గన్ను లౌరా!
జడయందము చెప్పఁ బాఁప జగతిం గలదే!" 49

మ. అని యాక్రీడి మనంబునం బొగడి, 'యుగ్రాకారనక్రంబ వై
మును పట్టుండిన దేల? మేలుఁజెలువంపుంగల్కి వై యిప్పు డొ
ప్పిన దే? మెవ్వరిభామినీమణివి? నీ పేరేమి?' నా, ని ట్లనున్:—
విను మోభూవర, యానుపూర్విగఁ బురావృత్తాంత మాద్యంతమున్.

47. ఆ లోల నయనన్ = చలించుచున్న కన్నులుగల యా చిన్నదానిని. ఆలోన్ = అంతలోపల. అచ్చరప్రోయాలో = అప్సరఃస్త్రీయో. కాక, అల్లమరునియాలో = రతీదేవియో.

48. జాబిల్లికిన్ = చంద్రునకును - ఎం...వ్వు = ఎక్కడి కెక్కడ (చంద్రుఁడు సాటి గాఁ డనుట). సరి వచ్చునొకో—రాఁడనుట - (దూరము గావున వచ్చి ప్రక్కను సరిగా నిలువ నేరఁ డని చమత్కారము). బంగరుగట్టు = మేరుపర్వతము. ఒక మెట్టా = ఒక తాపయా - (ఒక మెట్టు=ఒక కొంచెము - ఆబంగరుగట్టు - అని యేని). తక్కువ ఔన్ = కొంచెతనడును - (ఈబాల కుచములముందట మేరుపర్వతము ఒక మెట్టయా అనగా ఒక కొండయా - కాదు - ఆకుచములకన్న పల్లమే అగును - అని చమత్కారము).—సహజముగా నే, 'ఇన్దుర్దూరేలతు'మ్మను వాక్యముప్రకారము చంద్రుఁడు దూరమున నున్నాఁ డనియు, కొండను ఎక్కువ రనియు, 'దవ్వు' 'మెట్టు' అనుపదముల స్వారస్యము.

49. సైకము = సూక్ష్మము. బెళుకు = తళతళ మని ప్రకాశించునట్టి. పాఁపజగతిన్ = నాగలోకమునందు సయితము [జడ పాముకంటె సుందర మనుట].

50. అనుపూర్విగన్ = మొదటినుండియు. ఆ + అద్యంతమున్ = సమస్తమును.

క. ఏ నంద యనెడునచ్చర
చానం; దరుణేందుధరుని సఖుని యనుంగన్;
నా నెచ్చెలులు త్రిలోకీ
యానేచ్ఛలు గలరు నల్వు రతులశుభాంగుల్. 51

గీ. వారు లలిత పద్మ సౌరభేయి సమీచి
యనెడు పేర్లు గల్గు నట్టివారు;
జగము లెల్లఁ జూచి చనుదెంచుచో మేము
వనధికాంచి నొక్క వనము గాంచి. 52

మ. 'విహరించున్ మలయానిలం బచటఁ.' 'దావిం జిల్కి నెమ్మేనియా
విహరించున్.' 'పికినాదముల్ చెవికిఁ గావించున్ జవుల్.' 'పోదమా
సహకారాళిపదంబుఁ జూడఁగ వయస్యా హాళి వాటిల్లెడున్.'
'సహకారాళిపదంబుఁ జూడఁగ వయస్యా హాళి యానే కదా.' 53

51. అచ్చరచానన్= అప్సరః స్త్రీని. తరుణ ఇందు ధరుని సఖుని అనుంగన్= లేఁత చంద్రుని ధరించిన శివునకు స్నేహితుఁడైనకుబేరునకు ప్రియను. త్రిలోకీయాన ఇచ్ఛలు=మూఁడులోకములయందలి సంచారమందు కోరికగలవారు. అతుల=సాటిలేని.

52. వనధి కాంచిన్ - వనధి = సముద్రము - కాంచిన్ = మొలత్రాడుగాఁగల దైన (అనఁగా చుట్టును సముద్రముగలదైన) భూలోకమునందు.

53 'విహ—బచట'—'తావిన్...హరించున్'—'పిక...చవుల్'—'పోద... ల్లెడున్'—'సహ...కదా'—ఈ అయిదువాక్యములును ఐదుగురవి. తావిన్ = పరిమళమును - చిల్కి = చల్లి (ఇచ్చి)-ఆవిన్ = ఉబ్బను - హరించున్ - కర్త మలయానిలము - దేహమునకు వెట్టను తొలంగించి పరిమళముం గలిగించు నని భా. (తాన్ = తాను - విన్=వీని - చిల్కి = త్యజించి - విహరించు అనుపదములో వీని వదలినచో హరించున్ అగును అని చమత్కారము). పికినాదముల్=కోకిలాస్వరములు-చవుల్ = రుచులను - కావించున్ (నాదముల్ = నాను ఇచ్చునట్టివి- కాన్=కాను - వించున్= వినుచున్ = వినఁబడుచును - అని చమత్కారము.)సహ...ల్లెడున్ = తియ్యమామిడిచెట్ల (ఆళి=) చాలుపులకు స్థానమును (అనఁగా మామిడితోఁటను) చూచుటకొఱకు ఓస్నేహితురాలా కోరిక కలుగుచున్నది. చతుర్థపాదమునకు 'నీవు చెప్పినమాట సరియే గదా' అని బాహ్యార్థము - (సహకార = హకారముతోఁ గూడిన అళిపదంబున్ = అళియను

క. అని యితరేతర చతురో
క్తి నికుంభన మెఱయ నరిగి, తేఁకువ, నందున్
ముని యొకఁడు తపము సేయం
గని, యది విఘ్నంబు సేయఁ గడఁగి కడంకన్. 54

క. నెఱికురులు, గేలుఁజిగురులు,
నిఱిచన్నులు, విరివికన్ను, లించుకకౌనుల్,
చిఱుదొడలు, నంచనడలున్,
మెఱపులయొఱపులు ఘటింప, నిలిచి నటింపన్. 55

క. మాపాలు పాకింత గనుఁగొని,
తాపసుఁ డట వలపుపేరు దైవ మెఱుంగున్!
శాప మొసఁగె మకరులుగాఁ,
గోపరసావేశ రూక్ష కుటిలేక్షణుఁ డై. 56

క. అందులకుఁ జాల భయపడి,
యందఱు మడుగులకు బ్రాలి, యతిదీనతతోఁ

శబ్దమును - (హా + అలి = హాలి - అనుట)...

54. ఇత...భన=ఒండొరుల చతురవాక్య రచన. అరిగి = ఏగి. తేఁకువన్ = తెగువతో. కడఁగి = పూనుకొని. కడంకన్ = పూనికతో.

55. నెఱి...కురులున్ = వక్రత కలిగిన తలవెండ్రుకలును. కేలుఁజిగురులున్ = చిగురుటాకులవంటి హస్తములును. ఇఱి = క్రిక్కిఱిసిన. ఇంచుకకౌనుల్ = సన్నని నడుములును. చిఱు = చిన్న. అంచ = హంసయొక్క. మెఱపులయొఱపులు = మెఱపు తీఁగల కాంతులను. ఘటింపన్ = సమకూర్చునట్లుగా. నిలిచి నటింపన్ = ఎదుట చేరి నాట్యము సేయఁగా.—నటనకేళీ కులభ చలనములచే అవయవముల లావణ్యము మెఱయుచు మిఱుకుచు మెఱపుల వలెనమగా నగపడు నట్లు అని భా.

56. పాలుపు = విలాసము. ఒకింత = కొంచెము. వల...ఱుంగున్ = బాధించునట్టి దేవుఁడెఱుఁగును గాని. మకరులు = (మకరీశబ్దముయొక్క బహువచనము) ఆఁడుమొసళ్లు. కోప...డు = కోపరసముయొక్క ప్రవేశముచేత తీక్ష్ణమైనట్టియు (రూక్ష) కుత్సితమైనట్టియు (కుటిలములైన) చూపులుగలవాఁడు.

57. కొం...న్ = వ్యాకులపడఁగా. డెందము = హృదయము. అక్క-

గొందలపడ, నవు డాతని
డెందము గైకొనియె నక్కటికవుం బెంపుల్. 57

ఉ. శీతలదృష్టిఁ జూచి మునిసింహుఁడు ' నావచనం బమోఘ మో;
భీతమృగాక్షులార, మది బెగ్గిల నేల? యికర్ విసుండు, మీ
చేత గృహీతుఁడై సలిలసీమను నెవ్వఁడు వెల్వరించు మి
మ్మాతఁడె శాపమోక్షకరుఁ డయ్యెడుఁ బొండ' ని పంచెఁ. బంచినన్,58

చ.'ఇలఁగలవీళ్లు సూడ మన మేటికిఁ బోవలెఁ! బోయినన్ వనిన్
నిలువఁ బ నేమి! నిల్చిన మునిం గని త్రుళ్లఁగ నేల! యంతలో
నలిగి శపింప నేమిటికి నాతఁడు! వ్రాఁతఫలంబు దప్పునే!
కలిగినవే కదా మకరికల్ మన కెప్పుడు వ్రాసి యుండుటల్!' 59

గీ. అనుచు ననుతాపమునఁ ద్రోవఁ జనుచునుండ,
నారదుఁడు సూచి, ' యచ్చరలార, మీరు
చిన్నవోయినమొగముల నున్నవార
లే మ?' నినఁ బూర్వవృత్తాంత మెల్లఁ దెలిపి. 60

గీ.' ఋషితిలక, కంటివే మా యదృష్టరేఖ?
కుడిచి కూర్చుండి యిదె యొకబెడఁద దెచ్చు

టికవుం బెంపుల్ = దయాతిశయమును. కయికొనియెన్ = పొందినదాయెను.

58. మునిసింహుఁడు = మునిశ్రేష్ఠుఁడు. అమోఘము = వ్యర్థముకానిది. ఓభీత మృగ అక్షులార = బెదరినలేడియొక్క చూపులవంటి చూపులుగల యోజవ్వనులారా. మదిన్ = మనస్సులో. బెగ్గిలన్ = దిగులుపడుట. గృహీతుఁడు = పట్టఁబడినవాఁడు. సలిల సీమన్ = నీటి చోటినుండి. వెల్వరించుచున్ = వెలికిఁదివియునో. శాప మోక్ష కరుఁడు = శాపమునుండి విడుదల చేయువాఁడు.

59. ఇలన్ కల వీళ్లు చూడన్ = భూమిమీఁదఁగల పట్టణములను చూచుటకు. త్రుళ్లఁగన్ ఏల = ఏల వేకరింతలు ఆడితిమి. వ్రాఁత = (బ్రహ్మవ్రాసిన) లిపియొక్క. కలి...టల్ = ఎప్పుడును మకరిక లనఁగా మొసలి రూపములు (మకరికాపత్త్రి ములు.—)మన (కపోలకుచాదులయందు) వ్రాయఁబడియుండుట యున్నదేకదా. మకరి కాలిపి మన కున్నందున మకరికాభావము కలిగిన దని చమత్కారము.

60. అనుతాపమునన్ = పశ్చాత్తాపవేదనతో.

61. ఋషి తిలక = మునిశ్రేష్ఠా (తిలకము = బొట్టు). బెడఁద = ఆపదను. ఏము

కొంటి. మే మేడ! మకరులై యుంట యేడ!
నర్హమే యిట్టిబాధ బింబాధరలకు!' 61

క. అన విని యనిమిషముని "యో
వనితాతిలకంబులార, వసుధాగీర్వా
ణుని శాపము విధికృత; మే
మనుకుఁ దప్పింప నలవి గా; దటు లగుటన్, 62

ఉ. మీరలు దక్షిణాంబుధిసమీపమునం దగుపంచతీర్థముల్
చేరియు, గ్రాహరూపములఁ జెంది, శతాబ్దము లున్నఁ, దీర్థసే
వారతి భారతాన్వయుఁడు వాసవనందనుఁ డర్జునాఖ్యుఁ డే
తేరఁగలం; డతండు కడ తేర్చు మిమున్ దృఢసాహసంబునన్. 63

క. చనుఁ డచటికి నిపుడెం పెన
య; 'న దుఃఖం పఞ్చభిః సహ' యనంగా మున్
విని యుందురె కద; యేటికి
మనమున నుమ్మలికఁ జెంద మదవతులారా?" 64

శా. అంచున్ మమ్ముల నూఱడించ, వినయాహ్లాదంబు లెంతే విజృం
భించన్ మ్రొక్కి, 'జగంబులందును మిమున్ బేర్కొన్న మాత్రం బటా

ఏడన్. ఉంట = ఉండుట. బింబ అధరలకున్ = దొండపండువంటి పెదవులుగల (మాబోఁటి) స్త్రీలకు. అర్హమే = తగునా.

62. అనిమిష ముని = దేవర్షి (యగు నారదుఁడు). వనితాతిలకంబులార = స్త్రీరత్నములారా. వసుధాగీర్వాణుని = భూదేవునియొక్క (అనఁగా బ్రాహ్మణునియొక్క). విధి కృతము = దైవముచేఁ జేయఁబడిన నిర్ణయము.

63. గ్రాహ = మొసలి. శత అబ్దములు = నూరేండ్లు. తీర్థ సేవా రతిన్ = తీర్థములను సేవించుటయందు ఆసక్తిచేత. భారత అన్వయుఁడు = భరత వంశమువాఁడు. వాసవ నందనుఁడు = ఇంద్రుని కుమారుఁడు. అర్జున ఆఖ్యుఁడు = అర్జునుఁ డను పేరుగలవాఁడు. ఏతేఁ గలండు = వచ్చును. కడ తేర్చున్ = రక్షించును.

64. న దుఃఖం పఞ్చభిః సహ = అయిదుగురతోడిదుఃఖము దుఃఖము గాదు - (ఇక్కడ మీరును అయిదుగు రే కదా అని భా.) ఏటికిన్ = ఏల. ఉమ్మలికము = దుఃఖము.

65. ఊఱడించన్ = ఓదార్పఁగా. ఎంతేన్ = మిక్కిలి. విజృంభించన్ = ప్రకట

పంచం బై దురితంబు లెల్లఁ జనఁగా, భక్తిన్ మిమున్ నేఁడు ద
ర్శించన్, ఖేదము వ్రాయి మోదము మదిం జెన్నారదా నారదా? 65

క. మీాకతమున నూ తేం డ్లని
మాకున్ మితి యొటుకవడియె; మంటి మ' టంచున్,
లోకేశ్వరసుతుదీవనఁ
జేకొని, యిట వచ్చి నిలిచి చిత్తములోనన్. 66

క. 'దుర్జనన విసర్జనముగ
నిర్జరలోకాధినాథుని సుతుం డగు నా
యర్జును సర్జన సముదా
యర్జును గనుఁగొనెడి భాగ్య మది యెన్నఁటికో?' 67

చ. అని తలపోయుచున్, మకరికాకృతు లూని, యి టుండఁగా, నిదే
పనిగ మదీయపుణ్యపరిపాక మనం జనుదెంచి నీవు నన్
మనిచితివే కదా, కడమ నాచెలు లౌ జలచారి చారులో
చనలకు శాపమోచనము సల్పి కృతార్థలఁ జేయు పార్థివా. 68

మానట్లుగా. మిమున్ పేర్కొన్న మాత్రన్ = మీా నామమును ఉచ్చరించిన మాత్రము చేత నే. పటాపంచంబై = పలాయనమై. దురితంబులు = పాపములు. ఖేదము = దుఃఖము. మోదము = సంతోషము. చెన్నారదా = ఒప్పదా. [ఉఱడింపన్ - విజృంభింపన్ - దర్శింపన్ — అనుట సాధువు.]

66. మీాకతమునన్ = మీావలన. మితి = అవధి. మంటిమి = బ్రతికితిమి. లోకేశ్వర సుతు = బ్రహ్మపుత్త్రుఁడైన నారదునియొక్క.

67. దుర్జనన విసర్జనముగన్ = దుష్టజన్మ (మకరికాజన్మ) పరిత్యాగ మగునట్లుగా. నిర్జర = దేవ. సర్జన సముదాయ ఋజున్ = సృష్టియొక్క సమూహమునకు (అనఁగా ఎల్ల ప్రాణులకును) తిన్ననివానిని (దయగలవాని ననుట).

68. తలపోయుచున్ = చింతించుచు. మదీయ పుణ్యపరిపాక మనన్ = నాసుకృతములయొక్క పంటవో అనునట్లుగా. చనుదెంచి = వచ్చి. మనిచితివే = బ్రదికించితివే. జలచారి చారులోచనలకున్ = జలచరములై (మొసళ్లయి) యున్న సుందర నేత్రలకు. శాపమోచనము = శాపమునుండి విడుదలను. సల్పి = చేసి. కృతార్థలన్ = ధన్యురాండ్రనుగా. పార్థివా = ఓరాజా. [ఇటన్ ఉండఁగా = ఇటుండఁగా - అని ఈకవి సంధిచేసె నొండె.]

క. అని నంద వేఁడినం, ద । క్కొనతీర్థము లాడి వారికిన్ శాపవిమో
చన మొనరింపఁగ; నేవురుఁ । జనుదెంచి శుభాంగలీల సన్నిధి నిలువన్,

క. 'కలలో నెఱుంగ మేగణి । కలలో నీచెలువమున్ సకలలోకములన్
కల లోలాక్షుల గరగరి । కల లోఁగొనినారొ! లేక చంద్రకలలో వీరల్?' 70

క. అని, తనచే నిజరూపము । గనిరి గదా యనుచు వేడుకన్ దగు నృపతిన్
గని, యాయచ్చరలెల్లను । గొనియాడఁ దొడంగి రధికకుతుకాన్వితలై.

సీ. ''బలవైభవంబుచే గెలుచుమాత్రమె కాదు
గమనలీలను గెల్చు గంధకరిని,
కీర్తివిస్ఫూర్తిచే గెలుచుమాత్రమె కాదు
నగుమొగమ్మున గెల్చుఁ దొగలఱేని,
బలుసాహసంబుచే గెలుచుమాత్రమె కాదు
మినుకుఁగౌనున గెల్చు మృగకులేంద్రు,
నలఘుదానంబుచే గెలుచుమాత్రమె కాదు
నెఱులకాంతిని గెల్చు నీరదమును,

69. ఏవురున్ = అయిదుగురును. శుభ అంగ లీలన్ = మంచి శరీర విలాసముతో.

70. ఏ గణికలలోన్ = ఏ వేశ్యలలోను. ఈ చెలువమున్ = ఈయొప్పును. సకలలోకములన్ = ఎల్లలోకములందును - కల లోలాక్షుల = ఉన్నట్టి చంచలనేత్రల యొక్క - గరగరికలన్ = చక్కఁదనములను - లోఁగొనివారో = తమలోఁ జేర్చుకొన్నారో, లేక, చంద్రకలలో = చంద్రునికలలా. [కలలోలా - ఇట కాకు గాదేశము రామి వాక్యవిరామాసంధి - పద్యపాదము వాక్య మని వైయాకరణ సమ్మతి.]

71. నిజ రూపమున్ = తమ వాస్తవస్వరూపమును. కనిరి = పొందినారు. కుతుక అన్వితలై = సంతోషముతో కూడినవారలై.

72. (౧) బలవైభవంబుచేన్ = శరీరబలసంపత్తిచేత. గంధకరినిన్ = గర్వించిన యేనుఁగును. గమనలీలనున్ = నడకయొక్క విలాసముచేతఁ గూడ. (౨) తొగలఱేనిన్ = చంద్రుని. కీర్తి విస్ఫూర్తిచేన్ = యశస్సుయొక్క ప్రకాశముచేత - (కీర్తి తెలుపని కవిసమయము.) (3) మృగ కుల ఇంద్రున్ = సింహమునకు. బలు = అధికమైన. మినుకుఁగౌనునన్ = మెఱుఁగుగల నడుముచేతఁ గూడ. (౪) నీరదమును = (నీటిని ఇచ్చు దానిని =) మేఘమును. అలఘు = అధికమగు. నెఱుల = తలవెండ్రుకలయొక్క.

గీ. 'సకలసద్గుణసౌందర్య సారమూర్తి.'
యనియు మును నారదుఁడు దెల్ప వినియ యుంటి
మిమ్మహాభుజు; నిప్పు డో కొమ్మలార,
కంటిమిగ దమ్మ కన్నుల కఱవు దీఱ. 72

గీ. బాపు! వలరాజుగరువంబుఁ బాపు రూపు!
చాఁగు! రేరాజు కలల మించు చాఁగు రేఖ!
మేలు! నలరాజుసోయగ మేలుఁ జెలువ!
మమ్మ! యీరాజుప్రతి గాన మమ్మ యెచట! 73

గీ. అందుఱును నింద్రనీల శుభాంగుఁ డందు,
రింద్రనీల శుభాంగుఁడే యితఁడు గానఁ;
దండ్రిఁ బోలినరూపుమాత్రంబె కా,
దయ్యారె! భూలోకదేవేంద్రుఁ."డంచుఁ బొగడి, 74

గీ. 'నీకుఁ గల్యాణ మౌ రమణీయరూప,
నీకు వంశాభివృద్ధియౌ నృపకలాప,

సకల...మూర్తి=సమస్తమైన మంచిగుణములతోడి చక్కఁదనముయొక్క నిగ్గే స్వరూపముగాఁ గలవాఁడు. మహాభుజుఁ = దీర్ఘబాహుని.

73. బాపు - చాఁగు - మేలు - అమ్మ—ఇవి యిటం బాదాదులయందుఁ బ్రశంసార్థకములు - బళీ యనుట. రూపు = రూపము, వలరాజు గరువంబుఁ = మన్మథుని గర్వమును, పాపుఁ = తొలఁగించును. రేఖ = లావణ్యము, రేరాజు కలల మించు= చంద్రుని (షోడశ) కళలయొక్క అతిశయమును, ఆఁగుఁ = అ టుండు మనును. చెలువము = సౌందర్యము, నలరాజు సోయగము = నలచక్రవర్తి సౌందర్యమును. ఏలుఁ = బంటుగాఁ జేసికొనును. ప్రతి = సాటి....

74 [అందుఱు - అనుప్రాసకై 'అందొఱు' వంటిదిగా ప్రయుక్తము.] ఇంద్రనీల = ఇంద్రనీలమణివన్నె గల(ఇంద్రునివంటి నీల వర్ణముగల - అనియు).

75. కల్యాణము=శుభము (పెండ్లి అని ధ్వని). నృప కలాప = రాజులకు భూషణమైనవాఁడా. సాహస నీతి భరిత = సాహసముతోఁగూడిన నీతిచే నిండింపఁబడినవాఁడా. సామ్రాజ్యము = ఐశ్వర్యము. ఇట వరుసగా—ఇతనిని రమణీయ రూపమూనను వలచి సుభద్ర పెండ్లియాడు ననియు, (కలాః పా తీతి కలాపః చన్ద్రః - నృపకలాప=

నీకు జయ మగు సాహసనీతిభరిత,
నీకు సామ్రాజ్య మగు మహనీయచరిత.' 75

శా. అంచున్, వేలుపుమించుఁబోణులు శుభోదర్కంబు గాన్పించ దీ
వించన్, వారిఁ బ్రియానులాపములచే వీడ్కొల్పి, గోకర్ణభూ
ప్రాంచద్ధూర్జటిఁ గొల్చి, పశ్చిమసముద్రప్రాంత పుణ్యస్థలుల్
గంచుం బోయి, ప్రభాసతీర్థమున వేడ్కం గ్రీడి గ్రీడించుచున్, 76

అర్జునుఁడు ద్వారక కేఁగుట.

గీ. ద్వారకాపుర మచటికిఁ జేరు వనుచుఁ
జెప్పఁగా విని కడు సంతసిల్లి, "కలదు
గా యికఁ సుభద్ర రూపరేఖా విలాస
విభ్రమంబులు గనఁ జూడ్కి విందు గాఁగ. 77

క. అరచందమామ నేలిన
దొరగా నెన్నుదురు నెన్నుదురు బిత్తరికిం;
బరువంపు మొల్లమొగ్గల
దొరగాఁ బల్కుదురుఁ బల్కుదురు జవ్వనికిన్. 78

నృపచంద్రుఁడా - అని యర్థముగా) మున్ను చంద్రునినుండి వర్ధిల్లినట్లే భారతవంశము ఇఁక నితనినుండి అభిమన్యు పరీక్షి జ్జనమేజయాది రూపమున వర్ధిల్లు ననియు, నీతిసాహసములవలన నీతఁడు కౌరవులను జయించు ననియు, మహనీయుఁడు గాననే అన్నకు సామ్రాజ్యము సంపాదించి తనకే కలిగినట్లు ఆనందించు ననియు— సూచన.

76. వేలుపు మించుఁ బోణులు = అప్సరసలు (మించు అనఁగా మెఱపు - దానివంటి మేనుగలవారు మించుఁబోణులు). శుభ ఉదర్కంబు = శుభరూపమైన యుత్తరఫలము. ప్రియ అను లాపములచేన్ = ప్రియమైన అనుకూల వాక్యములతో. వీడ్కొల్పి = పంపించి. గోకర్ణ భూ ప్రాంచత్ ధూర్జటిన్ = గోకర్ణ క్షేత్రమునందు ఒప్పుచున్న సాంబమూర్తిని. క్రీడి = అర్జునుఁడు. క్రీడించుచున్ = విహరించుచు. [క్రీడ గలవాఁడు క్రీడి - అని తన నామమును సార్థకము చేయుచు - అని చమత్కారము.]

78. అరచందమామన్ = అర్ధచంద్రుని. నెన్నుదురు = శ్రేష్ఠమైన లలాటమును. ఎన్నుదురు = తలంతురు. పల్కుదురున్ = దంతముల కుదురికను. పరువంపు = విచ్చుచున్న. దొరగాన్ = సమానముగా.

క. అలకలు నీలము, లధరం
బలపగడము, గోళ్లు ముత్తియంబు, లటంచున్
దెలుప మును విందుఁ జిలుకల
కొలికి తెఱం గెల్ల పూస గ్రుచ్చిన రీతిన్." 79

గీ. అనుచు, నాకన్యఁ గైకొనునాసఁ దగిలి,
యతులకు విధేయు లగుదురు యాదవు లని,
తను నెఱుఁగ కుండవలె నన్యు లనియుఁ దలఁచి,
యనుచరజనంబు నందంద పనిచి; యంద, 80

సీ. మృగనాభి తిలకంబు బుగబుగ ల్గల లలా
టముపై మృదూర్ధ్వపుండ్రంబు దీర్చి,
తపనీయ కౌశేయ ధౌరేయ మగు కటీ
రమునఁ గాషాయవస్త్రము ధరించి,
శరణాగతాభయ సందాయకం బైన
దక్షిణపాణిఁ ద్రిదండ మూని,
రణ చండ కోదండ గుణ కిణాంకం బైన
డాకేల నునుఁగమండలువు దాల్చి,

79. అలకలు నీలములు = ముంగురులు నీలమణులు. చిలకలకొలికికిన్ = సుందరీమణికి. పూసగ్రుచ్చిన భంగిన్ = పూసలు గ్రుచ్చినట్లుగా (క్రమముగా ననుట)-(నీల ప్రవాళ ముక్తా మణులకు పూస లని వాడుక గాన, ఆసుభద్ర మణులసరముగా నున్నది అని చెప్పినట్లుగా - అని చమత్కారము.)

80. విధేయులు=వశ్యులు. అనుచర జనంబున్ = పరివార జనులను. అందంద =అక్కడి కక్కడికి (వేఱు వేఱు తావులకు). అంద = అచటనే.

81. (౧) మృగనాభి తిలకంబు=కస్తూరి బొట్టుయొక్క - బుగబుగల్ =గమగమ యను పరిమళములు. మృత్ ఊర్ధ్వ పుండ్రంబు=(తెల్ల) మృత్తికచేసైన నిలువు బొట్టును. (౨) తప...మునన్ = బంగారు (నీటి) వ్రాఁతగల పట్టువస్త్రమును ధరించునట్టి మొలయందు. కాషాయ వస్త్రమున్ = కావి కాటిని. (3) శర...పాణిన్ = శరణుకై వచ్చినవారికి అభయమును ఇచ్చునదైన కుడిచేతియందు. త్రిదండము = (విశిష్టాద్వైత

గీ. యుండెఁబో శాంతరస మెల్ల నుట్టిపడఁగ;
నంగనలపొందు రోసి సన్న్యాసి యగుట
గద యుచిత మెందు, నానవ మదనమూర్తి
యంగనామణిఁ గోరి సన్న్యాసి యయ్యె. 81

క. ఇటు లుండి, తనదుకోరిక
ఘటియింప హలాయుధుండు గాఁ డనుకూలుం;
డటు లైన నేమి? యఘటన
ఘటనా చతురుండు గలఁడ గా హరి యనుచున్, 82

క. గోపాలకనందనుఁ డా । గోపాలకచక్రవర్తి కోమలదివ్య
శ్రీపాదపద్మములు దన । లోపలఁ దలపోయు; నంతలోపల వేగన్, 83

ఉ. సొన్నపుసన్న చేల కటిఁ జుట్టి, కిరీటము మౌళిఁ దాల్చి, రే
మన్ని యతోడఁ బుట్టు పెనుమానిక మక్కునఁ జేర్చి, వచ్చి చెం
త న్నిలిచెన్, దయారస మెదం బొదువన్, యదువంశ దుగ్ధ వా
రాన్నిధి పూర్ణిమా విశదరశ్మి దరస్మిత చారు వక్త్రుఁడై. 84

సంప్రదాయముగా) మూఁడు దండములు గూర్చి కట్టిన (త్రి)దండమును. ఊని = పూని= వహించి. (౮) రణ...లన్=యుద్ధమందు తీక్ష్ణమైన వింటి నారి (ఒరయుటవలనఁ గలిగిన) కాయలు చిహ్నములుగాఁ గలదైన యెడమ చేతియందు [పా. రణచణ=యుద్ధమందు నిపుణమైన.] నునుఁగమండలువు=మృదువైన కుండికను.

ఆన...ర్తి = పునర్జీవితుఁడయిన మన్మథుని యాకృతిగలవాఁ డయిన యా యర్జునుఁడు. రోసి = జాగుప్సించి.

82. ఘటి...పన్ = సమకూడుటకు. హల ఆయుధుండు = (నాఁగటి కైదువు వాఁడు) బలరాముఁడు. అఘ...ండు = సమకూడని దానిని సమకూర్చు నేర్పుగలిగిన. హరి = శ్రీకృష్ణుఁడు.

83. గోపాలక నందనుఁడు=స్వర్గపాలకు(ఁడగు నింద్రు)ని కుమారుఁడు (అర్జునుఁడు). గోపా...వర్తి = గొల్లల కధిపతియైన శ్రీకృష్ణునియొక్క.

84. సొన్నపు సన్నచేల=బంగారపు జరిప వస్త్రమును. కటిన్ = మొలయందు. మౌళిన్ = శిరస్సునందు. రే...కము=చంద్రునితో పుట్టిన పెద్దరత్నమును (కౌస్తుభమనుట). అక్కునన్ = వక్షమునందు. చెంతన్ = సమీపమునందు. ఎదన్ = హృదయ

ఉ. అప్పుడు, సామి దాఁ దలఁచినంతనె వచ్చె నటంచు విస్మయం
బుప్పతిలంగ, వేడ్క ననలొత్తఁగఁ, గన్నుల హర్ష బాష్పముల్
చిప్పిలఁ, గ్రీడి పాదసరసీజములన్ బ్రణమిల్లి, తద్రుచుల్
రెప్పల నప్పళించుచును లేవక యుండఁగ; సంభ్రమంబునన్, 85

ఉ. గ్రుచ్చి కవుంగిలించుకొని, కూరిమితోఁ గుశలంబు వేఁడి, తా
వచ్చినరాక లోఁ దెలిసి, 'ద్వారక రైవతకాద్రిపొంతనే
యిచ్చటికిన్ సమీప' మని కృష్ణుఁడు దెల్పుచుఁ దోడితేరఁగా,
వచ్చె రథంబుపై నపుడు వాసవి వేసవి యేఁగునంతటన్. 86

గీ. వచ్చి రైవతకారామవాటి నిల్చి,
కృష్ణుఁ డందిష్టగోష్ఠి నారేయి గడపి,
'యిచట నుండుము; తావకాభీష్ట మిపుడు
సేయుదు' నటంచుఁ బైతృష్వసేయు నిలిపి, 87

రైవతకోత్సవము.

ఉ. ద్వారక కేఁగి, యందు బుధవర్గము బాంధుజనంబు లాప్తులుం
గోరి భజింప నుండి, యొకకొన్ని దినంబులమీఁద భక్తమం

మును. పొదుకన్=కమ్ముకొనఁగా. యదు...రశ్మి=యదు వంశమను పాల సముద్రమునకు పున్నమనాఁటి చంద్రుఁడైన కృష్ణుఁడు-(విశద = తెల్లని - రశ్మి=కిరణములుగలవాఁడు- అనఁగా చంద్రుఁడు). దర...(డై=చిఱునవ్వుచే సుందరమైన మోముగలవాఁడై.

85. సామి = దేవుఁడు (శ్రీకృష్ణస్వామి యనుట). విస్మయంబు=ఆశ్చర్యము. ఉప్పతిలంగన్ = ఉదయింపఁగా. ననలొత్తఁగన్ = అంకురింపఁగా. చిప్పిలన్ = ఉబుకఁగా. సరసీజములన్=పద్మములకు. ప్రణమిల్లి = నమస్కరించి. తత్ రుచుల్= ఆ పాదముల (యొక్కని) కాంతులను. అప్పళించుచున్ = పొదుగుచు.

86. వేఁడి = అడిగి. తాన్ = అర్జునుఁడు. రాకన్ = రాకడను. లోన్ = మనస్సులో. రైవతక అద్రి పొంతనే = రైవతకమను పేరికొండకు సమీపమందే. తోడి తేరఁగాన్ = తోడ్కొని రాఁగా. వాసవి = అర్జునుఁడు.

87. ఆరామవాటిన్ = ఉద్యానవనమందు. ఇష్టగోష్ఠిన్=ప్రియమైన ప్రసంగముతో. తావక అభీష్టము = నీదైన యభిలాషమును. పైతృష్వసేయున్ = మేనత్త కుమారుని (అర్జునుని).

దారుఁడు వాసుదేవుఁడు ముదంబున 'రైవతకాచలోత్సవ
శ్రీ రచియింపఁగావలయు ' నే పని మంత్రులఁ జూచి పల్కినన్; 88

ఉ. అప్పుడె వారుఁ దీర్పరుల నందులకున్ సమకూర్చి, జాళువా
యొప్పులకుప్పలై మెఱయుచుండెడుమేరువులుం గురుంజాలున్
జప్పరముల్ వితానములు సర్వము నాయితపెట్టి, కానుకల్
దెప్పలుగా నమర్చి రతితీవ్రత రైవతకాచలంబునన్. 89

చ. అపు డొకమాట కంసరిపుఁ డానతి యిచ్చెను లేదొ, మంచిచొ
క్కపుఁగపురంపుగిన్నియలు కస్తురివీణెలు రాశి గాఁగఁ గొం
డపాడవు దెచ్చి పైచి రచటన్; మఱి తక్కినవస్తు లంటిమా,
యపరిమితంబు; లే మనఁగ నవ్విభుపట్టణభాగ్యసంపదల్! 90

గీ. గంధమాల్యాభరణవస్త్ర కలితు లగుచుఁ,
గామినీరత్నములుఁ దారుఁ గలసి మెలసి,
చనిరి రైవతకోత్సవంబునకు నపుడు
వీరు వా రన కయ్యదువీరువారు. 91

చ. కలయఁగ జెంద్రకావిఱవికంబలెఁ గుంకుమఁ బూసి, 'చూడు మో
పొలఁతుక నామనే ర్పు;' నినఁ, 'బూసినయట్లనె లెస్స యున్నదే!

88. బుధవర్గము = పండితసమూహము. భక్తమందారుఁడు = భక్తులకు కల్పవృక్షమువంటివాఁడు. రైవతక అచల = రైవతకపర్వతముయొక్క - ఉత్సవశ్రీన్ = పూజామహోత్సవ శోభను. రచియింపఁగా వలయున్ = చేయ వలయును.

89. తీర్పరులన్ = పెత్తనముచేయువారిని. జాళువా యొప్పుల కుప్పలు = బంగారుచే చేయఁబడి అందముల రాసులయిన. మేరువులున్ = డేరాలును. కురుంజాలున్ = మంచెలును. చప్పరముల్ = (చలువ) పందిళ్లును. వితానములున్ = మేలుకట్లును. ఆయితపెట్టి = సిద్ధపఱిచి. తెప్పలుగాన్ = అపరిమితముగా.

90. కంసరిపుఁడు = కృష్ణుఁడు. చొక్కపు = స్వచ్ఛమయిన. కస్తురివీణెలు = కస్తూరినించినసంచులును.

91. కలితులు = ఒప్పుచున్నవారు. యదువీరువారు = కృష్ణునిసంబంధులు.

92. కలయఁగన్ = నిండారునట్లు. పూసి—ప్రద్యుమ్నుఁడు రతీదేవిరవికమున అవిక యెట్లుండునో అట్లు దాను కుంకుమ రసముఁ బూసి అని భా. ఓపొలఁ

బళి!' యని కేళినీరమణి పల్కిన, నవ్వుచు శంబరారి య
ర్మిలిఁ గయిసేసి, యేఁగిరి గిరిం, గన నా రుచిరాంగు లిర్వురున్. 92

ఉ. రేవతిగుబ్బచంటి మకరీమయ రేఖ లురస్స్థలంబునన్
భావజచిహ్నముద్ర లయి భాసిల, మేలిమి కందు దుప్పటిం
బై వలెవాటు వైచి, నును మైజిగి గందపుఁబూఁత యై తగన్,
రైవతకాద్రి కేఁగె బలరాముఁడు కేళికళాభిరాముఁడై. 93

క. నగధరుని వెంట నడిచిరి
మిగులన్ గైసేసి యటఁ దమిన్ గస్తూరీ
భుగభుగలు, నుదిరిబంగరు
నిగనిగ నెఱ యందె రవలు, నెఱయం దెఱవల్. 94

చ. పురజను లింపునన్ గనఁగఁ, బొంతల రుక్మిణి సత్యభామయున్
దోరయఁగఁ, దక్కు నార్వురును దోఁ జన, నా వెనుకన్ బదాఱువేల్

తుక = ఓసుందరీ. పూసి...న్నదే = (నీవు రచించినఅవిక) గుత్తముగా సరిపోయినట్లు బాగుగా నున్నదే-(అవిక గుత్తముగా నున్నప్పుడు పూసిన ట్లున్న దని స్త్రీలు వాకుట కలదు) - దేహము కుంకుమపూవులు పూచినయట్లుగా అందముగా నున్నదే అనియు-[ఈ యర్థమున 'పూచిన' అనుటకు 'పూసిన' అని యీతనిప్రయోగము.] కేళినీరమణి= రతీదేవి. శంబరారి = ప్రద్యుమ్నుఁడు. అర్మిలిన్ = ప్రేమచే. కయిసేసి=అలంకరించుకొని. రుచిర అంగులు=ప్రకాశమానమైన శరీరములు గల రతీప్రద్యుమ్నులు.

93. రేవతి = బలరామునిభార్య. మకరీమయరేఖలు = మకరికాపత్త్రిరచనలు. ఉరఃస్థలంబునన్ = (బలరాముని) వక్షఃప్రదేశమందు. భావజ చిహ్న ముద్రలు = మన్మథుని టెక్కెపు ముద్రలు.— [రేవతికుచముల మకరీపత్త్రిములు ఆలింగనవశము చేత బలరామునివక్షఃస్థలమున అంటి మకరధ్వజుఁ డగు మన్మథుని ధ్వజ ముద్రలో అనునట్లుండె నని తాత్పర్యము.] కందు దుప్పటిన్ = నల్లని పట్టుశాలువును. పైన్ వలెవాటున్ వైచి = మెలిపెట్టి మీఁద ధరించి. నును మైజిగి = నిద్దమగు దేహకాంతి.

94. నగధరుని=గోవర్ధనధారియైన శ్రీకృష్ణుని. తమిన్=కోరికచేతను. ఊదిరి... రవలు = అపరంజి బంగారపు నిగనిగ గలిగిన మేలి యందెల నాదములు. నెఱయన్= వ్యాపింపఁగా (కర్త భుగభుగలును రవలును.) తెఱవల్=(రుక్మిణీ సత్యాది) కాంతలు.

95. పొంతలన్ = పార్శ్వములందు. దోరయఁగన్ = సమానముగా వచ్చు

తరుణులు గొల్చి రాఁగఁ, బ్రమదంబునఁ గృష్ణుఁడు వట్టివేళ్లచ
ప్పరములనీడనే యరిగెఁ, బట్టినకౌనుక లెల్లఁ జూచుచున్. 95

క. ఆగతి నరిగి, సమస్తజ । నాగతి రైవతకగిరిమహామహాలీలా
భోగము గన్నులపండువ । యై గాఢకుతూహలంబు నడరం జేయన్,

రైవతకోత్సవమునకు సుభద్ర వచ్చుట.

ఉ. మున్నతిభక్తిఁ బూజలు సమున్నతిఁ దా నొనరించి, యాత్మయో
షిన్నికరంబులన్ బిదప సేవ లొనర్పఁగఁ జేయుచుండె. నం
తన్ నవరత్న హేమ రచితం బగుపల్లకి నెక్కి వేడ్క రా
నన్నలు రామకృష్ణులు రయమ్మున రమ్మని గారవింపఁగన్. 97

క: చెలియలు సుభద్ర వచ్చెం
జెలియలు వేయాఱులు నిరుచెంతలఁ గొలువన్,
దొలకరిమెఱపో యిది యని
తొలకరిదొరబిడ్డ వెఱఁగుతోడం జూడన్. 98

ఉ. యూవతచూళికాభరణ మప్పుడు కొందఱుబోట్లు ముంగలన్
రైవతకోత్సవాగత జనంబు బరాబరి సేయుచుండఁ ద
ద్దేవత కర్చనానతు లతిప్రమదంబునఁ జేసెఁ బైపయిన్
దైవతరాజనందను ధనంజయునిం బతిఁగా దలంచుచున్. 99

చుండఁగా. చప్పరముల = పందిళ్లయొక్క.

96. ఆగతిన్=(౧) ఆవిధముగా - (౨) రాకచేత. గిరి = గిరియొక్క - మహా మహ=మహోత్సవముయొక్క - లీలా = క్రియలయొక్క - ఆభోగము=విశాలత (బహుత్వము). కుతూహలంబున్ = సంతోషమును. అడరన్ = అతిశయించునట్లుగా.

97. ఆత్మ యోషిత్ నికరంబులన్ = తన స్త్రీ సమూహములను. నవరత్న హేమ రచితంబు=నవరత్నములతోను బంగారముతోను చేయఁబడినది.

98. చెలియలు = (౧)చెల్లెలు - (౨) చెలికత్తెలు. వేయాఱులు = పెక్కండ్రు. తొలకరిదొర బిడ్డ = పర్జన్య (=ఇంద్ర) పుత్త్రుఁ డగు (నర్జునుఁడు). వెఱఁగుతోడన్ = ఆశ్చర్యముతో.

99. యూవత = యువతీసమూహమునకు - చూళికా ఆభరణము = చూడా

గీ. ఈకరణిఁ బూజ లొనరించి, యిష్టసఖులఁ
గూడి యగ్గిరి కందరా కూట తట వి
నోద వైఖరు లెల్లఁ గన్గొనుచు, సరస
గోష్ఠి నుండెడు పద్మరాగోష్ఠిఁ, జూచి. 100

అర్జునుఁడు సుభద్రను వర్ణించుట.

క. మును విన్నది తా నప్పుడు
గనుఁగొన్నది యొక్కతీరు గాఁ దార్కాణై
పెనఁ గొన్న మహాశ్చర్యం
బున నన్నరుఁ డిట్టు లనుచుఁ బొగడం దొడఁగెన్. 101

ఉ. చూడమె దేవతాసతుల శోభనకాంతివిలాసవైఖరుల్ !
చూడమె నాగకన్యకల లోక మనోహర రూప సంపదల్ !
చూడమె మర్త్యకామినుల సోయగముం ! దమకంబు పెల్లు తీ
పాడఁగ దీనివంటి యొఱపైన మిటారిని జూడ మెందులన్. 102

క. చెక్కులజిగి, చనుగుబ్బల
చక్కఁదనము, మొగము తేట, జడతీ రౌరా!
చొక్క మగు. దీనిఁ జూచినఁ,
జొక్క మనంగూడ దెట్టి సుజ్ఞానులకున్. 103

భూషణము అగు సుభద్ర. బోట్లు = వెలఁదులు. బరాబరి=కడముఁద్రోయుట. అర్చనా నతులు=పూజా నమస్కారములు. అతిప్రమదంబునన్ = అధికసంతోషముతో. దైవత రాజ నందనున్ = ఇంద్ర పుత్త్రుఁడైన. ధనంజయునిన్ = అర్జునుని.

100. ఈకరణిన్ = ఈ ప్రకారముగా. అగ్గి...లు=ఆరైవతకాద్రియొక్క గుహలయందును శిఖరములయందును చఱియలయందును (గల) వింత ప్రకారములను. పద్మరాగ ఓష్ఠిన్ = కెంపువంటి యధరముగల సుభద్రను.

101. తీరు = విధము. తార్కాణ = నిదర్శనము. పెనఁగొన్న = పెనవేసికొన్న.

102. మర్త్య=మనుష్య. తమకంబు పెల్లు=మోహాతిశయము. తీపు ఆడఁగన్ = మాధుర్యమును పుట్టించునట్లుగా. మిటారిన్ = నీటుకత్తెను.

103. చొక్కము=(౧) మిక్కిలినాణెము - (౨) (మేము) మోహపడము.

ఉ. కన్నులు దీర్ఘముల్ ; నగు మొగం బవురా ! తలకట్టు తమ్మిపూ
పున్నమచందమామలకుఁ; బొక్కిలిచక్కఁదనంబుఁ జెప్పఁగా
నున్నదె ! మేలుబంతులు పయోధరముల్ ; మఱి కౌను సున్న యౌఁ,
నెన్నిక కెక్కు వ్రాఁతఫల మివ్వరవర్ణినికిన్ నిజంబుగన్. 104

గీ. భ్రమరకమనోహరం బౌటఁ బద్మ మగును,
తారకాహృద్య మగుట సుధానిధి యగు,
రెంటిజగడాలు మోమున నంటియుంట
నబ్జముఖి యంట లెస్స యీయలరుఁబోఁడి. 105

సీ. ధారాధరము వెన్నుఁ దన్ని పుట్టినచాయ
నున్న దీబింబాధరోష్ఠి వేణి,

104. తమ్మి...కుఁజ్ = పద్మమునకును పున్నమచంద్రునకును - తలకట్టు = మౌళి (అనఁగా వానికన్న మే లయినది). పొక్కిలి = నాభియొక్క. పయోధరముల్ = కుచములు. మేలు బంతులు = శ్రేష్ఠమైన చెండ్లు. వరవర్ణినికిన్ = ఉత్తమతరుణికి. వ్రాఁతఫలము=బ్రహ్మవ్రాసిన లిపియొక్క ఫలము. [వరవర్ణిని అనగా శ్రేష్ఠమైనవర్ణములు (అక్షరములు) కలది గావున, వ్రాఁతఫల మనఁగా అక్షరములు వ్రాయుటయొక్క ఫలము ప్రశంసనీయము. ఎట్లన-ఈమె స్వరూపము - దీర్ఘములు, తలకట్టు, పొక్కిలి, ఒరువడి పంక్తులు, సున్న - అని యిట్లు గుణితభేదము లగుచున్నది అని చమత్కారము.]

105. భ్రమరక = తుమ్మెదలచే (ముంగురులచే అని భా.) తారకా హృద్యము= నక్షత్రములకు మనోహరము. కనీనికలచేత మనోహరము అని భా.) సుధానిధి= చంద్రుఁడు. రెంటి...యుంటన్ = పద్మసుధానిధులయొక్క పోరాటములు ముఖము నందు తగిలియుండుటచేత (రెంటియొక్క ఉత్కృష్టకాంతి అంటియున్నందున - అని భా.) ఈయలరుఁబోఁడిక్ = పువ్వువంటి శరీరముగల యీసుభద్రను. అబ్జ...లెస్స - అబ్జశబ్దము కమలమునందును చంద్రునియందును వర్తించును గనుక అబ్జముఖి యనుట యుభయసమ్మత మగు నని చమత్కారము.

106. (౧) ఈ బింబ అధర ఓష్ఠి = దొండపండువంటి క్రిందిపెదవిగల యీ సుందరియొక్క. వేణి=జడ. ధారా...న్నది = మేఘమునకును చెల్లెలుగా పుట్టినరీతి నున్నది - జడ వెన్ను నంటి యుండునది గనుక మేఘమే వెన్ను నంటి పుట్టినదో అన్నట్లున్న దని యర్థాంతరము - రెండు అర్థములందును వేణి మొగిలువలె నున్న దని భా.

జక్కవకవ బొమ్ము ద్రొక్కి నిల్చినజాడ
  నున్న వీనవలాపయోధరములు,
చిన్నిప్రాయపులేడి చెవులు పట్టాడించు
  గతి నున్న దీరామకన్నుదోయి,
నల్లచీమలబారు నడుము దాఁకినవీఁక
  నున్న దీచెలువంపుఁగన్నెయారు,
గీ. విపులపులినంబు వెన్కకు వీఁగ నొత్తు
  నందమున నున్న దీమందయానపిఱుఁదు,
దీని కెన యైనలతకూనఁ గాన మామ
  నోజవజ్రాంగి యీజగన్మోహనాంగి. 106
క. సైకము నడుము, విలాసర
  సైకము నెమ్మొగము, దీని మృధుమధురోక్తుల్

(౨) నవలా పయోధరములు = ఉవిద కుచములు, జక్క...న్నవి = చక్రవాక ద్వంద్వమును బొమ్ము ద్రొక్కి పట్టినట్లున్న వని అర్థము - జక్కవకవను అడుగునఁ బడవేసి తిరస్కరించినట్లున్నవనుట - కుచములు బొమ్మున నుండునవి గనుక జక్కవ కవయే బొమ్ము ద్రొక్కి నిలిచియున్నదో అనున ట్లున్న వనియు. (3) రామ = రమణి యొక్క; [పట్టాడించు - కుసంధి.] చిన్ని...న్నది = లేడిపిల్లను చెవులుపట్టి ఆడించును - లోకువ చేసికొనును అని అర్థము - కన్నులు చెవులపర్యంత ముండునవి గనుక లేడిపిల్లయే చెవులను అవలంబించినదో అన్న ట్లున్నవనుటయు. (౪) ఆరు=నూఁగారు, నల్ల...న్నది = నల్లని చీమలబారును మొలకట్టులో చేయి వైచి (జగడమునకు) లాగిన ట్లున్న దనుట, నల్లచీమలబారే నడుము నంటి ప్రాఁకుచున్నదో అను న ట్లున్న దనియు.

ఈ మంద యాన = మెల్లని నడకగలదైన యీ మెరయొక్క - పిఱుఁదు = కటి ప్రదేశము, విపు...న్నది=విశాలమైన యిసుకదిన్నెను వెనుకకు గెంటుచున్న ట్లున్నది- అవమానము చేయుచున్న దనుట - పిఱుఁదు వెనుకభాగమందుండునది గనుక యిసుక దిన్నెయే వెనుక హత్తుకొని యున్నదో అనున ట్లున్న దనియు. ఎన = సమానము. లతకూనఁ = లేఁదీఁగవంటి శరీరముగల స్త్రీని. ఈజ...నాంగి = జగత్తును మోహింపఁ జేయు రూపముగల యీ సుభద్ర, మనోజవజ్రాంగి = మన్మథుని వజ్రమయ కవచము.

107. సైకము = సన్ననిది. విలాస రస ఏకము = శృంగార రసము ప్రధాన

పైకముఁ దెగడున్, నవలా
పైకములో నెల్ల మేలుబం తిది బళిరా! 107

ఉ. ఇత్తరళాక్షిమేనిజిగి యేలిక మేలికడానిపైఁడి కీ;
గుత్తపుగుబ్బలాఁడిజడ కూఁకటి చీఁకటిమూలదుంప కీ;
పుత్తడిబొమ్మకన్నుఁగవ పోలిక వాలికగండుమీల కీ;
బిత్తరిముద్దునెమ్మొగము పిన్నమ పున్నమచందమామకున్. 108

గీ. కామినీమణి నిడువాలుఁ గన్నుఁగవకు
నెన్నికకు రాని తొగరేకు లీడు సేత
తగదు తగ; దిఁక నలినపత్త్రంబులందు
నీడగునొ యేమొ నూట వేయింట నొకటి? 109

క. మహిలో సరిగలదా యీ
మహిలోత్తంసంబు మేని మహిమకుఁ దెలియన్!

ముగాఁ గలది. పైకమున్ = కోకిలసమూహమును. తెగడున్ = దూషించును. నవలా పైకములోన్ = స్త్రీ ధనములో. మేలుబంతి = శ్రేష్ఠురాలు. ఇది = ఈతరుణి.

108. ఈ తరళ అక్షి = చంచల దృక్కులుగల యీ సుందరియొక్క - మేని జిగి = దేహకాంతి, మేలి కడాని పైఁడికిన్ = కుందనపు మెఱుఁగు బంగారమునకు, ఏలిక = ప్రభువు. ఈ గుత్తపు గుబ్బలాఁడి = క్రిక్కిఱిసిన కుచములుగల యీ చెలువయొక్క. చీఁకటి మూల దుంపకున్ = చీఁకటియొక్క మొదటి గడ్డకు, కూఁకటి = ప్రధానమైనవేరు. ఈ పుత్తడి బొమ్మ = బంగారుబొమ్మవంటి యీ కోమలియొక్క. వాలి ... లకున్ = నిడుద మగ చేఁపలకు. పోలిక = ఉపమానము. పిన్నమ = పినతల్లి - (లోకములో పిన్నమ్మను మేనమామను పోలంట ప్రసిద్ధము గనుక ముఖమును జంద్రుఁడు) పోలియున్నాఁడు అని తాత్పర్యము - పిన్నమ్మ యనఁగా మహాలక్ష్మి గావున - ఈ ముఖము పూర్ణిమాచంద్రుని యొక్క సిరి యని స్వారస్యము.

109. ఎన్నికకు రాని = లెక్కలోనికి రానట్టి - అనఁగా గౌరవింపఁ దగినది కానట్టి - ("సహస్రపత్త్రం కమలం శతపత్త్రం కుశేశయమ్" అని కమల నామములలో రేకులసంఖ్య వచింపఁబడియున్నట్లు కలువనామములలో లేదని భావము.) తొగరేకులు = కలువరేకులను. నలిన పత్త్రంబులందున్ = తామర రేకులలో. నూట... టి—నూటిలోను వేయింటిలోను (శతపత్త్రి సహస్రపత్త్రి పత్త్రములలో అని భా.) ఏర్పఱిచినచో ఒకానొకటి సమ మగునేమో.

మిహి కుందనపుసలాకఁ
మిహికాకరరేఖమించు మించుఁ మించుఁ. 110

సీ. కలిగెఁబో యీయింతి కులుకుగుబ్బలు సూడ
 శీతశైలాదుల సేవఫలము;
కలిగెఁబో యీనాతి వళులయందము సూడ
 గంగాతరంగముల్ గన్నఫలము;
కలిగెఁబో యీరామ కనుబొమల్ సూడంగ
 మును ధనుష్కోటిలో మునుఁగుఫలము;
కలిగెఁబో యీభామ కటివిలాసము సూడ
 భూప్రదక్షిణము సల్పుటకు ఫలము;
గీ. తోడుతోడనె యిటులఁ జేకూడవలదె!
 తన్వి దీఱంగ నింక నీ తన్విఁ గూడి
సరస సంభోగ సల్లాప సరణిఁ దేలు
 నాఁడుగా ఫలియించుట నాతపంబు. 111

110. ఈ మహిలా ఉత్తంసంబు = (మహిలా = స్త్రీలకు - ఉత్తంసంబు = శిరోమాల్యము) ఈ తరుణీ మణియొక్క - మేని మహిమకుఁ = శరీరప్రభావమునకు, మిహి = శ్రేష్ఠమైన - కుందనపు సలాకఁ = బంగారుకణికను, మిహికా కర రేఖ = చంద్ర రేఖయొక్క - మించుఁ = కాంతిని, మించుఁ = మెఱుపును, మించుఁ - అతిశయించును.

111. (౧) హిమవదాది పర్వతములను సేవించినందులఫలమే తత్సదృశములయిన యీ యింతిగుబ్బలం గాంచు భాగ్యము - అని అన్వితార్థము - ఇట్లే ఉత్తరత్ర అర్థమును సాదృశ్యమును ఎఱుంగవలయును. (౨) వళులు = కడుపుమీఁది ముడుతలు. (3) ధనుష్కోటిలోఁ = రామేశ్వరముకడ నున్న ధనుష్కోటి యను తీర్థములో - (ధనుస్సులకు కనుబొమలకును పోలిక). (౪) కటివిలాసము = పిఱుఁదుయొక్క శృంగారము - భూమండలమునకును కటిప్రదేశమునకును పోలిక.

తనివి = తృప్తి. తన్విఁ = స్త్రీని. [ఈ రమణి దర్శనమే తీర్థసేవాదులకు ఫలము, ఇది లభించినది; ఏతత్సంభోగము తపఃఫలము, అది యెన్నఁటికి లభించునో యని భా.]

హలి అర్జునయతిని సందర్శించుట.

క. అని కొనియాడుచు నుండఁగ,
వనితామణి నంత నుత్సవము చేసి పురం
బున కన్పుచు, మాయామునిఁ
గనుఁగొని, యాహలి నితాంత కౌతూహలి యై. 112

గీ. అతని నుత్తమయతియ కా మతిఁ దలంచి,
వినయమునఁ జేరి సాష్టాంగ వినతి చేసి,
'స్వాము లెందుండి యిచటికి వచ్చినారు
తీర్థయాత్ర గ? నది యెల్లఁ దెల్పుఁ' డ నిన, 113

క. హిమశైలసేతువుల మ
ధ్యమునం గలనదులు నిధులు నాశ్రమములు దీ
ర్థములుం దాఁ గనుగొన్న వి
క్రమమునఁ దెలుపం, బ్రమోదరస పరవశుఁ డై, 114

మ. 'కలిగెన్ భాగ్యవశంబునన్ గనుఁగొనం గా మిమ్ము; మమ్ముం గృతా
ర్థులఁగాఁ జేయఁగ నాత్మలోఁ దలఁచి చాతుర్మాస్య మిచ్చోట నే
సలుపంగావలె స్వామివా;' రని నమస్కారంబు గావించి, ప్రాం
జలియై, వేఁడిన, సమ్మతించెఁ గుహనా సన్న్యాసి యుల్లాసి యై. 115

గీ. చెలువనేత్రవిలాసంబు చెవులు సోఁక,
బాలకుచలీల యెదఁ జాల బట్టి ప్రాలఁ,

112. మాయామునిన్ = అబద్ధపుయతి యైనయర్జునుని. హలి = బలరాముఁడు. నితాంత కౌతూహలి = తీవ్ర మయిన కోరికగలవాఁడు.

113. ఉత్తమ యతియ కాన్ = నిజమైన సన్న్యాసియే యని. వినతి = నమస్కారము.

114. హిమశైల సేతువుల = హిమవంతమునకు రామసేతువునకును. నిధులన్ = జ్ఞాన[illegible] ఆశ్రమములు = మునిపల్లెలును. ప్రమోద = సంతోష.

115. చాతుర్మాస్యము = ప్రతిసంవత్సరము ఆషాఢశుద్ధము మొదలు కార్తికశుద్ధము వఱకు [illegible] సన్న్యాసులు చేసెడి యొకానొక వ్రతము. ప్రాంజలి = అంజలి చేసినవాఁడు. కుహనా = మాయ.

116. చెవులు సోఁకన్ = అతనిని సోఁకి ఆఁపుటకై చెవులుపట్టుకొఁగా అనియును - [illegible] కాఁగా అనియు అర్థములు - కన్నులు చెవులవఱకు వ్యాపించి

గలికినెఱివేణి చెలువంబు గాళ్లఁ బెనఁగ,
నవలఁ బోలేక నిల్చె నయ్యర్జునుండు. 116

క. సీరియు నిటు లాశౌనా। సీరియు నన్యోన్యసూక్తి సితమానసులై
పోరానికూర్మి నుండఁగ। నారామునికడకు నంత హరి సనుదెంచెన్.

క. చనుదెంచిన, 'స్వాములకున్
వినయము గావింపు మిచట వీరల నిలువుం
డనినార; ముపవనంబున
నునిచి మనసుభద్ర సేవ కొనరుపు మన్నన్, 118

గీ.'వయసువారును జక్కనివారు వీరు,
మనసు మర్మంబు లేవియు మనకుఁ దెలిసి
యున్నయవి గావు, సేవకు నునుపఁ దగునె
కన్న? నది యేమొ తెలిసికొ' మ్మన్న నతఁడు. 119

సుభద్ర యతి శుశ్రూషకై నియమింపఁబడుట.

క. 'వీరు మహాత్ములు ఘను; లప
చారం బగు నిట్టు లాడ; సంయములకు మున్

యున్నదని భా. ఎద...క్రాలన్ = అతనిని పోనీక ఱొమ్మున అడ్డఁగా అనియు - అతనిమనస్సును మిక్కుటముగా ఆక్రమించి యొప్పఁగా అనియు అర్థములు-కుచభారము ఆమె వక్షఃస్థలమును నిండుగా ఆక్రమించినదని భా. నెఱి=తీరయిన. కాళ్లఁబెనఁగన్= పోనీక కాళ్లు పట్టుకోఁగా అని అర్థము - వేణి మడమలవఱకు వ్రేలాడఁగా నని భా.

117. సీరియున్= బలరాముఁడును. శౌనాసీరియున్= శునాసీరునియొక్క - (=ఇంద్రునియొక్క) పుత్త్రుఁడైన యర్జునుఁడును. అన్యోన్య = ఒండొరుల - సూక్తి = మంచిమాటలచేత - సిత = (ఒండొకటితో) కట్టఁబడిన మానసులు మనస్సులుగలవారు. పోరాని కూర్మిన్ = ఎడఁబాయశక్యముగాని ప్రేమతో. హరి = కృష్ణుఁడు.

118. చనుదెంచినన్ = రాఁగా. ఉపవనంబునన్ = ఉద్యానవనమందు. ఒనరుపుము = నియమింపుము.

120. ఘనులు = దొడ్డవారు. అపచారంబు = దోషము. సంయములకున్ =

గోరిక వెలయఁగఁ గన్యలె
నారా శుశ్రూష సేయఁగాఁ దగు వారల్.' 120

ఉ. నెమ్మది సంశయింప కిది నీ వొనరింపు మటన్న, నట్లు కా
ని మ్మని, యమ్మునిప్రవరుఁ గృష్ణుఁడు దోడ్కొని ద్వారకాప్రవే
శ మ్మొనరించి, యంతిపురిఁ జయ్యనఁ జెల్లెలిఁ బిల్వ నంపి, "రా
వమ్మ, సుభద్ర, నీయభిమతార్థము లెల్ల ఫలించు నియ్యెడన్; 121

శా. కామాది స్ఫురణంబు లెల్ల నడఁగంగాఁ జేసి ధన్యాత్ము లౌ
స్వాముల్ నీరలు; వీరి కిం పొదవు రేవన్ సేవ గావింపు; మిం
తో మోదంబున నానతిచ్చి బలభద్రుం డే నియోగించినాఁ;
డేమో చెప్పితి నంచు నుండెదవు సుమ్మీ నీమదిన్ సోదరీ." 122

క. అని తత్కన్యాంతఃపుర
వన వంజుల కుంజ సంజవనమునఁ గుహానా
ముని నుండఁ జేసి, పలికెన్
వెనరు మదిం బొదల రుక్మిణీసత్యలతోన్. 123

శౌరి రుక్మిణీ సత్యలకు అర్జును నెఱుకపఱచుట.

క. "అతఁ డెవ్వఁ డెఱుఁగుదురె? మీ
మతిలోనన యుండనిందు; మన కుందనపుఁ

మునులకు. కోరిక వెలయఁగన్ = సంకల్పసిద్ధి యగునట్లు. శుశ్రూష = పరిచర్య.

121. మునిప్రవరునిన్ = మునిశ్రేష్ఠుని. అభిమత అర్థములు = ఇష్టమయిన కోరికలు (అర్జునునివంటి కోరిక యని మర్మము.)

122. కామ ఆది స్ఫురణంబులు ఎల్లన్ = కామము లోనగు (అనఁగా కామము క్రోధము లోభము మోహము మదము మాత్సర్యము అను) వాని యుద్రేకములను-మన్మథుఁడు లోనగు వారియొక్క ప్రకాశమును అని మర్మము - ఇతి ఆది శబ్దముచే జయంత నలకూబర ప్రభృతులను గ్రహించునది - వారికన్న సుందరుఁ డని భా. ఇంపు ఒదవు రేవన్ = ప్రీతి కలుగు రీతిగా. మోదంబునన్ = సంతోషములో. ఆనతి ఇచ్చి = ఆజ్ఞాపించి. నియోగించినాఁడు = నియమించినాఁడు.

123. తత్... మునన్ = ఆసుభద్రయొక్క యంతఃపురోద్యానవనము లోని యశోకవృక్షముల గుబురునందలి బవంతియందు. కుహనా = కృత్రిమ.

ప్రతిమ యగు సుభద్రకు నై
యతివేషము పూని యున్న యర్జునుఁడు సుఁడీ. 124

క. తనమదిలో నితఁ డర్జునుఁ
డని తెలిసి సుభద్ర సేవ కరుగక యున్నన్,
జని మీ రతనికి భోజన
మొనరింతురు గాక యూర కుండెదరు సుఁడీ. 125

మ. అతనిం బూజ లొనర్పుఁ డిప్పు" డని నెయ్యం బొప్ప గోపాలుఁ డా
నతి యీ, నర్మిలి మ్రొక్కి, 'నిన్నుఁ గని యెన్నాళ్లో కదా', యంచు, 'వ
చ్చితివా? యన్న, కిరీటి, కూర్మి కలదా చెల్లెండ్రపై?' నంచుఁ, ద
త్సతు లేకాంతమునం బ్రియోక్తులను బూజ ల్సేసి వీడ్కొల్పిరన్.

గీ. అన్నరుం డంత శ్రీకృష్ణుఁ డున్ననగరి
సరసఁ, గన్నియ రాణివాసమున నమరు
కేళివనిలోన నవరత్న కీలితంపు
బవిరిటాకుల చిన్ని యుప్పరిగలోన. 127

గీ. తెఱవ నెఱవంక బొమలును మెఱుఁగువాఁడి
చూపులును జూచి తనచేతిమీటి రోసి
యస్త్రసన్న్యాస మొనరించినట్టి సుమశ
రాసనుం డనఁ, జెలిమీఁది యాసనుండె. 128

126. నెయ్యంబు = ప్రేమ. అర్మిలిన్ = ప్రేమతో. కిరీటి=అర్జునా. కూర్మి= ప్రేమ. తత్సతులు=ఆ రుక్మిణీ సత్యభామలు. వీడ్కొల్పినన్ = పంపఁగా.

127. నరుఁడు=అర్జునుఁడు. సరసన్=చేరువను. కన్నియ రాణివాసమునన్= కన్యాంతఃపురమందు. కేళివనిలోనన్ = క్రీడార్థమైన యుద్యానవనమందు. నవ... పు=(వజ్రవైడూర్యాది) నవరత్నములు చెక్కిన - బవిరిటాకుల=మారుపట్టెలుగలిగిన - చిన్ని యుప్పరిగలోనన్ = చిన్న మేడలో.

128. నెఱ = అందమయిన - వంక=వంపుగలిగిన. తన...రోసి=తనవిలువిద్య యందలి నేర్పును నిందించుకొని. అస్త్ర...నట్టి = విల్లు నమ్ములు విడిచిపెట్టినట్టి - సుమ...నన్ = పూవిలుకాఁడైన మన్మథుఁడో అనునట్లు. సుభద్రాదేవియొక్క కను

క. అం దుండి మనసులోన ము
కుందుం డీగతి నెనర్చుకుశలత కతఁ డా
నందముఁ జెందుచు నుండన్,
గొందలు గారాపుఁజెలులు గొల్వఁగ నంతన్. 129

సుభద్ర యతిని శుశ్రూషించుట.

ఉ. చందురకావి పావడ పిసాళిరుచుల్ సరిగంచుఁజీరపైఁ
జిందులు ద్రొక్క, వేణి కటిసీమవయిన్ నటియింప, జాళువా
యందెలు మ్రోయఁ, జంటిఅవి కంటి చనుంగవ పిక్కటిల్లఁగాఁ,
జందనగంధి వచ్చె రభసమ్మున నమ్మునిరాజుసేవకున్. 130

ఉ. వచ్చిన, దాలఁ గాంచి తల వంచి, జపంబు నెపంబు వెట్టి, వి
వ్వచ్చుఁ డొకింతసేపు తన వంకకు గనుంగొన కున్న, మెల్ల నే
యచ్చట నిల్చి నిల్చి, వినయంబునఁ జేరి, కుచంబు లోరగా
హెచ్చినభక్తి మ్రొక్కి, యనియెం జెలి యంజలి సేసి యింపుగన్.

గీ. 'ఓ మహానుభావ; యేమి గావలె దేవ
పూజ కిపుడు? పత్త్రిపుష్పఫలజ

బొమలు మదమునిచాపమునకన్న అందమయినవంపు గలిగి, ఆమెచూపులు అతనిబాణముల కన్న మెఱుఁగును వాఁడియును గలిగి, యుండెననియు, అర్జునుఁడు ధనుర్బాణములను త్యజించిన మదనునివలె ఉండె ననియు భా.

129. ముకుందుఁడు=కృష్ణుఁడు. కుశలత=శేర్పరితనము. గారాపు=ప్రియులయిన.

130. చందురకావి పావడ = సిందూరపువన్నెగల పరికిణీయొక్క - పిసాళి రుచుల్=ప్రకాశమానమైన కాంతులు, సరి...క్కన్=జరీ యంచుగల (తెల్లని) చీరపైని ప్రసరించుచుండఁగా - అనఁగా లోపలఁ గట్టిన చెంద్రకావి పరికిణీయొక్క కుసుంబా రంగు పైఁగట్టిన తెల్లచీరమీఁది కుచికి కనఁబడఁగా, జంటి అవిక = జరీగోట్లు వేసి కుట్టిన అవిక, అంటి, పిక్కటిల్లఁగాన్ = క్రిక్కిఱియు చుండఁగా, చందన గంధి = గంధపు వాసనవంటి గలదైన సుభద్ర. మునిరాజు=యతిశ్రేష్ఠునియొక్క - యతియైన రాజుయొక్క - అనఁగా అర్జునునియొక్క అని భా.

131. దాలన్= దవులన్ = దవ్వులన్ = దూరమందు. వివ్వచ్చుఁడు = అర్జునుఁడు. వంకన్ = వైపు.

లాదికములు తెత్తునా?' యనవుడు, నట్ల
చేయు మనుచు నతఁడు చేయి సూప. 132

సీ. తన యరుణాధరంబునకు నీడివి యన్న
రమణ నేతిచి పల్లవములు కొన్ని,
తన తనూసౌరభంబునకుఁ జోడివి యన్న
చందాన వెదకి పుష్పములు కొన్ని,
తన మధురాలాపమునకు దీటివి యన్న
పగిది నారసి తియ్యపండ్లు కొన్ని,
తన లేనగవు తేటకును బాటి యివి యన్న
పోల్కిఁ దేటిచి హిమాంబువులు కొన్ని;
గీ. పత్త్రిపుటికా విధూపలపాత్రికలను
దెచ్చి వినయంబుతోడ నందిచ్చె నవుడు
పసిఁడిగాజుల మిసమిస ల్పయికిఁ బొలయఁ
జకిత బాలమృగీ చకచకిత నయన. 133

ఉ. గెంటని ప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ,—బూ లోనంగి, వా
ల్గంటి గిఱుక్కునం దిరుగఁ, గమ్మనికస్తురి తావి గ్రమ్ముకోఁ,
గెంటెపు గబ్బిగుబ్బలజిగి న్వలిఁ జిమ్మునొయారి జల్గుఁ బ
య్యంటచెఱం గొకింతఁ దన యంగముపై నటు సోఁక. నంతటన్,

133. అరుణ అధరంబునకున్ = కెమ్మోవికి. ఈడు = సాటి. రమణన్ = విధమున. ఏతిచి = ఏర్పతిచి. పల్లవములు = చిగుళ్లు. తనూ సౌరభంబునకున్ = మేని కొత్తావికి. జోడు = సాటి. దీటు = సమము. పగిదిన్ = విధమున. ఆరసి = ఏర్పతిచి. లేనగవు తేటకున్ = చిఱునవ్వుయొక్క నైర్మల్యమునకు. పాటి = సమము. తేటిచి= తేటచేసి. హిమ అంబువులు = పన్నీరులు. పత్త్రిపుటికా = ఆకుదొప్పలయందును-విధుఉపల=చంద్రకాంతమణి (నిర్మితమగు) - పాత్రములన్ = గిన్నెలయందును. మిసమిసల్ = కాంతివిశేషములు. పయికిన్ = అర్జునునిమీఁదికి. పొలయన్ = వ్యాపించుచుండఁగా. చకిత...యన = భయపడిన లేడిపిల్ల కన్నులవలె చకచకలాడు కన్నులుగల సుభద్ర.

134. గెంటని ప్రేమన్ = తొలఁగని మక్కువచేత. పులకించెన్ = గగుర్పొడిచెను.

క. చేసె జప మతఁడు కడు వి
శ్వాసము చెలి చూపు బేడిసలపై నిగుడన్,
జేసినయది జపమున్ మఱి
వేసినయది గాల' మనుట వృథ కాకుండన్. 135

గీ. భామ మోమున వ్రేలు రూపంబుఁ జూచి,
ముదిత యెదఁ బాయకుండెడు మూర్తిఁ దలఁచి,
రమణి మై సగమైన విగ్రహము నెంచి
ప్రోవు మని వేఁడుకొను దేవపూజవేళ. 136

గీ. వినతి సేసిన, భిక్షు గావింపుఁ డనిన,
మాఱు వడ్డింప నివి తెత్తుమా యటన్నఁ,

తావి=పరిమళము - గింటెవు=దట్టమైన. జిగిన్ = కాంతిని. ఒయారి = విలాసవతి.

136. భామ...పంబున్ = భార్యయగు సరస్వతి ముఖము నవలంబించి యున్న యాకృతిని - అనఁగా బ్రహ్మను - తన ముఖమున వ్రేలాఁడుచున్నట్లు ప్రత్యక్షముగా తనకు కనఁబడుచున్న సుభద్ర రూపమును - అని అర్థాంత. ముదిత...మూర్తిక = భార్యయైన లక్ష్మీదేవి వక్షమును విడిచిపెట్టనియాకృతిగల విష్ణుదేవుని అని అర్థము - తనహృదయమును బాయకయున్న యా సుభద్రస్వరూపమును అని అర్థాంత. రమణి...హముక = భార్యయైన పార్వతి తనదేహములో సగము (శరీరము) గా నున్నట్టి యాకృతిగల సాంబమూర్తిని అని అర్థము - తన దేహములో సగము దేహముగా తనలో ఐక్యమయినట్లు తనకు తోఁచుచున్న యా సుభద్రాదేవిస్వరూపమును అని అర్థాంత. ప్రోవుము = రక్షింపుము.

తా. బ్రహ్మను దలఁచి 'సుభద్రను నాముఖమున వ్రేలునట్లు చేసి నన్ను రక్షింపు' మనియు, విష్ణునిఁ దలఁచి 'సుభద్రను నాయెదఁబాయకుండునట్లు చేసి నన్ను రక్షింపు' మనియు, సాంబమూర్తినిఁదలఁచి 'సుభద్రను నా మేనితో అతికించి నన్ను రక్షింపు' మని యు, త్రిమూర్తులను ప్రార్థించెను అనియు; తన మొగమున వ్రేలఁగట్టినట్లు ప్రత్యక్షమయి యుం డొడి గోచరించుచు, తన మనస్సును బాయక, తన చెంతనే తనదేహము నంటియున్నట్లు తోఁచుచున్న యా సుభద్రారూపమును భావించి 'ఓ సుభద్రా, నన్ను కాపుము.' అని వేఁడుకొనె ననియును;—తాత్పర్యము. ఇట మొదటను 'చూచి', ఎదను 'తలఁచి', సగము 'ఎంచి', అను పదముల యాయా యానుగుణ్యము సరయఁదగును.

137. వినతి = నమస్కారము. అలన్ = అల్లన్ = మెల్లగా. నిజాలకున్ = యాథార్థ

బల్కు నారాయణా యను భాషణంబె
యల నిజాలకు సన్న్యాసివరులె నతండు. 137

క. భయభక్తుల నిటు లాకృత
క యతిగ్రామణికి కన్యకామణి శుశ్రూ
ష యొనర్చుచుఁ గొన్నా ళ్లుం
డి యొకానొకనాఁడు తనదు డెందములోనన్. 138

ఉ. 'వాసవి రూపచిహ్నముల వార్తలు మున్ విని యుందుఁ గదా,
యీ సొబగెల్ల నేఁడు గన నయ్యెడు వీరలయందు; నైన స
న్న్యాస మసంగతం బగు, మహాసుకుమారుఁడు రాకుమారుఁ డీ
గాసికి నోర్చునే? కలరు గా మఱి మానిసిఁ బోలుమానిసుల్.' 139

క. అని సంశయ మొకయించుక
యును లే కెప్పటివడువున యువతివతంసం
బనువుగ నతనికిఁ బూజన
మొనరించుచు నుండె నంతికోద్యానమునన్. 140

సీ. కరము సాఁచి నవాంబు కలశ మీ విడివడ్డ
కుంకుమాంకపు ముద్దుఁజంక మెఱవు,
ననలు దేఁ బోఁ గాళ్లఁ బెనఁగునంచ నడల్పఁ
జూచు జంకెనవాఁడి చూపు బెళుకు,

మునకు.—సన్న్యాసులు అన్నిటికిని 'నారాయణ' అని పలుకుటకు సంప్రదాయము.

138. కృతకయతిగ్రామణికిన్ = కపటసన్న్యాసిశ్రేష్ఠునికి. డెందము=మనస్సు.

139. సొబగు = సౌందర్యము. అసంగతంబు = (వాసవికి) తగనిది.

140. వడువునన్ = విధమున. యువతి వతంసంబు=యౌవనస్త్రీలలో శ్రేష్ఠ యగు సుభద్ర - (వతంసము = అవతంసము = సిగబంతి). అంతిక = సమీపపు.

141. (౧) కరము = చేతిని. నవ అంబుకలశము = క్రొత్తనీటిగిండిని. ఈన్ = అందిచ్చునప్పుడు. విడివడ్డ=వెలి పటికినట్టి - కుంకుమ అంకపు=కుంకుమ (పూల రసము) అలంకారముగాఁ గల - (విడివడ్డది ముద్దుఁజంక). మెఱపున్ = తళుకును (గీతమందలి 'చూడన్' అనుదానితో నన్వయము). (౨) ననలు = పువ్వులు. అంచన్ = పొంసను.

పూరెమ్మ వంచుచో జాఱుపయ్యంటఁ దాఁ
గిలిమూఁత లాడు గుబ్బల బెడంగు,
'పొలఁతి కాయో పండో పోయినపని?' యన్న
చిలుకమాటకు నవ్వు సొలపుఁదేట,

గీ. మఱియు మఱియును జూడనే మనసు వాఱి,
వారికుసుమ ఫలంబులు దేరఁ బనుపుఁ
దొలుతటివి చాల వని యా వధూలలామ;
నే మనఁగవచ్చు విన్వచ్చు నేమ యింక! 141

గీ. 'తెమ్ము బంగారుకుండ జలమ్ము' లనుచుఁ,
'దెమ్ము లతకూన మంచిసుమమ్ము' లనుచుఁ,
'దెమ్ము బాగైన కొమ్మ ఫలమ్ము' లనుచు,
మించుఁబోఁడిని నేరుపుమించఁ బలుకు. 142

క. 'తుమ్మెద వలె నున్నది, యిటు
ర' మ్మని, నెఱికొప్పు నిమిరి, 'భ్రమసితిఁ దరుణీ,

అదల్పన్ = బెదరించుటకు. జంకెన = బెదరించుట గలిగిన. బెళుకు = మెఱపు. (3) పూరెమ్మన్ = పూవులుగలకొమ్మను.—పయ్యంటన్ = పైఁటనుండి. దాఁగిలిమూఁత లాడు = కనఁబడియు కనఁబడక యున్నట్టి. బెడంగున్ = సౌందర్యమును. (౪) పొలఁతి = ఓ చెలియా. (నీవు) పోయిన పని - కాయో పండో = ఫలించినదా లేదా (కాయ తేఁ బోయితివా పండు తేఁ బోయితివా అనియు.) 'పొల...పని'—ఇది చిలుక యడిగినప్రశ్న. సొలపుఁదేటన్ = ఒయ్యారపుఁగళను.

మనసు వాఱి=కోరిక గలిగి. వారి...రన్ = నీరు పూవులు పండ్లును తెచ్చునిమిత్తము. తొలుతటివి = మొదట తెచ్చినవి. వధూలలామన్ = తరుణీమణిని. విన్వచ్చు నేమము = అర్జునుని నియమము.

142. బంగారుకుండన్=పసిఁడికలశముతో - ఓ బంగారుకుండా అని ప్రేమతో సంబోధనము ఇందు మర్మము. లతకూన = లేఁతతీఁగయొక్క - ఓ లతకూనా అనఁగా లేఁతతీఁగవంటిదానా అనియు. బాగైన కొమ్మ = సుందరమైన శాఖయొక్క - చక్కఁదనము గల చిన్నదానా అనియు. మించుఁబోఁడిన్ = మెఱుపువంటి యా సుభద్రతో.

143. తుమ్మె...ది = కొప్పుమీఁద నేదో తుమ్మెద వ్రాలిన ట్లున్నది. రమ్మ...

కమ్మవిరినల్లగ ల్వ'ని,
క్రమ్మఱ మఱుపెట్టు గుట్టుఁ గనరా కుండన్. 143

క. నిద్దంపుమేలిసొమ్ములు
దిద్దినకస్తూరిబొట్టు దినచల్వలు నై
ప్రౌ ఢ్గాకసింగారముతో
ముద్దియ చనుదేర మిగుల మోహాతురుఁ డై. 144

చ. బలిమిని బట్టఁగాఁ దివురుఁ, బట్టిన నొప్పక యి ట్ట టన్నచోఁ
బలువు రెఱింగి రేని నగుఁబా టని కొంకుఁ, దలం పెఱుంగ కే
కలయఁగఁ జూచుటల్ తగవు గా దని యుంచు నతండు, కాంత నె
చ్చెలులతో కింత పాసి తన చెంత మెలంగుచు నున్న వేళలన్. 145

చ. అటు జగదేకసుందరికి నై యతివేషముఁ బూని వచ్చినా
డఁట, తనచేయుభాగ్యమున నప్పువుఁబోఁడియె చెంత సేవఁ జే
యుట కని వచ్చి యుండు నఁట, యొక్కొ-కపట్టున నొంటిపాటు నా
నఁట, యతఁ డెప్పుడెప్పు డను టబ్బురమే మదిఁ ద త్తఱించుచున్?

ఉ. సుందరి రానిచో నెదురునూ చుచునుండని పట్టు; వచ్చుచో
నిందునిభాస్యచక్కఁదనమే కని చొక్కు-చు నుండఁ బట్టు; నీ

ల్వ అని = పరిమళయుక్తమై వికసించిన నల్లగలువ (సుమా) అని. గుట్టున్ = అంత ర్భావమును. మఱుపెట్టు = మఱుఁగుసేయును.

144. నిద్దంపు = మెఱుఁగుగల - మేలి = శ్రేష్ఠములయిన - సొమ్ములు = నగలును. దినచల్వలున్ = దినమునకొకవిధమైన చీరలును. ముద్దియ=అనుగుద (సుభద్ర). చనుదేరన్ = రాఁగా. మోహ ఆతురుఁడై = మోహముచే త్వరపడుచున్నవాఁడై.

145. తివురున్ = యత్నించును. ఇట్టటన్నచోన్ = ప్రతికూలముగాఁ బలికిన పక్షమున. కొంకున్ = జంకుచుండును. తలంపు = ఎదుటిభావమును. కలయఁగన్ = పొందుటకు.

146. జగత్ = జగత్తులో - ఏక = ముఖ్యమైన - సుందరికిన్ ఐ = సౌందర్యముగలదైన యాసుభద్రకొఱకు. పట్టునన్ = సమయమందు. అబ్బురమే=ఆశ్చర్యకరమా. మదిన్ = మనస్సులో. త త్తఱించుచున్ = తహతహపడుచు.

147. చొక్కు-చునుండన్ = పరవశత్వముఁబొందుచుండుటకు. కపట త్రిదండి

సందడిచేతనే యరుగసాగెను బ్రొ; ద్దిఁక వేళ యెప్పుడో
సాంధ్యజపంబు నర్చనలు సల్పుట కా కపటత్రిదండికిన్? 147

గీ. వెలఁది కెమ్మోవిఁ గని జపావృత్తి మఱచెఁ,
దరుణి లేఁగౌనుఁ గని హరిస్మరణ మఱచెఁ,
గడమ యన నేల? వేస మొక్కటియె తక్క
మఱచె నన్నియు నాకృత్రిమత్రిదండి. 148

మ. ఒడ లుప్పొంగు నొయారిఁ జూడ; జవరా లొద్ద న్మెలంగన్ గను
ర్వొప్పుడుచున్; ముద్దులగుమ్మ గంధకుసుమంబుల్ చేతి కందిచ్చిన
ప్పుడు వ్యాపారము లన్నియున్ మఱచుఁ; నప్పూఁబోఁడి రాకుండినన్
గడెసే పొక్క మహాయుగంబు కరణిం గన్పట్టు రాచూలికిన్. 149

క. ఆనందబాష్పములచే । నాని వధూ హావ భావ నటనలఁ దనలోఁ
దాన తలపోయువానికి । స్నానం బేమిటికి? వేఱె జప మేమిటికిన్ ?

కిన్ = అబద్ధపుఁ ద్రిదండ సన్యాసికి.

148. జప ఆవృత్తిన్-(మంత్రజపము చేయునప్పు డొకసారి తావళమును ద్రిప్పుట కావృత్తి యని పేరు) అట్టిదానిని - జపావృత్తిన్ = దాసానిపుష్పముయొక్క తలంపును అని అర్థాంతరము (దాసానిపూవునకును కెమ్మోవికిని సామ్యము ప్రసిద్ధము - కెమ్మోవి ఆరుణ్యకోమలత్వములయందు దాసానిపూవును మించియున్న దని భా.) లేఁగౌనున్ = లేతనడుమును. హరిస్మరణ = విష్ణుస్మరణము - సింహముపై జ్ఞప్తిని (సింహమునడుము వంటి నడుముగలది యని భా.)

149. ఒయారిన్ = ఠీవిగలయాసుందరిని. మహాయుగంబు = నాల్గుయుగముల మొత్తము. రాచూలికిన్ = అర్జునునకు. [అందిచ్చు = అందు + ఇచ్చు - శబ్దపల్లవము.]

150. వధూ = సుభద్రయొక్క - హావ భావ = ఆపేరుల శృంగారచేష్టలయొక్క (హావ మనఁగా కనుబొమలు కన్నులు లోనగువాని చలనవిశేషములచే కొంచెము తెలియఁదగు మనోవికారము - భావ మనఁగా నిర్వికారాత్మక మయిన సత్త్వమందు కలుగు ప్రథమవికారము.) - నటనలన్ = అభినయములను. తాన తలపోయు వానికిన్ = (ఆహావభావములను) తనమనస్సులో తానే అభినయించుకొనుచున్న వానికి అని యర్థము- దానిని ధ్యానించుచున్న వానికి అని యర్థాంతరము.

క. ఈరీతి నుండ నొకనాఁ । డా రాజకుమారి యతని కాహార మిడన్
జేరి, తదారామంబునఁ । గూరిమినెచ్చెలులు వెంటఁ గొని తేరంగన్.

క. వెస లలనామణి బంగరు
వెసలలదొంతరలు డించి, వినయము మది కిం
పొసఁగఁగఁ, గంకణరవములు
పొసఁగఁగ, నారసి రసాన్నములు వడ్డింపన్. 152

చ. చిలుకలకొల్కి వే యెడమచే ముడిగొల్పెడు జాఱుకొప్పు, నిం
పులు తులకింపుచుండు భుజమూలరుచుల్, జిలుఁగుంబయంటలోఁ
గులుకుమిటారిగబ్బిచనుగుబ్బలు, సూచుచు కాని, క్రీడి క
ర్మిలి మఱి లేదు భోజనముమీఁదియపేక్ష యొకించుకేనియున్.

గీ. రమణియొయ్యారములపైఁ బరాకుచేతఁ
జవి యెఱుంగఁడు, వడ్డించునవి యెఱుఁగఁడు;
భోజనము చేసి లేచె నారాజసుతుఁడు,
తృప్తి యేరీతి నుండెనో తెలియరాదు. 154

క. అపు డతిరయమునఁ బన్ని । రపరంజిపసిండిగిండియందుం గొని తాఁ
జపలాక్షి తెచ్చి యిచ్చినఁ, । గపటపుసన్న్యాసి ధౌతకరపంకజుఁడై.

151. తత్ ఆరామంబునన్ = ఆయుద్యానవనమందు. తేరంగన్ = తేఁగా.

152. వెసన్ = శీఘ్రముగా. లలనామణి = తరుణీరత్నమైనసుభద్ర. వెసలల= కుండలయొక్క. కంకణరవములు = గాజులధ్వనులు. ఆరసి = ఏర్పఱిచి. రస అన్నములు = షడ్రసోపేతము లయిన యోగిరములను.

153. చిలుకలకొల్కి = సుభద్ర. వే = త్వరగా. తులకింపుచుండు = తెంపు మీఱుచుండునట్టి (అప్రశస్తమైన యింపుగాగమము అనుప్రాసార్థమై వేయఁబడినది.) భుజమూలరుచుల్ = కక్షదీధితులు. క్రీడికిన్ = అర్జునునకు. అర్మిలిన్ = ప్రీతితో.

154. రమ...చేత = సుభద్ర విలాసములమీఁది ధ్యానముచేత. చవి = రుచి.

155. అతిరయమునన్ = మిక్కిలి వేగముగా. అపరంజి పసిండి = మేల్మి బంగారపు. చపల అక్షి = చంచల నేత్రయైన సుభద్ర. ధౌత కర పంకజుఁడై = కడుగఁబడిన హస్తకమలములుగలవాఁడై (= చేతులు కడుగుకొని).

క. నిగనిగని చంద్రకాంతపు
జగతిపయిం గూరుచుండ; జవ్వని వెనుకం
బగడపుఁగంబముచాటున
మొఁగ మించుక కానిపింప మురువు నటింపన్, 156

మ. కంగుల్ దీర్చిన పైఠిణీయవిక చన్కట్టంటి రాణింపఁగాఁ,
జెంగల్వల్ నెఱికొప్పునందు నొఱపై చెంతన్ గుబాళింపఁగా,
బంగారందియ ముక్కునం గమిచి పై పై నంచ యెల్గింపఁగా,
సింగారం బగుముద్దుఁజిల్క తనకుం జేదోడు వాదోడు గాన్, 157

గీ. ఏకతంబున వసియించి యిట్టు లుండ,
మదన మదనాగ వలమాన మానసాంబు
రుహుఁడు పురుహూతసుతుఁడు నేరుపునఁ బలికె
నాచకోరాక్షిఁ గ్రేఁగంటఁ జూచి యపుడు. 158

156. జగతి పయిన్ = అరఁగు మీఁద. మురువు నటింపన్ = ఒయ్యారము గనిపించునట్లుగా.

157. కంగుల్ తీర్చిన=ఉగ్గులు ఎడలించినట్టి-అనఁగా ముడుతలు లేని (కంగు లనఁగా జరీబుటా లని కొందఱు - అపక్షమందు - తీర్చిన యనఁగా కుట్టిన యని యర్థము.)- పైఠిణీ అవిక=పైఠాణీ అను వలిపముతో (అనఁగా ప్రత్తియు పట్టును కలయ నేసినవస్త్రముతో) కుట్టినఅవిక. చన్కట్టు=కుచభాగమును [పా. చన్నట్టు = చనుగోఁడను.] అంటి= పూఁతపూసినట్లు అంటుకొని. రాణింపఁగాన్ = ఒప్పుచుండఁగా. ఒఱపు = అందము. చెంతన్= ప్రక్కను. గుబాళింపఁగాన్=పరిమళించుచుండఁగా. అందియన్ - కమిచి= కఱచిపట్టి. అంచ = పెంపుడుహంస. ఎల్గింపఁగాన్=కూయుచుండఁగా [పా. అల్గింపఁగాన్ = కోపముఁ దెప్పించుచుండఁగా.] చేదో...గాన్= సహాయముగా (ఇది లోకోక్తి - మీఁదికేత నున్నందున చేతికిని మాటచమత్కారి గనుక వాక్కునకును తోడు అని చమత్కారము.)

158. ఏకతంబునన్ = ఒంటరిపాటున. మద...హుఁడు = మన్మథుఁ డను మదించిన యేనుఁగుచేత పెల్లగిల్లుచున్న మన స్సను పద్మముగలవాఁడు - అనఁగా మన్మథునిచే పీడింపఁబడినవాఁడు. పురుహూత సుతుఁడు=ఇంద్ర పుత్త్రుఁడగు నర్జునుఁడు. చకోర అక్షిన్ = వెన్నెలపులుఁగులవంటి కన్నులుగల యామభద్రను.

గీ.'చెలువ, నిను రాజకీరంబు చెట్టవట్టెఁ,
గలికి, నిను రాజహంసంబు కాలు ద్రొక్కెఁ,
మంచిశకునంబు లివి నాదుమాటఁ జూడు,
కన్య, యీలోనఁ బెండ్లి కాఁ గలదు నీకు.' 159

క. అనవుడు లజ్జావనతా
ననతామరస యయి, 'వీరు నాఁగ మహాత్ముల్,
తనచేసిన సేవకుఁగా
మన మలరి వచించి ర;' నుచు మది నుత్సుక యై, 160

గీ. కురులు కెంపులబాగడల నెరయ దువ్వి,
నిక్కుచనుగుబ్బలఁ బయంటఁ జక్కఁ జేర్చి,
పలికెఁ గలకంఠి మోమునఁ దెలివి తొలుక,
ముత్తియపుముంగర యొకింత మోవిఁ గదియ. 161

సుభద్ర యతిని అర్జునువార్తను అడుగుట.

మ.''అపుఁడా, మీ రిట మున్ను గన్గొననిచాయల్ లేవుగా; నాఁటనుం
డి విశేషంబులు కొన్ని మిమ్ము నడుగన్ వేడ్కయ్యెడున్ నాకు; నె

159. రాజకీరంబు చెట్టపట్టెన్ = రాచిలుక చేతికెక్కినది (రాజశ్రేష్ఠుఁడు పాణిగ్రహణము చేసినాఁడు - అనఁగా - పెండ్లియాడినాఁడు - అని యర్థాంతరము). రాజ...ద్రొక్కె = రాయంచ కాలు ద్రొక్కినది (రాజశ్రేష్ఠుఁడు, కదిసినాఁడు - అనఁగా పెండ్లియాడినాఁడు - అని యర్థాంతరము.) శకునంబులు=సూచకములు (పక్షులు అనియు). కన్య = ఓకుమారీ. ఈలోన = కొలఁదిదినములలోనే.—చెట్టవట్టుట పాణిగ్రహణమును కాలుద్రొక్కుట సన్నికల్లుమట్టించుటను సూచించుచున్న వని భా. హంసకు చేయిలేనందున తనపాదముతోనే సుభద్రపాదమును పట్టిన దని యొఱుంగ వలయును.

160. అనవుడున్ = (అర్జునుఁడు) ఇట్లు పలుకఁగా. లజ్జా...యై = సిగ్గుచేత (అవనత=) వంపఁబడిన పద్మమువంటి ముఖముగలదై - అనఁగా సిగ్గుపడి తలవంచుకొని. నాఁగన్ = అనఁగా. అలరి = సంతోషించి. ఉత్సుక = ఇష్టార్థోద్యుక్తురాలు.

161. నెరయన్ = అంటునట్లు. కల కంఠి = అవ్యక్తమధుర వాక్కుగలది.

162. చాయల్ = దిక్కులు.

య్యవి గన్గొంటిరి పుణ్యభూముల? లట రాజ్యంబు ల్మనోజ్ఞంబు లె
య్యవి? యేయేపురము ల్గనంబడియె మీ కందంద మార్గంబునన్?

క. మీ రింద్రప్రస్థముఁ గని
నారా? పాండవులఁ జూచినారా? సుఖులై
వా రందఱు నొకచో ను
న్నారా? వీరాగ్రగణ్యు నరు నెఱుఁగుదురా? 163

సీ. ఎగుబుజంబులవాఁడు మృగరాజమధ్యంబుఁ
బుడికి పుచ్చుకొను నెన్నడుమువాఁడు
నెఱివెండ్రుకలవాఁడు నీలంపునికరంపు
మెఱుఁగుఁ జామనచాయ మేనివాఁడు
గొప్పకన్నులవాఁడు కోదండగుణకిణాం
కము లైనముంజేతు లమరువాఁడు
బవిరిగడ్డమువాఁడు పన్నిదం బిడి డాఁగ
వచ్చు నందపువెన్ను మచ్చవాఁడు

గీ. కరగరనివాఁడు నవ్వుమొగంబువాఁడు
చూడఁగలవాఁడు మే లైన సొబగువాఁడు
వావి మేనత్తకొడుకు కావలయు నాకు
నర్జునుండు పరాక్రమోపార్జునుండు. 164

163. వీర=పరాక్రమవంతులలో - అగ్రగణ్యున్ = మొదట లెక్కింపఁదగిన వానిని(శ్రేష్ఠుని అనుట).

164. (౧) మృగరాజ మధ్యంబున్ = సింహముయొక్క నడుమును - పుడికి = ఒడిసి (సింహమునడుము సన్నము గాన సన్నని నడుముగలవాఁ డని యభిప్రాయము.) (౨) నీలంపు నికరంపు = నీలమణియందలి సారాంశముయొక్క. (3) కోదండ గుణ కిణ అంకములు = వింటి నారి (దెబ్బల) వలనికాయ లనెడు చిహ్నములుగలవి. (౪) బవిరి=గుండ్రమయిన. పన్ని...వచ్చు = పందెముచేసి (అనఁగా నిశ్చయముగా దాఁగియుండుటకుఁ దగినంత యవకాశము గలయట్టి - అంద...డు = సొగసుగలిగిన వీపును అం దొకమచ్చయుఁ గలవాఁడు.

క. తడ వాయె భూప్రదక్షిణ
మడరింపఁగఁ బోయి యో మహామహుఁడు; పదం
పడి పుణ్యస్థలముల నె
న్నఁడు మీ రందందు నరుగ నరుఁ గానరుగా?" 165

క. అన విని 'సమస్త భూములు
గనినారము తీర్థయాత్ర గావించు నెడన్;
గనుఁగొనినారము సంక్రం
దన నందను;' ననిన ముద మెదం జెన్నొందన్, 166

ఉ. 'ఎచ్చటఁ గంటిరో విజయు నిక్కువ? నిక్కువ మానె? రాఁడు గా
యిచ్చటి కంచుఁ గోరికల యేఁకట యేఁకటఁ బెట్టఁ బల్కఁగా;

గర...గరని = మిక్కిలి నాగరకతగలిగిన. చూడఁగల = చూడఁదగిన. సొబగు = చక్కఁదనము. వావిన్ = చుట్టరికమందు. పా.—పరాక్రమ ఉపార్జనుండు = పరాక్రమమే సంపాదనగాఁగలవాఁడు - [ఉపార్జునుండు = పరాక్రమమందు కార్తవీర్యార్జునునికి చేరు పయినవాఁడు అని యేని - పర = ఇతరులయొక్క - అక్రమ = ధర్మాతిక్రమములయెడ - ఉపార్జునుండు = కార్తవీర్యార్జునునికి చేరుపయిన వాఁడు - దండించువాఁ డనుట. ఈ సుభద్రాపరిణయమునకే బ్రాహ్మణ ధేనుహర్తృ దండనోత్సాహమే తీర్థయాత్ర ద్వారముగా మూలకారణము గావునను, ఈకవికి అత్యంత ప్రియమగు ననుప్రాసము ఈపాఠముచేతనే సిద్ధించును గావునను, ఈయర్థము తోడి యీపాఠమే శ్రేయముగా నున్నది. కార్తవీర్యప్రభావము మాంత్రికులకును పౌరాణికులకును సువిదితము. *]

165. మహామహుఁడు = అధికతేజశ్శాలి. తడవు = చిరకాలము.

166. సంక్రందన నందనున్ = ఇంద్రపుత్త్రుఁడైనయర్జునుని. ముదము = సంతోషము. ఎదన్ = మనస్సులో. చెన్నొందన్ = ఒప్పారఁగా.

167. విజయు = అర్జునునియొక్క - ఇక్కువన్ = ఉనికిని. నిక్కువము = నిజము. కోరికల యేఁకట యేఁకటన్ బెట్ట = వాంఛల యుద్రేకము ఉద్రేకము పొందు

* సంగ్రామనిర్విష్ట సహస్రబాహు రష్టాదశద్వీప నిఖాతయూపః
అనన్యసాధారణ రాజశబ్దో బభూవ యోగీ కిల కార్తవీర్యః.
అకార్యచిన్తాసమకాల మేవ ప్రాదుర్భవం శ్చాపధరః పురస్తాత్
అన్తశ్శరీరే ష్వపి యః ప్రజానాం ప్రత్యాదిదేశా వినయం వినేతా. రఘుః.

నొచ్చెము లేనిబీర మెద నూరఁగ, నూరిఁకఁ దొట్టి వెంటనే
పచ్చనివింటివాఁ డవుడు పైదలిపైఁ దలిరాకుఁ గైదువుల్. 167

ఉ. కోమలి యాగతి న్మదిఁ దగుల్పడఁ బల్కిన నవ్వి, "నిర్జర
గ్రామణినూను మీ రెచటఁ గంటిరొ యంటివి? కన్నమాత్రమే?
యే మని చెప్పవచ్చు! నొక యించుక భేదము లేక యాయనే
మే మయి యున్నవారము సుమీ వికచాంబుజపత్త్రలోచనా. 168

గీ. తీర్థములను గ్రుంకి దేవతాసేవలు
చేసికొనుచుఁ బెక్కు వాసరములు
కూడి యరిఁగిదు మేము గోకర్ణమునయందు
నుంటి." మనిన, మచ్చెకంటి యలరి, 169

క. 'ఎక్కడ గోకర్ణం బన?
నిక్కడి కది యెంతదూర? మింతకు నతఁ డీ
చక్కటికి వచ్చునో? లే
కక్కడనే యుండి యవలి కరుగునొ? చెప్పుఁడా.' 170

క. అని రాజవదన మాటికి
ననురాగము తేటపడఁగ నాడెడుమాటల్

నట్లుగా (పా.—ఊరిక యూరిక రెత్తఁగ = (వాంఛల) యంకురమునకు అంకురములు మొలచుచుండఁగా.) పచ్చని వింటివాఁడు=మదనుఁడు. ఒచ్చెము=లోపము. బీరము= పరాక్రమము. ఎదఁగ= హృదయమందు. ఊరఁగఁగ= పుట్టుచుండఁగా. పైదలిపైఁగ= ఆస్త్రీ(సుభద్ర)మీఁద. చిగురాకు కైదువుల్ = చిగురు టాయుధములను.

168. మదిఁగ తగుల్పడఁగ=మనస్సున నాటునట్లు.—నిర్జర గ్రామణి సూనుఁగ= దేవేంద్ర పుత్త్రుని (అర్జునుని). ఆయ...మీ = ఆయన యొకటి మే మొకటి కాక యేకశరీర మగునట్లుగా మిక్కిలి స్నేహముతో మెలఁగితిమి సుమా - అని అర్థము- నేనే అర్జునుఁడ నని భావము. వికచ అంబుజ పత్త్రలోచనా = వికసించిన తామర రేకుల వంటి కన్నులుగల యోసుభద్రా.

169. మచ్చెకంటి = మచ్చములవంటి కన్నులుగలదైన సుభద్ర.

171. రాజ = చంద్రునివంటి - వదన = ముఖముగలదైన సుభద్ర. తేటే రా

విని జేజేరాకొమరుఁడు
వనజేక్షణ కనియె వలపు వడ్డికిఁ బాఱఁగ. 171

సుభద్రకు అర్జునుఁడు తన్ను తెలుపుట.

క. "వేమాఱు గ్రుచ్చి గ్రుచ్చిపు
డేమీ యడిగెదవు? మన సోకించుక నీ కా
భూమీశుమీఁదఁ గలదో?
తామరసదళాక్షి నాకు దాఁపక చెప్పుమా. 172

ఉ. అక్కఱతోడ మంతనమునం దిటు వేఁడెదు గాన, నంతయుం
నిక్కము గాఁగఁ దెల్పెఁ దగు నీ; కటు లైన, సురేంద్రసూతి యీ
దిక్కున నున్నవాఁ డనుచుఁ దెల్పినతోడనె మాటలాడకే
యెక్కడఁ బోదువో యని యొకించుక సంశయ మయ్యెడుం జెలీ.

క. ఆకవ్వడి యతివేషము
చేకొని యున్నాఁడు; నీకుఁ జెంతనె యున్నా
ఁడో కలదు వచ్చి; యిఁక నే
నీ కీలక మించు కైన నీ వెఱుఁగవుగా? 174

అర్జునుఁడు తన్ను పెండ్లియాడు మని సుభద్రను వేడుట.

క. నీకై తపంబుఁ జేసెద;
నీకై వడి దాఁప నేల? యే నర్జునుఁడన్;

కొమరుఁడు = ఇంద్రపుత్త్రుఁడు. వలపు = మోహము. వడ్డికిఁబాఱఁగ = అతిశయింపఁగా. వనజ ఈక్షణకుఁగ = పద్మ నయన యైన సుభద్రతో.

172. గ్రుచ్చి ఇపుడు—క్త్వార్థకారసంధి - అప్రశస్తము.

173. మంతనమునందుఁగ=రహస్యసమయమందు. అటులు ఐనఁగ=నిక్కముగా తెలుపవలసియున్నప్పటికిని. సురేంద్ర సూతి = దేవేంద్ర పుత్త్రుఁడు (అర్జునుఁడు). ఈ దిక్కునఁగ = పలానిచోట (ఇక్కడనె అని భా).

174. కవ్వడి=అర్జునుఁడు. ఇఁక నేని=ఇఁక నైనను. (ఇఁకన్ నేను ; ఈకీలకము - అను భేదము మగ్నము.) ఈకీలకము = ఈమర్మమును. ఈవు = నీవు.

లోకోత్తరశుభలగ్నం
బోకోమలి నేఁడు; కోర్కు లొడఁగూర్పఁగదే." 175

ఉ. నా విని యావినీలకచ నవ్వుమొగం బటు గొంత వంచి, యెం
తే వెఱ నివ్వెఱన్ మునిఁగి, ‘యీతనిఁ బార్థునిఁగా నొకింత మద్
భావమునం దలంచియును నమ్మక యమ్మకచెల్ల ! యూరకే
సేవ లొనర్చుచుంటి.’ నని సిగ్గున దిగ్గున లేచి పోవఁగన్. 176

గీ. ఏల వోయెదు నిలునిలు బాల యనుచుఁ,
జిఱునగవు నెమ్మొగంబునఁ జెంగలింపఁ,
దమకమున లేచి మరు లేచి తత్కరాంబు
జం బొడిసి పట్టెఁ జే సాఁచి సవ్యసాచి. 177

క. పట్టినమాత్రన దేవకి
పట్టి కరాబ్జము లలాటపట్టిక చెమటల్
పట్టెఁ; గగుర్పొడిచెం జను
కట్టొకయిసుమంత వీడెఁ గట్టుంగొంగున్. 178

క. మరుఁ డపుడు బేసితూపులు
ధరియించియు నేమి చెప్పఁ దరుణిన్ నరునిన్

175. చేసెదన్ = చేయుచున్నాను. ఈకైవడిన్ = ఈప్రకారము. లోకోత్తర = మిక్కిలి శ్రేష్ఠమయిన.

176. నాన్ = (అర్జునుఁ డిట్లు) పలుకఁగా. వినీలకచ = నల్లనితలవెండ్రుకలు గలది (సుభద్ర). ఎంతేని వెఱన్ నివ్వెఱన్ = మిక్కిలి భయమునందును ఆశ్చర్యమునందును. పార్థునిఁగాన్ = అర్జునునిఁగా. అమ్మకచెల్ల—ఆశ్చర్యద్యోతకము. ఊరక = నిజము తెలిసికొనక. ఏన్ = నేను.

177. చెంగలింపన్ = ప్రకాశింపఁగా. తమకమునన్ = తొందరపాటుచేత. మరులు ఏచి = మోహ మతిశయించి. సవ్యసాచి = అర్జునుఁడు. తత్ కర అంబుజము = ఆ సుభద్రయొక్క హస్త పద్మము.

178. దేవకి పట్టి = దేవకీదేవియొక్క కూఁతురైన సుభద్రయొక్క. లలాట పట్టిక = పలకవంటినొసలు. ఈ పద్యమున సాత్త్వికోదయము చెప్పఁబడినది.

179. మరుఁడు = మన్మథుఁడు. బేసి = బేసి సంఖ్యగల - అయిదనుట. నరునిన్ =

సరికోలలఁ బడ నేసెన్
గొరవంకరొదల్ చెలంగఁ గ్రొన్ననవింటన్. 179

క. ఆరీతిం జేపట్టి వ
రారోహన్ వేదిమీఁది కై రాఁ దిగువన్,
దూరము వెస నరుగక యొ
య్యారముగా నమ్రవదన యై యుండంగన్; 180

క. "ఏ మును చూచి యెఱుఁగ నిను;
నీ మును నను జూచి యెఱుఁగ వీవును; నిపు డీ
ప్రేమలు వినుకలినే పై
పై మన కిర్వురకుఁ బర్వెఁ బర్వేందుముఖీ. 181

ఉ. శారిక హారి కంకణము సద్దున కంటుట గాదు కేలు; మం
జీర ఝుళంఝుళీ ధ్వనికిఁ జేరుట గాదు పదంబు లంచ; వా
గ్ధోరణిమాధురీమహిమకున్ శుక మానుట గాదు చెక్కు; లో
పారసనేత్ర, నాకొఱకు సారెకు వేఁడెద జూడ లిన్నియున్. 182

అర్జునని. సరి = ఇద్దఱను సమానముగా - కోలలన్ = బాణములతో - సరికోలలన్ = సరి సంఖ్యగల బాణములచే ననియు - బేసితూపులు తొడిగి సరితూపు లేసె నని చమత్కారము. గొరవంక రొదల్ = శారికల కోలాహల ధ్వనులవంటి ధ్వనులు - గ్రొన్నన వింటన్ = క్రొత్త పూవులుగ్గ వింటితో - గొర...లంగన్ — మదనధనుష్టంకారములను స్వజాతి పక్షుల కూఁతలనుగాఁ దలంచి గొరవంకలు రొద చేసిన వనుట యొండె-మదనుఁడు విశేషముగా వింటి నారిని మ్రోఁగించెను - అనఁగా విశేషముగా కోల లేసెను- అని భా.

180. వర ఆరోహన్ = మంచి నితంబముగల సుభద్రను. వేది మీఁదికై = అరఁగు మీఁదికి. తిగువన్ = లాగఁగా. నమ్ర...యై = వంగిన మోము గలదై.

181. పర్వ ఇందు ముఖీ = పున్నమచందురునివంటి ముఖముగలదానా. ఏన్ = నేను. ఈమును = ఇంతకుఁబూర్వము. వినుకలినే = వినికి చేతనే. పర్వెన్ = వ్యాపించినవి.

182. శారిక = గొరవంక, హారి ... నకున్ = మనోహరమైన కంకణముల మ్రోఁతకొఱకు, కేలు అంటుట కాదు = హస్తమును పట్టుకొనుట కాదు సుమా; అంచ = హంస, మంజీ... పదంబులు = అందెల ఝుళంఝుళధ్వనులకై పాదముల నాశ్రయించుట కాదు సుమా; శుకము = చిలుక, వాగ్...లు = (నీ) మాటల వాలుయొక్క తీయఁ

క. చిలుకలకొలికి యిది నాతోఁ
బలుకంగాఁ గొంత సిగ్గు వడియెడు; ముంజే
చిలుకా, నీతో నైనను
బలుకంగా రాదె? పలుకు బంగారమటవే? 183

మ. రతికిన్ భారతికిన్ వినోదకథలం బ్రాగల్భ్యముం జూపి, త
త్పతులం గూరిచి, మాటవాసిఁ గను పెద్దల్ గారె మీవారలో
చతురత్వం బిటఁ గొంత కానఁబడ నీ చంద్రాననన్ గూర్చి, నన్
బ్రతికింపం గదె ముద్దుఁగీరమ, సుధాబంధూభవద్గీరమా. 184

ఉ. చంపకగంధిమోవి సరసం బగుబింబ మటంచు వట్టితే
లింపు టెలుంగుతోఁ దమి దలిర్పఁగఁ బల్కినఁ జెక్కు గీఁటి ని
న్నింపున ముద్దువెట్టుకొని యెన్నఁడు మన్నన సేయ నున్నదో
పెంపుమఁజిల్క? నిన్నుఁ దనిపింతుఁ జుమీ చెలి నన్ను నేలినన్."

దనమూరయొక్క ప్రభావమునకై చెక్కిళ్లను ఆనుకొనుట కాదు సుమా; సారస నేత్ర = ఓ తామరసాక్షీ. ఇన్నియున్ = కే లంటుట పదములు చేరుట చెక్కిళ్ల నానుకొనుటయు.

183. చిలుకల కొలికి ఇది = శ్రేష్ఠ మైనచిలుకవంటి యీసుభద్ర. ముంజే చిలుకా = ముంజేతిపై నున్న చిలుకా.

184. రతికిన్ = మదనభార్యకును. భారతికిన్ = సరస్వతికిని. వినోదకథలన్ = చోద్య మగుకథలచేత. ప్రాగల్భ్యమున్ = ప్రౌఢిని. రతికిన్...గూరిచి = రతీ సరస్వతులను మీ నేర్పు పెంపున వినోదకథలచే అలుకలు తీర్చి మదన చతుర్ముఖులతో కూర్చి. మాట వాసిన్ =(ఆ పతులవలన) పొగడ్తను. మీ వారలు = మీకులస్వాము లయినచిలుకలు. ముద్దుఁగీరమ = ముద్దువచ్చుచున్న చిలుకా. సుధా = అమృతమునకు బంధూభవత్ = చుట్టమగుచున్న (అనఁగా అమృతమువంటి) - గీః = వాక్కుయొక్క - రమా = సంపదగలిగిన దానా.

185. చందన గంధి = సంపెంగ తావిగల దైన సుభద్రయొక్క. మోవి = పెదవి. సరసంబు = రసముతోఁగూడుకొన్న. బింబము = దొండపండు. వట్టి తేలింపు టెలుంగు తోన్ = కేవల దీనస్వరముతో. తమి = మక్కువ - దలిర్పఁగన్ = చిగుర్చునట్లుగా. పల్కినన్ = నీవు వేఁడుకోఁగా. చెక్కు గీఁటి = నీచెక్కిలి నొక్కి. మన్నన = బుజ్జవము. తనిపింతున్ = తనియునట్లు ముద్దులు పెట్టించెదను (వలపినన్ని బింబఫలంబులు పెట్టించెద ననుటయు).

క. అని కేళిశుకముఁ బలికిన,
మన మలరం గలికి వలికె మాటలతియ్యం
దన మింతం తనఁ గూడని
తన యధరసుధాసమగ్రతం దెలుపంగన్.— 186

గీ. 'మేరలా యివి మీాయంత వారలకును?
బెద్ద లున్నారు, వా రెర్గి పెండ్లి సేయఁ
గలరు. వేగిరపా టింత వల దటంచు,
విన్నపము సేయ రాదె యో చిన్నిచిలుక?' 187

గీ. అని, యుచితరీతి వెలయఁగ నాడు నాతి
రసికముద్రకు మిగుల మానసము గరఁగఁ,
బైపయిని బ్రేమ యగ్గలం బై పెరుఁగఁగ,
నవ్వధూటి కొడంబడ ననుఁ గిరీటి. 188

క. "మీా వా రెఱుఁగుట యెన్నఁడు?
కావించుట యెన్నఁ డింకఁ గళ్యాణంబున్?
నీ వేల జంపు నడపెదు?
రావే మా తోడ కిందు రాకేందుముఖీ. 189

186. కేళి శుకమున్=ఆటచిలుక నుద్దేశించి. అలరన్=తనియునట్లు. కలికి= సుభద్ర. ఇంత అంత అనఁ గూడని=ఈపాటి ఆపాటి అని చెప్ప శక్యముగానట్టి. అధర సుధా సమగ్రతన్= మోవియందలి యమృతముయొక్క సంపూర్ణతను. తెలుపంగన్= సూచనచేయుచుండఁగా (తియ్యఁదనము కర్త).

187. ఇవి = ఇట్టిమాటలు. మేరలా = మర్యాద లగునా.

188 ఉచితరీతి = తగినప్రకారము. ఆడు = పలుకుచున్న - నాతి = (ఆ)చెలువ యొక్క-రసికముద్రకున్ = రసజ్ఞతారూఢికి. అగ్గలమై = అతిశయమై. అవధూటికిన్= ఆబోటికి. కిరీటి = అర్జునుఁడు.

189. కల్యాణంబున్= పెండ్లిని. కావించుట = చేయుట. జంపు = ఆలస్యము. రాకా ఇందు ముఖీ = నిండుపున్నమ చందురునివంటి ముఖముగలదానా.

సీ. నన్ను గాంధర్వంబునను బెండ్లియాడవే,
సిగ్గేల వడిమెదే చిగురుఁబోణి?
రతిఁ దేల్చి మదనసామ్రాజ్య మేలింపవే,
తల యేల వంచెదే జలజగంధి?
చెలులు వచ్చెదరు నా తలఁపు లీడేర్పవే,
తడ వేల చేసెదే ధవళనయన?
మది నిచ్చగించి నా మనవి యాలింపవే,
కడ కేల పోయెదే కంబుకంఠి?
గీ. మనసు దాఁపఁగ నేటికే యనుపమాంగి?
చలము సాధింప నేటికే చంద్రవదన?
మాఱుమా టాడ వేటికే మధురవాణి?
చింత సేయంగ నేటికే దంతిగమన? 190
క. గబ్బిమరుం డొఱ వెఱుకక
గొబ్బునఁ బైఁబడును; నీవుఁ గూడనివార్తల్
సుబ్బినఁ గార్యం బెక్కడఁ,
దబ్బిబ్బౌ కా కపూర్వ తనువిబ్బోకా? 191
క. మీఁదఁ వియోగసాగర
మీఁదం గలవా లతాంగి? యే మెఱుఁగవ; యో!

190. గాంధర్వము—పెద్దలజోలి లేక వధూవరు లిద్దఱును సమాధానపడి కలసికొను వివాహము పేరు. రతిన్ = మదనక్రీడయందు. సామ్రాజ్యము = దొరతనమును. ధవళనయన = తెల్లని కన్నులుగలదానా. ఇచ్చగించి = అంగీకరించి. చలము = పట్టుదల. దంతిగమన = ఏనుఁగు నడకవంటి నడక గలదానా.

191. అపూర్వ తను విబ్బోకా = ఇంతకు ముం దెందును లేని శరీరవిలాసముగలదానా. [పా.—పూర్ణతను విబ్బోకా]. గబ్బి మరుఁడు = క్రూరుఁడైన మన్మథుఁడు. ఒఱ వెఱుకక = కత్తిని ఒఱనుండి తివియుపాటి వ్యవధి లేక (అనఁగా అతివేగముగ). కూడని = అనుకూలము గాని (పొందు నొసంగని అని మర్మము). సుబ్బినన్ = పలికినచో. తబ్బిబ్బౌ కాక = మదనునివలని తబ్బిబ్బు అనఁగా కీడు ఏమో కాకుండ. ఎక్కడన్ = ఎట్లు నెఱవేఱును.

'యీఁదా డన్నను మదనుఁడు
కోఁదా' డనువాఁడు బిగువు కొనసాగు నొకో? 192

క. ఏలే యాలేఖ్యాకృతి
యే? లే ప్రాలేయకరముఖ; చూడ వయో!
యేలే శైలేయస్తని?
యేలే బాలేందునిటల, యే లాఁతి నఁటే? 193

సీ. ఆ హార మింపా కుచాగ్ర మానక యున్న
నాహార మింపు గా దబ్జవదన;
చెఱకుఁబా లొదవు వాతెఱ యీనిచోఁ గంతు
చెఱకుఁబా లౌదునే చిగురుఁబోఁడి;
కళలు దేఱెడునె మొగము ముద్దిడఁ గున్నఁ
గళలు దేఱవు సుమీ కంబుకంఠి;
వలతేని దురమున నలరింపకున్న న
వ్వల శే నిదుర రాదు కలువకంటి;
గీ. నేఁడు గాదు గదే ప్రేమ నీకు నాకు;
నాటి యున్నది మదిఁ జిన్ననాఁటినుండి;
యిటుల నేకాంత సమయ మెన్నఁటికి దొరకు?
నేల తప్పించుకొనియెదవే లతాంగి?' 194

192. వియోగసాగరము = విరహసముద్రమును. ఈఁదా...వాఁడు=(ఇది యొక సామెత) నీ వొకటి తలఁచిన తా నింకొకటి తలఁచువాఁడు - ఈఁదాడును కోఁదాడును తాళవృక్షవిశేషములు.

193. ఆలేఖ్య ఆకృతి యే = చిత్రప్రతిమయొక్క యాకారమే - ఏలే - ఎందులకే (ఉత్తరము చెప్పక ఊరకయే యున్నావేమే అనుట). లే ప్రాలేయకర ముఖీ= లేవే, చంద్రునివంటి ముఖముగలదానా (నాకౌఁగిటం జేరుటకు కదలవే అనుట). శైలేయ స్తని=పర్వతసమానమైన కుచములుగలదానా, అయో! చూడవు ఏలే, బాల ఇందు నిటల= లేఁత చందురునివంటి నొసలుగలదానా, ఏలే = నన్ను ఏలవే (గ్రామ్యము), ఏఁ = నేన. లాఁతి నఁటే = అన్యుఁడనా (మేనత్తమేనమామబిడ్డలమే కదా అనుట).

194. ఆ హార మింపా = ఆ ముత్యాలపేరు రమణీయముగానున్నట్టి. అనక =

మ. అని, బాహాపరిరంభసంభ్రమరసాయత్తైకచిత్తంబునన్
దను వీక్షింప, నెఱింగి, యందియలు మ్రోఁతం గేకినుల్ రా, సఖీ
జను లేతెంచి, రటంచు వే మొఱఁగి, హస్తంబున్ విడం జేసి, నే
ర్పునఁ దప్పించుక పోవ, భూవరుఁ డనుం బూఁబోఁడికిం గ్రమ్మఱన్.

క. "కలహంస కేకి శుకములు
పిలపిల నేతేర, నీవు వెంచిన వని గా
దలఁచెదవు, మరుఁడు పైఁ గా
వలి పెట్టిన దెఱిఁగి తిరుగు వనజాతముఖీ. 196

క. వెలిదమ్మికలువకొలఁకుల
యెలదెమ్మెర లొలయ వాని నెగఁబోయుచు, నో
చెలి, జుమ్మని విరహులకుం
దలదిమ్ము ఘటించుఁ దుమ్మెదలది మ్మిచటన్. 197

పట్టుకొనక. ఒదవు = ఊరుచున్నట్టి - వాతెఱ = మోవిని. ఈనిచోన్ = నీవీయవేని. కంతు = మన్మథునియొక్క - చెఱకున్ = నిర్బంధమునకు [చెఱకుఁబాలు = చెఱకువింటియొక్క (వింటికి) వేధ్యభాగమను - అని యొండె; కనుఁగవ ఇత్యాది స్థలములయందుంబోలె సమాసమందు నుగాగమము.] కళలు దేఱెడు = లావణ్యము పై కుబ్బుచున్న. కళలు తేఱవు = మూర్ఛలు తీరవు. కంబు కంఠి = శంఖమువంటి కంఠముగలదానా. వలఱేని దురమునన్ = మన్మథుని యుద్ధమునందు (సంభోగములో). అలరింపకున్నన్ = ఆనందపెట్టవేని. అవ్వలన్ = తరువాత. రే = రాత్రి. లతాంగి = తీఁగఁబోఁడీ (సుభద్రా).

195. బాహా...బునన్ = భుజములతో కౌఁగిలించుటయందలి తొందరపాటుయొక్క తమకమునకు అధీనమయిన ముఖ్య తాత్పర్యముచేత. తనున్ = సుభద్రను. వీక్షింపన్ = (అర్జునుఁడు) చూడఁగా. అంది...రాన్ = ఆఁడునెమళ్లు తమకాళ్ల యందెల మ్రోఁతతో వచ్చుచుండఁగా. వే = శీఘ్రముగా. మొఱఁగి = వంచనచేసి.

196. కేకి = నెమళ్లు. పిలపిలన్ = వడివడిగా. ఏతేరన్ = రాఁగా. పైన్ = నీమీఁద. వనజాత ముఖీ = తామరస వదనా. ఇదియే విన్న ఏచు వని భా.

197. ఎలదెమ్మెరలు = శీతవాయువులు. ఒలయన్ = ప్రసరించుచుండఁగా. ఎగఁబోయుచున్ = ఎగఁగొలుపుచు. విరహులకున్ = వియోగులకు. దిమ్ము = (౧) సొప్పి - (౨) గుంపు. ఘటించున్ = కలిగించును.

సీ. కలకంఠి, నీకటాక్షము గల్గి నిన్నాళ్లు
     మరుశిలీముఖముల సరకు సేయఁ;
కనకాంగి, నీసమ్ముఖము గల్గ నిన్నాళ్లు
     చందమామ నొకింత సడ్డ సేయ;
రమణి, నీప్రియవచనము గల్గ నిన్నాళ్లు
     కలికిరాచిలుక లక్ష్యంబు సేయ;
కోమ, నీకరావలంబము గల్గ నిన్నాళ్లు
     లేమావిచివురాకు లెక్క సేయఁ;
గీ. జూడక మొగంబు ద్రిప్పి మాటాడ విపుడు
     చే దిగిచి పట్టుక పరాకు చెప్పినపుడె;
యేమి పుట్టునో కైలాట మింక మీఁద?
     మగువ దయ లేక విడనాడఁ దగునె నీకు? 198

క. మొక మెఱుక కలదు గదవే,
మకరాంకుని యనుఁగు మేనమామకు నీకుఁ ;
తికమకలు సేయ వలదు
మకటా! మేడపయి కేఁగు నపు డైనఁ జెలీ. 199

198. ఇందు 'కల్గఁ' అని చెప్పఁబడినవి నాల్గును రక్షకములు. తిరస్కృతములు నాల్గును ఉద్దీపకములు. 'కటాక్షము'నకు దయ - 'సమ్ముఖము'నకు ఆదరము - 'ప్రియవచన'మునకు అభయోక్తి - 'కరావలంబము'నకు రక్షణయు గర్భితాభిప్రాయములు. 'కల్గిన' నాల్గింటికిని తిరస్కృతములకు నాల్గింటికిని గల సామ్యమును అరయవలయును. గీతపూర్వార్ధమునకు సీసపాదములతోడి క్రమాన్వయమును కనవలయును. శిలీముఖములు = తేంట్లు (బాణము లొండె). తిగిచి = లాగి. పరాకు చేసినపుడె = ప్రభువులకు సేవకులు పరాకు చెప్పరీతిగా నేను నీకు హెచ్చరికకై విన్నప మాచరించినప్పటికిని. కైలాటము = మోసము. ఏమి...మీఁద - ఇఁక నాకుం బ్రాణాపాయము కలిగెడును. పరాకు చెప్పనపుడు చేయి పట్టుట వినయాదరాతిశయములచేత. [పట్టుక - గ్రామ్యము.]

199. మకర...కుఁ = మన్మథుని మేనమామ యగుచంద్రునకును నీకును, మొక...వే = పరిచయము గలదు గదా (నీముఖము చందమామవలె నున్నది అని ధ్వనితము), మేడ...నఁ = మేడమీఁదికి పోవునప్పు డైనను, తిక...ము = (నన్ను) చిక్కులు పెట్ట

వ. అని, యనేక ప్రకారంబులం దనమనోనురాగంబు తేటపడం బలికినం, జెలుల నరయు నెపంబునం బరాకుసేసికొని చిఱుచెమ్మట గ్రమ్ము నెమ్మొగమ్ము మకరంద బిందు కందళి తారవిందమ్ము చందమ్మునం దనర, నరవీడు కుచ్చెళ్ళ నెత్తి చెక్కుచు, నొక్కింత జాఱుపయ్యెంటం జక్కం జేర్చుచు, నొకింత వదలు వేనలి నలవరించుచుం, గొండొక చెదరు పాపటం గుదురు కొల్పుచుం, జక్కరవిల్తుం డెక్కడ వెన్నాడునో యనుభయంబునంబోలె నించుకించుక తిరిగి చూచుచు, ననుగత కేకి హంసంబులపై వెగటునంబోలెం జలించుచు, నీయొళవు సకియలకుం జెప్పకు మని రాచిల్కకుం బ్రియంబులు సెప్పుచు, మగ తేంటి యంటియుంటని ప్రసూనకళికపోలిక నరవిరిబాగుతోం జాలి, కప్పురంపుటనంటుల నంటు ద్రాక్షపందిరుల తెరువునం బూందేనె కాలువలు దాంటి, చెంగలువబావులు డగ్గఱి, కుంకుమనీటి కేళాకూళి యోరవట్టి, వట్టివేళ్ళ చప్పరంబులనీడ వ్రీడాభరం బీడిచికొని పోవ; నివ్విధంబున, 200

క. ఆఘనునిం బాసి, మంజీ। రాఘోషము మెఱయ నరిగె నంతఃపురికిన్
వే ఘనజఘన తళుక్కన। మేఘము నెడంబాసి చనెడుమెఱపో యనంగన్.

వల దని(చందమామతో)చెప్పుము (మేడ చంద్రుని తగులునంత యున్నత మనియు భా.)

200. పరా...కొని = వినని దానివలెనే కనంబడి. మక...మ్మునన్ = పూందేనె చుక్కలచేత దట్టమయిన పద్మముయొక్క రీతిని. అర వీడు...క్కుచున్ = ఇంచుక వీడిపోయినచీరకుచ్చెలను పైకి దోపుకొనుచు. వేనలిన్ = కొప్పును. అలవరించుచున్ = చక్కంగా సవరించుకొనుచు. కొండొక = కొంత. పాపటన్ = పాపటబొట్టును. వెన్నాడునో = వెంటం దఱుమునో. అనుగత...లపైన్ = అనుసరించి వచ్చుచున్న నెమళ్ళపైని హంసలపైని. వెగటునం బోలెన్ = కోపగించిన రీతిని. ఈయొళవు = ఈమర్మము. ప్రసూనకళిక = పూమొగ్గ. అర విరి బాగుతోన్ = సగము వికసించినపువ్వువు రీతిని. కుంకు...వట్టి = కుంకుమపూవసంతము నించిన యాతుఖానాయొక్క దరిని పట్టి. చప్పరంబుల = పందిరుల. వ్రీడా భరంబు = సిగ్గుయొక్క యతిశయము.

201. ఘనజఘన = గొప్పనితంబముగలది. మంజీర ఆఘోషము = అందెల ధ్వని.

ద్వితీయాశ్వాసాంతము.

క. ఎటువంటినేర్పరి నిశా
విటునల్లుఁడు! నడుము నిల్చి వెడసింగిణిచే
నటు చూ పిటు నిటు చూ పటుఁ,
బటురయమున నేసె నా సుభద్రార్జునులన్. 202

గీ. కోప మనువారి బెదరించి కూర్ప నేర్చుఁ,
గూడ మనువారిఁ దమి గొల్పి కూర్ప నేర్చుఁ,
గొమ్మలకు మగలకుఁ బెండ్లిఁ గూర్ప నేర్చు,
జగతి నెంతటి యుపకారి శంబరారి! 203

శా. దాక్షిణ్యాకరమూర్తి, షోడశ మహాదానాఢ్య పుణ్యక్రియా
దక్షా,, యాశ్రిత దీన రక్షణ కళా ధౌరంధరీ సత్కృపా
వీక్షా, శాశ్వతకీర్తి, వైభవ రమా భృచ్ఛ్రీళసింహాసనా
ధ్యక్షా, దుర్దమ రాట్కిరీట దళ నైకాక్షేయ కౌక్షేయకా. 204

202. నిశా విటు నల్లుఁడు = రాత్రికి ప్రభువైనచంద్రుని మేనల్లుఁడగు మన్మథుఁడు, వెడసింగిణిచేన్ = వెత్తిచెఱకువింటిచేత - [చూపి ఇటు - చూపి అటు - క్త్వార్థకారసంధులు; కొందఱు - చూపు ఇటు - చూపు అటు - అని విడఁదీసి - ఆసుభద్రను చూచుచు ఈ యర్జునుని ఈతనిం జూచుచు ఆమెను అని తాత్పర్యముగా వివరింతురు; ఆపక్షమున 'చూపు' తర్వాత 'ఉంచి' అధ్యాహార్యము. మఱికొందఱు - అర్జునుని చూపును సుభద్ర మీఁదికిని సుభద్రచూపును అర్జునునిమీఁదికిని బాణములనుగా మన్మథుఁడు ప్రయోగించెను - అని వివరింతురు.] పటు రయమునన్ = అతి వేగమున.

203. కోపము అనువారిన్ = ప్రణయకలహముచే అలిగియున్నవారిని. కూడన్ మనువారిన్ = చేరి వసించుచున్నవారిని - కూడము అనువారిన్ అని యేని భేదము. శంబరారి = మన్మథుఁడు.

204. దాక్షిణ్య = ఆశ్రితపక్షపాతమునకు - ఆకర = గనివలెనే యొప్పుచున్న - మూర్తి = ఆకృతిగలవాఁడా, షోడ...దక్షా = (కన్యాదానము మొదలుగాఁగల) పదునాఱు మహాదానములచే (ఆఢ్య =) సమృద్ధములయిన ధర్మకార్యములయందు సమర్థుఁడవైనవాఁడా, ఆశ్రిత...దీక్షా = ఆశ్రితులయొక్కయు దీనులయొక్కయు రక్షించు విద్యయొక్క భారవాహిత్వముతోఁ గూడుకొన్న శ్రేష్ఠమగు కరుణతోఁగూడిన చూపుగలవాఁడా, శాశ్వ...ర్తి = స్థిరమైన కీర్తి గలవాఁడా, వైభ...ధ్యక్షా = ఐశ్వర్య లక్ష్మిని (భృత్ =)

క. కలహారంభణ కౌతూ। హల పులకిత భుజ పరాక్రమార్జిత నానా
జలదుర్గ వనీదుర్గ। స్థలదుర్గాహార్యదుర్గ! సామ్రాజ్యనిధీ. 205

(స్రగ్విణి)

దుగ్ధవారాశి విద్యోతి కీర్తీ, సుధా
భుగ్ధురీణామనాగ్భోగవర్తీ, దయా
దృగ్ధుతాశేష ధాత్రీమరున్నిస్స్వతా,
స్నిగ్ధ సార స్వతస్సిద్ధ సారస్వతా. 206

గద్యము.

ఇది శ్రీ సూర్య ... ... ద్వితీయాశ్వాసము.

భరించుచున్న చోళరాజ్య సింహాసనమున కధిపతివైనవాఁడా, దుర్జ...యకా = అజయ్యులయిన (పా. - దుర్మద = చెడుగర్వముగల) (రాట్ =) రాజులయొక్క కిరీటములను చీల్చుటయందు ముఖ్యమైన (అక్షేయ =) భంగములేని ఖడ్గము గలవాఁడా.

205. కలహ ఆరంభణ=యుద్ధప్రారంభమందలి - కౌతూహల = సంతోషముచేత - పులకిత=గగుర్పాటు గలదైన - భుజ = బాహువుయొక్క - పరాక్రమ = శౌర్యముచేత - అర్జిత=సంపాదింపఁబడిన - నానా = సమస్తమైన - జలదుర్గ = నీటి (మున్నీటి లంక) కోటలును - వనీదుర్గ = అడవికోటలును [పా - అవనిదుర్గ = నేల మాలియ కోటలును] - స్థలదుర్గ = నేలపైనుండు గడీలును - అహార్యదుర్గ = కొండకోటలును గలవాఁడా, సామ్రాజ్య నిధీ = ఐశ్వర్యమునకు స్థానభూతుఁడా.

206. దుగ్ధ వారాశి విద్యోతి కీర్తీ = పాలసముద్రమువలె ప్రకాశించుచున్న యశస్సుగలవాఁడా, సుధాభుక్ ధురీణ అమనాక్ భోగ వర్తీ = అమృతాహారులకు (దేవతలకు) భర్త (యైనయింద్రుని)వలె అనల్పమైన భోగములందలి ప్రవర్తనగలవాఁడా, దయా దృక్ ధుత అశేష ధాత్రీమరుత్ నిస్స్వతా = కృపాదృష్టిచేత పోఁగొట్టబడిన సమస్తమైన బ్రాహ్మణులయొక్క దారిద్ర్యముగలవాఁడా, స్నిగ్ధసార = మనోహరమైన శ్రేష్ఠాంశముగలిగినట్టి - స్వతఃసిద్ధ=తనంతటతానుగానే కలిగిన - సారస్వతా = సంగీత సాహిత్య కవిత్వాది విద్యలు కలవాఁడా.

తృ తీ యా శ్వా స ము.

క. శ్రీజానకీమనోహర! పూజాంచిత హృత్పయోజ, పోష్యాఖిలది
గ్రాజ, సకలార్థిజనని ర్వ్యాజకృపా, యచ్యుతేంద్ర రఘునాథమణీ! 1

గీ. అవధరింపు కథాకర్ణనాతివేల
హర్షులైనట్టి దివ్యమహర్షులకును
దత సమస్త పురాణకథా శతాంగ
సూతుఁడై విలసిల్లెడు సూతుఁ డనియె! 2

అర్జునుని విరహతాపము.

క. ఆరీతి నంతిపురమున
నారీతిలకము సఖీజనమ్ములు గొలువన్
జేరిన పిమ్మట, మదిలోఁ
గూరిన పిమ్మట విరాళి గొని నరుఁ డుండెన్. 3

గీ. కృష్ణననుమతి రుక్మిణీ కీరవాణి
వచ్చి భోజన మిడఁ, దల వంచి, యగ్గ
లం బయిన చింత, వలసియొల్లమి నతండు
సొగటులను బోయి కసిగాటులుగ భుజించె. 4

1. శ్రీజానకీ...జ=శోభాయుక్తురాలగు సీతాదేవికి భర్త (యగు శ్రీరాములవారి) యొక్క పూజచే ఒప్పుచున్న హృదంబు కమలము గలవాఁడా. పోష్య...జ = పోషింపఁదగినవారగు సమస్త దిక్కులయందలి రాజులు గలవాఁడా, సకలా...కృపా = ఎల్ల యాచకులయందును నిష్కారణమైన దయగలవాఁడా.

3. నారీతిలకము = సుభద్ర. పిమ్మటన్ = తర్వాత. కూరిన పిమ్మటన్ = పాదుకొనిన విచారముచేత. విరాళిన్ = విరహమును.

4. రుక్మిణీ కీర వాణి=చిలుక పలుకులవంటి పలుకులుగల రుక్మిణీదేవి. అగ్గలంబు= అతిశయము. వలసి యొల్లమిన్=అక్కఱ పట్టియుఁ బట్టనట్లు. సొగటులను బోయి = బడలినవాఁడై. కసిగాటులుగన్ = సైఁపక.

గీ. మునుపు సైఁపదు సంతోషమున భుజింప,
వెనుక సైఁపదు చింతచేతను భుజింప,
బాల కడనున్నయప్పు డెడఁబాసి నపుడు
నొక్కతీ రయ్యె భరతవంశోత్తమునకు. 5

ఉ. ఎక్కడఁ జప్పు డైనఁ, దరలేక్షణ వచ్చె నటంచు లేచు; నే
దిక్కున నల్కు డైన, సుదతీమణిమాట యని యాలకించు; నే
చక్కిఁ దళుక్కు మన్న, నెలజవ్వని మైసిరి యంచుఁ జూచు; న
మ్మక్క! కిరీటి మోహసముదగ్రత నే మన వచ్చు నయ్యెడన్! 6

ఉ. చక్కెరకెంపుమోవిఁ గని సారెకుఁ జిల్క మొగంబు వేఁడఁగాఁ,
జొక్కపుఁజిల్వకప్పుజడఁ జూచి మయూరము లఱ్ఱు సాఁపఁగాఁ,
జక్కనితమ్మిపూవడుగుజాడలఁ గన్గొని రాజహంసముల్
త్రొక్కుడుపాటు చెందఁగ, వధూమణి వచ్చుట లెంచు నెమ్మదిన్. 7

గీ. మారు తమ్ముల వాఁడికి; మలయకూట
మారుతమ్ముల వేఁడికి; మట్టుమీఱు
చంద్ర కిరణమ్ములకు, శుక శారి కాళి
చంద్ర కిరణమ్ములకుఁ, జాల జలదరించు. 8

6. మై సిరి = మేని లావణ్యము. అమ్మక్క - ఆశ్చర్యద్యోతకము. మోహసముదగ్రత = వలపుయొక్క అతిశయమును.

7. చొక్కపు చిల్వకప్పు = సొగసయినపామువలె నల్లనయిన. మయూరములు= నెమళ్లు. అఱ్ఱు = మెడను. తమ్మిపూవు అడుగు జాడలన్ = తామరపూవులవంటి పాద చిహ్నములను.—ఎఱ్ఱదక్కెర పాము తామర అని భ్రమసి శుక మయూర హంసములు మోవిని జడను అడుగుజాడను తినఁగోరిన వని భా.

8. మారు...కిన్ = మన్మథుని (బాణములగు) పద్మముల తీక్ష్ణత్వమునకును, మలయ...కిన్ = గంధపుఁగొండ శృంగముయొక్క వాయువుల వేఁడిమికిని, శుక...లకున్ = చిలుకలు గోరవంకలు తుమ్మెదలు నెమళ్లు అను వీనియొక్క (అనఁగా ఇవి తనపై నొనర్చునట్టి) యుద్ధములకును - (పా - రవమ్ములకున్=ధ్వనులకు), జాల...రించున్=మిక్కిలి భయకంపమును బొందును. చల్లని మలయానిలము వేఁడి యగుట లోనగునది కాంతావిరహముచేత.

చ. విరహిణులం గలంపఁ గల వీరులు వీ రని తమ్ముఁ జేర, న
య్యురుకుచవాలుఁజూపులకు నోడుట నంకము గాఁగ మీనమున్
హరిణము, నట్లనే తమ శరాంశులు నోడెను? గాక బాలికన్
గరఁపఁగ రాదె? యేల నను గ్రాఁచెద రీమక రైణలాంఛనుల్. 9

క. ఇన్నాళ్లు సేవ చేయుచు
నున్నదియుం బోయె నేఁ డ యో కౌఁగిలి యి
మ్మన్నంతఁ, 'జదువఁ బెట్టఁగ
నున్నమతియుఁ బోయె.' నను టహహా నిజ మయ్యెన్. 10

గీ. అంతిపురమున కరుగుచో నింతి తిరిగి
యోరగాఁ జూచునపుడు శృంగారరస మ
పారముగ నుబ్బ జా లెత్తె నార దాని
చల మనోహర లోచనాంచలమ చెలమ! 11

సీ. అర్జునుండను నేనె యని తెల్పినంతనే
మిట్టి మీఁ నై పడె మెలఁతచూపు;

9. విరహిణులన్ = కాంతుల నెడఁబాసిన స్త్రీలను. వీరు = ఈమక రైణలాంఛనులు అనఁగా మదనచంద్రులు. (మకరము = మీనము = చేఁప; ఏణము = హరిణము = లేడి; లాంఛనము = అంకము = గురుతు.) తమ్మున్ = మదనచంద్రులను. చేరన్-చేరినట్టివి మీనహరిణములు. ఉరుకుచ=గొప్ప స్తనములుకలదైన సుభద్రయొక్క - వాలుఁజూపులకున్ = వాలికగలచూపులకు. శర అంశులున్ = (మదన)బాణములు (చంద్ర) కిరణములు సైతము. బాలికన్ = సుభద్రను. కరఁపఁగరాదె = కరఁగింపరాదా.

తా.—మీనంబును హరిణంబును సుభద్ర నేత్రములకు ఓడిపోయి ఆపగ తీర్చుకొనఁగోరినవై, వీరు విరహిణులను నొంపఁగలవీరులు గదా యని, మీనము మదనుని, హరిణము చంద్రుని, అంకరూపమున ఆశ్రయించినవి గదా; అవి యోడిపోయినట్లే మదనుని బాణములును చంద్రుని కిరణములును సయితము ఆబాలిక చూపులకు ఓడిపోయినవా యేమి? కాకున్న ఈమదనచంద్రులు ఆబాలికను కరఁపరాదా, న న్నేల క్రాఁచెదరు?

11. శృంగారరసము = శృంగారరసమనెడు జలము. ఉబ్బన్ = పై కుబుకఁగా. దాని లోచన అంచలము = సుభద్రయొక్క కంటి కొనయే (అనఁగా - కంటికొన యనెడు) - చెలమ = కూపకము. జాలు ఎత్తెన్ = ఏఱుగా ప్రవహించెను.

గాంధర్వమునఁ బెండ్లి గమ్మనునంతనే
    పచ్చకప్పుర మాయె భామపలుకు;
బలిమిమైఁ బట్టంగఁ దలకొనునంతనే
    యొకబండికల్ల య్యె నువిదపిలుకుము;
సొలపుఁబయ్యెదఁ దేటి చూతు నన్నంతనే
    పచ్చపూసాయెఁ బో పడఁతియారు;
గీ. పేరు వివరించి నే నేల బేల నైతి!
    కోరి కెలఁగించి నే నేల గోల నైతి!
బలిమిఁ బైఁబడి నే నేల బయటఁ బడితి!
    బత్తి గనిపించి నే నేల పలుచ నైతి! 12
సీ. తెలిపు కస్తురిచుక్క దీర్చి వచ్చినటెక్కు
    గీలునామమునాఁటి తీరుఁ గేరుఁ,
దవ్వంగి వలిపెంబుఁ దాల్చి వచ్చినరీతి
    వన్నె గట్టిననాఁటి చెన్నుఁ దన్నుఁ;
వాల్గంటి కీల్గంటు వైచి వచ్చినచెల్వు
    జడ యల్లుకొనునాఁటి సొరు జొరుప;
నొయ్యారి మెఱుఁగు సొమ్మూని వచ్చిన నీటు
    మణిభూష లిడునాఁటి మట్టుఁ ద్రొక్కు;

12. (౧) మిట్టిమీఁదై పడెన్ = మిడిసిపడెను - తెలుకుచేఁపవలె నుండె నని భా, (౨) పచ్చకప్పుర మాయెన్ = అపురూప మాయెను - పచ్చకర్పూరపుఁబలుకులవలె హృద్యముగా నుండు నని భా. (౩) ఒక బండికల్లు అయ్యెన్ = అలవికానిది యాయెను - బండికల్లువోలె నుండు నని భా. (౪) పచ్చపూస ఆయెన్ = కనుపడని దాయెను - పచ్చపూసల చేరువలె నుండె నని భా.

బేలన్ = గోలన్ = మూఢుఁడను. బత్తి = అనురక్తిని. పలుచన ఐతిన్ = లాఘవము నొందితిని.

13. కేరున్ = తిరస్కరించును. వలిపెంబు = తెల్లనిసన్నవస్త్రము. వన్నె = రంగులవస్త్రము, కీల్గంటు = ప్రేలుసిగ. సొరున్ = సాగకును. జొరున్ = కొట్టును.

గీ. నాతి రాయంచగుమిఁ గూడి నడచుమురువు
చెలులు గొలువంగఁ జనునాఁటి సొలపు నలఁపుఁ,
జక్కఁదనముల ప్రోవైన చంద్రముఖికి
నిచ్చలపురూపు లెస్సైన నింపు నింపు. 13

ఉ. మిక్కిలి తేటచూడ మిఱుమిట్లు గొల్పుఁ; జరించునప్పు డ
మ్మక్క! తళుక్కనన్ మెఱసిన ట్లగు; నే మన వచ్చు! నద్దిరా!
'నొక్కపుఁబైఁడిబొమ్మ' యనుచుం జను లాడిన నాడి; రింతెకా
కెక్కుడిదోయి పో యలమృగేక్షణ మేనికి నక్కడానికిన్? 14

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొన చేసినఁ జేయఁగ నిమ్ము; పై ధ్వజం
బెత్తిన నెత్త నిమ్ము, వచియించెదఁ గల్గినమాట గట్టిగా;
న త్తరళాయతేక్షణ కటాక్ష విలాస రస ప్రవాహముల్
కుత్తుకబంటి తామరలకున్ దలమున్కలు గండుమీలకున్. 15

మెఱుఁగు = మెఱుఁగుబంగారపు. మట్టున్ = విధమును. నిచ్చలపు రూపు = స్వభావసిద్ధమయిన రూపము. నింపు = సమృద్ధిని. నింపున్ = నిండించును.

14. మిఱుమిట్లు గొల్పుటయు తళుక్కన మెఱయుటయు బంగారమున లేనివై సుభద్రయందును, మెఱపునందును కలవిశేషములు. దోయి = సామ్యము. క డానికిన్ = మేల్మి బంగారమునకు. సుభద్రదేహము మేల్మి బంగారము నతిశయించి మెఱపువలె ప్రకాశించుచున్నది అని భా.

15. చిత్తజుఁడు = మన్మథుఁడు. అల్గి - అల్గుట ఉత్తరార్ధమున చెప్పఁబోవు మాటకు - అనఁగా సుభద్రాకటాక్షములు అతని బాణధ్వజము లగు పద్మమత్స్యములకన్న అత్యంతోత్కృష్టము లని చెప్పినందులకు. తూపు = బాణమును. (తామరను) మొనచేసినన్ = గురిపెట్టినను. ధ్వజం బెత్తుట = యుద్ధమునకు తరలుట - మత్స్యధ్వజమును ఎత్తుటయు - మన్మథుఁడు పద్మబాణమును మీనకేతనమును గలవాఁ డని ప్రసిద్ధము. అత్త...ణ = చంచలములును విశాలములును అయినకన్నులుగల యా సుభద్రయొక్క - కటా...ముల్ = క్రేఁగంటిచూపులయొక్క శృంగారరసమను జలప్రవాహములు, కుత్తు...కున్ = పద్మములకు కంఠప్రమాణమై యూపిరి సలుపనీయనివి అని అర్థము - తామరల కొంతయుదకమైనను కంఠమువఱకే యుండును గనుక కంఠప్రమాణ మని భావము. — తల...కున్ = గండుఁజేఁపలకు ప్రాణహరణము చేయునవి అని అర్థము - చేఁపలు నీటిలో మునిఁగి

క. అని తాల్మిఁ బాయుఁ; 'బేలను
నని యెప్పటివలెనె తిరిగి యరుదేర డొకో?'
యని యాస సేయు; 'వచ్చిన,
నన్నృతోదరి నింక విడువ.' నని తలపోయున్. 16

సీ. విరహాగ్ని కోర్వక విధి దూఱుకొనెను తాఁ
దపసివేసం బేల తాల్చినాఁడు?
కడలేని సెకలఁ గందెడుఘనోదయవేళఁ
దెలిసియుఁ దా నేల వలచినాఁడు?
శుకశారికార్భటులకుఁ దల్లడిలెను తా
నుపవనంబున నేల యుండినాఁడు?
కరగతస్వము ఫ్రావు కరణిఁ జింతిలెను తా
వెలఁది నేటికిఁ బట్టి విడిచినాఁడు?

గీ. నేర్తములె యెంచెద మటన్న, నేరి కైనఁ
గలవు పరికించి చూడ; నందులకు నేమి?
యంగసాంగత్యపారవశ్యమునఁ గాక,
యెఱిఁగి యుండిన నతఁడు చే యేల విడుచు? 17

గీ. ఉనికి శృంగారవన మఁట, యొంటిఁ దగిలె
నఁట, విరహి యఁట, యెంత సేయఁడు కిరీటి

యుండునని తనలో తలఁచు మంచివేయున అని భా.— సుభద్ర చైత్రవిలాసము పద్మ... [illegible] తిరస్కరించుచున్న దనుట.

16. తాల్మి = ధైర్యమును. అన్నృత ఉదరి = కల్లయయిన కడుపుగలదానిని - మిక్కిలి సన్నపాటినడుము కలదాని ననుట.

17. విధిన్ = దైవమును. దూఱు = నిందించు. తాన్ = అర్జునుఁడు. తపసి = యతి. కందెడు = తపించెడు. ఘన ఉదయ వేళన్ = తొలకరిమబ్బులు కలుగుచుండు కాలమున (ఇతరకాలములకన్న మేఘోదయకాలము ఎక్కువ విరహోద్దీపకము). కరగతస్వము = చేతనున్న లిబ్బి. అంగ... మునన్ = (సుభద్రయొక్క) అవయవస్పర్శవలని [illegible]చేతఁ గానియెడల. చే = సుభద్రచేతిని.

నసమశరుఁ డింకఁ? దనవైరి యగులలాట
లోచనునిఁ గెల్చు నని దయఁ గాచె గాక. 18

సుభద్ర వలవంతం గూరుట.

క. ఇటు లాతఁ డుండఁగా, న
క్కుటిలాలక యంత నచటఁ గుసుమశరార్తిన్
బెటిలి పడి, పాన్పుపై న
ట్టిటు వడి, దనలోనఁ దాన యేకాంతమునన్,— 19

క. ఏఁ గోరినచెలువుఁడె నను
దాఁ గావలె నంచు వచ్చి దగ్గఱి వేడం,
గౌఁగిలి యీ కిటు వచ్చితి,
నేఁ గా దని పెనఁగి; యెంత యవివేక మయో! 20

ఉ. దిగ్గున లేచి నన్నతఁ డతిప్రమదంబునఁ జందమామతా
నిగ్గుటరంగుమీఁదికయి నెమ్మిఁ గరాబ్జము వట్టి యీడ్చినన్,
బిగ్గఁ గవుంగిలించి సుఖ నీరధిఁ దేలఁగ నీక, నా కయో!
సిగ్గనుపేర వెంటఁబడఁ జెల్లు నెకో ప్రతిబంధ మయ్యెడన్! 21

క. తొల్లిటివలె సేవకుఁ బోఁ
జెల్లునె;. మావారు పెండ్లి చేసెద రిదిగో

18. అర్జునుఁడు శృంగారవనమం దుండుట ఒంటిగాఁ డగుట విరహాముపాలై యుండుట - ఇవి అర్జునునికి ప్రతికూలములు, మదనుని కనుకూలములు. అసమశరుఁడు = బేసి యలుగులవాఁ డగు మదనుఁడు. లలాటలోచనునిన్ = శివుని. అర్జునుఁడు మాయాకిరాతుని శివుని ఓర్చిన కథను ఇట ననుసంధింపవలయును.

19. కుసుమశర ఆర్తిన్ = మదన వ్యథచేత.

21. దిగ్గునన్ = గుబాలున. అతిప్రమదంబునన్ = మిక్కిలి సంతోషము చేతను. చంద...కయి = చంద్రకాంత మణినిర్మితమైన కాంతిగలవేదికమీఁదికి. నెమ్మిన్ = మక్కువచేత. సుఖ నీరధిన్ = సుఖ మనుసముద్రములో (సముద్రమునంతటిసుఖములో నమట). ప్రతిబంధము = ప్రతిబంధకర్మము.

22. ఎల్లి = రేపటిదినము. వైకొన్నన్ = అంగీకరించినయెడల. ఎల్లిదము =

నెల్లి దము కంచుఁ బలికితి?
నెల్లిద మగుఁ గాదె తిరిగి యేఁ బైకొన్నన్? 22

సీ. ననుఁ దా వలచి పడ్డ నలఁకువల్ దీఱంగఁ
గైసేయ నెన్నఁడు గలుగునొక్కొ?
పెనఁగి చే విడిపించుకొనిన నేరమి పోవఁ
గెలన నెన్నఁడు నిల్వఁ గలుగునొక్కొ?
ప్రియము మెఱుంగక యడ్డపెట్టిన దుడుకు వోఁ
గల్యాణ మెన్నఁడు గలుగునొక్కొ?
మోహతాపము దీఱ మోవిచక్కెరపాన
కమున నెన్నఁడుఁ దేల్పఁ గలుగునొక్కొ?
గీ. యొంటి శృంగారవనములో నునిచి వచ్చి
నట్టినెంజిలి యెల్లఁ బో నాన్నపాల
తిలకుఁ జేర్పంగ నెన్నఁడు గలుగునొక్కొ
యామె గవిసిన కుచకుంభ సీమయందు? 23

క. అని యెంచరానికోర్కులు
మనమునఁ దలపోయు, భావమగ్నతచేతం
గను మూయుఁ, గలసినటుల గల
గని సంతస మందుఁ, దెలిసి కళవళ మందున్. 24

సీ. ఉదయాద్రియెరగలి నొరసి మీఁద వెలుంగు
జలజారి వేఁడివెన్నెలలు గాయ,

చులకన (అవమానము).

23. నలఁకువల్ = శ్రమలు. కైసేయుట = అలంకరించుట. కెలనన్ = చెంతను. అడ్డపెట్టిన = ఆటంకముచేసిన - దుడుకు = దౌష్ట్యము. కల్యాణము = వివాహము.

24. భావ...తన్ = భావ మతనియందు మునిఁగియుండుటచేత. కలసినటు = ఇరువురు ఏకమైనట్లు. కళవళము అందున్ = విచారపడును.

25. (౧) ఎరగలిన్ ఒరసి = కార్చిచ్చుతోఁ గలిసి. జలజారి = చంద్రుఁడు.

హరుకంటిసెగ కోర్చి యాటితేటినమారుఁ
　　డలరుఁ జిచ్చులవాఁడి ములుకు లేయఁ;
బాముకోటులతోడ సాము చేసినగాడ్పు
　　విసపువిత్తై సోఁకి వెగటు సూపఁ,
గ్రౌంచాచలము పోటుగంటి దూటినరాజ
　　హంసముల్ వడి హాళాహళులు సేయ,
గీ. వేగునంతకు వలవంత వేఁగు నంత
　　నంతిపురమునఁ బ్రమదవనాంతరమునఁ
గృష్ణ కృష్ణా యటంచు నా కీరవాణి,
　　రామ రామా యటంచు నా రాజసుతుఁడు. 25

(౨) హరు = రుద్రునియొక్క. ఆటితేటినమారుఁడు=గడిదేటినమన్మథుఁడు. అలరు... యన్ = పువ్వులనెడు అగ్నిమయములయిన పదునుగలబాణములను వేయుచుండఁగా. (౪) క్రౌంచ అచలము పోటుగంటిన్ = క్రౌంచ పర్వతపు గాయముగుండ. హాళాహళులు = దొమ్మి. [ఎరగలి, సెగ, కోఁటలు, గంటియు హింసాకరములు. ఒకరిని బాధించుటకై తాము అత్యంతబాధ నొందిన చంద్ర మదన మలయానిల రాజహంసములు క్రూరత వహించి వ్యథ పెట్టఁగా నని భా. కొండలయందు దావాగ్ని యుండుట, ముక్కంటికంటిమంటచే మదనుఁ డీల్గుట, శరదృతువున హంసలు మానససరోవరమునుండి క్రౌంచరంధ్రముగుండ దూటి వచ్చుట, పాము గాలిని మేయుటయు ఇట ననుసంధేయములు.]

అంతన్ = అంతటను, వేగునంతకున్ = తెల్లవాఱువఱకును,— ఆకీరవాణి = చిలుకపలుకులుగలదైన సుభద్ర, అంతిపురమునన్, *కృష్ణకృష్ణా = శ్రీకృష్ణా శ్రీకృష్ణా (అర్జునుఁడా అర్జునుఁడా అని శ్లేష), అటంచున్ = అని స్మరించుచు, వేఁగున్=పరితపించును; ఆరాజసుతుఁడున్, ప్రమదవనాంతరమునన్ = కేళీవనియందు, † రామ రామా=శ్రీరామా శ్రీరామా (ఓరమణీ ఓరమణీ అని శ్లేష), అటంచున్,—వేఁగున్; ఇరువురును హరిస్మరణవ్యాజమున నొండొరులం దలపోయుచుండి రనుట. [తతః ప్రవిశతి రాజావిదూషకశ్చ అనువిధంబున భిన్నవాక్యములనుగా గ్రహించి 'వేఁగున్' అను నేకవచన ప్రయోగము నిర్వహింపవలయును.]

---

* 'అర్జునః ఫల్గునః పార్థః కిరీటీ శ్వేతవాహనః।బీభత్సో విజయః కృష్ణః సవ్యసాచీ ధనఞ్జయః'.
† 'సున్దరీ రమణీ రామా.' అమరః.

క. చెలులు ప్రసంగవశంబున
నలరెం గడు విజయభవన మనినన్, నవలా
తెలియ వినున్, గలయఁ గనున్,
బలుమఱు బాగా గిరీటిపచ్చ లటన్నన్. 26

క. మనమున నున్నది మొగమునఁ
గనిపించుం గాన, గట్టిగా మదిలో న
ర్జునభావ మునికి, నపు డ
ర్జునభావము మొగమునందు సుదతికి నిల్చెన్. 27

వదినెలు సుభద్రను గుట్టెఱిఁగి మేలము లాడుట.

సీ. 'పులకించె మే నేమి తలఁచుకొంటివె?' యంచు
మేలంబు పచరించె మిత్రవింద,
'యిన్నాళ్లవలె మన సిచ్చి మాటాడవే,
యొందుఁ దృష్టి?' యని కాళింది తెగడెఁ,
'జెలి పెండ్లికత సెప్పఁ జెవి యొగ్గి విన వేమి?'
కలదులే యని గేలి సలిపె భద్ర,
'వలపువాసన మించెఁ గలికి నీమొగ;' మంచు,
ద్రస్తరి నెఱపె సుదంత కొంత,
గీ. జాంబవతి నవ్వె, లక్షణ పరస మాడె,
నే లగడు చేసెదరు ముద్దరాలి ననుచుఁ
బలికె రుక్మిణి, సత్యక న్గిలిపె, నపుడు
చిన్నిమఱఁదలి మోహంపుఁజిన్నె లెఱిఁగి. 28

26. విజయభవనము=విజయముతోఁ గూడుకొనిన గృహము. నవలా=సుభద్ర. కిరీటి పచ్చలు = మరకత మణులు.— విజయనామమును కిరీటినామమును అర్జునునకుఁ గలవు గనుక ఆ పేర్లు వినఁబడినందువ భ్రమ చెంది వినును జూచును అని అర్థము.

27. అర్జునభావము = (1) అర్జునధ్యానము (2) తెల్లఁదనము. సుదతికిన్ = (శోభనదంతములు గలదానికి) సుభద్రకు.—విరహపాండిమ మొగమునఁ దోఁచెనని భా.

28. మేలంబు పచరించెన్ = పరిహాసము చేసెను. తెగడెన్ = ఆక్షేపించెను.

క. "అంగన, యిన్నాళ్లును ముని
చెంగటికిం బాటిపాటి సేవలు గావిం
పంగాఁ బోదువు; నేఁ డటు
తొంగియుఁ జూడ వతఁ డేమి దోసము సేసెన్? 29

ఉ. అక్కల, చూడ వేటి కల యచ్చికబుచ్చిక సేయునంచలం?
జెక్కలి గొట్టె దేమిటికిఁ జేరఁగ వచ్చినముద్దుఁజిల్కలన్?
ముక్కు మొగంబుఁ జూడ కటు ముట్టను బో ప్మనె దేల బోట్లి? నో
చక్కరబొమ్మ, నీవెగటు జాడలు సూచిన వింత లయ్యెడున్. 30

ఉ. ఎవ్వనిఁ జూచి మేలుపడితే యరవిందదళాక్షి? నీమనం
బెవ్వఁడు సొచ్చెఁ? జెప్పఁగదవే మదకోకిలవాణి. నిన్న నేఁ
డెవ్వనిచెల్వు నీయెదుట సన్నుఁబడెన్ వినతాంగి? నేన కా
కెవ్వరు నీకుఁ బ్రాణపద? మేటికి దాఁచెదవే తలోదరి? 31

ఉ. బాలసమీరణంబు పయిపాటునఁ నించుక సోఁకినన్ గడుం
దూలుచు నుండుఁ గా; నల వినోదపు నుద్దుల ముద్దుఁజిల్క పై
వ్రాలినఁ గందుఁ గేలు; త్రుప్పవంటిది నీ నును మే; ని దేగతిం
దాళునొకో విరాగశిఖ దా నెదలోఁ దరికోఁ దలోదరి!" 32

వలపు వాసనఁ పరిమళసంబంధము (పురుషుని మోహించిన భావము అని గూఢభావము.) త్రస్తరి = పరిహాసము. కన్ గిలిపెన్ = కన్ను గీఁటెను.

30. అల...లన్ = మిక్కలి మాలిమి చేయుచుండెడి యా హంసములను. బోట్లన్ = చెలులను.

31. మేలుపడితే = మోహించితివే. వినత అంగి = (స్తనభారముచే ఇంచుక) వంగిన మేనుగలదానా. ప్రాణపదము = ప్రాణస్థానము - ప్రాణమువంటి ప్రియసఖి యనుట. తలోదరీ = అరచేతివలె పలుచనైన కడుపుగలదానా.

32. బాలసమీరణంబు = పిల్లతెమ్మెర. పయిపాటునన్ = పైపైని. ఇంచుక = కొంచెముగా - దేహముపైనేగాని ఎదలోనికిం బాదనుట. గాను = నడుము. వినోదపు ముద్దుల = వింతమాటలు నేర్చిన. విరాగ శిఖి = విరహాగ్ని చిచ్చు. దాన్, ఎదలోన్, దరికోన్ = ప్రజ్వరిల్లుచుండఁగా. ఇది...నొకో = ఈదేహ మేరీతిని ఓర్చునో.

క. అని వారికి వా రందఱు
మనమునఁ దోఁచినటు లాడు మచ్చికమాటల్
విని సిగ్గున నయ్యేలజ
వ్వని యూరకయున్న; నపుడు వారలలోనన్, 33

ఉ. "లెంకఁగ నేలుకోఁగలదు లే మగనిం దరితీపు చేసి, మీ
నాంకునిపాద మాన; మన మాదట వేఁడిన మాఱు వల్కఁగాఁ
గొంకెడు నంచు మీ రిపుడు గో లని చూడకురమ్మ; నేర్పుఁ బో
చంకలబిడ్డ లూడిపడ సారసలోచన మాట లాడఁగన్. 34

గీ. క్రాఁగి యున్నది మిగుల నంగంబు నూడఁ,
గలవరించుచునున్నది' కలదొ యేమొ
సోఁకు? డల్లసన్న్యాసికే చూపవలయు
భామ." నని పల్కె నా సత్యభామ నగుచు. 35

క. 'ఈలీల నుండి, మన మిటు
మేలము లాడంగ నేమి మిడిమేలమొకో?' యం
చాలో సత్య సుభద్ర హి
తాళుల కిసుమంత యారహస్యము దెలిపెన్. 36

34. సారసలోచన = పద్మములవంటి నేత్రములుగల యీసుభద్ర. తరితీపు = ఉపేక్ష (అపేక్ష యుండె). లెంకఁగన్ = దాసునిఁగా. మీనాంకుని = మన్మథుని. ఆన=తోడు. ఆదటన్ = ప్రేమతో. కొంకెడున్ = జంకుచున్నది. గోల అని చూడక రమ్మ = తెలియని దని తలంపకుఁడు.

35. కలదో యేమొ సోఁకుడు = దయ్యమేమైన సోఁకినదేమో (అర్జునుని స్పర్శ యేమైన తగిలిన దేమో అని భా.) భామను = ఈసుందరిని.

36. ఈలీలన్=ఈయాటలో - ఇట్లు అశ్రద్ధగా అనియు - (ఈలన్ ఈలన్ = ఈలీలన్=ఒక్కొక్క సిగ్గువందును - అనఁగా సుభద్ర సిగ్గుపడినందుల కెల్ల - అనియు), మేలము లాడంగన్ = మేళముగట్టి నటనసేయుచున్నయెడల-వేడిగము లాడుచుండిన యెడల అనియు, ఏమి మిడిమేలమొ = ఏమి యుపద్రవము సంభవించునో అనఁగా అంత్యావస్థ సంభవించునేమో,...,ఆలోన్ = ఆసమయమున, సత్య = సత్యభామ, సుభద్ర=సుభద్రయొక్క - హిత ఆళులకున్ = ఆప్తసఖులకు, ఇసుమంత=కొంచెము, ఆరహస్యము = సుభద్రార్జునుల గూఢచర్యము,...

శిశిరోపచారములు.

క. గుసగుసలఁ బోయి, వలపుల
కిసమస లని తెలిసి రసికకిసలయపాణుల్
బిస కిసల కుసుమ విసరము
వెస మసలక తెచ్చి, శిశిర విధి లాలస లై, 37

శా. పన్నీటన్ జలకంబు లార్చి, చలువల్ పైఁ గట్టఁగా నిచ్చి, మే
నన్ నిండారఁగఁ జందనం బలఁది, విన్నాణంబుగాఁ గప్పురా
నన్ నామం బిడి, క్రొమ్ముడిన్ విరులదండల్ నించి, హారావళుల్
చన్నుంగ్రేవులఁ దార్చి, తప్పుడు చెలుల్ చంద్రాస్యకున్ నేర్పునన్.

సీ. బోటి మధువ్రతంబులకు దండము పెట్టె
మకరంద మధరబింబమునఁ జిల్కెఁ;
జెలి గంధవహునకు కంజలి చేసి నెత్తావి
పుష్పగుత్తు లురోజముల నమర్చె;

37. రసిక...ణుల్ = సరసురాండ్రును చిగురువంటి చేతులుగలవారును అయిన యాచెలికత్తెలు, గుస...యి = ఒకరితో నొకరు రహస్యము లాడుకొని, వలపుల...లు = ఇవి మోహమువలని వికారములు,..., బిస...ము = తామరతూండ్లయొక్కయు చిగురుటాకులయొక్కయు పుష్పములయొక్కయు సమూహమును, వెసన్=త్వరగా. మసలక=విలంబము చేయక,..., శిశిర...లై= శైత్యోపచారములు చేయుటయం దాసక్తి కలవారై.

38. శైత్యోపచారవివరము:—జలకంబులు ఆర్చి = స్నానము చేయించి. విన్నాణంబుగాన్ = నేర్పుగా. క్రొమ్ముడిన్ = కీలుగంటునందు. హార ఆవళుల్ = ముత్యాల పేరుల పేటలను. క్రేవులన్ = శిఖరములయందు [పా.- క్రేవలన్ = ప్రక్కలందు.] తార్చిరి = కదియించిరి.

39. (౧) బోటి = ఒకానొక చెలికత్తె. మధువ్రతంబులకున్ = తేనెటీంగలకు (తుమ్మెదలకు). మకరందము = పూదేనెను. అధరబింబమునన్ =(సుధద్రయొక్క) దొండపండువంటి పెదవియందు. (౨) గంధవహునకున్ = వలపు మోపరికి(మలయవాయువునకు).

* 'కప్పురం । పున్నామం బిడి, క్రొమ్ముడిన్ విరినరంబుల్ నించి' అనుపాఠంబున 'కప్పురంబున్నామం' టనుచో పరుపసరళములకు ముందు విహిత మయిన గుగాగమము స్థిరమునకు ముందు పెట్టఁబడియున్నది.

నాళి బిసాహారపాళికిఁ బ్రణమిల్లి
నవమృణాలములు బాహువులఁ గూర్చి;
సకి కెందలిరుదిండులకు వందన మొనర్చి
చిగురుటాకులు పాదయుగళిఁ జేర్చి;
గీ. సరగ నిటు లందఱును మీప్రసాద మనుచుఁ,
బంచసాయక దేవతాబలము నెల్ల
వేడికొని, తగునట్లు గావించి రఘుకు
చంచలాక్షికి శిశిరోపచారవిధులు. 39

గీ. కలయఁ బన్నీరు చిలికి, శ్రీగంధ మలఁది,
విరులు పైఁ దార్చి, నవ డొప్పెఁ దరుణి, మేటి
మగని నరు గెల్వ వలరాచ మాసటీఁడు
పూజ సేసిన యగ్గజరాజ మనఁగ. 40

ఉ. అంగనగుబ్బచన్నుఁగవ టందపు మేలిపసిండికుండలం
బొంగఁ దోడంగెఁ జొబ్బిలఁగఁ బూసినగంధము తాపవహ్ని, 'సం

ఉరోజములకా = స్తనములందు. (3) ఆళి = మతియొక చెలి. బిస ఆహార పాళికిన్ = తామరతూండ్లు బోనముగాఁగలహంసల గుంపునకు. నవ మృణాళములు = క్రొత్త (అప్పుడే కోసిన లేఁత) తామరతూఁడ్లను. (౪) కెందలిరుదిండులకున్ = ఎఱ్ఱనిచిగుళ్లను దిను కోకిలలకు. పాద యుగళిన్ = అడుగు దోయియందు.

సరగన్ = వడిగా. మీప్రసాదము అనుచున్ = (ఆమకరందాదికమును మధువ్రతాదులయొక్క) (భక్తుల కీయఁబడు) భుక్తశేషము అని పలుకుచు - (మీయొక్క ప్రసాదమును అనఁగా అనుగ్రహమును మా చెలిపై నెఱపి దాని ప్రాణములను గైకొనక కావుఁడు అనుచు - అనియు). పంచ...మున్ = (అయిదు బాణములవాఁడయిన) మదనదేవుని యొక్క పరివారమును. తగునట్లు = ఉపచారవస్తువులకును ఉపచరితావయవములకును సామ్యము శోభిల్లు నట్లుగా.

40. కలయన్ = ఒడలనంతటను. అలఁది = (కుచాదులకు) పూసి. మేటిమగనిన్ = గొప్పశూరుని. వలరాచ మాసటీఁడు = మన్మథుఁ డను వీరుఁడు.— గజపూజయందును ఒడలెల్లం దడియ పన్నీరు చల్లి కుంభస్థలాదులకు గంధము పూసి పూమాలలను వైతురు.

41. అంగన = సుభద్రయొక్క. చన్ = చన్నులనెడి. కుండలన్ = కుండలయందు. జొబ్బిలఁగన్ = చిక్కనిపదనుగా. తాపవహ్నిన్ = మదనతాపము చేసినిప్పుచేత. సంపంగి

పంగి కటారి వీరునకుఁ బాలును బియ్యము లేని పొంగలో
పొంగలి!' యంచు నయ్యలరుఁబోఁడులు సారెకు గేలి సేయఁగన్. 41

(పంచచామరము.)

మెఱుంగుఁబోఁడి కిట్లు చల్వ మేర మీఱఁ జేసినం,
గుఱంగటన్ నిలంగ రాక కూర్మి వెచ్చ హెచ్చఁగాఁ,
దుఱంగలించుచింతతోడ దూఱి పల్కె రంత వే
మఱున్ మరున్ మరున్మృగాంక మత్తకోకిలాదులన్. — 42

మదనోపాలంభము.

క. సిరివింటివాఁడవు గదా,
శరణాగతు లైనపాంథజనులను రక్షిం
తురు గా, కిటుల నుపేక్షిం
తురె, పైకము గూడఁబెట్టఁ దొడఁగుచు, మదనా? 43

క. అలరువిలుకాఁడ; వమృతము
చిలికెడునెల యేల? సామిచేఁ గాదె వియో

కటారి వీరునకున్ = మన్మథునికి (మృతిచెందియు ప్రభావము నగపఱుచువాఁడు వీరుఁ డని లోకవాదము.) పాలు...చున్—అట్టిపొంగలి యని యాగందపుఁబోంగును పలికి రని భా.

42. మెఱుంగుఁబోఁడికిన్ = మెఱపుఁదీఁగవంటి శరీరముగల సుభద్రకు. మేర మీఱన్ = అతి విస్తారముగా. కుఱంగటన్ = ఆమెసమీపమున. నిలంగరాక = నిలువ శక్యముగాని యట్లుగా. కూర్మివెచ్చ = వలపు వేఁడి. తుఱంగలించు = ఉత్కటమగు చున్న. దూఱి = నిందించి. వేమఱున్ = పలుమాఱు. మరున్ = మన్మథుని. మరుత్ = మలయమారుతుని - మృగాంక = చంద్రుని - మత్తకోకిలాదులన్ = మదించిన కోయిల మొదలగువానిని (ఆదిశబ్దముచే భృంగ శుక శారికాదులను గ్రహింప వలయును).

43. సిరివి ఇంటివాఁడవు = సంపద్విజృంభణకల యింటివాఁడవు - సిరి వింటివాఁడవు = పూవిలుగలవాఁడవు అని భా. శరణ...లను = నీ యింటికివచ్చిన మార్గస్థులను(అతిథులను) - శరణఁజొచ్చిన విరహుల నని భా. రక్షింతురు గాక =(ఆతిథ్య మొసంగి) పోషింతురు గాని - ప్రాణదానము సేయుదురు గాని అనియు. పైకము = ధనమును - పికసమూహము ననియు.

44 అలరు విలుకాఁడవు = ఒప్పుచున్న విలువిద్యగలవాఁడవు - పూవిల్లు గల

గుల నేఁచఁగ? విం డ్లమ్ములు
గలవారికిఁ దోడు చల్లకడవలవారే? 44

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనివాఁడవు గాన, నీ కె నా
చక్కనివారిఁ జంద్రుని వసంతునిఁ గూరుచుకొంటి; వంద మాఁ,
జక్కరవింటిరాజ. యొకసక్కెమ దే మని కూర్చుకొంటి వ
మ్మక్క! యరూపకం బయిన యా యెలతెమ్మెర నాలిబూతముల్! 45

గీ. రమకు నట్టింటిపగవాఁడు కమలవైరి;
కంసుఁ బోలిన యుగ్రశేఖరుఁడు వాఁడు;
మేనమామ మని చూడకు, మాను చెలిమి;
యకట పై వచ్చు టెఱుఁగవే హరికుమార? 46

వాఁడవు అనియు. అమృతము చిలికెడు = అమృతమును చల్లుచుండెడు - పెరుఁగును ద్రచ్చుచుండెడి అనియు. నెల=చంద్రుఁడు. సామిచేన్ = దేవరవారిచేత. వియోగులన్ ఏఁచఁగన్ = విరహులను బాధించుటకు. విండ్లు...వారికిన్=ధనుర్బాణములు చేత నున్న వారికి. తోడు = సాయము. చల్ల కడవల వారే = మజ్జిగ కడవలు పట్టుకొని వచ్చెడి వారా – చంద్రుఁడు అమృతము చిలుకుటచే మజ్జిగ కడవవాఁడుగా చెప్పఁబడినాఁడు.

45. నీకుఁ ఎన జో = నీకు సమానమైనట్టి. అందము జోక్ = ఆపని సరి గానే యున్నది. ఎకసక్కెము = హాస్యాస్పదముగా - ఏకసఖ్యముగా అనియు. అమ్మక్క = ఆశ్చర్యము. అరూపకంబు=రూపములేని - కురూపముగలది అనియు. ఎల...ముల్ = లేఁతవాయు వను నాలిముచ్చు పిశాచమును - లేఁతదియు మందమును పంచభూతములలో నొకటియు నగు గాలిని అనియు.

46. కమలవైరి=పద్మశత్రువైన చంద్రుఁడు, రమకున్ = లక్ష్మీదేవికి, నట్టింటిపగవాఁడు = నడియింటనున్న శత్రువు - లక్ష్మికి ఇల్లు అగు కమలమునకు శత్రు వని భా. కంసు...డు = కంసునివలెనే అతికఠినాత్ముఁడు - ఉగ్రునకు అనఁగా శివునికి శిరోభూషణము మని భా. హరి కుమార=కృష్ణపుత్త్రుఁడ వైన మన్మథా. పైన్ వచ్చుట=నీకు అపాయము చేయం గడంగు నని– ఆకాశమున పైగా పోవుచుండు నని భా.— లక్ష్మికి మదనుఁడు పుత్త్రుఁడు, చంద్రుఁడు అన్న; కంసుఁడు మేనల్లుఁ డగు శ్రీకృష్ణునికి హానిసేయం గడంగినవాఁడు;—కంసునివలె చంద్రుఁడును ఉగ్రశేఖరుఁడును నీకు మేనమామయు కాన వీనివలన నీకు అపాయము తప్ప దని భా.

మలయానిలోపాలంభము.

క. తరుణీమయితావియూసునఁ
బురికొల్పెదు నిన్ను గంధవుంగొండ యఁటుల్,
పురికొల్పెనె తానుం దా
మరకొలఁకుల రమయు మలయమరుదంకురమా? 47

క. తెమ్మెర నీ కెం తెమ్మెర!
కమ్మనివిలుకాని దొరవు క మ్మని, నెలఁ బై
ర మ్మని, యళి పిక శుక నిక
ర మ్మని గా నిలిపి, ముందరగ వచ్చితివా? 48

(పంచచామరము.)

జోహారు మీకుఁ జల్లగాఁగఁ జూడుఁ డోసమీర కం
జహారులార మంటమారి శంబరారిఁ గూడి యీ

47. మలయ మరుత్ అంకురమా = ఓ గంధపుఁగొండ గాలి మొలకా, గంధపుం గొండ, తరుణి...సునన్—ఎలజవ్వని యగు మాచెలిమేని పరిమళము తనకు లే దని మా చెలిపై మాత్సర్యము పూనినదై, నిన్ను, పురికొల్పెదున్ = మాచెలిమీఁదికి ప్రేరణచేయు చున్నది సరియే,...రమయున్ = లక్ష్మియు, పురికొల్పెనె = (చెలిమేని సెత్తావి తనకు లే దని ఆమెపై మాత్సర్యము వహించి నిన్ను ఆమెమీఁదికి) ప్రేరించినదా యేమి. గం దపుగ్రమాఁకుల తావిచేత మాత్రమె గాక పద్మసరస్సౌరభముచేతఁ గూడను ఏల మాచెలి నేఁ చెదవు అనియు, చందనపద్మములతావికన్న సుభద్రమేనితావి యుత్కృష్ట మనియు భా.

48. ఎంత ఎమ్మెర = ఎంత యొయ్యారము రా, కమ్మనివిలుకానిన్ = మన్మథుని, దొరవు కమ్ము అని = నీవు ప్రభువుగా నుండునట్లు వేఁడుకొని, నెలన్...ని = చంద్రుని పైపెట్టు గా రమ్మని (ఆకాశమార్గమున నేతేరు మని యనియు), ... నికరమ్ము = సమూహమును, అని గా నిల్పి = అనుపుగా అనఁగా వెనుకతోడుగా నుంచుకొని.

49. జోహారు = నమస్కారము. ఓస...లార = ఓమలయానిలుఁడా ఓ చం ద్రుఁడా. మంటమారి — కోప(= మంట) స్వభావుఁడైన-(శివుని కంటిమంటలకు ఓర్చిన అనియు). శంబరారిన్ = మన్మథుని (నీటికి శత్రువయిన యగ్నిని - అనఁగా - అగ్ని వలె ఏర్చువానిని అనియు). చకోర లోచనన్ = వెన్నెలపులుఁగులవంటి కన్నులుగల యీ సుభద్రను. గొహారు = శోభ. లేఁచినన్ = లేపినయెడల. భుజంగహారు = పాఁప పేరులవాని (శివుని) యొక్క.— శివుఁడు సమీరచంద్రులను తన పాములచేత కబళించి

గాహారు సేయు నేల యాచకోరలోచనన్ భుజం
గహారుపాద మాన మీకుఁ గాక యింక రేఁచినన్. 49

చంద్రోపాలంభము.

క. వల పెక్కుడ లేదా? యీ
యలికుంతలతలని వేగనా? యేఁచ కికన్
జలికాలఁ ద్రోచి విసువుము,
చెలి మిక్కిలి మనసుపేద, శీతలపాదా. 50

చ. శివుఁ డిటు ర మ్మటంచు దయ చేసినచోఁ దలకెక్కి, తుగ్రవై
భవమునఁ జూచుచో నడుగు వట్టితి, వే మనవచ్చు నీగుణం?
బవు నవు, నందినన్ సిగయు నందకయున్నను గాళ్లు పట్టుకొం
దువు హరిణాంక; వేలకొలఁదుల్ గద నీనడకల్ దలంపఁగన్. 51

మదనుని నుదుటికంటితో మాపి చెలిని కాచు నని భా. పా మయిన రాహువు చంద్రశత్రువుగాన చంద్రునికి పామువలన భీతి యనియు, పాములకు గాలి యాహార మనియు, ననుసంధింపవలయును.

50. వలపు = మోహము. ఎక్కుడన్ = లోకములో మఱియొకరికిని, లేదా, ఈ...నా = ఈ సుభద్ర తలపైనే ప్రాదుర్భవించినదా - ఈమె కొక్కతెకే కలిగి నదా, యేఁచక యికన్, జలి...ము = అనఁగా లోకమందు పోలేరమ్మ మారమ్మ మొదలగు శక్తులను కూర్చి 'మాపిల్లవాండ్రను చలికాలఁ దన్నిపో తల్లీ' అనఁగా 'చల్లని కాలితో కడగా ద్రోసి పో అమ్మా' అని ప్రార్థించుట మర్యాద గనుక-ఆప్రకారము చేయు మని పలికి రని యర్థము. నీ చల్లని కిరణములచే స్పృశించి పొమ్మని భా. —శీతల పాదా= చల్లని యడుగులు (కిరణము లనియు) కల చంద్రుఁడా, మనసుపేద = దీనురాలు - నీ జన్మస్థాన మయిన మనస్సు చెఱు ననియు హృదయము - 'చన్ద్రమా మనసో జాతః' అను శ్రుతి ననుసంధించుకొనవలయును.

51. తల కెక్కితి = నెత్తి కెక్కితివి - అనఁగా గర్వించి అమర్యాద చేసితివి - శివుఁడు చంద్రశేఖరుఁ డని భా. ఉగ్ర...చోన్ = తీక్ష్ణ భావముచే చూచిన సమయమందు-అడుగు వట్టితివి = అడుగంటి పోయినాఁడవు-అనఁగా అప్రసిద్ధుఁడ వయి పోయి

* 'ఏఁచ కికన్...గాలి'- అనుటకు పా.—'అవలికిన్ । జలికాల'- ఈ పాఠమున- వలత్రు(=నెత్తావి) ఇంక నెందలన్ గలదు- నెత్తావి యీమున కీమె నేచుచున్న దక్షిణాత్యుఁ జల్లగాలిని నీపాదములతో(అవలికిన్=) చెలిదిక్కునుండి తొలఁగునట్లు త్రోసి పొమ్ము అని యభిప్రాయము.

గీ. కలశవారాశిఁ బుట్టుట, గప్పెనయుట,
శైలచాపశిరోధివాసంబుఁ గనుట,
యెవ్వరికి నంట రాకుంట, యెఱిఁగి, కాల
కూట మన నేమి నినుఁ జంద్ర, నేఁటనుండి? 52

గీ. భువనజాతార్తికరమూర్తి వవుట కడలి,
కడలి గరళంబు నిన్ను నొక్కటిగ నెంచి,
త్రాగు తలఁ బోసికొ మ్మని వేగ హరున;
కిచ్చె నీరుచి యిఁక నెంచ నేల చంద్ర? 53

ఉ. చక్కరవింటిరాజు నగచాపునితో నెదిరించి పడ్డనాఁ,
డెక్కడ నుంటి వీవు? మధు వెక్కడ నుండెను? మందమారుతం
బెక్కడ నుండె? సిగ్గుపడ రే? మిము డాఁతఁ డదృష్టరేఖచే
రక్కొని క్రమ్మఱం బ్రతికి రాఁగ నజీర్ణయినారుగా శశీ! 54

తివి- వీరభద్రావతారమున తన్నివప్పుడు పాదముఁ బట్టుకొంటి వని భా. అబ్బ... కాళ్లు- లక్ష్యవాచ్యార్థముల రెంటి నరయుకలయును. వేల కొలఁదుల్ = సహస్రసంఖ్యలుగలవి- (వేల=)సమయమునకు తగినట్టివి (ఉచ్చనీచభేదము లేని వనుట)- పాటుం బోటు ననియు.

52. కలశవారాశిన్ = క్షీరసముద్రములో. కప్పు ఎనయుట=నలుపుం బొందుట. శైలచాప = గట్టువిల్తునియొక్క- (శివునియొక్క-) శిరః = మొదలయందు - అధివాసంబున్. కనుట= ఉనికిం బొందుట అని చంద్రపరము- శిరోధిన్=కుత్తుకయందు అని కాల కూటపరము. అంటరాకుంట- దూరముచేత నని చం. ప.- దహించుటచేత నని కా. ప. అనన్ ఏమి = అన్నం ద ప్పేమి కలదు.—అట్లు బాధించువాఁడ వని తా.

53. భువన జాత=లోకముల సమూహమునకు (కమలములకు అని భా.) ఆర్తి కర మూర్తివి = పీడ నేయు స్వరూపముకలవాఁడవు. అడలి = భయపడి. కడలి = సముద్రము (కర్తృపదము). గరళంబున్ = కాలకూటమును. ఒక్కటిగన్ = సమానముగా. నీరుచిన్=నీ కాంతిని - (చవిని అనియు). శివుఁడు కాలకూటమును త్రాగి చంద్రుని శిరమున వహించె నని చమత్కారము.

54. నగచాపునితోన్=గట్టువిల్తునితో- అతిపటిష్ఠసాధనుఁ డని యభిప్రాయము. పడ్డనాఁడు=భస్మమై కూలినదినమున. మధువు=వసంతుఁడు. సిగ్గుపడరేమి - సమయము వచ్చినప్పుడు ప్రభువును విడిచి పాఱిపోయితి మను సిగ్గు లేక యున్నా రేమి. రక్కొని= కోలుకొన్నవాఁడై. వజీర్లు = ఎంతయు నాప్తమంత్రులు.—మీరు నీతిలేని వా రనుట.

కోకిలాద్యుపాలంభము.

క. మాకలకంఠియు నీవును
నేకగ్రీవముగ నుండు రిన్నాళ్లు; నయో!
కోకిల, యిపు డే లలంచెదు?
నీ కగునే యిగురుంబోండి నెత్తురు ద్రావన్? 55

క. కొమ్మపయిం బక్షపాతము
నెమ్మెయి నెఱపుదు; వి దేల యేంచెద వకటా!
కమ్మగ నవాతుచక్కెర
క్రమ్మంగ మాటాడుతవర కలకంఠవరా? 56

ఉ. కల్లరిత్రాంచు నిష్పకలు గైకొను కేకి చకోర పాళికిం
జెల్లినం జెల్లుం గాక, సరసీజ బిసంబు లిగుళ్లు మేసి భా
సిల్లెడు మీ కయో! విషము చిల్కంగ వేండిమి గుల్కం బల్కంగాం
జెల్లునె? యో మరాళ పిక శేఖరులార, వచింపుం డింపుగన్. 57

55. మా కల కంఠియున్ = అవ్యక్తమధురమైన కంఠనాదముగల మా సుభద్రయును (సుభద్రయు నీవును ఇరువురును కలకంఠులే యని స్వారస్యము). ఏకగ్రీవముగన్ = ఒక్కమాటగా-అత్యంతసఖ్యముగా ననుట-ఏకవిధమయిన స్వరము గలవారై అని భా. అలంచెదు = శ్రమపెట్టెదవు. ఇగురు...ద్రావన్ = చిగురువంటి మృదుదేహముగల (యత్యంతప్రియ) సఖియొక్క రక్తమును పానముచేయుట - చిగుళ్లయొక్క (పోండి=) మార్దవ మను నెత్తురును పానము చేయుట అని భా.

56. కొమ్మపయిన్ = సుభద్రమీందను. పక్షపాతమున్ = అభిమానమును, ఎమ్మెయిన్ = ఎల్లవిధములచేతను, నెఱపుదువు = ప్రకటించుచుందువు - వృక్షశాఖపైని ఱెక్కలచే (పోయి) వ్రాలుదువు అని భా. కమ్మగన్ = హాయిగా, నవా...వర= నవాతుతు అను కోస్తాలో చేసిన మిక్కిలి తెల్లనిగడ్డపంచదార గ్రమ్మునట్లుగా (అత్యంత మధురముగా ననుట),..., తవర = ప్రోడా, కలకంఠ వరా = శ్రేష్ఠమైన కోకిలా.

57. కల్లరిత్రాంచున్=కుత్సితమైన త్రాంచుంబామును, నిష్పకలు = చంద్రకిరణములనెడు నిప్పుకణములను, కైకొను = భక్షించెడు - కేకి...కిన్ = నెమళ్లయొక్కయు చకోరములయొక్కయు సమూహమునకు,...,సరసీజ బిసంబులు=తామరలను తూండ్లను, ఇగుళ్లు = చిగురుటాకులను, ..., ఓ మరాళ...లార = శ్రేష్ఠములగు హంస కోకిల

క. రాచిలుకా, కోమలి దెసఁ
జూచితె? శ్రుతికటువు లనెపు, శుకనామము నీ
కేచాడ్పునఁ దగు. వల దిఁక
మాచెలిఁ గెరలించితేని మాటలు వచ్చున్. 58

క. మదనుగుణంబని చాలఁగ
మది నమ్మితి; నిట్లు మొరయ మరియా దగునే?
యదియును గాక మదాళులు
గద తుమ్మెదలార, వెగటుగా నాడెదరే?— 59

వ. అని బహూకార నికార మమకార చమత్కారంబులు గానంబడ
నీప్రకారంబున, 60

క. శరదబ్జముఖుల మాటికి,
శరదబ్జముఖుల్ తలంపఁ, జాల్కిలుఁ డంచుం,
దరుణీమణి వేసరి, యా
స్తరణ సుమాదులను జూపి, తాపముచేతన్,— 61

లార,...,చిల్కన్ = చిందునట్లును, మల్కన్=మాఱునట్లును, పల్కన్=భాషించుట (కూయుట అని భా.)—ఇట తిండికిని తినువానికిని యథాక్రమమును కనవలయును.

58. రా చిలుకా = రాజ కీరమా - లేక - రమ్ము కీరమా. శ్రుతి కటువులు = నీపలుకులు చెవికి చేఁదుగానున్నవి (వేదవిరుద్ధములు అనియు), అనెదున్ = అని మా కోమలి చెప్పుచున్నది. శుకనామము=వేదానుగుణముగా పలుకునట్టి శుకయోగియొక్క నామధేయము, ఏచాడ్పునన్ తగున్=ఏవిధమునను ఒప్పదు (శ్రుతి కటు అను శబ్దముల శు - క - అను ప్రథమాక్షరముల కూడికచే నయిన శుకనామము నీకు ఎల్లవిధములను చెల్లును అనియు). కెరలించితేని=రేఁపినయెడల. మాటలు వచ్చున్=నింద పొందుదువు-మాటలు నేర్వఁ గలవని భా.

59. మత్ అనుగుణంబు=నాకనుకూలమైనది-మదనుగుణంబు=మన్మథుని నారి అని భా. మొరయన్=ధ్వనిచేయుట. మత్ అళులు = (మీరు) నా సఖులు - మద అళులు=మదించిన తుమ్మెదలు అనియు. ఆడెదరే=పలుకుదురా (క్రీడించెదరా అనియు.)

60. బహూ...బులున్ = బహుమానము దిరస్కారము ప్రియము గమ్మతును.

61. శరదబ్జముఖులన్ = శరచ్చంద్రుఁడు మొదలగువారిని. తరుణీమణి=సుభద్ర.

సీ. "ఈ క్రొవ్విరులు గ్రోలు నెలతుమ్మెదలు చెక్కు-
చెమరింప కున్నవా చిగురుఁబోఁడి?
ఈ కెంజిగురు మెక్కు- కోకిలానీకముల్
వసివాడ కున్నవా వనజగంధి?
ఈ నిండువెన్నెల లానుచకోరముల్
కసుగంద కున్నవా కంబుకంఠి?
ఈ తూండ్లు భుజియించు జాతియంచలు సొట
సొటలు వోక కున్నవా శోభనాంగి?
గీ. తెలిసి రారమ్ము; కలదు సందియము చాల;
నులికిపడ కవి లెస్సలై యుండెనేని
వజ్రకాయములే యౌను వాని కెల్ల;
నపుడు విరహులయవిధికి నవధి లేదు. 62

క. చలిగాలిగర్వ మడఁపం
గలిగెం జిలువ, లని యుండఁగా, వానిపయిం
గలిగె శిఖావళము! లహో!
చెలి, తప్పునె వాయుసఖుము శిఖ యనువార్తల్? 63

(తరల.)

అగము లెక్కుచు మిన్ను ముట్టు చహంకరించుబలంబుతో
మృగమదంబు నడంగఁ జేయుచు మేనికప్పు సెలంగఁగాఁ

ఆ స్తరణ సుమ ఆదులన్ = పడక(పఱచిన) పువ్వులు లోనగువానిని.

62. క్రొవ్విరులు=క్రొత్తపువ్వులను. చెక్కు- చెమరింపక=ఎంతమాత్రము బడలక. కోకిల అనీకముల్ = కోకిలల సమూహములు. వనజగంధి = సఖీ (పద్మ పరిమళమువంటి పరిమళముగలదానా). వసివాడక = శోషింపక. ఆను = త్రాగుడు. కంబుకంఠి = శంఖమువంటి కంఠముగలదానా. కసుగందక = కమలిపోక. జాతి అంచలు = శ్రేష్ఠములైన హంసలు. సొటసొటలు వోక = స్రుక్కక. అవిధికిన్ = బాధకు.

63. చిలువలు=పాములు- (పాములు వాయువును భక్షించును). శిఖావళములు= నెమళ్లు- (నెమళ్లు పాములను తినును). శిఖి = నెమలి - అగ్ని యని శ్లే.

బగలు మీఱంగఁ బాంథకోటుల బాధపెట్టుచు నుండు నీ
తొగతగుల్ వెడవింటిబోయకుఁ దోడు వచ్చినవాఁడ పో. 64

క. మకరందరసముఁ జిల్కెడు
చికిలి లకోరీలు చెఱకు సింగిణివిల్లుం
బ్రకటించియు, నిది యేమో!
మకరాంకుఁడు చేఁదువగలు మానఁడు చెలియా." 65

చ. చిడిముడిపాటుతోఁ, జెఱకుసింగిణిఁ బూని, మధుప్రియత్వ మే
ర్పడుగతి, లావు లున్న హరిపైని జివుక్కున నెక్కి, యుక్కునన్,
వెడలెడుచందముఁ జూచి, తమి నేఁ డిదిగో వధ మాచరించుఁ బెం
పడర లతాంగి; పచ్చితురకొఁ గద యమ్మదనుండు చూడఁగన్!"—66

64. ఈ పద్యములో చంద్రునకును బోయవానికిని అభేదాధ్యవసాయము. అగములు=చెట్లులను (చంద్రపరమున) - కొండలను (వ్యాధపరమున). మిన్నుముట్టుచున్ = మింటికెగయుచు (చం) - మిక్కిలియుత్సహించుచు (వ్యా). బలంబుతోన్ = శుకపికాది మన్మథసేనతో (చం) - కిరాతసైన్యముతో (వ్యా). మృగమదంబున్ = కస్తూరిని (చం) - లేళ్లపొగరును (వ్యా). కప్పు = మచ్చ (చం) - నలుపు (వ్యా) - మృగ...గాన్ = కస్తూరి కన్న మచ్చ నలుపుగా నున్న దని (చం). పగలు మీఱంగన్ = పగటివేళ యతిక్రమించిన యనంతరము (చం) - ద్వేషము పెరుఁగఁగా (వ్యా. బోయపగ అని లోకప్రసిద్ధి). పాంథకోటులన్ = వియోగి సమూహమును (చం) - బాటసారుల సంఘములను. తొగతగుల్ = కలువ చెలి యయిన చంద్రుఁడు. వెడ వింటి బోయకున్ = వెఱ్ఱిచెఱకు విల్లు గాఁగల మన్మథుఁ డనుబోయకు. తోడు...పో = ఈడుపోయినవాఁడే - అనఁగా బోయవాని వంటివాఁడే సుమా - మన్మథునికి సహకారి యనియు భా.

65. మకరంద...రీలు=తేనె లొలుకుచున్న వాఁడి (పూ) బాణములను. చెఱకు సింగిణి విల్లున్ = చెఱకుతోఁజేసిన శార్ఙ్గ ధనుస్సును. చేఁదు వగలు = చేఁదుగలిగించు చేఁతలను - బాణములను చేఁది ప్రయోగించునట్టి వైఖరులను అని భా.—తియ్యని సాధనములతో చేఁదు చేయుట ఆశ్చర్య మని తాత్పర్యము.

66. ఈ పద్యమందు మన్మథునకును తురకకును అభేదాధ్యవసాయము.— చిడిముడిపాటుతోన్ = కోపముతో డివడితో. చెఱకుసింగిణిన్ = చెఱకువింటిని - చెఱకువలె ప్రియమైన వింటిని అని తు. మధుప్రియత్వము = వసంతునియం దిష్టభావము - మద్యము ఇష్టముగాఁ గలిగియుండుట అని తు. లావులు ఉన్నహరిపైన్ = ఎక్కులు

గీ. అనినఁ; 'బవనుండు మనకు లోనైనవాఁడు,
తోయజారాతి మనుజులత్రోవ రాఁడు,
కాముతూపులు వెండ్రుకఁ గట్టఁబడును,
చామ యేటికి నూరక జలదరింప?' 67

గీ. అనుచు నూఱడఁ బల్కి, తత్ప్రాణసఖులు
దేవకీదేవి కీమాట దెల్ప కున్నఁ
గా దనుచుఁ, జేరి చెలి యున్న గాద దెలిపి
రంత. యట మున్న తెలిసి మురాంతకుండు— 68

సుభద్రా వివాహ ఘట్టము.

ఉ. తల్లిని దండ్రి నాత్మజులఁ దమ్ముని రమ్మని, యేకతంబునం,
దల్లకిరీటి యున్న తెఱఁగల్ల సుభద్రకు నైనమోహముల్,
దెల్లము సేసి 'ముల్ మనమదిం గలయట్లనె యయ్యె' నంచు రం
జిల్లి, "హలాయుధుం డెఱుఁగఁ జేయఁగరాదుగదా వివాహముల్;

గలదైన చిలుకమీఁద - బిరుదు తురాయియీఁకలు గల (దాఁటులుగల అనియేని)గుఱ్ఱము మీఁద నని తు. ఉక్కునన్ = పరాక్రమముచేత. వెడలెడు...చి = (తనకు తోడుగా) బయలుదేఱుచున్న చంద్రునిఁజూచి - ఉదయించుచున్న నెలపాడుపును అని తు. తమిన్ = రాత్రియందు - కోరికతో నని తు. ఇది...చుఌ = చూడు చంపుచున్నాఁడు - గోవధ చేయుచున్నాఁ డని తు. లతాంగి = ఓచెలియా. పచ్చితురక = దయాసత్య శౌచములు లేని తుఱకవాఁడు.— తురకలు చంద్రోపాసకులు గోహంతలును.*

67. లోనైనవాఁడు = లోఁబడియున్నవాఁడు - ప్రాణభూతుఁడై మన శరీరమున నున్నవాఁ డని భా. తోయ...డు = చంద్రుఁడు మనుష్యులజోలికి వచ్చువాఁడు కాఁడు అని - మనుష్యులు నడుచుదారిని నడుచువాఁడు కాఁ డని భా. వెండ్రు...ను = అతిసులభముగా నివారింప శక్యములు - పువ్వులను తలవెండ్రుకలందు కట్టుకొందు రని భా. చామ = ఓ కోమలీ. జలదరింపన్ = భయపడుట.

68. దేవకీదేవి సుభద్రతల్లి. గాద = కష్టవృత్తాంతమును. మురాంతకుండు = శ్రీకృష్ణుఁడు.

69. ఆత్మజాలన్ = తనకుమారులను. తమ్మునిన్ = సాత్యకిని. అల్లన్ = క్రమక్రమముగా. కల = అనుకొన్న.

---

* గోవధము సేయు తురకల। దైవంబన్న సీవు మొదలఁ, దక్కక పాంథ
స్త్రీవధము సేయ రోయుదె। సీవర్తన మేమి సెప్ప నీరజవైరీ. మనుచరిత్ర.

క. తనశిష్యుం డని దుర్యో
ధనునకు నీ వలచి సమ్మతంపడఁ' డటు గా
వున నిందుకుఁ బశుపతిపూ
జన మని యిపు డొకఁడు గద ప్రసక్తం బయ్యెన్. 70

చ. ఇరువదినాళ్లు రేపు మొద లిందుధరోత్సవలీల లచ్చటన్
జరిగెడు, నేఁటి కెన్నిదవ నాఁటికిఁ బెండ్లిముహూర్తమవ్వధూ
వరులకుఁ దెల్పి, చల్పెఁడు వివాహవిధుల్, హలి గాన కుండఁ; దీ
వరమున లగ్నవేళ కటు వత్తు." నటంచు నమర్చి దేవకిన్, 71

శివునికి జాతర.

క. అంతటఁ బశుపతిపూజకు।నంతటఁ జాటంగఁ బనిచి, హరి యరిగెఁ, బ్రలం
బాంతకు వసుదేవుని ము।న్నంతర్ద్వీపమున కేఁగుమని. యా వెనుకన్,

క. యదు వృష్ణి భోజ కులజులు । గదలి రపు డనేక బాలికా మణిభూషా
మృదులపరిధాన పరిమళ। విదిత మహైశ్వర్య ధుర్య విభవోన్నతులై.

ఉ. ఈగతి నంతరీపమున కెల్లజనంబులతోడ నేఁగి, యం
దాగమవేద్యశీలికి నతామరపాలికి నిందుమౌళికిన్
ద్యాగము భోగమున్ జెలుల యాటలు పాటలు నిత్యకృత్యమై
సాగఁగఁ జూచుచుండి రల శౌరియు సీరియు సంభ్రమంబునన్. 74

సుభద్రా వివాహము.

గీ. అంత నిచ్చట ద్వారకయందు దేవ
కీసతీమణి దాను రుక్మిణియుఁ బెండ్లి

70. ఈవలచి = ఇచ్చుటకుఁ గోరి. [ఇందుకున్- ఇందునకున్ అనుట సాధువు.] పశుపతి = శివునియొక్క.

71. ఇందుధర = ఈశ్వరునియొక్క. చల్పెఁడు=చేయుఁడు.

72. అంతటన్=ఎల్లయెడలందును. ప్రలంబాంతకున్=బలరాముని. అంతర్ద్వీపమునకున్=లోపలిదీవికి వెనుకన్=అటు పిమ్మట (రాఁగల పద్యముతో నన్వయము).

73. పరిధాన = వస్త్రి. విదిత = తెలియఁబడిన.

74. అంతరీపమునకున్=దీవికి. సీరి = బలరాముఁడు. ఆగమ...కిన్=శైవాగమములచేఁ దెలియఁదగిన స్వభావముగలిగినట్టియు - నతామరపాలికిన్ = నమస్కరించుచున్న దేవసమూహము గలిగినట్టియు - ఇందుమౌళికిన్ = చంద్రశేఖరుఁడైన శివునకు.

పెద్దలై, యర్జును సుభద్రఁ బెండ్లి కొడుకుఁ
బెండ్లికూఁతునుఁ జేయ నపేక్షఁ జెలఁగి, 75

ఉ. కట్టిరి మంచిలగ్నమునఁ గంకణముల్ కరపంకజంబులన్,
బెట్టిరి మేనులన్ నలుఁగు మేలిమృగీమదకుంకుమంబులన్,
జుట్టిరి కైశికంబుల విశుద్ధ మనోహర పుష్పమాలికల్,
పట్టిరి పేరంటాండ్రు ధవళంబులు పాడుచు నుల్లభంబులన్. 76

శా. ఇన్నాళ్ళ్ ప్రోదిఁ యొనర్పఁ గేళివనిలో నింపొందు నమ్మాధవీ
పున్నాగంబులఁ బెండ్లి సేయవలెఁ, బూఁబోండ్లార, రారే యటం
చున్ నేర్పుల్ దగ నెండ్లోరుం బిలిచికొంచున్ సత్యభామాది వి
ద్యున్నేత్రామణు లప్పు డిర్వురకు విందు ల్సేసి రందందులన్. 77

క. అంతర్వాణి పురోహితుఁ । డంత వివాహాచితక్రియాకాండం బా
ద్యంతము గావించుటకై । సంతసమునఁ జేరియున్న సమయమునందున్,

క. సంపంగినూనె యంటెన్ । శంపాంగి కిరీటి కొక తె, చనుదోయి పిసా
ళింపం, గీల్జడ కటి నటి । యింపం గిటకిటని కొ నొకింత చలింపన్. 79

క. కలశస్తని మణికంకణ
కలశస్తనినాద మొలయఁగా నొకతె వడిం

76. కర పంకజంబులన్ = కేలుఁ దమ్ములందు. కంకణముల్ = పెండ్లికంకణములను. కైశికంబులన్ = కేశపాశములకు. ధవళంబులు = మంగళగీతములు. ఉల్లభంబులన్ = ఉల్ల డలను (పందిటిక్రింది మేలుకట్లను.)

77. ప్రోది యొనర్పన్ = పెంపఁగా. అమ్మాధవీపున్నాగంబులన్ = బండిగురివెం దతీఁగకును పొన్నచెట్టునకును. ఇన్నా...ంబులన్ - ఇంతకాలము ఉపచారము సేయు చుండఁగా ప్రీతిఁజెందిన సుభద్రార్జునులకు అని భా. సత్య...లు = సత్యభామ మొదలుగాఁగల మెఱుపుఁదీఁగలవంటి నేత్రములుగల స్త్రీరత్నములు.

78. అంతర్వాణి = విద్వాంసుఁడైన. కాండంబు = కలాపమును.

79. శంపా అంగి = మెఱపువంటి శరీరముఁగలయొక స్త్రీ. పిసాళింపన్ = వలు కుచుండఁగా. కటిన్ = పిఱుఁదుపై. కిటకిటని = కిటకిటమనెడి.

80. బంగారుగిండులవంటి కుచములుగలది. కలశస్త నినాదము = తియ్యని ప్రశస్త

దలఁ బ్రామి పసిఁడి కొప్పెర
జలములు చెలు లంది యొసఁగ జలకం బార్చెన్. 80

(ల య వి భా తి.)

చలువ లొసఁగెన్ సరగఁ జెలువ యపు డొక్కరిత,
వలఁతితన మొప్ప నొకపొలఁతి తడి యొత్తెన్,
గొలఁదిగ జవాది నొకవెలఁది తలఁ బూసె, నొక
జలరుహదళాక్షి సిగ కలరుసరి చుట్టెన్,
దిలక మిడియెన్ నిటల ఫలకమున నొక్కరిత,
తెలినిలువుటద్ద మొకచెలి నిలిపె మ్రోలన్,
గలయ జవరా లొకతె మలయజ మలందె, నొక
లలన విసరెన్ సురటి యలనరున కర్థిన్.

గీ. ఒరగ వేసినసిగ వింత యొఱపుఁ జూచి,
బవిరి దిద్దిన చెంపల బాగుఁ జూచి,
వడిగొలిపి యున్న మీసము బెడఁగుఁ జూచి,
యపుడు తమలో సుభద్ర నెయ్యంపుఁ జెలులు. 81

క. "వాసవి త్రిదండివేసము । వేసి గదా మేలు సేసె; వేస జన్నిదమే
వేసికొనవచ్చు, నీసిగ । వేసికొనంగూడ దొండువేసము లైనన్. 82

క. దండమ్ముఁ గాషాయంబుమ । గుండికయును మాని పెండ్లికొడుకై నాఁడా
ఖండలునిముద్దుఁగొడుకు । ప్రచండరుచి న్నేఁడు మంచిసన్న్యాసముగా.

ధ్వని. ప్రామి = దుద్ది. కొప్పెరన్ = గిండితో.

81. చలువలు=చలువమడుఁగులు. సరగన్ = త్వరగా. వలఁతితనము = జాణతనము. కొలఁదిగన్=కొంచెముగా. జలరుహ దళ అక్షి=కమల పత్త్రి నేత్ర. అలరుసరి= పూదండను. నిటలఫలకమునన్ = పలకవంటిలలాటమునందు. మలయజము అలందెన్= గంధము పూసెను. లలన = స్త్రీ. సురటి = వీవన.

82. వాసవి = అర్జునుఁడు. త్రిదండి – విశిష్టాద్వైతమత సిద్ధాంతరీతిని సన్న్యాసి త్రిదండమును దాల్పవలయును, శిఖా యజ్ఞోపవీతము లుంచుకొనవలయును. అద్వైతవాది సిద్ధాంతరీతిని శిఖా యజ్ఞోపవీతములు పరిత్యజింపవలయును. జన్నిదమే = జందెమును మాత్రమే.

మ. యతివేషంబున నిన్ని నాళ్లు మన యుద్యానాంతరక్షోణి ను
న్నతఁడా యీతఁ? డ దేటిమాట? కనుఁగో మం దెన్నఁడే నీతను
ద్యుతి యీ రాజస మీ మొగంబుకళ లీ యొయ్యార మీ వీక్షణా
మృతలీలాభినయంబు లీ సొగసు లీ మీసాలలో నవ్వులున్. 84

క. ఈమహిమ యెందుఁ గలదే
భూమండలిలోన నితఁడ పో చక్కనివాఁ
డోమగువలార, మును విన
మా మన్మథు నతనిమేనమామన్ మధునిన్ ? 85

క. ఈరాజుసేవ చేసిన
వారిది గద భాగ్య; మీభువనమోహనశ్రీం
గారునితోఁ గూడంగలఁ
నారీమణిదే సుమీ జనన మూహింపన్. 86

గీ. మంచిమగఁడు వలయు నంచుఁ గోరుచు నుండ,
మంచిమగఁడు గల్గె మఘవసుతుఁడు,
మనసుభద్ర సుకృత మహిమ యే మన వచ్చు!
మనసు భద్ర మయ్యె మనకు నెల్ల." 87

83. కాషాయంబు = కావిశాటి. కుండిక = కమండలువు. ప్రచండ రుచిన్= ప్రకాశమానమైన తేజస్సుతో. నేఁడు...గా = ఈ దినమున చేసినదే మంచిసన్న్యాసము గదా- అనఁగా - ఇట్లు సన్న్యాసితనమును సన్న్యసించుటయే మంచి సన్న్యాసము.

84. ఉద్యాన అంతర క్షోణిన్ = ఉద్యానవన మండలి భూమియందు. కనుఁగోము = కనుంగొనము. తనుద్యుతి = దేహకాంతి.

85. మగువలార = ఇంతులారా. మధునిన్ = వసంతుని. వారి కింత సౌందర్యము లే దని భా.

86. భువన = లోక. జననము = పుట్టువు.

87. మగఁడు=భర్త - వీరుఁడును. మఘవ సుతుఁడు = ఇంద్ర పుత్త్రుఁడు. సుకృత=పుణ్య. భద్రము = నిమ్మళము.

సీ. అని నుతింప నలంకృతుఁ డగుచు గొంతి
కూర్మికోడలు కుంద; బంగారుకుండ యైన
కన్యకారత్నమున కాప్రకారముననె
శిరసుమజ్జన మొనరించి చిగురుఁబోండ్లు, 88

ఉ. భామకుఁ గప్పు దేఱు తెగబారెఁడు నిద్దపు సోగవెండ్రుకల్
వేమఱు దువ్వి, భారముగ వెన్కకు జాఱఁగఁ గొప్పు వెట్టి, నో
హూ! మఱి వేయి వెట్టినటు లొప్పె. న దేమన వచ్చు? నౌఁ గదా,
తామరసాక్షి కెందుఁ దలిదండ్రులు వెట్టనిసొమ్ము పెన్నెఱుల్ 89

క. స్వకపోలకల్పిత మనో
జ్ఞకళాగతి కెట్టు లౌను సరి ఛాయాచో
రక * రుచి సందర్భం బని,
ముకురము నగుకరణి నవ్వుమోము చెలంగన్, 90

ఉ. అద్దముఁ జూచి, చంద్రముఖి యందముగాఁ దిలకంబు కస్తురిన్
దిద్ది, యనేకరత్నమయ దివ్యవిభూషలు దాల్చి, యయ్యెడన్

88. గొంతి = కుంతీదేవియొక్క.

89. నిద్దపు=మెఱయుచుండు. పెన్నెఱుల్=నిడుదతలవెండ్రుకలను.

90. స్వ...కిన్=తనయొక్క చెక్కిళ్లచేత కల్పింపఁబడిన మనోహరమైన లావణ్యముయొక్క సరణిగలదైన (తనకు) అని ముఖపరము - స్వబుద్ధిచే రచింపఁబడిన (శబ్దార్థములచే) సుందరమైన శోభయొక్క సరణిగలదైన ప్రబంధమునకు అని సుకవనపరము. ఛాయా...౦బు=(ముఖ)కాంతిని (ప్రతిబింబము ననియును)దొంగిలించుదానియొక్క (అద్దముయొక్క యనుట) కాంతులయొక్క మొత్తము అని ముకురపరము - అద్దమునకు కాంతి సుభద్రమొగమునుండి దొంగిలించుకొన్నదే గాని స్వకీయము గా దనుట—పరకవన ప్రకారార్థములను దొంగిలించుకొను మెఱుఁగుల కూర్పు అని కుకవనపరము. ముకురమున్= అద్దమును.

91. కస్తురిన్=కస్తూరితో. దివ్య=శ్రేష్ఠములయిన. ముక్కలిపీఁటన్=కూఁడు

* రసనందర్భంబు అని పఠించుచో శృంగారాదిరసములకూర్పు అని కవనపరముగను పాదరసపుఁబూఁత గలది యని ముకురపరముగాను అర్థములు. రుచిపాఠము పూర్వకాలపుఁ గంచుటద్దములకును రసపాఠము ఇప్పటి గాజుటద్దములకును అన్వయించును.

ముద్దులు గుల్కు కుందనపు ముక్కలిపీట వసించెఁ దమ్మిపూ
*ముద్దియ గద్దియం బొలుచు ముద్దియ యుద్ది యనన్ శుభోన్నతిన్. 91

చ. తనయుని పెండ్లి కేఁగవలె ధాత్రికి; దిక్కులవారి నెల్లఁ దో
డ్కొని చనుదెమ్ము నీ; వని కడున్ గతిఁ జేసి సురాధినాథుఁ డ
వ్వనపతి కంపినట్టి శుభవార్తల బంగరుఁగమ్మ చుట్ట నా,
దినకర మండలం బపర దిగ్గిరి కూటముఁ జేరె నయ్యెడన్. 92

క. నందకుమారానుజ యను
తం దన నందనుఁడు గట్ట దైవతపతి వే
డ్కం దెచ్చు తాళిబొట్టనఁ,
జందురుఁ డరుణరుచిఁ బ్రాగ్దిశన్ గన నయ్యెన్. 93

సీ. కులదేవతను దెచ్చి నిలిపిరి మాణిక్య
చకచకల్ గల పెండ్లి చవికె దండ;
నైరేని గొని వచ్చి రైదువల్ పాటలు
పాడుచు శుభవేళ వేడుకలరఁ;
బులు గడిగిన ముత్తెముల బాసికంబులు
సరవిఁ గట్టిరి నేర్పు సంఘటిల్లఁ;

కాళ్లపీఁటమీఁద. తమ్మి...యన్ = తామరపూవునందలి దిమ్మెయను సింహాసనమ్ముపైని - పొలు...నన్ = ప్రకాశించుచుండు లక్ష్మీదేవికి సమాన యనునట్లు.

92. గతి = నిర్ణయము. వనపతికిన్ = జలాధిపతియైన వరుణునకు. కమ్మ = జాబుయొక్క. నాన్ = అనునట్లు. అపర దిక్ గిరి కూటమున్ = అస్తాచల శిఖరమును.

93. నంద కుమార అనుజ యనుటకున్ = నందుని పుత్త్రుఁడైన కృష్ణునకు చెల్లెలైన సుభద్రయొక్క కంఠమందు. అరుణ రుచిన్ = ఎఱ్ఱని కాంతితో.

94. (౧) దండన్ = చెంతను. (౨) ఐరేనిన్ = అయిదు రంగులు వేసిన కుండలను—అరివేణికుండలనివాడుక. (3) పులు కడిగిన— (పులిమజ్జిగయందు బియ్యమును పెట్టి కడిగిన ముత్యములు మాలిన్యము పోయి ప్రకాశించుట ప్రసిద్ధము)—అట్లు కడుగఁబడిన. బాసి

---

* సం. ముద్రికా=ప్రా. ముద్దిఆ=ప్రా. స. ముద్దియ=(గింజలవరుసలు ముద్రవలె నుండును గాన)! దిమ్మె యను అర్థమునం బ్రయోగము.) ఒండె,—తమ్మిపూముద్దియ=లక్ష్మి...ముద్దియ= ముద్రికయొక్క=కిరీటయొక్క - ఉద్ది=దీటు - అని గ్రహింపవచ్చును.

దలంత్రాల కేర్చి ముక్తామణుల్ నించిరి
పసిఁడిపళ్లెముల సంభ్రమమున మీఱఁ;
గీ. ప్రణవ శంఖ ఢమామికా పటహ కాహ,
ళారవంబులు నెఱపిరి ఘోరు కలఁగ;
సకలవినియోగముల జనుల్ సకులె గాఁగ,
నంతిపురమున నుత్సవం బయ్యె నపుడు. 94
గీ. తడవు సేసె, ముహూర్తంబు దగ్గఱించె,
నేమొకో యన్న రాఁ డని యెదురు సూడఁ;
దనదు గారాపుఁజెలియలి మన సెఱింగి,
మాటలోపల వచ్చె నమ్మాధవుండు. 95
క. ఒక రొకరి నెఱుఁగ కుండఁగ,
నొకరి వెనుక నొకరు వచ్చి రొక నెపమున నా
నకదుందుభి సారణ సాత్యకులును
బ్రద్యుమ్న సాంబు లక్రూరాదుల్. 96
క. హరి వచ్చునంతలో నా
హరియుం జనుదెంచెఁ దనయుఁ డాత్మఁ దలంపన్
సుర లచ్చరలు మహర్షీ
శ్వరులు నరుంధతియు గురుఁడు శచియును దానున్. 97
ఉ. చక్కరవింటిరాజు నెకసక్కెము లాడఁగఁ జాలునెక్కుడుం
జక్కఁదనంబు గల్గు నెఱ సాహసపుం గొమరుండు మ్రొక్కఁగా,

కంబులు=వధూవరులకు నొసట కట్టంబడు పదకముతోడి పేరులు. సరవిన్=వక్కఁగా.

ప్రణవ...ంబులు = పంబలు శంఖములు ఢమామికాలు భేరులు (కాహళా=) తుతాళాలు అనువానియొక్క (ఆరవంబులు =) ధ్వనులు.

96. వచ్చిరి - ముక్కంటిజాతరనుండి. ఆనకదుందుభి = వసుదేవుఁడు.

97. హరియున్ = ఇంద్రుండును.

98. ఎక్కుడు = అధికమయిన. నెఱ = నెఱా = నిండు. అక్కనన్ = వక్షంబున కేల్ = కేవలమును. లోన్ = హృదయములో. నెక్కొను = నాటుకొన్న.

నక్కనఁ జేర్చి మే నిమిరి యాదల మూర్కొని చొక్కుచుండె లో
నెక్కొను వేడ్క నక్కు చెవి నీలని నెక్కువజేరుఁ డయ్యెడన్. 98

మ. సుముహూర్తం బిదె లెండటంచు గురుఁడచ్చోఁ దెల్పఁ దేవేంద్రుఁడుం
దమదేశంబుననుండి తెచ్చిన సువర్ణక్షౌమ కోటీరము
ఖ్య మణీభూషలతోడ భాసికము సింగారించి, మందార దా
మము కంఠంబునఁ జేర్చి పెండ్లికొడుకుం బ్రాగ్దంతి నెక్కించెన్;99

వ. అయ్యవసరంబున. 100

సీ. ఉపరిభాగ నిరంత రోన్నమితము లైన
ముత్యాలగొడుగుల మొత్త మలర,
నుభయపార్శ్వ ముహుర్ముహు శ్చాలితము లైన
వింజామరల కలాపుంజ మమరఁ,
గళ్యాణ వైభవ కర్ణేజపము లైన
తూర్యనాదముల చాతుర్య మొనరఁ,
బృథుల ప్రదక్షి ణార్చి శ్చేదురము లైన
దివ్వటీల సమష్టి నివ్వటిల్ల,

గీ. నపుడు ప్రద్యుమ్నుఁడు జయంతుఁ డవల నివలఁ,
బసిఁడిబెత్తంబులను బరాబరులు సేయ,

నిక్క...రుఁడు=ఉచ్చైః శ్రవ మను గుఱ్ఱము నెక్కు దొర (ఇంద్రుఁడు).

99. గురుఁడు=బృహస్పతి. సువర్ణ...ఖ్య=బంగారపు నీరు వేసిన పట్టువస్త్రము లును కిరీటము లోనుగాఁగల. మందార దామము=పారిజాతపుష్పముల దండను. ప్రాగ్దంతిన్ = పూర్వదిగ్గజమైన యైరావతముపై.

101. (౧) ఉపరి...ములు=ఊర్ధ్వభాగమందు క్రిక్కిఱియునట్లుగా ఎత్తిపట్టఁబడినవి. (౨) చాలితములు = వీవఁబడినవి. వింజామరల = వీచోపులయొక్క కలాపుంజము=కాంతి సమూహము. (౩) కల్యాణ...లు = వివాహోత్సవమునకు సూచకములు. తూర్య=వాద్యములయొక్క. (౪) పృథు...లము=విస్తారమైనట్టియు సవ్యముగాఁ దిరుగుచున్నట్టియు జ్వాలలచే దట్టమైనవి. సమష్టి = మొత్తము. నివ్వటిల్లన్ = ప్రకాశించుచుండఁగా. హరిపురందరులు = కృష్ణుఁడును ఇంద్రుఁడును.— నిరంతరము

నడచి వచ్చిరి హరిపురందరులు ప్రోలఁ
సంభ్రమంబున మందహాసంబు దొలుక. 101

చ. అనిమిషభావ మీసమయమందు ఫలించె నటంచుఁ, గోరికల్
వెనుకొనఁ బైన పైన పడి వే తటకాపడి, యుర్వశీ విలా
సిని మొదలైనయచ్చరలు చెంతలఁ జేరి, సహస్రదృక్తనూ
జుని యొడలెల్లఁ గన్నులుగఁ జూచిరి మానసముల్ గరంగఁగన్. 102

ఉ. దేవకియింటనుండి యి టుదీర్ణతఁ బెండిలికూఁతు రున్న భో
జావనిజాని జా నిజగృహాంగణసీమకు నేఁగి, యెంతయున్
ఠీవి ఘటిల్ల, సాత్యకి నడింగ యిలా గొనఁగం, గిరీటి యై
రావతమున్ దిగెన్ ద్విజపురంధ్రులు ముత్తెపుసేసఁ జల్లఁగన్. 103

గావున మొత్తము లనుట, వీచుటయందు వెల్లజల్లులు చంద్రకళాకారముగా కంటికిం దోఁచును గాన కలాపుంజ మనుట, నాదములు గావున కర్ణజపము లనుటయు, సొంపుగా నున్నది. ప్రదక్షిణజ్వాలలు శుభప్రదములు.

102. అనిమిష భావము = రెప్పపాటు లేకుండుట. వే తటకాపడి = వేగముగా ఆశ్చర్యపడి. వెనుకొనన్ = ముందటికి తఱుమఁగా. సహస్ర దృక్ తనూజుని = వేయికన్నులు గల యింద్రునిపుత్త్రుఁడైన యర్జునునియొక్క. కన్నులు కాన్ = కంటి (ప్రతి) బింబములు సంక్రమించునట్లు - అతఁడును తండ్రిపోలికను సహస్రాక్షుఁడుగా నగపడునట్లు అని ధ్వని. [* నొడలెల్ల అని పఠించిన - తమ దేహమంతయుం గన్నులుగాఁ జేసికొని - అనఁగా కన్నులను అత్యంతము తెఱచుకొన్నవారలై - ద్వినేత్ర తనూజునిం గాంచుటకు ద్వినేత్రి చాలును, సహస్రనేత్ర తనూజుం గాంచుటకు సహస్రనేత్రి వలయును కావున తాము సహస్రాక్షు లయి అని ధ్వనిత మగునట్లుగా - గ్రహింపవలయును. కన్నులు=నేత్రములు - మానసములు కరఁగి వెలి ప్రవహించుటకైన తూములు అని స్వారస్యము.]

103. ఉదీర్ణతన్ = పెంపు మీఱి. భోజ అవనిజాని జా=భోజ రాజు కూఁతురగు రుక్మిణీదేవియొక్క - నిజ అంగణ సీమకున్ = స్వకీయమైన యింటి ముందటి ప్రదేశమునకు. కయిలాగు = కయిదండ. ద్విజ పురంధ్రులు = బాపన ముత్తైదువలు. ముత్తెపు=ముత్యాల. సేస = శేషాక్షతలు.

* తా రాఘవం దృష్టిభి రాపిబన్త్యో నార్యో న జగ్ము ర్విషయాన్తరాణి;
తథా హి శేషేన్ద్రియవృత్తి రాసాం సర్వాత్మనా చక్షు రివ ప్రవిష్టా. రఘు.

గీ. నరవరోత్తముఁ డటు శుభోత్తరము గాఁగఁ,
గుడిపదము మున్నుగా నిడి, గడప దాఁటి,
యారతు లొసంగ, దీవన లావహిల్ల,
మోదమున నేఁగెఁ గల్యాణవేదికడకు. 104

శా. శ్రీ రంజిల్లఁ బసిండిపెండ్లిచవికెం జేరంగ నవ్వేళఁ గ
న్యారత్నంబును దోడి తెచ్చిరి జనానందంబుగాఁ బాడుచున్
బేరంటాండ్రుదురు, మంత్రవర్ణపఠనాప్తిన్ గర్గుఁడున్ దేవతా
పౌరోహిత్యధురంధరుండు శుభ మొప్పన్ మ్రోల నేతేరఁగన్. 105

క. 'మెత్తుము గదె మన మెపుడుఁ, ది
లోత్తమ చక్కఁదనఁ; మీ తలోదరి యెదుటన్
మెత్తవడె దానిచెలు;' వని,
యత్తఱి గుసగుసలఁ బోయి రచ్చర లెల్లన్. 106

గీ. వేయుఁ గన్నులు వలయుఁ బో వీరిఁ జూడ,
నని కవుల్ దంపతులచెల్వు వినుతి చేయఁ
గాదు, పదివేలకన్నులు గావలె నని,
చూచుచుండె సహస్రవిలోచనుండు. 107

చ. కలరొకొ యెవ్వరైన నవుఁ గా దని యడ్డము వల్కువార లీ
యిలఁ? మఱిఁ దా నెఱుంగనటు లెంతటిమాయలకాఁడు! కన్యకా
తిలకము దారవ్రాయ వసుదేవునిఁ గట్టడ సేసి, వేయిక
న్నులు గలవేలుపుం బలెఁ గనుంగొనుచుండె మురారి చెంగటన్. 108

క. మధుకరవేణులు కొందఱు
మధురోక్తులు వెలయఁ దెర యమర్చిరి సరగన్;

105. మంత్ర పఠన ఆప్తిన్ = వేదమును పఠించుచు. గర్గుఁడున్ = గర్గమహామునియు దేవగురుండున్ = బృహస్పతియు. మ్రోలన్ = ఎదుట. ఏతేరఁగాన్ = రాఁగా.

106. తిలోత్తమ యనునది ఒకానొకయచ్చర. మెత్త...వు = ఆమెచక్కఁదనము కొంచెము గాకపోయె నని అర్థము. శ్రేష్ఠమైన సువ్వుఁబువ్వు పరువము చెడిపోయె నని భా.

108. కట్టడచేసి = నిర్ణయించి. వేయి...లె = ఇంద్రునివలెనే.

మధుమథనజనకుఁ డంతట
మధుపర్కం బొసఁగె నృపకుమారాగ్రణికిన్. 109

గీ. దేవకి యొసంగఁగా వసుదేవుఁ డపుడు
చంద్రకాంతపు గిండి గొజ్జంగనీటఁ
బైఁడిపళ్లెములోఁ బదాబ్జములు గడిగి
తనదు మేనల్లునకుఁ గన్య ధారవోసె. 110

ఉ. సూరెలఁ జేరి యష్టమహిషుల్ దగువారుఁ బొసంగ, నావలం
గోరిక నిక్కినిక్కి కనుఁగొంచు సుపర్వు లెసంగ, వాద్యముల్
బోరు కలంగ, సంగములు పొంగ, వధూవరులం గడాని బం
గారపు మెట్టుఁబ్రాలపుటికల్ గదియించిరి కొంద ఱైదువల్. 111

క. వడిఁ దెఱవల్ దెర వంపం,
బడఁతుక నగుమొగము గానఁబడియెం, గాంతల్
తడఁబడఁగ, శరన్మేఘముఁ
బెడఁబాసి వెలుంగు చంద్రబింబము వోలెన్. 112

క. అమృత మొలుకునధరంబునఁ,
గుముద చకోరముల నేలుకొనుశుభదృష్టిన్,

109. మధుకర వేణులు = తుమ్మెదలవంటి జడలుగలవారు. ఉక్తులు=మాటలు. మధు మథన జనకుఁడు=కృష్ణునితండ్రి యగు వసుదేవుఁడు. మధు పర్కంబు=పెరుఁగు తేనె పంచదార మొదలైనవి కలిపి పెండ్లికుమారునకు కన్యాదానము చేయుముందఱ ఇచ్చు మిశ్రమును.

110. గొజ్జంగినీటన్ = పన్నీటిచేత.

111. సూరెలన్ = పార్శ్వములయందు. అష్టమహిషుల్ = ఎనమండ్రుభార్యలును. సుపర్వులు = దేవతలు. మెట్టుఁబ్రాలపుటికల్ = తలంబ్రాలబుట్టలను.

112. కాంతల్ తడఁబడఁగన్ = తెర వంచిన యాస్త్రీలే భ్రమ చెందునట్లుగా.

113. కుముద=తెల్లగలువలను. తెలిచి=వెల్లడిపఱిచి. రాజ అనవలెనే=చంద్రుఁడని కేతే చెప్పవలయునా.—అనఁగా - అమృతము చిందుట మొదలయిన చంద్రధర్మములు ముఖమునం దుండుటచేత ముఖమును చంద్రుఁ డని వేఱే చెప్ప నక్కఱలే దనుట.

గమలములకళలు గ్రైకొను
రమణీమణి ముఖముఁ దెఱచి రా జనవలయుఙ్. 113

చ. పొలయలుకందు వేడుకొను పొందిక దెల్పెడులీల సిగ్గు దొ
ట్రిలిన ముఖాబ్జ మెత్తి, మెడక్రిందికి హస్తయుగంబు సాఁచి, వే
నలి దెమలించి, సౌఖ్యకలనస్థితి గట్టిగఁ బట్టి కట్టె న
వ్వేలఁదుకకంఠసీమఁ గురువీరుఁడు మంగళసూత్ర మయ్యెడన్. 114

చ. తమతమవార లొంపొరులదండఁ గరంబుల ముత్తియంపుఁ బ
ల్లెము లిడి చేయి మించఁగవలెం జుమి నీ కని యెచ్చరింపఁగా,
నమితముగా సుభద్రపయి నర్జునుఁ డర్జునుపై సుభద్రయున్
దమిఁ దలఁబ్రాలు వోసి రెలనవ్వును సిగ్గును లోఁ దొలంకఁగన్.

గీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడినట్టి ప్రియ వ
ధూటియును దాను బంగారు పీట మీఁద
నుచితగతి వెలయంగఁ గూర్చుండి పాక
శాసని చెలంగ దీవించి సేస లిడఁగ. 116

గీ. మృగమదము చెంతఁ గుంకుమరేఖ వోలె,
నీలమణిపొంత నుదిరిప్రానేకు వోలె,
మేఘముకుఱంగటను దీఁగమెఱపు వోలె,
నర్జునునిచెంగట సుభద్ర యలరె నపుడు. 117

చ. కలుగుఁ గలావిశేషము జగంబునఁ బెండ్లి యటన్న నెట్టివా
రల; కటువంటిపట్లు, నెలప్రాయము రూప మొయారమూని పే
ర్కలిగినరాచకూఁతు రఁట, శౌర్యమరుం డఁట, యేమి చోద్యమో
సొలపు మిటారి సిగ్గరులు చూపఱచూడ్కికి విందు సేయుటల్? 118

తెఱచి రా జనఁగా, చదరంగములో నెదుటిరాజునకు జేర యగుకాయ ఎదుర్కొను నట్లుగా ఆకాయకు అడ్డముగా నున్న కాయను అవలికి నడపుట.

114. పొలయలుకందుఙ్ = ప్రణయకలహమందు. వేనలిఙ్ = కేశిని. తెమలించి = అవలికి త్రోసి.

118. కళావిశేషము=నూతనలావణ్యము - పెండ్లికళ యనుట. ఆసొలపు...లు=

క. అంతటఁ బౌలోమీ మఘ
వంతులకుం బెండ్లికొడుకు వందన మిడఁ, ద
త్ప్రాంతమునఁ బెండ్లికూఁతురు
గొం తటు దలవంచి మ్రొక్కెఁ గొంకుచు నున్నన్, 119

శా. 'ఎంచంగాఁ దగు సత్తమామలను దా నిల్వేల్పులంగా మనః
ప్రాంచద్భక్తిని సాధ్వి' యందు; రది మీ పట్లన్ నిజం బయ్యె నేఁ;
డంచుం జేరి శచీపురందరుల కాహ్లాదంబుగాఁ బల్కి, మ్రొ
క్కించెన్ దేవకి యప్పు డర్ధహిమరుగ్బింబాలికన్ బాలికన్. 120

మ. ప్రణయం బొప్పఁగఁ గృష్ణునిం గని, సుపర్వస్వామి 'యీ సర్వ ల
క్షణముల్ గల్గినకన్య మంచివరునిం గాఁ జూచి యీ నేర్పు నై
పుణి మీకే తగు;'నంచుఁ బల్కఁ 'బరమాప్తుల్ మీరు రాఁగా విజృం
భణవృత్తిన్ నెఱవేఱెఁ బెండ్లి.'యని యప్పద్మాక్షుఁడుం బల్కఁగన్;

సీ. వియ్యంపుమర్యాద వేగుజామున శచీ
జాని బువ్వాన భోజనము సేసి,
గుమగుమ వాసించు కుంకుమ కస్తూరి
యమరవల్లభుని హస్తమున కిచ్చి,

సింగారపు విలాసము గలిగిన సిగ్గుతోఁగూడిన యా సుభద్రార్జునులు.

119. పౌలోమీ...కుకన్ = శచీ పురందరులకు. కొంకుచున్ = సిగ్గుచే సంకోచించుచు.

120. సాధ్వి = పతివ్రత - తాను - మనః ప్రాంచత్ భక్తిన్ = మనస్సునందలి యోగ్యమైనభక్తిచేత....ఇల్వేల్పులం గాన్ = గృహదేవతలతో సమానముగా, ఎంచంగాఁదగున్. అది=ఈమాట. మీపట్లన్ నిజం బయ్యెన్ — మీరు వేల్పులే గావున అని భా.

121. ప్రణయంబు = ప్రేమ. ఈ నేర్పు నైపుణి = ఇచ్చుటకు ఎఱుంగునట్టి చతురత. విజృంభణవృత్తిన్ = అత్యంత వైభవముగా.

122. వియ్యంపుమర్యాదన్ = వియ్యాలవారి నడవడిక చొప్పున. శచీజాని = ఇంద్రునియొక్క. చేసి - కర్త మురారి. గీతాంతమున. వాసించు = పరిమళించుచున్న. సంబార = పచ్చకర్పూరము. కుల్కిన = హెచ్చుగాఁగూర్చిన. సేనాని దోయిటన్ =

గంబూర గుల్కిన తాంబూల మింద్రుఁ డం
దుకొనఁ దో సేనాని దోయిట నిడి,
పీతాంబరములు విప్పి యనేకముల్ వజ్రి
చేతిసంజ్ఞ జయంతు చేతి కొసఁగి

గీ. కేలఁ గేల్వట్టి కొన్ని వాకిళ్లు గడచి
రాఁగ, 'విచ్చేసి యుండుఁడు రావల' దని
బలిమి బలభేది యెదురుగ నిలిచి మ్రొక్క,
వేడుక మురారి గేల్ మోడ్చి వీడుకొలిపె. 122

క. అంతకు మునుపే హరి య। త్యంతకుతూహలముతోడఁ దగుమేరల న
ల్యంతఃపురి భోజసుతా। కాంతను బౌలోమి ననుపఁ గట్టడ సేసెన్.

గీ. రుక్మిణీదేవి తమ యత్త మ్రోల శచికిఁ,
బసిఁడిగిన్నియఁ గస్తూరి యొసఁగ, నామె
చేఁ దిగిచి దేవకీదేవి మీఁద జలికి,
వదినెగా రని యొకకొంత వావి నెఱపె. 124

ఉ. పీయపురాల నైతి గద వే యిఁపు; డత్తవు తొంటివావి; నో
తోయజనేత్రుఁ గాంచినవధూమణి, నీసుతఁ బెండ్లియాడఁగా
నాయము నా కుమారునకు; నర్తిలి హత్తఁగ నత్తవావిచే
నాయువు గల్గువాఁ డవు నటం్రదు; శుభం బగు దీన నెంతయున్. 125

కుమారస్వామి దోసిటిలో. సంజ్ఞన్ = సంజ్ఞచేత. జయంతుఁడు = ఇంద్రునికుమారుఁడు. విచ్చేసియుండుఁడు = నిలువుఁడు. బలభేది = ఇంద్రుఁడు. వీడుకొలిపెన్ = అంపకము వెట్టెను.

123. తగు మేరలన్ = తగిన మర్యాదలతో. భోజసుతాకాంతన్ = రుక్మిణీదేవిని.

124. వదినెగారు - తనకొమరుఁ డయిన యర్జునునికి అత్తగా రయినది కావున వదినెగా రని వావి.

125. తోయజనేత్రున్ = విష్ణుమూర్తిని (శ్రీకృష్ణుని) అత్తవు - తనమఱఁదికి తల్లిగావున అత్తవావి - ఇంద్రుని తమ్మునికి (ఉపేంద్రునికి అనఁగా శ్రీకృష్ణునికి) చెల్లెలు గాన. సుభద్ర ఇంద్రపుత్త్రుఁ డగునర్జునునికి మేనత్తవావి. నాయము = న్యాయ్యము. (ఆయము = లాభము అనియు). నర్తిలి హత్తఁగన్ = అపేక్ష కూడునట్లు [అర్తిలి =

గీ. అని సరసలీల నుడుగర లంది, యపుడు
పారిజాతంబుకతన మఱిఁ బరిచయంబు
చాలఁ గల్గుటఁ బ్రియముతో సత్యభామ
తనకు మ్రొక్కిన, నింద్రాణి నెనరుతోడ, 126

ఉ. 'చెల్లెల, లెస్సలా? పెరటిచెట్టుగ నాటినపారిజాత ము
త్ఫుల్ల నవీన సూనములతో విలసిల్లుచు నున్నదా? సదా
యుల్లము దానిమీఁదటనె యుండును నా; కది ప్రాపుఁ బ్రోవుఁ బు
ట్టిల్లును జొచ్చినిల్లు నయి వృద్ధి యొసంగెడు నీకు నెంతయున్. 127

క. *అని యుచితోక్తుల వారల। మనముల రంజిల్లఁ జేసి మన్ననతో న
య్యనిమిషలోకాధీశ్వరు। ననుఁగుం బట్టంపు దేవి యరిగిన యంతన్,

సుభద్రార్జునుల పయనము.

గీ. 'ఏల యాలస్య మిఁక నిందుఁ? బ్రోలు సొచ్చి,
నాగవలి సేయుదురుగాక! వేగ గదలి
పొందు దంపతు.' లని ధను ష్కాండ రథ హ
యంబుల నొసంగి, నరుఁ బయనంబు సేసి, 129

ఉ. చంద్రకి పింఛ లాంఛనుఁడు చంద్రిక లీనెడు నవ్వుమోముతో
నింద్రజు రాక ధర్మజున కేర్పడఁగా శుభలేఖ వ్రాసి, వే

అపేక్ష యనియు.]

126. ఉడుగరలు = కట్నములు. ఇంద్రాణి = శచీదేవి. నెనరుతోడన్ = ప్రేమతో.

127. నీకు - ప్రాపున్=ప్రాపకమును - ప్రోవున్=రక్షకమును - పుట్టిల్లున్= కన్నవారియిల్లును - చొచ్చినిల్లున్ = అత్తవారియిల్లును - అయి (అనఁగా అన్ని సౌఖ్యములను తానే యొసంగుచు).

129. కాండ = బాణ. ప్రోలు = నూపట్టణము.

130. చంద్రకి...డు=నెమలి పింఛము చిహ్నముగాఁగల కృష్ణుఁడు. చంద్రికలు= వెన్నెలలు. ఇంద్రజు = అర్జునుయొక్క. వే = శీఘ్రముగా. చంద్రిక = పత్త్రికమీఁద

* 'అని పలికి పోయివచ్చెద। నని యందఱతోఁ జెప్పి యంపించుచు య'—అని పూర్వార్ధమునకు పా.

చెంద్రిక పెట్టి, యందుపయిఁ జెంద్రికవన్నియ పాలు సుట్టి, ని
స్తంద్రతఁ దానె ముద్ర యిడి, చారులచేఁ బనిచెన్ రయంబునన్. 130

క. ఈరీతి నన్ని యమరిచి, । యూరాతిరె యేఁగి శౌరి యడఁకువ నుండెన్.
సిరికడ. దేవకియుఁ దన । గారాపుఁగుమారి నంపఁగా ర మ్మనుచున్.

గీ. అత్తవారింట సకల భాగ్యంబు లున్న,
మగనిమీఁదటఁ దన కెంత మక్కు వున్న,
నాఁడుఁబుట్టువు పుట్టింటి కాసపడును,
గావున సుభద్ర యొకతీరు గాఁగ నుండె. 132

గీ. తల్లిదండ్రులు గారానఁ దన్నుఁ బెనుప,
వదినె లన్నలు గడు గౌరవంబు నెఱప,
నల్ల యూరంతబలగంబునందు నుండి,
యొకతె యెడఁబాసి పోవ నెట్లోర్చు మనసు! 133

క. అట్టులఁ దొంగలి తెప్పలఁ
దొట్టెడుబాష్పములతోడఁ దొట్రిలు ముద్దుం
బట్టిఁ గని, కడుపు చుమ్మలు
చుట్టఁగఁ దది మట్టుపఱిచి శుభ మొనరంగన్. 134

గీ. "ఏంతఁటే యేమి? మేనత్త గొంతిదేవి;
కోరి వేఁడియుఁ బెండ్లాడినారు మీర
లొండొరుల; నీవిభుండు లోకోత్తరుండు;
దొరకెను సుభద్ర మంచికాఁపురము నీకు. 135

క. ఈలోనఁ జూడ వచ్చెద; । మేలే చింతిల్లె?" దనుచు నెంతయుఁ బ్రేమం
గేలం గ్రొమ్ముడి దువ్వుచు, । బాలం దీవించి తల్లి పనుపన్ వేగన్. 136

నుందు దుద్దును. చెంద్రిక = చంద్రకావి. నిస్తంద్రతన్ = జాగ్రత్తగా.

134. తొంగలి=దట్టమయిన. తొట్టెడు = నిండుచున్న. చుమ్మలు చుట్టఁగన్ = వేదన పడుచుండఁగా.

136. గ్రొమ్ముడి దువ్వుచున్ = సిగముడి నిమురుచు.

మ. సకియల్ గొందఱు వెంట వచ్చి మణిభూషల్ చక్కఁగాఁ దీర్చి చెం
ద్రికపూవన్నియ జిల్గుఁజేల కటి నెంతే గట్టిగాఁ జుట్టి, పెం
డ్లికుమారుండు కరాగ్ర మూఁత యొసఁగన్ వ్రీడావతిం దేరిమీఁ
దికి నెక్కించిరి మందహాస కలనా దేదీప్యమానాస్యలై. 137

గీ. అటులఁ దేరెక్కి దంపతు లరుగఁ జూచి,
జనులు రతిమన్మథులు వీర లని తలఁచిరి;
హరితురంగము లించువి ల్లలరుతూఁపు,
లంద యుండఁగ సందియ మంద నేల? 138

యాదవబలములు అర్జును నడ్డగించుట.

ఉ. పచ్చని పచ్చడంబు దొర పంపిన త్రోవనె పోవు నంతలో
నచ్చటఁ దెల్లవాఱు, 'నితఁ డర్జునుఁ, డీమె సుభద్ర, వీరిఁ బో
నిచ్చిన, మాట వచ్చు బలకృష్ణులచేత;' నటంచుఁ దారు తా
రెచ్చరికై పృథుశ్రవసుఁ డేలిక గాఁ గలప్రోలికాపరుల్, 139

క. అలబలము లసంఖ్యములై
అలబలములు సేయుచుండ; నప్పుడు గలఁకన్
గలకంఠీమణి రిపుమద
కలకంఠీరవుని ధవునిఁ గని వికసితయై, 140

137. చెంద్రికపూ = కుసుంబాపువ్వు. జిల్గుచేలన్ = సన్నచీరను. వ్రీడావతిన్ = సిగ్గరిని. మంద...లై = చిఱునవ్వుయొక్క కలిమిచేత వెలుఁగుచున్న మోములుకలవారై.

138. హరి తురంగములు = చిలుక గుఱ్ఱములు అని అర్థము - పచ్చవన్నె గుఱ్ఱము లని భా. ఇంచువిల్లు = చెఱకువిల్లని అర్థము-మనోహరమైన విల్లని భా. అలరుతూపులు = పుష్పబాణము లని అర్థము-ఒప్పుచున్న బాణము లని భా. అంద = ఆతేరియందే. [అలరుతూపులు - పూములుకు లను నర్థమున అలరుఁదూపు లనుట ప్రాయికము.]

139. పచ్చని పచ్చడంబు దొర = పీతాంబరధారి యగు కృష్ణుఁడు. తారు తారు ఎచ్చరిక ఐ = తామే కూడఁ బలికికొని. పృథు...రుల్ = పృథుశ్రవసుఁ డనువాఁడు నాయకుఁడు గాఁగల పురరక్షకులు.

140. అల బలములు = ఆ దండులు. అలబలములు = కలకలములు. కలఁకన్ = మనోవైకల్యముచేత. కల...ణి = స్త్రీరత్నమైన సుభద్ర. రిపు...నిన్ = శత్రువు

(పంచచామరము.)

"హుటాహుటిన్ హలాయుధుం డహో మహోగ్రుడై తనం
తటన్ దటాన నిప్పు డీవిధం బెఱింగి వచ్చెనో?
ఘటాఘటీల నెల్లఁ ద్రోవఁ గట్టి పట్టఁ బంచెనో?
యటో యిటో యెటో భటోద్భటార్భటుల్ ఘటిల్లెడున్. 141

గీ. తేరు గడపంగ నాయన్న దిద్దె నన్ను,
నేయ నేరిపె వింట నెక్కింత నాకు;
నా వదినె సత్యభామ *మున్నరక యైన,
నిలిచి మున్ నరకాసురు గెలిచెఁ గాదె?". 142

క. అని రాజకన్య గావున
మనమునఁ గలధీరతయును మమతయుఁ దెలుపన్,
విని యట దరహాసంబున
నునుఁజెక్కిలి చికిలిగోట నొక్కుచు వేడ్కన్, 143

క."నన్నెవ్వనిగాఁ జూచితి । కన్నియ? నీ చేయునంత కార్యం బిట నే
మున్నది? చూడుము చెండెద। భిన్నాభిన్నములుగాఁగ సేనల. నైనన్,

లనెడి యేనుఁగులకు సింహ మయిన - ధవునిన్ = భర్తను. వికసిత= వికాసమొందిన (మోముగల)ది.

141. హుటాహుటిన్ = అతివేగముగా. తనంతటన్ = స్వయముగా. తటానన్ = తటాలునన్ = అకస్మికముగా. ఘటాఘటీలన్ = సమర్థులను. ఎల్లన్= అందఱను [పా.—ఏపన్ = కోపముతో]. త్రోవ...చెనో = మనముపోవుదారి నరికట్టి మనలను పట్టుకొనుటకై పంపించినాఁడో. అటో...టో = ఏతీరుననో కాని. భట ఉద్భట ఆర్భటుల్ = బంట్లయొక్క ఉత్కటమైన మ్రోఁతలు.

142. నన్నున్ = నాకు. అన్న = కృష్ణమూర్తి. తేరు గడపంగన్ = సారథ్యము చేయుటకు. దిద్దెన్ = నేర్పినాఁడు. ఏయన్ = బాణములు ప్రయోగించుటకు. మున్నరక ఐనన్ = కష్టసమయమైనప్పుడు - పా. (౧) మున్నరకమైన్ అ=ధైర్యముతోనే (౨) - మున్నరక యగుచున్ - పెద్దపాలమును అరకలు పెక్కింటితో దున్నునప్పుడు బలిష్ఠములయిన యెద్దుల యరకనే ముందు నడుపుదురు, అట్టియా

క. నీ వేడు కేల గా దనఁ। గావలెఁ? నటువలెనె తేరు గడపు." మటంచున్
జే విలునమ్ములుఁ గైకొనె। నావిజయుఁడు సమరసన్నహనదోహలుఁడై.

ఉ. అంతటిలోఁ బృథుశ్రవసుఁ డాదిగఁ గల్గినవీరయోధు ల,
త్యంతకఠోర తోమర శరాసన బాణ కృపాణ పాణులై
పంతము లాడుచుం బదరి పైఁ బడఁ జూచుబలంబు లెల్లఁ దా
మంతట నంతట న్నిలిపి, యడ్డముగం జని యా ధనంజయున్. 146

ఉ.'స్యందనమున్ దురంగములు శౌరివె పో; బలరాము చెల్లెలీ
యిందునిభాస్య; యీమె నెట కెత్తుక పోయెదు రాకుమార? యే
మందురు యాదవుల్ వినిన? హా! యిటువంటివె రాచవారితోఁ
బొందులు? గానకుండఁ గొనిపోఁ దగవా మిముువంటివారికిన్?' 147

క. అనుటయు, 'నే మీ కనినం
గన కుండిన? నానఁ బూనఁగలరా మీరల్?
మనవలసిన, నీమాటలఁ బని లేదు;
చనుం;' డటంచుఁ బైఁ బడి రాఁగన్, 148

యారకవలె ముందు మొనయుట మున్నరక యగుట; కావున శ్రీకృష్ణులవారి పురోభాగమున తాను నెలకొన్నవాఁడై యని యర్థము. నిలిచి = జంకక. మున్=పూర్వము.—రెండు విధములను తోడ్పడెదను అని భా.

145. సమర...డై = యుద్ధ సన్నాహమందు ఉత్సాహముఁ గలవాఁడై.

146. పృథు...న = పృథుశ్రవసుఁడు మొదలుగా. వీరయోధులు=పరాక్రమవంతులగు సరదార్లు. తోమర...లు = బరిసీలు ధనుస్సులు అమ్ములు కత్తులును హస్తములందుఁ గలవి (బలంబులకు విశేషణము - నపుంసకలింగము). పదరి = త్వరపడి. పైఁ బడఁ జూచు = అర్జునుని మీఁదికి పడవచ్చుచున్న. బలంబు లెల్లన్ = సేనల నన్నిటిని. అడ్డముగన్ = అర్జునుని పోనీక అతని మార్గమున కడ్డముగా.

147. స్యందనమున్ = రథమును. స్యంద...భాస్య—నీచేఁతను కృష్ణుఁ డొప్పినను బలరాముఁ డొప్పఁడని భా.. పొందులు = స్నేహములు. తగవా = న్యాయమా.

148. ఏమీ...మీరల్=మీరు చూచిన నేమి ప్రయోజనము చూడకుండిన నేమి హాని - మీ రేమైనను ఆఁపుటకుఁ గాని పోరుటకుఁ గాని సమర్థులా [నేన్=నేను - మీకున్=మీమీఁదికి - అనిన్ = పోరిలో - అంగనకున్= సుభద్రకై - ఉండినన్=

యుద్ధము.

గీ. రాకు రాకు మనెడి రట్టడితనములు,
పోకు పోకు మనెడి పొగరువగలు,
పొడువు పొడువు మనెడి బెడిదంపుబీరముల్,
విడువు విడువు మనెడి వీఁక లెసఁగ, 149

ఉ. ముందర వెక్క సీకరణి ముంచుకొనన్, జలియింప, కిం పౌన
ర్వం దరశాక్షి దేరు గడపం, గడకంటనె పాఱఁ జూచి, విం
టం దొడి యేయుటల్ బయ లొనర్పక, యెంతటివేరు పౌర! పౌ
రందరి యందటిన్ శరపరంపర వెంపర లాడె. నయ్యెడన్, 150

సీ. కొండలవలెనున్న కొమ్ముఁగత్తుల భద్ర
దంతావళముల మొత్తములు బలసి,
యంబుధితెరలచందంబునఁ దుటుము లై
భాసిల్లు కంఖాణ బలము లొదవి,
వీఁవి నైమె మేఘముల్ పెరిఁగి వచ్చిన జోక
ఘనపతాకల శతాంగములు హత్తి,

ఉండఁగా - ఆమీరలు - నానఁ బూనఁగలరు = అపజయమువలనిసిగ్గును చెందెదరు - అనియు.] మనవలసినన్ =బ్రతుకవలసిన పక్షమున. పైఁబడి= సేనమీఁదికి తేరు నడపుకొని.

149. రట్టడితనములు = గడుసుఁదనములు. వగలు = చేష్టలు. బెడిదంపు బీరముల్ = కఠిన శౌర్యములు. విడువు = సుభద్రను వదలు. వీఁకలు = పరాక్రమములు.

150. ముంచుకొనన్ = దండు చుట్టుకొనఁగా. ఏపు ఎలర్పన్ = ఉత్సాహము అతిశయించునట్లుగా. తొడి ఏయుటల్ = బాణమును సంధించుటయు విడుచుటయు. బయలు ఒనర్పక = ఏర్పడనీయక. పౌరందరి=ఇంద్రపుత్త్రుఁ డగు నర్జునుఁడు. శరపరంపరన్ = ఎడతెగని బాణములచే. వెంపరలాడెన్ = నొంచెను. ['అందఱన్' అనుటకు మాఱుగా అనుప్రాసాభిరుచిచేత 'అందటిన్' అని అగ్రాంథికవ్యవహారోచితముగా కవి ప్రయోగించినాఁడు.]

151. (౧) కొమ్ము కత్తుల=కొమ్ములకు కత్తులు గట్టిన. భద్ర దంతావళముల = భద్రజాతి గజవిశేషములయొక్క. బలసి= కమ్ముకొనియు. (౨) అంబుధి...ంబునన్= సముద్ర తరంగముల వలె. దుటుములై = తండోపతండములై. కంఖాణ బలములు =

వెదురుపొదల్ పేర్చువిధమునఁ గనిపించు
గడలపౌఁజులు సమగ్రముగఁ గూడి,
గీ. యుక్కుపొడి రాల రోషంబు పిక్కటిల్ల,
నొక రొకరి కేవవెట్టు నత్యుగ్రసింహ
రవములు సెలంగ, సైనిక ప్రభులు దార
సిలి రుదార శిలీముఖార్చులు నటింప. 151

ఉ. ఎత్తినయాయుధంబు లవి యెన్నియొ యన్నిటి నన్నితూపులన్
దుత్తునియ ల్గఁ జేయు, మఱి తోడనె పూనఁగఁ జేతు లాడ నీఁ;
డత్తరుణీరథాశ్వముల యండకు రా విడఁ డంపతున్క యే
నత్తఱి నాతఁ; డేమనఁగ నా శరలాఘవసావధానతల్! 152

మ.'రకపుం జెయ్వులఁ దా వినోదముగ సారథ్యంబుఁ గావించు క
న్యకపైఁ బెట్టినచూపె కాని, యిటు సేనం జూచుటా లేదు; సా
యకపంక్తుల్ నడుచున్ సహస్రములుగా! నయ్యారె! విస్వచ్చుచే
తికిఁ గన్నుల్ గల' వంచు నెంచి రపు డెంతే వీరయోధాగ్రణుల్. 153

గాఱ్ఱపుఁబౌఁజులు. ఒదవి = కలిగియు. (3) జోకన్ = రీతిగా. ఘన... త్తి = గొప్ప జెండాలుగల తేరులు తాఁకియు. (౪) వెదురు పొదల్ పేర్చు = వెదురు పొదలు పెరిఁగి వచ్చెడు. గడల = ఈఁటెల (వారి) యొక్క.

ఉక్కు = శౌర్యము - పొడి రాలన్ = అతిశయింపఁగా (ఆయుధముల యన్యోన్య సంఘట్టనచేత ఉక్కురేణువులు రాలు చుండఁగా - అని యొండె). ఒకరొకరికిన్ = అందఱకును. రవములు = నాదములు. ఉదార = పటువులయిన - శిలీముఖ = బాణముల యొక్క - అర్చులు = ధగధగలు. దారసిలిరి = ఎదురెదురఁ దికి కలయఁబడిరి.

152. ఎత్తిన = తనమీఁదికి వగతు రెత్తిన. తుత్తునియల్ గన్ = చిన్నచిన్న తునుకలుగా. తోడనె పూనఁగన్ = వెంటనే వేఱాయుధములను ఎత్తుటకు. అండకున్ = సమీపమునకు, అంప = బాణముయొక్క. రా విడఁడు = రా నీఁడు. ఆ త్తఱిన్ = ఆసమయమందు. ఏమన...తల్ = బాణప్రయోగమందలి యా వేగమును ఆ నిబ్బరమును అని వ్యాచ్యములు.

153. రకపుం జెయ్వులన్ = సారథ్యసంబంధమయిన నానా ప్రౌఢక్రియలచేత. చూచుటా = చూచుటయన్న నో. సాయక = బాణ. విస్వచ్చు = అర్జునునియొక్క.

ఉ. 'శూరకులంబు సర్వ మొకజోకయి వచ్చి యెదిర్చె నేని, నే
నీ రమణీశిరోమణి గ్రహింపక పో, నని, గట్టిగా నహం
కారము మీఱఁ గంకణము గట్టుక యుండెడు నిప్పు డర్జునుం;
డౌర! రణంబు పెండ్లికొడు!' కంచు నుతించిరి వీరపుంగవుల్. 154

ఉ. అమ్మెయి వాజి వారణ భటావళిఁ గప్పినతూపు లే మనం!
దిమ్మలుగాఁ, దటాకముల నిండుశరమ్ములఁ, బుష్పవాటులం
గ్రమ్ము శిలీముఖమ్ముల, ధగద్ధగితోన్నత సౌధ గోపు రా
గ్రమ్ములయందు వ్రాలెడు ఖగమ్ముల, నెన్నిన నెన్న శక్యమే? 155

క. అలుఁగుల పోకడలును మై
యలయికలును మీఱఁదుమిక్కిలైకడు లోనై,
బలములుఁ దమతమ బాహా
బలములు నటఁ బనికి రాక భయవిహ్వలులై, 156

వి జ య ము.

గీ. ఒక్క మొగము గాఁగ నుతికిరి సైనికుల్,
దిక్కు మొగము గాఁగఁ జిక్కు భటులు

154. శూర కులంబు = యాదవకులము (శూరుఁ డనువాఁడు యాదవుల పూర్వు లలోఁ బ్రసిద్ధుఁడు). జోక = మొత్తము. కంకణము కట్టుక = దీక్ష చేసి.

155. వాజి వారణ భట ఆవలిన్ = గుఱ్ఱములయు ఏనుఁగులయు భటులయు సమూహమును. దిమ్మలుగాన్ = (ఇన్ని బాణము లని కాకపోయినను) ఇన్ని రాసు లని యేని-ఎన్న శక్యమే అని యన్వయము. శరమ్ములన్ = నీళ్లను (నీటిబొట్టులను)- బాణములను అనియు. పుష్పవాటులన్ = పూఁదోఁటలయందు. శిలీముఖమ్ములన్ = తుమ్మెదలను - బాణములను అనియు. సౌధ గోపుర అగ్రమ్ములయందున్ = మేడలయొక్కయు గోపురములయొక్కయు పైభాగములయందు. ఖగమ్ములన్ = పక్షులను - బాణములను అనియు.

156. అలయికలున్ = ఆయాసములును. లోనై = లోఁబడినవారై (సైనికులకు విశేషణము. భయ విహ్వలులు = భీతిచే పరవశులైనవారు.

157. సైనికుల్ = సేనానాయకులు. ఒక్క మొగము గాఁగన్ = ఒకటే ధ్వనితో పా. — ...గాక - ఒక త్రోవగాక. దిక్కు మొగము గాఁగన్ = ఏదిక్కున వలనైన అదిక్కు త్రోవగా - (దీనికి - తెల్లఁబోయిన మోములు గలవారలై - అని యర్థము చెప్పి

ద్రొక్కి రీటియలు దటుక్కునఁ బడ వైచి;
యక్కిరీటి యెదుట నాఁగఁ గలరె! 157

వ. (1) ఇత్తెఱంగున జయాంగనాసంగమంబునం బొసంగియుఁ జెక్కు చెమర్పక, యక్కురువీరుండు సారథ్యనిపుణత్వంబునకు మెచ్చి యచ్చిగురుఁబోఁడి నవారితప్రేమాతిశయంబునం గౌఁగిలించి, 'యొక్కించుక రేక మోవని నాయురస్థలంబున నీ కుచ కుంకుమరేఖ లంటించి మీవారికి సూడు దీర్చితి;' వని నవ్వుచు,

మార్గము.

గీ. ( ) నవ్వలం గొంతద వ్వరుగుచు, నటఁ బ్రచ్ఛన్నవేషంబునం దన రాక కెదురు సూచుచున్న విశారదప్రముఖాప్తపరివారంబుల గారవించి, మురారిప్రేరిత దాశార్హనివేదితార్హమార్గంబున మహారణ్యంబులును గిరివరేణ్యంబులును నదీనదంబులును జనపదంబులుం గడచి, స్వదేశంబుఁ గాంచి,యుల్లాసంబున నందంద విశ్రమించుచుఁ జనంజనం, (3)జారులవలనం దెలిసి యగ్రజానుశాసనంబున నానాసేనాసమన్వితులై మాద్రీసుతు లెదుర్కొని యుపాయనానతులు సమర్పింప, నుపగూహన బహూకృతు లొనర్చి,

'చిక్కు'టకు' విశేషణముగా నన్వయించుటయుం గలదు). చిక్కు = వెనుకఁబడినట్టి. మ్రొక్కి=ప్రణామపూర్వకముగా అర్జునుని శరణుఁజొచ్చిరి.

158. (1) జయ అంగనా సంగమంబునన్ = జయ స్త్రీ పొందుచేత. చెక్కు చెమర్పక = నిరాయాసముగా. ఒక్కించుక రేక మోవని = కొంచెమైనను ఆయుధపు గీటు వహింపని - ఉరః స్థలంబునన్ = వావక్షంబున - నీ...చి= నీకుచములయందలి కుంకుమరసంపు గీఱల నంటునట్లు చేసి (గాయములు కలిగినట్లు తోఁపఁజేసి అని భా.) సూడు = పగను. (2) ప్రచ్ఛన్న వేషంబులన్ = మాఱు వేషములతో. మురారి... నన్ = కృష్ణునిచే పంపఁబడిన (యొక) యాదవునిచే చూపింపఁబడిన మంచి మార్గమున. నదీ = తూర్పుగా పాఱెడియేఱ్లను - నదంబులున్ = పశ్చిమము గా బాఱు నేఱ్లను. జనపదంబులున్=గ్రామములను. (3) ఉపాయన ఆనతులు= కానుకలను నమస్కారములను. ఉపగూహన బహూకృతులు = ఆలింగనము లనెడి బహుమానములను.

ఇంద్రప్రస్థపుర ప్రవేశము.

(4) దశ దిశా దుస్సహ నిస్సాణ ప్రముఖ నిస్వనంబులు బోరుకలంగ, నలంకృత నిస్తుల స్తంబేర మారూఢుం డై గగనోల్లేఖి తోరణ ధ్వజోల్లోచ ప్రాంచ త్సిచయ ప్రచయ ప్రచలత్ ప్రచలాకి చిత్రచ్ఛవి వ్యాప్త హేమచ్ఛవి ఫలగుళుచ్ఛ విరాజ ద్రాజరంభా స్తంభ విజృంభిత ప్రతిమందిరంబును, (5) విలోకితృ బిబ్బోకవతీ వ్యాకోచ లోచన ప్రాచుర్య విభ్రాజమాన తనూభవోత్సవ దిదృక్షా గృహీతానేక విగ్రహ సహస్రాంబక విడంబి భర్మ హర్మ్య నికురుంబంబును, (6) నీరాజన లాజాక్షత కుసుమ కిసలయ వ్యాకీర్ణ కలశ గ్రహయాళు

(4) నిస్సా...బులు = భేరి మొదలగువాని ధ్వనులు. నిస్తుల = సాటిలేని - స్తంబేరమ = ఏనుఁగును - ఆరూఢుండు = ఎక్కినవాఁడు. గగన = ఆకాశమును - ఉల్లేఖి= ఒరయుచున్న - తోరణ = ద్వారములందును - ధ్వజ = టెక్కెములందును - ఉల్లోచ = మేలుకట్టులయందును - ప్రాంచత్ = మిక్కిలియొప్పుచున్న - సిచయ ప్రచయ = వస్త్రముల సమూహములయొక్క - ప్రచలత్ = ఎరుగుచున్న - ప్రచలాకి= నెమళ్ల (కాంతివంటి) - చిత్ర చ్ఛవి = పలువన్నెల కాంతిచే - వ్యాప్త = కమ్మఁబడిన - అచ్ఛ = స్వచ్ఛమైనట్టి - హేమ చ్ఛవి = బంగారపు కాంతివంటి కాంతి గలిగినట్టి - ఫల గుళుచ్ఛ = పండ్ల గొలలతోఁ గూడుకొన్నవై - విరాజత్ = ప్రకాశించుచున్న - రాజ రంభా స్తంభ = కొమ్మ నరఁటి స్తంభములచేత - విజృంభిత = శోభింపఁబడినవైన - ప్రతి మందిరంబును = సకల గృహములు గలదియు. (5) విలోకితృ = చూచుచున్న - బిబ్బోకవతీ = విలాసవతులయొక్క - వ్యాకోచ = వికాసముగలిగిన - లోచన = నేత్రములయొక్క - ప్రాచుర్య = బాహుళ్యముచేత - విభ్రాజమాన = మిక్కిలి ప్రకాశించుచున్న - తనూభవ = కుమారుఁడైన యర్జునునియొక్క - ఉత్సవ = వైభవమును - దిదృక్షా = చూడఁగోరికచేత - గృహీత = స్వీకరింపఁబడిన - అనేకవిగ్రహ = బహుమూర్తులుగల - సహస్రాంబక = దేవేంద్రుని - విడంబి= అనుకరించుచున్నట్టి - భర్మ్య హర్మ్య = బంగారు మేడలయొక్క - నికురుంబంబును= సమూహము గలదియు - (అనఁగా - మేడలు తమయందుండి చూచు స్త్రీలనేత్ర సముదాయముచే ఎట్లున్న వనఁగా కుమారుని యుత్సవముఁ జూచుటకు ఒక శరీరమును వేయికన్నులను చాలక యనేక శరీరములు గల్పించుకొని వచ్చి పెక్కువేల కన్నులతో జూచుచున్న దేవేంద్రులో యనునట్లుండె నని తా). (6) నీరాజన =

మహీ లేఖ మహిళా భూయిష్ఠ ద్రాఘిష్ఠ వేదికాంతరంబును నగునింద్ర ప్రస్థపురంబును సకలజనరంజన కుశల విశాలకటాక్ష కృపారసా వేశంబునఁ బ్రవేశించి, (7) మున్ను సుభద్ర ముహూర్తంబున సుభద్రా భద్రేభయానం జతురంతయానంబున శుద్ధాంతంబున కనిపి, ధౌమ్యాదుల కభివందనంబు గావించి, యాశీర్వాదంబులు గైకొని, నిజాగమనసంతోషరసోన్మేష భూషిత సుప్రసన్నాననబిసప్రసూనుం డును రత్నసింహాసనాసీనుండును నగుధర్మసూనునకు సాష్టాంగం బెరఁగి, భీమసేనునకు నమస్కరించి, యంతఃపురికిం జని కుంతీదేవికి వందనం బాచరించి, ద్రుపదనందన నుపచరించి, యిష్టాలాపంబుల సుఖం బుండె. 158

ద్వారకలో బలరామాదులు సభ చేయుట.

ఉ. అంతట ద్వారకాపురమునందు సభాపరిపాలుఁ డగ్గునో
దంతము యాదవుల్ దెలియు నట్లు హజారమునందు భేరి య
త్యంత రుషా కషాయిత హృదంతరుఁడై చలిపించె; మించె ది
గ్దంతి ఘటా శ్రవఃపుట భిదాచణ భీషణ భూరి భాంకృతుల్. 159

పారతులు - లాజ = పేలాలు - అక్షత = అక్షతలు - కుసుమ = పుష్పములు - కిసలయ = (మామిడి) చిగుళ్లు - వీనిచేత - వ్యాకీర్ణ = వ్యాపింపఁబడిన - కలశ=పూర్ణ కుంభములను - గ్రహయాళు = చేతులలో పట్టుకొనియున్న - మహీ లేఖ మహిళా= బ్రాహ్మణ స్త్రీలచేత - భూయిష్ఠ = క్రిక్కిఱిసిన - ద్రాఘిష్ఠ వేదికా అంతరంబును= అతివిశాలములయిన యరుఁగులయొక్క మధ్యభాగములు గలదియు. (7) సుభద్ర=శుభ ప్రదమైన. సుభద్రా భద్ర ఇభ యానక్ = భద్రగజము నడకవంటి నడకగలదైన సుభ ద్రను. చతురంత యానంబునన్ = అందలములో. శుద్ధాంతంబునకున్ = రాణివా సములోనికి. ధౌమ్య ఆదులకున్ = ధౌమ్యాచార్యులు మొదలగువారలకు. ఉన్మేష = పొంగుచేత - సుప్రసన్న=మిక్కిలి యనుగ్రహము కలిగినట్టి-ఆనన బిసప్రసూనుండును= కమలమువంటి ముఖముగలవాఁడును. ఎరఁగి = మ్రొక్కి.

159. ఉదంతము = వృత్తాంతమును. హజారమునందున్ = మొగసాలయందు. రుషా కషాయిత హృత్ అంతరుఁడు = కోపముచేత కలఁతపెట్టఁబడిన మనః ప్రదేశము

క. ఆనాదము విని హలి మొద
లైనయదూద్వహులు పురికి నరుదెంచి, సభా
సీను లయి, నరుని కపట వి
ధానము మఱి మఱియు నడిగి, తప్తాశయులై, 160

గీ. "యతి ననుచు వేషభాషల నటమటించి,
పొంచి తఱివేచి కన్నియఁ గొంచు నరిగె,
దొరఁకుసన్నాసి యనుమాట తిరము గాఁగ
నర్జునుం డద్దిరా! యెంత దుర్జనుండు! 161

శా. ఏతన్మాత్రమె కార్యభార్యమని పైయెత్తెన్నకే నేఁడు ని
ర్భీతిన్ బాలికఁ గొంచుఁ బోవ నుచితంబే? కండగర్వంబు! దు
ర్నీతుల్ యాదవవీరసింహములతో నేనా? బలారా! బలా
రాతి ప్రోద్భవుఁ డెంత సేసె! నిది తీరా వీరరాణ్మౌళికిన్? 162

ఉ. వంచన సేసి యిట్లు చెలువం గొనిపోవఁ, బ్రబలంబవైరి సై
రించునె? దుర్మదాధిప వరేణ్యులభూములు దున్ని ధూళి గా
వించఁడె? పిండిపిండిగఁ బ్రవీర విరోధి కిరీటరత్నముల్
దంచఁడె? ఘోర సీర ముసలంబుల వ్యర్థములే ధరించుటల్?" 163

గలవాఁడు. చఱపించెన్ = వాయింపించెను. దిగ్దంతి...ఘటా=దిగ్గజముల సమూహము యొక్క - శ్రవఃపుట = కర్ణపుటములను - భిదా చణ = భేదించుటకు పేరొందిన - భీషణ=భయంకరమైనట్టి - భూరి = అధికమైనట్టి - భాంకృతుల్ = భాంకారధ్వనులు.

160. యదు ఉద్వహులు=యాదవ శ్రేష్ఠులు. తప్త ఆశయులు = ఆగ్రహించిన హృదయముగలవారు.

161. వేష భాషలన్=వేషముచేతను మాటలచేతను. అటమటించి = భ్రమింపఁ జేసి. దొరఁకు సన్నాసి = దొరకినదానిని దొంగిలించుకొని పోవుటకై సన్న్యాసివలె నటించువాఁడు (దొంగ యనుట). అద్దిరా - ఆశ్చర్యము. తిరము = నిశ్చయము.

162. ఏతన్మాత్రమె = ఈ పాటియే. పై యెత్తు ఎన్నకే = పై చెలువు ఆలోచింపకయే. బలారా=బలారే. బల అరాతి ప్రోద్భవుఁడు = ఇంద్రకుమారుఁడు (అర్జునుఁడు). వీర రాట్ మౌళికిన్ = మహా వీర శ్రేష్ఠునికి.

163. ఘోర సీర ముసలంబులు=భయంకరమయిన నాఁగలియు రోఁకలియును.

క. అని కాళిందీ భేదనుఁ । డనువాక్య మొకింత విన్నయంతనె, మేఘ
ధ్వనిఁ గెరలెడు మద కేసరు। లన, యాదవాగ్రేసరులు మహా మత్సరులై,

ఉ.'యాదవవార్ధి వెల్లివిరియన్ మతి యాఁగెడు పాటిపేరుఁ డి
మ్మేదిని నెవ్వఁ? డిందులకు మీరలు గావలె? నేమె చాలమే?
పోదుమె? కట్టి తెత్తుమె? ఋభుప్రభునందనుఁ డెంత? వాని తం
డ్రే దురమం దెదిర్చినను, దేకుమడంతుము మాట లేటికిన్?' 165

గీ. అని, యుదగ్ర హలగ్ర హాగ్రగుఁ డైన
యన్న మాటలు సభవార లన్నమాట
లేమి చవి గామియును, దాల్మి యోమి, భక్త
జన కుశల కామి యులయదుస్వామి కనియె. 166

క."యదురాజకుల శిరోమణి,
యెదురా మీ కొకరుఁ? డుచిత మెఱిఁగియుఁ బరు లెం
చ దురాపకోప మూనుట
చదురా? తెగరానిచోట సైరణ తగదే? 167

[కావించఁడె - దండఁడె - పత్వము రావలయును.]

164. కాళిందీభేదనుఁడు=బలరాముఁడు. మేఘధ్వనిన్ = ఉఱుముచేత. కెర లెడు = ఉద్రేకించునట్టి. మద కేసరులు = మదించిన సింహములు.

165. యాదవ వార్ధి వెల్లి విరియన్=యాదవ బల మను సముద్రము వఱద పెట్టి నప్పుడు. మేదినిన్=భూమిలో. నేమె = మేమే. ఋభు...నుఁడు = ఇంద్రపుత్త్రుఁడు. తండ్రే - (కసంధి). దురమందున్=యుద్ధములో. దేహ మడంతుము= శరీర మంతయు గుద్దను మణఁచినట్లు మణఁచి వైతుము.

166. ఉదగ్ర=తీక్ష్ణమైన - హల=నాఁగటియొక్క - గ్రహ = గ్రహణమందు- అగ్ర్యగ్రుఁడు=జాగ్రత్తగలవాఁడైన. తాల్మి ఓమి = సహనము వహించి. భక్త జన కుశల కామి = భక్తులకు క్షేమమునే కోరుచుండు శ్రీ కృష్ణుఁడు. యదుస్వామికిన్=యాదవ ప్రభువగు బలరామునితో.

167. యదు...మణి = సంబోధన. ఉచితము = యుక్తమును. పరు లెంచన్= అన్యులు నిందించునట్లుగా. దురా...రా = వహింపఁదగని కోపమును వహించుట చాతు ర్యమా. తెగ...దే = తెంపుచేయుటకు వలను లేనిచోట సహనము మంచిది గాదా.

క. ద్రోణాచార్యుల శిష్యుఁడు। బాణాసన నిపుణుఁ డరినృపాలక మకుటీ
శాణాగ్ర తేజితోగ్రకృ। పాణాంచద్భుజుఁ డతండు ప్రభుమాత్రుండే?

ఉ. ఆపురమర్దనుం డయిన నాతని నడ్డము దాఁకి నిల్వఁగా
నోపఁడు; మత్స్యయంత్రము మహాద్భుతి నేసి స్వయంవరంబునన్
ద్రౌపదిఁ గైకొనన్ జెనకు రాజకుమారుల పాటెఱుంగమే?
మూఁపులు మూఁడగున్ రిపుచమూపులఁ గన్నపు డక్కిరీటికిన్. 169

ఉ. మాలిమి లేదు గాన, ననుమానము నామదిఁ దోఁచె, నప్పుడే
బాలిక సేవ సేయఁ బనుపన్ వల దంటిని గాదె? దాని కే
మీలువు గల్గు మేనమఱఁ దింతయె యాతఁడు; నైన దైనదే;
లోలత నింక నాగవలిలోపల నిష్ఠుర మేల పల్కఁగన్? 170

ఉ. క్రీడి సమాను లెంచఁ గలరే యిల ఱేఁడులలోనఁ? దూలఁబో
నాడఁడు వైరి నైన; విడనాడఁడు నెయ్యము కోపగించియుం;
జూడఁగలట్టివాఁడు; సరసుండు; సుభద్రకు హర్షవార్ధి నో
లాడఁగ నింతకంటె నను వైనవరుం డిఁక నెవ్వఁ డివ్వలన్? 171

ఉ. నమ్మినవారు పాండునృపనందను, లందఱిలోనఁ బెద్దఁగా
మిమ్మె గణించు ధర్మజుఁడు, మీ రటకున్ విజయంబుసేయ వే

168. బాణ = అమ్ములయొక్క - అసన = ప్రయోగమందు - నిపుణుఁడు. అరి నృపాలక=శత్రు రాజులయొక్క-మకుటీ శాణ=కిరీటము లనెడు సానలయొక్క-అగ్ర= చివరలచేత - తేజిత=పదనుపెట్టఁబడిన - ఉగ్ర = భయంకరమైన - కృపాణ = కత్తిచేత - అంచత్ = ఒప్పుచున్న - భుజుఁడు = భుజముగలవాఁడు.

169. ఆ పుర మర్దనుండు = త్రిపుర సంహారకుఁడైన యా రుద్రుఁడు. కైకొనన్ = పరిగ్రహింపఁగా. చెనకు = అతనిని తాఁకినట్టి. రిపు చమూపులన్ = శత్రుసేనానాయకులను. మూఁపులు మూఁడగున్ = భుజములు రెంటికి మూఁడయినట్టు లుండును - శత్రువుల సంహరించుటకు మహోత్సాహము పెరుఁగు ననుట.

170, మాలిమి=పరిచయము. ఈలువు = అభిమానము. లోలతన్ = చాపల్యము చేత. నాగ...రము—పెండ్లియంతయు స్నేహమర్యాదలతో నెఱవేఱినపిమ్మట నాగవలిలో జగడము గల్గినచో వైమనస్యమాత్రమే గాని పెండ్లికి భంగము లేదు.

గ మ్మెదు రేఁగుదెంచి కడుఁ గన్నులఁ గప్పుకొనుం, బదుం" డనం;
దమ్మునిమాట యన్న జవదాఁటనియన్న పసంభ్రమంబుగన్, 172

బలరామాదులు ఇంద్రప్రస్థమునకు అరుగుట.

మ. గజ కంఖాణ శతాంగ పత్తి బలవర్గంబు ల్పమగ్రంబు లై
భజియింపం, బితృపుత్రపౌత్ర సుహృదా ప్త శ్రేణి గూడం, బ్రియా
నుజుఁడుం దాను సమస్త వస్తు ధన సందోహంబుతో వచ్చె స
ర్వజనానందకరంబుగాఁగ నటు లింద్రప్రస్థముం జేరఁగాన్. 173

ఉ. అంతకుమున్నె, కృష్ణుఁడు హలాయుధుఁ డోడ్కొని వచ్చుచున్న వృ
త్తాంత మెఱింగి, కవి మెఱయన్ నగరిం గయిసేయఁ బంచి, య
త్యంతవినీతి ధర్మజుఁడు దమ్ములుఁ దా నెదు రేఁగి, రేవతీ
కాంతునకుం బ్రణామములుఁ గాన్కలుఁ జేసి యథాక్రమంబునన్;

మ. చెలువం దెచ్చుచు నుండి యీసున శునాసీరాత్మజుం డమ్మహా
బలముం జేరఁగఁ బోరు మేదురదురాపక్రోధముం బాసి లో
నలరం, గాఁగిటఁ జేర్చె, శంభుజ భుజాహంకార రేఖా నిర
ర్గళ మార్గ ప్రబహున్ ప్రలంబహు బహూకారంబుగాఁ బల్కుచున్,

ఉ. బావ యటంచు వావి నడుపన్; భయభక్తుల మ్రొక్కి వచ్చు న
ద్దేవకిపట్టి ధర్మజుఁ డతిత్వరితంబుగ గ్రుచ్చి యెత్తి, త

172. అన్నన్ = అనినయెడల. జవ దాఁటని యన్న = ఇంచుకయేనియు నతిక్ర
మింపని శ్యేష్ఠభ్రాత.

173. శతాంగ = తేరులయు - పత్తి = కాలరులయు. సుహృత్ = మిత్రి.

175. ఈసునన్ = కోపముచే. మేదుర = దట్టమయిన. లోన్ అలరన్ = మన
స్సులో సంతోషించునట్లుగా. పోరు = పోరిన హేతువుచేతఁ గలిగినట్టి. శంభుజ =
కుమారస్వామియొక్క - భుజ అహంకార రేఖా = బాహు పరాక్రమ విలాసమందలి -
నిర్గళ = నిరాతంక మైన - మార్గ=వైఖరిచేత - ప్రబహున్ = మిక్కిలి అధికుఁడైనట్టి -
ప్రలంబ హున్ = ప్రలంబాసుర హంత యగు బలరాముని, బహూ కారంబుగాన్ =
బహుమానపూర్వకముగా. కాఁగిటఁ జేర్చెన్ = ధర్మరాజు ఆలింగనము చేసికొనెను.

176. దేవకి పట్టిన్ = శ్రీ కృష్ణుని. తద్భావము = ఆ కృష్ణ భావన. తాల్చిన

ద్భావ మెదం గుదుర్పడఁగఁ దార్చినభంగిఁ గవుంగిలించి, ‘మా
కీవ గదయ్య సర్వశుభ హేతువు నిచ్చలు.’ నంచు నెంచుచున్, 176

గీ. కెడల బలరామకృష్ణులు నడుమఁ దాను,
భద్రదంతావళము నెక్కి పాండవేయ
ముఖ్యుఁ డతిరాజసంబున మువ్వెలుంగు
పోలిక, బాసంగ వచ్చెను బ్రోలి కపుడు. 177

ఉ. అంతిపురంబులో నరిగి, యన్నకు వందన మాచరించు నా
కుంతికి మ్రొక్కి, భక్తిఁ దమకుం బ్రణమిల్లిన ద్రౌపదీసతిన్
స్వాంతము రంజిలం బలికి; శ్యామ హరిత్ పరిధాను లొప్ప రం
తంతకు నిష్టబాంధవ సమాగమ సౌఖ్యమునన్ జెలంగుచున్. 178

క. దొర వెట్టిన హారు వెట్టిదో!
యరు దాహా! విడుదు లున్న హావణిక లులుపా
పరిభవము! నిర్ద్రభోగమొ
దొరకెం దమ కననివారు తుది లే రొకరున్. 179

క. వీయమువారికి నిట్లు ద
వీయముగా నుండి వచ్చు విపులశ్రమముల్
దీయ, ముదం బొనరిచి, కడుఁ
దీయము కనిపింపఁగా యుధిష్ఠిరుఁ డనియెన్. 180

భంగిన్ = చేర్చిన విధముగా. ఎంచుచున్ = పొగడుచు.

177. కడలన్=పార్శ్వములందు. భద్ర దంతావళమున్=భద్రజాతి గజముపై. మువ్వెలుంగు=బ్రహ్మ విష్ణు మహేశ్వరులయొక్క -బ్రహ్మ పసుపువన్నెవాఁడు-విష్ణుఁడు నీలవర్ణమువాఁడు- శివుఁడు శ్వేతవర్ణమువాఁడు— తానును కృష్ణుఁడును బలరాముఁడును (వరుసగా) అట్టివారే. ప్రోలికిన్ = నగరమునకు.

178. అన్నకున్=అన్నయైన వసుదేవునకు. స్వాంతము = హృదయము. శ్యామ హరిత్ పరిధానులు = నీల పీతాంబరులు - రామ కృష్ణు లనుట.

179. హారువు=కట్టడ. హావణికలు = సింగారములు. ఉలుపా పరిభవమున్ = కానికల విభవమును. అరుదు = అపూర్వము.

180. దవీయముగాన్=కడుదూరమునుండి. విపుల=మిక్కుటమైన. తీయన్=

క."చనవున బలిమిం గన్నియఁ
గొని వచ్చి వివాహ మాటకు స్వతంత్రులఁగా
నొనరించినార మము; ని
ట్లనుకూలత గల్గు బంధు లవనిన్ గలరే? 181

గీ. ఆదినారాయణుండ వీ మురాసురారి;
యురగకులభూషణుండ వీ; వరసి చూడ,
నిట్టి మీ బాంధవము గల్గ నెట్టితపము
సేసినారమొకో మేము సీరపాణి." 182

ఇంద్రప్రస్థమున వైవాహికోత్సవము.

చ. అని ప్రియభాషణంబుల మనోబ్జము రంజిలఁ జేయు; సంభ్రమం
బున హాలి 'సర్వసన్నహనమున్ దగ ని ట్లెదు రేఁగి పెండ్లి సే
సిన దొర యొండు లేఁ' డనఁగఁ జెల్లెలి ముద్దుమఱందిఁ గోరికల్
పెనగొనఁ బెండ్లికూఁతుఁగను బెండ్లికుమారుఁగఁ జేసి వేడుకన్, 183

సీ. సకలవాద్యములు బోరు కలంగ నెడ మీఁక
నలుఁగులు నులుపాలు నడుచు చుండ,
నిఖిల బాంధవ రాజ నికరంబు మేలైన
యుడుగరల్ గొని వచ్చి పొడగనంగ,
నాశ్రిత విద్వత్కవి శ్రేణులు యథేష్ట
సంభావనలఁ జాల సంభ్రమింప,

తీఱునట్లుగా. తీయము = ప్రియము.

181. స్వ...మమున్ = స్వతంత్రులనుగా మమ్ము మీరే చేసినారు.

182. ఉరగ(=నాగ) కుల భూషణుండవు - శేషుఁడ వనుట.

183. మనః అబ్జము = హృదయ కమలము. చేయన్ - కర్త యుధిష్ఠిరుఁడు. తగన్ = ఒప్పిదముగా నుండఁగా. ఇట్లు=ఈ హాలివలె. ఎదురు ఏఁగి = తనయింటికి పెండ్లికుమారుఁడు వచ్చుటకు బదులుగా తానే ఆతనియింటికి పోయి. పెనగొనన్ = రట్టించునట్లుగా.

184. బోరుకలంగన్ = బోరున మ్రోయఁగా. నలుఁగులున్ = నలుఁగుఁబిండ్లును. ఉలుపాలున్ = భోజన వస్తువులును. ఉడుగరల్ - కట్నములను. పొడగనం

విందులఁ గర్పూర వీటి కాంబర వసం
    తముల నెల్లజనంబు దతనివి నొందఁ,
గీ. ప్రియము వినయంబు దాల్మి యోపికయుఁ గల్గి,
    'యచ్యుతాగ్రజ భీమసేనాగ్రజన్ము
లెంతటి మహాత్ము' లని జగం బెన్నఁ, జేసి
    రుచితగతి నొప్పు వైవాహికోత్సవంబు. 184

ఉ. అంతట నైదునాళ్లును మహామహిమం దగి, దంపతుల్ గృహా
భ్యంతర దేవ తార్య నతులై తన కన్నులి మ్రొక్క, రుక్మిణీ
కాంతుఁడు వల్కె లే నగవు గ్రమ్మఁగ 'మీ రిటు లెల్ల కాలముల్
మింతురుగాక శోభనము మీఁదనె శోభన మై ముదంబుగన్.' 185

క. అని దీవించిన, లోలో
నవె ముసిముసి నవ్వు లొలయ నమ్రాననులై
తనరిరి వా రా మాటకుఁ
బునరభివాదనము చేయు పోల్కి జనింపన్. 186

చ. తొలఁకెడు ప్రేమ బందుగులతో మణిపాత్రికలందు నప్పు డు
జ్జ్వల దమృతాన్నముల్ కొలము సామికి నప్పనగాఁగఁ బండు వె
న్నెల బయలన్ భుజించి, నెఱ నీ టొసఁగన్ సగపాలు గంబురా
గులికిన కమ్మవీడె మొకకోమలి యీఁ గొని, క్రీడి వేడుకన్; 187

గన్ = దర్శనము చేయఁగా. సంభావనలన్ = సత్కారములచేత. కర్పూ...లన్ = కర్పూర తాంబూలములచేతను వస్త్రములచేతను కుంకుమపూ వసంతములచేతను.

185. గృహా...నతులు = ఇంటిలోపల నున్న దేవతలకును పెద్దలకును నమస్కరించినవారు. శోభ...మై— పెండ్లి ద్వారకలో నొకసారియు ఇంద్ర ప్రస్థములో నొకసారియు జరిగిన దని భావగర్భిత మయిన హెచ్చరిక.

186. నమ్ర ఆననులు = వాంచిన ముఖముగలవారు. పునః అభివాదనము = రెండవయు నమస్కారము.

187. ఉత్ జ్వలత్ = ప్రకాశమానమైన - అమృతాన్నముల్ = పరమాన్నము చిత్రాన్నము మొదలయిన యన్నవిశేషములు. కొలముసామికిన్=చంద్రునికి. అప్పన=

ఉ. చందురుఱాతి బాగడపు జంటబవంతి వెడందయంకణం
పుం దగు లూని పార్శ్వములఁ బొల్పగు పల్వగ కెంపుటంచుఁ డా
కుం దెలి గుండు కంబముల క్రొంజిగిబోదెల నందగించి పై
సందుల, బంచవర్ణమణి జాలకముల్ రహిఁ జూప; లోపలన్, 188

ఉ. బంగరు మేలికంబములఁ బాటిలు వాటపుమధ్యరంగమున్
జెంగట జీవరత్నముల చెక్కడపుంబని మించు సెజ్జయిల్,
ముంగల వజ్రపుంబలుకలోవ పొసంగిన నొప్పు చప్పర
మ్మున్, గల భావచిత్ర నవ మోహన కేళిగృహాంతరంబునన్; 189

సమర్పణము. సగ...వీడెము = సగము పచ్చకర్పూరము పెట్టిన కమ్మఁదనముగల తాంబూలమును. తాంబూలములో స్త్రీలు వేసికొను పచ్చకర్పూరములో సగమే పురుషులు వేసికొందురు. *

188. చందురు ఱాతి బాగడపు = చంద్రకాంత మణుల కట్టడముగల - జంట బవంతి = బంవంతిచుట్టును కట్టిన పైబవంతియొక్క - వెడంద యంకణంపుందగులు= విశాలమైన ముంగిలియొక్క సంబంధమును. ఊని = పొంది, పార్శ్వములన్ = ప్రక్కల యందు, పొల్పగు= చక్కనైన - పల్వగ...బముల=అనేకవిధములైన కెంపులతోఁజేసిన బవరిటాకులు గలిగిన తెల్లని గుండ్రని స్తంభములయందలి - క్రొం జిగి బోదెలన్=నూతన కాంతులుగల బోదెలచేత, అందగించి= సొగసుఁగలదై, పై సందులన్=మీఁది సందుల యందు, పంచ...ముల్ = తెలుపు నలుపు ఎఱుపు పసుపు ఆకుపసుపు వన్నెయుఁ గల రత్నముల (తోఁచేయఁబడిన) కిటికీలు, రహిన్ చూపన్=అందముఁ గనఁబఱుచుచుండఁ గా, లోపలన్ = ఆలోఁగిటిలోపల.

189. కంబములన్=స్తంభములతో. పాటిలు=ఒప్పుచున్న-వాటపు=ఇమ్మయిన-మధ్యరంగము = లోఁగిలినడుమ చౌకముగా కట్టిన గృహవిశేషము. జీవరత్నముల = సర్పములు బ్రదికియున్నప్పుడే వానిఫణాగ్రములనుండి తెచ్చిన రత్నములయొక్క. సెజ్జయిల్= పసుక టిల్లును. ముంగలన్=దానిముందఱ. వజ్ర...ప్పు=వజ్రమణుల పలకలచేతఁ దీర్చిన చూఱుపట్టెచేత నొప్పుచున్న - చప్పరమ్మున్ = పువ్వుల పందిరియు, భావ...నన్ = శృంగార భావములగల చిత్తరువులచేత నూతనమైన మోహాకరమైన క్రీడాగృహంబు లోపల.

* మృగమద సౌరభ విభవ ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీ గంధ
స్థగిత శిశిర పరిమళ పై। మగువపాలుకు దెలుపు నొక్కమారుత మొలసెగ. మను.

చ. కెలఁకుల వజ్రముల్, నడుమఁ గెంపులు, మూలల ముత్తెముల్, పర
స్థలములఁ బచ్చలుం, సుళువుజాతి తగన్, బని హార్వ నందమున్
వెలయఁగ, దేటి చూడఁ గను విం తయి కోటికిఁ గోటి యైనన్
విలువ యొనర్పరాని యొక నిద్దపు మంచముపై వసింపఁగన్; 190

ఉ. గోవజవాది కస్తురియుఁ, గుంకుమ, గంధము, పైఁడిగిన్నెలన్
దావి బుగుల్కొనం గెలనఁ దార్చిరి పంజరకీరశారికల్
'దేవ, పరాకు సామి' యని తెల్పఁగ రత్నపుఁ గీలుబొమ్మలే
కావలెఁ గొంద ఱందు నుడిగంపు టొయారపు ముద్దుజవ్వనుల్. 191

క. అందలి క్రొందలిరుంబోఁ । డ్లందలి కందళిత శుక ముఖాలాపరసం
బందలి నుందలిమంబులు । నందలి పొందళుఁది తెరలు నవలం గలవే!

ఉ. చక్కఁదనంబు లెల్ల నొకచక్కినె దొంతరగాఁగ నిల్పెనో,
యెక్కడఁ జూడఁ జూడ్కి కదియే విడిప ట్టగుఁ; జూడఁ జూడఁగా
మిక్కిలి వింత యై మెఱయు; మెచ్చులకున్ నెల వీ దొకింత! య
మ్మక్క! గణింపఁగాఁ దరమె యా పడుకింటి విలాససంపదల్! 193

గీ. ఉండె నరపతి యందు మే నుబ్బుచుండ,
సకలసామ్రాజ్య మేలిన యంత వేడ్క;
రమ్య మగునిల్లు మే లైన రాజముఖియుఁ
గలిగె నఁట, యంతకన్న భాగ్యంబు గలదె? 194

190. కెలఁకులన్ = పార్శ్వములందు. పర = ఇతర. సుళువుజాతి = తీఁగనొగా. పనిహార్వన్ = పనివానితనమును. చెక్క = చెక్కఁబడఁగా. కోటికిన్ = కో డొకటికి. కోటి = కోటివరహాలు. నిద్దపు = నునుపుగల.

191. గోవ జవాది = గోవాసీమ జవాదియు. బుగుల్కొనన్ = గుప్పుచుండఁగా. కావలెన్ = కాఁబోలు ననిపించునట్టి. ఉడి...నుల్ = చేటికలు. తార్చిరి = కదియించిరి.

192. కందళిత = అంకురించిన. ఆలాప = పలుకులయొక్క. మందలిమంబులుఁ = నున్నని పానుపులును. పొందు అళుఁది = పొందికగల పసుపుపచ్చరంగుగల.

193. చక్కనె = స్థలమందే. చూడ్కికిన్ = దృష్టికి - విడిపట్టు = నివాసస్థానము (దృష్టి అక్కడనే నిలిచిపోవు ననుట). నిలువు = అవకాశము.

194. రాజ ముఖి = చంద్ర వదన.

క. అంతటఁ బ్రౌఢసఖీతతి
కాంతామణిఁ గాంతుకడకుఁ గదియించుటకై
వింతగ మోమునఁ జిఱునగ
వింత గనంబడఁగ ముదితహృదయాంబుజలై, 195

సీ. "జడకుచ్చు గైసేయు, ముడువు చేడియ విరుల్,
వేనలి వట్టిన పీడకుండఁ;
జేర్చుక్క సతి యుంద, తీర్చుము తిలకంబు,
గస్తూరి చెమటచేఁ గరఁగకుండఁ;
గొను జంటఱవిక, కుంకుమగంద మలఁదు, మో
చెలి యెంత యొరసినఁ జిటులకుండ;
మొలనూలిదిగొ బోటి చలువ పొందుగఁ గట్టు,
సయ్యాటలనె నీవి సడలకుండ;
గీ. తరుణి కివి యిచ్చుఁ గద మెచ్చుఁ దప్ప." దనుచు,
నేరుపరులైనవారిఁ గా నేరుపఱుపఁ,
గాంత నవసంగమార్హశృంగార విభవ
లీల నలరించి రాజవరాలి నపుడు. 196

క. "తడ వేటికి? లే జవ్వని,
విడె మిదె వడిగొనవె; మంచి వేళ సుమీ యి
ప్పుడు; రా, కన్నియ వల్లభు
కడఁ బెనఁగుదు గాక పెనఁగఁగా నిటఁ దగునే? 197

సీ. ప్రియముతో రమ్మని పిలిచినఁ, జేరఁ బో
యెదవు గా కూరకుండెదవు సుమ్ము;

195. తతి = సమూహము. చిఱునగవు + ఇంత.

196. (౨) చేర్చుక్క = పాపటబొట్టు. (తీర్చుము—తీర్పుము అనవలయును). (3) జంట ఱవికను = జమిలికుట్టు ఱవికను. చిటులకుండక = రేఁగి పోకుండునట్లు. (౪) సయ్యాటలనె = చెరలాటలయందే. నీవి = పోఁకముడి.—ఇందలి సంబోధనలు ప్రసాధికలం గూర్చి. నవ సంగమ అర్హ = తొలి కూటమికి తగిన.

చెంతఁ గూర్చుండంగఁ జేఁ జూపఁ గూరుచుం
డెదవు గా కూరకుండెదవు సుమ్ము;
విడెము చేతి కొసంగ వినయంబుతోడ నం
దెదవు గా కూర కుండెదవు సుమ్ము;
మధురోక్తి వినఁగోరి మాటాడ, మాఱు వ
ల్కెదవు గా కూర కుండెదవు సుమ్ము;
గీ. కాక విభుఁడైనఁ గొంత సిగ్గరితనంబు
గడలుకొని యున్నఁ గ్రక్కునఁ గడకు రాక,
చక్కఁగ నొకింత సేపటు సమ్ముఖమున
నిలువుమీ రత్నపాంచాలి చెలువు మీఱి. 198

క. అనవలసి యంటి; మింతే;
నినుఁ జూచిన నింద్రతనయునికి నింద్రతనూ
జునిఁ జూచిన నీకును మఱి
మర సూరక యున్నె పూర్ణిమా చంద్రముఖీ? 199

సీ. చిలుక నీచేఁ గాక చెలిచేత నుండదే,
నిమిరి యిప్పుడె మాట నేర్పవలెనె?
యెదుట గొసెన వేయ కిడీ నారు, దెమ్మని
వీణ యిప్పుడె మేళవింపవలెనె?
పటము గానుక దెచ్చి పట్టిన, నిప్పుడే
చిత్తర్వునకు హర్వు చెప్పవలెనె?
మంచిమాటలు తోఁచె నంచును బలకలో
నిప్పుడె కవిత వ్రాయింపవలెనె?
గీ. గంట సెప్పినవారిఁ గ్రేఁగంటఁ గనెదు,
లెండు పోద మటన్న నటుండు మనెదు,

198. కడలుకొని = అతిశయించి. కడకుఁ = ఇవలికి. రత్నపాంచాలి = రత్నాలు దాపిన (బంగారు) బొమ్మయొక్క.

200. నిమిరి = దువ్వి. గొసెన = ఒఱ. కంచిరయే — దూరమా అనుటకు వాడుకమాట.

వడిగ రావమ్మ, కంచియే పడుకటిల్లు?
కన్నియలఁ గంటి; మిటు లెందుఁ గాన మమ్మ. 200

ఉ. ఎక్కడ నైన వేడుకమెయిన్ శుభవేళలఁ బాను పెక్కుచో
నొక్కసుమంత సిగ్గు వడుచుండెడు లేజవరాండ్రు లేరొ? యో
యక్క! యి దేమి? యింత గలదా! మఱి రే పిటువంటివారె పో
దక్కఁ బెనంగువారలు సదా మగనిన్ బిగికౌఁగిలింతలన్. 201

క. ఏకతమునఁ జెప్పుదుమో?
కా కందఱు వినెడు నట్లుగాఁ జెప్పుదుమో?
మా కొక్కటి దోఁచినయది,
నీ కెక్కడఁ గోప మగును నీరేజముఖీ? 202

ఉ. కేవలభక్తితో నచటఁ గేలివనంబున నీవు సారెకున్
సేవ లొనర్చుచోఁ గలిగెనే కత, యేకత నిందు వచ్చుచోఁ
ద్రోవల నిల్తు రేకత; వధూవరు లిద్దఱు నొక్కటైనచో
నేవగఁ బాఱునో మనసు? లెవ్వ రెఱుంగుదు రమ్మ జవ్వనీ? 203

ఉ. వేగిరకాఁడు మన్మథుఁడు వెన్కను ముందును జూడ, డంతకున్
వేగిరకాఁడు నీవిభుఁడు, వీరిఁ గటాక్షములందె యేలఁ జాల్
వేగిరకత్తె నీ వుచితలీలఁ దలంతువొ వేళ యెంతువో?
యీ గరువంపు సిగ్గు లవు డెక్కడ నుండు సరోజలోచనా? 204

201. దక్కన్ = తమకు వశ మగునట్లు.

203. ఏకతన్ = ఒంటిపాటుచేత, కలిగెనే = కలిగినది గదా - కత = మీయిరువురకును ప్రణయ వృత్తాంతము. నిల్తురు ఏకతన్ = ఒంటిగా అనఁగా మీ రిద్దఱుమాత్రము బసలు చేయుచుంటిరి.

204. వీరిన్ = మదనుని నీమగనిని. కటాక్షములందె = క్రేఁగంటిచూపులచేతనే. చాల్ = చాలునట్టి. ఉచిత లీలన్ = తగిన కృత్యమును (మదనకేళి నను). ఉచిత... యెంతువో = లీలనే తలంతువు గాని వేళను తలంపవు - అనఁగా ఎంతవేళ అయినదో తెలియక క్రీడించుచునే యుందువు - అని ప్రశ్న వాక్యాభిప్రాయము. అవుడు - మగనితో నీక కూడినప్పుడు. సరోజలోచనా = కమలాక్షీ.

204. అంగకములు ఉన్న తెఱంగున్ = కనికరింపఁదగిన వైనమీయవయవములు

ఉ. కన్నులఁ జేసి చూచిన, మొగమ్మటు ద్రిప్పినఁ, జేవిదిర్చినన్,
గన్నుబొమల్ ముడించినను, గాదన; మందుల కేమి? మున్ను మీ
రున్న తెఱంగు నంగకము లున్న తెఱంగుఁ దలంచి చూచినన్,
గన్నియ మాకు నమ్మికలు గావు సుమీ పదిలత్వ లేనియున్. 205

గీ. అయ్యోఁ గాకుండె, మంచిదే యందు కేమి;
కొంతసేపిటు నవ్వితి మింతె మేము;
చాలు, నిఁక నైనఁ జాగేల? సరసములను
ప్రొద్దు వ్రాయెడుఁ బడ నమ్మ ముద్దుగుమ్మ." 206

చ. అని, కయిదండ యొక్క మృదుహల్లకపాణి యొసంగ, నొక్క మో
హన నవమౌక్తికోపమ నఖాంకుర పాపటఁ జక్కఁ దువ్వ, శో
భన శకునమ్ము లొక్క కలభాషిణి ముందు దగఁ దెల్ప, మందగా
మిని యను టెల్ల నప్పు డినుమిక్కిలిగాఁ దనయందు నిల్వఁగన్, 207

ఉ. తాలిమిఁ గ్రుంగఁ ద్రొక్కి, మదిఁ దత్తఱముం దమియుం భయంబు హే
రాళము గాఁగ, మైఁ జెమట గ్రమ్మఁగఁ, గొంకుచు మెల్ల మెల్లనే
బాలిక యేగుదెంచె విభుపాలికిఁ, బ్రాణసఖుల్ దెమల్పఁగా,
యేలిక మ్రోలకున్ మనవి కేఁగెడు న య్యభిమాని పోలికన్. 208

ఉ. చంచలనేత్ర రాఁ గలుగు సంభ్రమ మే మనవచ్చు? వాసనల్
ముంచుకొనెన్ సమస్తగృహముల్; మిఱుమిట్లులు గొంచు నల్గడల్

పాలి కృశించి యున్న విధమును.

207. హల్లకపాణి = ఎఱ్ఱగలువవంటి హస్తముగల యొక చెలికత్తె. కయిదండ = చేయూఁత. మోహన...ర = మోహకరమైనట్టియు క్రొత్త ముత్తెములతో సమానమైన మొలకలవంటి గోళ్లుగలది. కలభాషిణి = మధురముగా పలుకునట్టిది. ముందు = ఎదుట - తగన్ = ఒప్పువట్లుగా. హల్లకపాణి - మోహ...ర - కలభాషిణి - మందగామిని—సాభిప్రాయములు.

208. తనూ రుచులు = దేహ కాంతులు. ఇంచుక రాక తొలుతనే = వచ్చియు రాక మునుపే.

209. తఱుఁగన్ = అగపడకుండుటకు. జాడన్ = విధమును. తలఁకులు =

ముంచుకొనెన్ దనూరుచులు; ముంగిటి కించుక రాక తొల్తనే
ముంచుకొనెన్ నృపాలునకు మోహపుఁ గోర్కులు నెమ్మనమ్మునన్.

గీ. మఱుఁగుఁగోరెడి కన్నియ తెఱఁగుఁ జూచి,
చూడఁ గోరెడి యువరాజు జాడఁ జూచి,
వలఁతు లైనట్టి యాకూర్మి పొలఁతు లపుడు
కూర్చి సమకూర్చి యిరువురఁ గూర్చి యనిరి. 210

గీ. "తేరు దా నెట్లు గడపెనో తెలియరాదు,
తేరు గదలించినట్లు దోతేరవలసెఁ;
గన్నె యిందాఁక నే మెఱుంగదు సుమయ్య,
తేరుగడ కాఁగ మెల్లన దిద్దుకొనుము. 211

క. పాటలబింబాధర కసి
గాటుల కోప దని పలువగలఁ దెలుపంగా
నేటికి? నెఱింగి నహుపుము
మీటిన విచ్చుచనుదోయి మీచేతి దిఁకన్. 212

గీ. మీఁద లెఱుఁగంగవలయు శృంగార మెల్ల
యువతితిలకంబుకంటె నో నవమనోజ;
విభుఁడు మది మెచ్చి కర్పూరవీటి యొసఁగ,
ముద్దుమొగ మెత్తరాదె యో మోహనాంగి. 213

ప్రోదలు.

210. తోతేర వలసెన్ = తోడ్కొని రావలసి వచ్చినది. తేరుగడ కాఁగన్ = చక్కఁబడునట్లుగా.

211. పాటల బింబాధర = ఎఱుపు తెలుపు గలసిన వర్ణముగల దొండపండువంటి యధరముగల సుభద్ర. కసి గాటులకున్ = కసి కొలఁది గంటు సేయుటకు(అధరమందు దంతక్షతములు సేయుటకు). ఓపదు = తాళదు. పలు వగలన్ = అనేక విధములుగా (దంతముల విధములను అనియు).

213. వలరాజు కొలుచునంతటి = మన్మథుఁడు భృత్యుఁడై కొలువు చేయునట్టి - అతనికన్న సుందరుఁ డైన యనుట-(వియోగమందు వలరాజు ఏఁచినను ఇప్పుడు సంయోగ

క. వలరాజు కొల్చునంతటి
చెలువుఁడు నిను గూడఁ గలిగెఁ. జెప్పెడి దేమీ ?
కలఁ డికఁ నీఫాలింటన్
జెలియా, యలచందమామ జేజే యెపుడున్. 214

క. రా వక్క, వక్కలాకులు
గో వక్క, శుభోత్తరముగ గొబ్బున విభుచే
నీ వక్క, సేవ సేయుము,
నీ వక్కఱ గలిగి రమణునికిఁ జిత్తము రాన్. 215

గీ. అనుచుఁ గప్పురబాగాలు నాకుమడుపు
లచ్చకోరాక్షి చేతి కందిచ్చి, మిగుల
నంతికము సేర్చి 'చేపట్టు మయ్య కోర్క
లాదవఁగాఁ జేయ సామి యువతిశయము." 216

క. అని కన్నియ హస్తాబ్జముఁ
దన శ్రీహస్తమునఁ జేర్పఁ; దాత్పర్యమునన్

మందు అనుకూలుఁడై సేవించు ననియు భా.) కలఁ...జేజే = మన్మథుఁడు వశుఁ డయి వాఁడుగాన అతనికి చెలికాఁడును మామయు నగు చంద్రుఁడును నీకు అనుకూలుఁ డగును-నీకు వమునందు చంద్రరేఖలవంటి నఖక్షతములు ఇఁకను కలుగును లే అని మర్మము. (రలలకు అభేదముగాన 'అల' యనుపదమును నఖక్షతార్థమున 'అర' గా గ్రహింపవలయును.)

215. రావక్క = రావమ్మా. గోవక్క = గొనవమ్మా. శుభో...క్క = శుభాభివృద్ధియగునట్లు శీఘ్రముగా భర్తచేతికి ఈవమ్మా.

216. కప్పురబాగాలున్ = కర్పూరము గలసిన వక్కలును. ఆకుమడుపులు= తములపాకుల చుట్టలును. అంతికము = సమీపము. సామి = నాయేలినవాఁడా. యువతిశయమున్ = ఈ చిన్నదానిచేతిని. కోర్క...యన్ = కోరికలు చేకూడునట్లు చేయుటకై. చేపట్టుమయ్య = చేతను పట్టుకోవయ్యా. [అందిచ్చు శబ్దపల్లవము - క్త్వార్థకారసంధి గాదు; పట్టుమయ్య - అయ్యపదమును అను ప్రయుక్తముగా భావింపనందున పట్టవయ్య అని వ్యతిరేకరూపముం బ్రయోగింపలేదు.]

217. తాత్పర్యమునన్ = అక్కఱతో.

గొని యామాటల చతురత
మనమున మెచ్చుకొను రసికమణి వేమాఱున్. 217

చ. 'కలయఁగ మంచిలగ్న మిది, గట్టిగ నే గడె లెన్నియయ్యె నో
తెలిసెద.' నంచు నొర్తుఁ, 'జనుదేర ద దే?' మని యొర్తు, 'నెచ్చెలిన్
బిలిచెద' నంచు నొర్తు, నొకపే రిడి వా రిటు లేఁగి రంద; అ
చ్చెలియల వెంటనే సగము సిగ్గరిగెన్ దరుణీలలామకున్. 218

ఉ. పంచశిలీముఖంబులును బచ్చనివిల్లును బూని యెక్కు సం
ధించుచు, 'నిర్వ్యరం బెనఁచి నెమ్మిఁ గరంచు కడంక చూడుమీ,'
యంచు, గవాక్షసీమ నవు డా యెలతెమ్మెరఁ గూడి, వేడుకన్
బొంచులు సూడఁగాఁ దొడఁగెఁ బో మకరాంకుఁడు గానకుండఁగన్.

గీ. పతియు సతి కేలు పట్టినపట్టు విడక,
పెడమఱల వామకరమునఁ బిఱుదుఁ జుట్టి,
పట్టి, రా సీడ్చి కూర్చుండఁ బెట్టి నపుడు,
తొడ తొడయుఁ దాఁకెఁ దమి సిగ్గుఁ గడకు నూక. 220

సీ. నెఱికొప్పు కొనగోర నిమిరినయంతనే
తళుకు లేముద్దుఁ జెక్కిలి చెమర్చెఁ;
దళుకు లేముద్దుఁ జెక్కిలి నొక్కినంతనే
వలి గుబ్బ చనుఁగవ పులకరించె;
వలి గుబ్బ చనుఁగవ నలమినయంతనే
నతనాభి నీవిబంధంబు ప్రిదిలె;

218. అది = ఆపోయినచెలి. ఒకపేరు ఇడి=ఒక్కొక్కనెపము పెట్టి. తరుణీలలామకున్ = యువతీ తిలకమునకు.

219. ఎక్కు సంధించుచున్ = నారి యెక్కు పెట్టుచు. పెనఁచి = పెనఁబెట్టి. నెమ్మిన్ = ప్రేమచే. కరంచు = కరఁగంజేయునట్టి. కడంకన్ = నా ప్రయత్నమును. కానకుండఁగన్ = తా నదృశ్యుఁడై (అనంగుఁడు గాన నదృశ్యుఁ డనియు పొంచు చూచువారు స్వయము కనఁబడరు గావున అట్లే చేసెనాఁ డనియు భా.)

220. తమి సిగ్గుఁ గడకు నూకన్ = అన్యోన్యాంగసంగముచేత వలపు హెచ్చిన దనియు సిగ్గు తొలఁగిన దనియు భా.

నతనాభి నీవిబంధము నంటునంతనే
తను వెల్లఁ బరవశత్వము వహించెఁ;
గీ. నవలఁ జెప్పెడి దేమి? యానవరసికుఁడు,
తావి చెంగావి చక్కెర మోవి గ్రోలి,
కుసుమశరు కేళి నేమేమి గుఱుతు లిడెనొ,
బాల యెఱుఁగదు సౌఖ్యాబ్ధిఁ దేలి యపుడు. 221

క. గాఢాలింగన విముఖము,
రూఢాంగ స్వేదభరము, రుంద్ర వ్రీడా
గూఢాపాంగము, నగుచు, న
వోఢా సంగమము వేడు కొసఁగెం బతికిన్.   222

సీ. వీఁడుకొప్పున సాము విరిదండ వెలిఁ గ్రమ్మఁ,
గమ్మకస్తురి బొట్టు చెమ్మగిల్లఁ,
దనువున మేల్పూఁత తావిమాత్రమె చిక్కఁ,
జిక్కచన్గవ సరుల్ చిక్కువడఁగ,
నొసలిపై ముంగురుల్ ముసరి ముద్దు నటింపఁ,
జూపంతకంతకు సొలపు సూపఁ,
జిన్నారిచెక్కులు చెమటఁ జిత్తడి నొంద,
నందంద యూర్పులు సందడింప,
గీ. నపుడు సమ్మతి పతి వేఁడ, నవ్వఁగి పెనఁగి,
లోను గాకుండియు, మృగీ విలోలనయన

222. గాఢా...ము = బిగువైన కౌఁగిలింత కభిముఖము గానట్టిదియు, రూఢ...ము = వహింపఁబడిన యవయవములందలి చెమటపెంపు గలిగినట్టిదియు, రుంద్ర...ము = దట్టమైన లజ్జచేత ఆక్రమింపఁబడిన క్రేఁగంటి చూపు గలిగినట్టిదియు, ...నవోఢా=నూతన వధువుయొక్క....

223. వీఁగు = విరియుచున్న. సాము = సగము. చిక్క = చిక్కని. సొలపు = అలసతను. చిన్నారి = ముద్దులు. చిత్తడిన్ = మిక్కిలి తడిని. సందడింపన్ = అతి

యతని నానందవార్ధి నోలార్చె నార!
కలయికలఁ గల్గుహరువుల కలిమివలన. 223

గీ. నొక్కి పలుమొనఁ బలుమొన నొక్క నేర్చె,
సంటి గోరులచేఁ గళ లంట నేర్చె,
జొక్కి బిగికౌఁగిలింతలఁ జొక్క నేర్చె,
జెలువుఁడు నవోఢఁ బ్రౌఢఁగాఁ జేయ నపుడు. 224

సీ. జిలిబిలి నలి నాలి మొలక తెమ్మెరలు గ
మ్మని మేనితావుల ననుసరింప,
నలరుఁదేనియ లాని యలరు తుమ్మెద దిమ్ము
జంటచూపుల వెనువెంటఁ దిరుగఁ,
జిగురాకుమేఁతలఁ బాగ రొందు కోయిలల్
పాటల నీటు వెంబడి మెలంగఁ,
గుల్కుఁబల్కుల ముద్దు గుల్కుచిల్కలు నేర్పు
పలుకుల బెళఁగుల పజ్జ నిలువ,

గీ. సతియుఁ బతియును నారామ తతుల నతుల
రతులఁ బెనఁగిరి చతురత లతిశయిల్లఁ
దొలుతఁ దము నేఁచువారలే కొలిచియుండు
వేడ్కకన్నను మఱివేఱె వేడ్కగలదె? 225

క. నెల మసలె నంతఁ గాంతకు,
నెలకొనె వేవిళ్లు పెల్లు, నిద్దపుమేనన్

శయింపఁగా. లోను గాకుండియుఁ = అంగీకరింపకయే.

225. (౧) జిలిబిలి ... లు = చంచలించు చల్లని మెల్లని లేఁత వాయువులు. (౨) అలరు = పూ. ఆనన్ = క్రోలినంతట. అలరు = ఒప్పారెడు. దిమ్ము = సమూహము. (౩) నీటువెంబడిన్ = సౌష్ఠవము ననుసరించి. (౪) కుల్కుఁ బల్కులన్ = మనోహరమైన మాటలచేత. నేర్పు...పజ్జన్ = తమకు నేర్పఁబడు మాటల చమత్కారముచేతను.
తతులన్ = సమూహములయందు. ఏఁచు వారలె = ఆ తెమ్మెరలు లో నగు నవియే.

226. నెల మసలెన్ = ఋతు చిహ్నము తప్పి గర్భ మాయెను. వేవిళ్లు పెల్లు నెల

దలతల మని మెయిపూఁతలఁ
దళతళ దళుకొత్తఁ గ్రొత్త ధవళిమ దోఁచెన్. 226

సీ. కలదో లేదో యను కౌను గానఁగ నయ్యె,
చెప్పల నలసత గప్పుకొనియెఁ,
గలుకుఁ జన్గుబ్బలు వలుఁద లై మెఱుఁ గెక్కె,
నూఁగారుపైఁ గప్పు నూలుకొనియెఁ,
జెక్కుటద్దంబుల నెక్కొనెఁ దెలినిగ్గు,
బడలిక నడుపులఁ గడలుకొనియెఁ,
జిట్టాడు చెమటలచి త్తడి మెయి నిండె,
సారెకు నూర్పులు సందడించె,

గీ. నరుచి గన్పించె, నొకచెల్వ మంకురించెఁ,
దరులు నమమయ్యెఁ జిట్టుముల్ దఱచు మీఱె,
మొలచెఁ గోర్కులు, నెమ్మేన నిలిచె నలఁత,
నెలఁత కేర్పడఁ డొలుచూలు నిలుచునపుడు. 227

అభిమన్యుని జననము.

మ. కలుముల్ గన్నులఁ జల్కు కల్కి మరునిం గన్నట్టి చందాన, నా
కలశాంభోనిధి వీచి కల్పతరువుం గన్నట్టియందంబునన్,
గలకంఠీ కులరత్న మంత శుభలగ్నంబందు నిం పొందఁగాఁ
గులదీపం బగునట్టి పట్టిఁ గనె దిక్కుల్ తెల్విఁ బెంపెక్కఁగన్. 228

కొసెన్=ఓకింత లధికముగా కనిపించెను. నిద్దపుమేనన్ = నునుపుగలిగిన శరీరమందు. మెయి పూఁతలన్=చందన చర్చలను. తల తల మని = తలఁగుము తలఁగుము అని (తఱుముచు), తళ తళ తళుకు ఒత్తన్=ధాళ ధళ్యము ప్రకాశించు నట్లుగా. క్రొత్త ధవళిమ= నూతన ధావళ్యము - గర్భపాండిమ. తోఁచెన్ = కనఁబడెను.

227. వలుఁదలై = పెద్దలై. కప్పు = నలుపు. నూలు కొనియెన్ = కుదురు కొనియెను. చిట్టాడు=వ్యాపించునట్టి. అరుచి=నోటి కేదియు చవిగాకుండుట. తరులు= వళులు. చిట్టుముల్ = ఓకిలింతలు.

228. కలు...ల్కి = సంపదలను కటాక్షములచే వెదజల్లు సుందరి (మహాలక్ష్మి యనుట). కలశా...చి = పాల కడలి యలల. తెల్విన్ = ప్రసన్నచేత.

క. ఋభువిభుసుతునకుఁ దనయుఁడు
ప్రభవించిన సమయమున గుభాలునఁ గురిసెన్
నభమున సుమనో వర్షము,
గుభగుభ నినదములఁ గ్రందుకొనె దుందుభులున్. 229

గీ. అపుడు పార్థుఁడు శుభలేఖ ననుప, ననుప
మానవిభవుండు శౌరి సమాన మాన
వాధినాథులు గొలువఁగా నరుగుదెంచె
నెలమిఁ దోడుతఁ బాండవు లెదురుకొనఁగ. 230

క. హాలి సాత్యకితోడఁ గుతూ
హాలియై తన సరస రాఁగ, నంగనయును దా
నల బలరిపు సుతు నగరికి
నలబలము చెలంగ నరిగె హరి గడు వేడ్కన్. 231

క. మన్యువివర్జితుఁ డల శత
మన్యు తనూభవుఁడు లోక మాన్య విపశ్చి
న్మాన్యుల యనుమతి సుతు నభి
మన్యుం డని పేరు వెట్టె మది ముద మొదవన్. 232

క. చెల్లెలికిని మఱఁదికి మే
నల్లునకు ననర్ఘ్య మణిమ యాభరణంబుల్

229. ఋభు విభు సుతునకున్ = దేవేంద్ర తనయుఁడైన యర్జునునికి. ప్రభవించిన = పుట్టిన. గుబాలునన్ = తటాలున. నభమునన్ = ఆకాశమునుండి. సుమనోవర్షము=పూవులవాన. గుభ...లున్ = దేవ దుదుంభులు గుభాలు గుభాలుమని మ్రోసెను.

230. పార్థుఁడు = అర్జునుఁడు. అనుపమాన విభవుండు=సాటిలేని యైశ్వర్యము గలవాఁడు. ఎలమితోడుతన్ = వికాసముతో.

231. తన సరసన్ = తన ప్రక్కను. అలబలము = సందడి.

232. మన్యువివర్జితుఁడు=దైన్య రహితుఁడైన- అల...డు=ఇంద్రపుత్త్రుఁ డగు నాయర్జునుఁడు. మాన్య = పూజ్యులయిన - విపశ్చిత్ మాన్యుల విద్వద్వరేణ్యులయొక్క.

వల్లభయుఁ దాను యదుకుల
వల్లభుఁ డపు డొసఁగె బంధువర్గము మెచ్చన్. 233

గీ. కువలయాక్షులు పెనుచు మక్కువలవలన
నేఁటఁ బెఱఁగెడివాఁ డొక్కపూఁటఁ బెఱఁగి,
మెల్లమెల్లన శైశవ మెల్ల జాఱి,
నందె యౌవన మారాజనందనుండు. 234

సీ. మనుమార్గమున భూమి మను మార్గ మంతయు
స్థిరబుద్ధి యగు యుధిష్ఠిరుఁడు దెలుపఁ
బాటవన ద్వైరి పాటన క్రమ మెల్ల
దరవర్జితుఁడు వృకోదరుఁడు దెలుప,
రంగ దుత్తుంగ తురంగాధిరోహము
ద్దండబాహుఁడు నకులుండు దెలుప,
సురభి రక్షణఁ గీర్తి సురభిళ దిగ్జండ
లుఁ డగుతదనుజన్ముండు దెలుప,

గీ. వివిధకోదండపాండిత్య విలసనంబు
దానె తెలుపంగ, నేర్చిన తనయుఁ డెపుడు
సేవ సేయఁగ, సంతత శ్రీ వెలుంగ,
విజయుఁ డలరారె శశ్వత విజయుఁ డగుచు. 235

---

233. అనర్ఘ = వెలలేని. వల్లభయున్ = భార్యయు (రుక్మిణియు).

235. (౧) మనుమార్గమునన్ = మనువు ప్రవర్తించినరీతిని. మను=జీవించెదు. (౨) పాటన...మున్=సామర్థ్యముగల శత్రువుల భేదించు విధానము. దర.వర్జితుఁడు = భయ రహితుఁడైన. వృకోదరుఁడు = భీముఁడు. (3) రంగ...ము=ఒప్పుచున్న యున్నతమైన గుఱ్ఱపుసవారుచేయుటను. (౪) సురభిరక్షణన్ = గోరక్షణ విద్యను. కీర్తి...డు=ప్రఖ్యాతిచేత పరిమళించుచున్న దిక్కుల సమూహముగలవాఁడు. తదనుజన్ముండు=నకులునితమ్ముఁడైన సహదేవుఁడు.

తానె = అర్జునుఁడే. శాశ్వత విజయుఁడు= స్థిరమయిన గెలుపు గలవాఁడు.

ప్రబంధాంతము.

క. శ్రీ రాజిలు రఘునాథో
ర్వీరమణుని పేర వెలయు విజయవిలాసం
బారోగ్య భాగ్య సంప
త్సారస్వత జయము లొసఁగుఁ జదివిన వినినన్. 236

ఉ. క్ష్వేళగళైణలాంఛన విజిత్వర శుభ్ర యశో విశాల, ధా
రాళ గళన్మద ద్విరద రాజి విరాజి సభాంగణా, ఘనా
వేల గరిష్ఠ దానపదవీ పరితోషిత కాళ శాతమీ
చోళ కవి ద్విజస్తుతవచోలగ, చోలగ మానభంజనా. 237

(భుజంగ ప్రయాతము.)

అరాతి క్షమాభృ ద్భి దాంచ త్కృపాణా
నరాధీశ్వరాకార నాళీక బాణా

237. క్ష్వేళ గళ=విషము కంఠమందుఁగల శివుని- ఏణ లాంఛన=లేడి చిహ్నము గాఁగల చంద్రుని-విజిత్వర=జయించు శీలముగలదైన- శుభ్ర యశో విశాల=స్వచ్ఛమైన కీర్తిచే విరివిగలవాఁడా, ధారాళ గళత్ = తెంపులేకుండ స్రవించుచున్న - మద = దాన ధారకలదైన - ద్విరద= ఏనుఁగులయొక్క - రాజి=వరుసచేత - విరాజి = ప్రకాశించుచున్న - సభా అంగణా = ఆస్థాన మండపముయొక్క ముంగిలి గలవాఁడా, ఘన = మేఘముయొక్క - అవేల = హద్దులేనట్టియు - గరిష్ఠ = శ్రేష్ఠమైనట్టియు- దాన...త = త్యాగ సరణిచేత మిక్కిలిసంతోషపెట్టఁబడిన - కాళ=మంతెన కాళేశ్వరముతోఁగూడిన - శాతమీ = గోదావరీతీరమం దున్నట్టియు - చోళ = చోళదేశమం దున్నట్టియు - కవి ద్విజ = కవీశ్వరులయొక్కయు బ్రాహ్మణులయొక్కయు - స్తుతి వచో లగ = స్తోత్రవాక్యములను పొందినవాఁడా, చోలగ = చోళదేశమును పొందిన రాజులయొక్క - మాన = అభిమానమును - భంజనా = పోఁగొట్టినవాఁడా.

238. అరాతి క్షమా భృత్ భిదా అంచత్ కృపాణా = శత్రు రాజులయొక్క భేదనమందు ప్రకాశించుచున్న ఖడ్గము గలవాఁడా. నరా...ణా = రాజరూపమును వహించిన మన్మథుఁడా. క్షితిగో= భూమియందలి - నంద...ణా = ఇంద్రుఁడా. (శేక-

స్థిరానందనా రామసేవాధురీణా
విరాజచ్చతుష్షష్టి విద్యా ప్రవీణా. 238

గద్యము.

ఇది శ్రీ సూర్య...తృతీయాశ్వాసము.

స్థిరానందనా = భూమిని ఆనందింపఁజేయువాఁడా - రామ సేవా ధురీణా = రామోపాసనయందు ప్రముఖుఁడ వైనవాఁడా. విరా...ణా = ప్రకాశమానము లయిన యఱువదినాలుగు కళలయందు నేర్పరియైనవాఁడా.

విజయవిలాసము సమాప్తము.

10890